ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(మూడవ సమావేశము : మొమ్మిదవ రోజు)

మంగళవారము, 9 అక్టోబరు, 1990

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో ఉన్నారు)

(సభాకార్యక్రమము)

Minister for Legislative Affairs (Sri K. Bapiraju) :- After the question Hour is over, I request the Hon'ble Members concerned to attend to a separate meeting with the World Bank officials along with the Hon'ble Chief Minister. The timings are : 9-15 to 10-15 a.m., Krisnna Dist., 10-15 to 11 a.m. West Godavari District and from 11-00 am., to 11.45 a.m., East Godavari: Nellore from 11.40 a.m., to 12.30., this is for the information of all the concerned Members, of Krishna District, East and West Godavari and Nellore districts.

Sri P. Ashok Gajapathi Raju (Vizianagaram) :- Sir, with regard to the World Bank Assistance - there are other cyclone affected districts like Visakhapatnam and Vizianagaram and Srikakulam Districts. Those concerned Members have not been invited some how.

Mr. Speaker :- You kindly attend this meeting.

Sri P. Ashok Gajapathi Raju:- But, Sir. there is no time.

Mr. Speaker :- I shall pass on the message and the representation made by you to the Hon'ble Chief Minister.

ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

వనపర్తిలో వాటర్ క్వాలిటీ మానిటరీ ప్రయోగశాలలో నియామకాలు

101 -

*1707 (ఓ) సర్వశ్రీ పులి వీరన్న, **జి. చిన్నారెడ్డి** :-ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :-

(అ) నెదర్లాండ్ అబ్‌స్ట్రాక్ పథకం క్రింద వాటర్ క్వాలిటీ మానిటరీ ప్రయోగశాలలను వనపర్తిలో నెలకొల్పుచున్న విషయం వాస్తవమేనా:

(ఆ) కొన్ని భారత ప్రభుత్వ పథకాల్లో ఉద్యోగాల నుండి తొలగింపబడిన ఉద్యోగులను "ఆరు సూత్రాల పథకం" (స్థానికులు) యొక్క మార్గదర్శిక సూత్రాలను పాటింపకయే నియమించుచున్నారా;

(ఇ) ఆ తొలగింపబడిన ఉద్యోగులు ఉద్యోగసూచనా కార్యాలయముల ద్వారా సంబంధిత ప్రాంతాల్లో నియమింపబడుచున్నారా;

(ఈ) లేనిచో, అట్టి నియామకాలను వెంటనే ఆపుచేయించి.వారిస్థానే స్థానిక అభ్యర్థులను నియమించుటకు తీసికొన్న చర్యలేవి?

ముఖ్యమంత్రి తరుపున రోడ్లు, భవనాల శాఖమంత్రి (శ్రీ జె.సి. దివాకరరెడ్డి) :- (అ) అవునండి

(ఆ) లేదండీ. కేడరు పోస్టులను బట్టి ఉపాధికల్పన కేంద్రాల నుండి మాత్రమే జోను లేదా జిల్లా ప్రాతిపదికగా అన్ని నియామకాలను చేయడం జరుగుతున్నది.

(ఇ) సంబంధిత ఉపాధికల్పనకేంద్రాలు పంపిన అభ్యర్థులను మాత్రమే నియామకాలకు పరిశీలించడం జరుగుతున్నది.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ జి. చిన్నారెడ్డి :- అధ్యక్షా, మొదటి ప్రశ్నకు మంత్రిగారు అవునండి అన్నారు. చాలా సంతోషము. అయితే యీ వాటర్ క్వాలిటీకి సంబంధించిన లేబరేటరీ ఎప్పటి నుంచి పనిచేయడం ప్రారంభించింది. తరువాత, రెండవ ప్రశ్నకు స్టాఫ్ కేడర్‌కి సంబంధించి జిల్లా ఉపాధి కల్పనకేంద్రాల ద్వారా అన్ని పోస్టులకు వచ్చిన అభ్యర్థులకు సంబంధించిన నియామకాల ప్రాతిపదికగా నియామకం జరుగుతుందని అన్నారు. అయితే యింతవరకూ ఎన్ని నియామకాలు జరిగాయి? ఇంటర్వ్యూ, కాల్ లెటర్స్ ఏమైనా పంపించారా? ఈ పథకం క్రింద ఏమైనా లేబరేటరీని మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేయడం జరిగిందా ?

శ్రీ జె.సి. దివాకర రెడ్డి :- నేను ప్రశ్నకు సమాధానం చెప్పాను. ఇది మహబూబ్‌నగర్‌లో కాకుండా వనపర్తిలో నియమించడం జరిగింది. వనపర్తిలో యిప్పటికే రిక్రూటిమెంట్ జరిగింది. కాని ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఆర్డరు ప్రకారం అక్కడ నియామకాలు జరగలేదు.

మిషర్ స్పీకర్ :- ఇప్పుడు సభ్యులు అడుగుతున్నది ఏమిటంటే ఇంటర్వ్యూ కాల్‌లెటర్సు. మహబూబ్‌నగర్‌కు సంబంధించి ఏమైనా పంపించారా అడుగుతున్నారు. కాని మినిస్టర్‌గారు దీనికి ఆయన ఆన్సర్‌లోనే నెగిటివ్ రిప్లయి యిచ్చినారు కదా?

శ్రీ జి. చిన్నారెడ్డి :- నేను చెప్పేది ఏమిటంటే మొదటి ప్రశ్నకు సమాధానం అవునండి అన్నారు. కాని ఎప్పటినుంచి ప్రారంభించడం జరుగుతుంది అనేదానికి 'నో' అన్నారు. అసలు ప్రయోగశాలల స్థాపన విషయంలో ఎంత డబ్బు ఖర్చు చేయదలచుకున్నారు? ఎంత డబ్బు ఖర్చు పెట్టారు? వాటి ఎస్టిమేటెడ్ కాస్ట్ ఎంత?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- 8 కేంద్రాలు మూడు సంవత్సరాలలో స్థాపించడానికి 64.3 లక్షల రూపాయలు శాంక్షన్ చేయబడినాయి. అందులో 15 లక్షల రూపాయలు ఖర్చు

అయింది. మిగతా డబ్బు రాబోయే సంవత్సరంలో ఖర్చుపెట్టడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

ఐక్య విద్యుచ్ఛక్తి ఉద్యోగుల సంఘం నుండి విజ్ఞప్తి

102 -

*1708-(ఎ)- సర్వశ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్), బి. వెంకటేశ్వరరావు, (మధిర) పి. రామయ్య, (నిడుయెలు నక్రేకల్) డి. రాజగోపాల్, (అచంట) వి. వెంకటేశ్వరరావు, (కొత్తగూడెం) డి. శ్రీపాదరావు, (మంథని) కె. ప్రసాదరావు (సత్తుపల్లి) :- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:-

(అ) ఎ.పి.ఎస్.ఇ.బి. ఉద్యోగుల ఐక్య విద్యుచ్ఛక్తి ఉద్యోగుల సంఘం ద్వారా 11-4-1990 తేదీన ప్రభుత్వానికి ఏదైనా విజ్ఞప్తి చేసినారా: అయినచో, అందుపై తీసుకున్న చర్యయేమి:

(ఆ) కొత్తగూడెం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్‌తో సహా ఎ.పి.ఎస్.ఇ.బిలోని రెగ్యులర్ పనులలో కాంట్రాక్టు, మరియు క్యాజువల్ కార్మికులను సంబంధిత చట్టాలకు విరుద్ధంగా నియామకం చేస్తున్నారు;

(ఇ) వారికి శాశ్వత ఉద్యోగాలు ఇచ్చే ప్రతిపాదన యేదైనా కలదా:

(ఈ) లేనిచో, అందుకు కారణాలేమి?

ఆర్థికశాఖ మంత్రి శ్రీ కె. రోశయ్య :- (అ) అవునండీ. అది విద్యుత్‌మండలి పరిశీలనలో వుంది.

(ఆ) లేదండీ. ప్రస్తుతం, బోర్డు ఏ కార్మికుణ్ణి కూడా క్యాజుయల్ లేబర్‌గా నియమించడం లేదు.

(ఇ) అవునండీ. ఖాళీలు ఏర్పడినప్పుడు బోర్డు నిబంధనల ప్రకారం వారి యోగ్యతను బట్టి మాజీ క్యాజుయల్ కార్మికులను తీసుకోవడం జరుగుతున్నది.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- మంత్రిగారు సమాధానంలో ఒక భాగాన్ని ఒమిట్ చేసారు. అట్లాగే బోర్డు కాంట్రాక్టరు అంటే ఎవరు అనేది ఉంది. ఆ కాంట్రాక్టర్లు ఎవరిని నియమించారు? ఈ విషయాలేమీ లేవు. ఇక రెండవ విషయం ఏమిటంటే, యీ కాంట్రాక్ట్ లేబర్ విషయంలో క్యాజువల్ లేబరు విషయంలో కూడా కొన్ని విషయాలు చెప్పారు. ఇపుడు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ అనేవారు అందరూ కూడా రెగ్యులర్ లేబర్ ప్రకారంగా వారు హెల్పర్ పనిచేస్తున్నారు. కాని పంచాయతీ బోర్డువారు 50 రూపాయలు చొప్పున వారికి జీతం యిస్తున్నారు. ఆ జీతాలు కూడా వారికి సరిగా యివ్వడం లేదు. 7 నెలల నుంచి వారికి జీతాలు లేవు. అసలు యీ కాంట్రాక్టర్లు ఈ కాంట్రాక్ట్ లేబర్‌ను నియమించకూడదనే నిబంధన ఉంది. కాని ప్రభుత్వ సంస్థల వారే యీ నియమాలను ఉల్లంఘించి కాంట్రాక్టు లేబర్‌ను వేసుకుంటూ నెలకు 50

రూపాయల జీతాలు ఇస్తూ ఉంటే ఇంక ప్రయివేట్ వారు ఎవరు రూల్సు పాటిస్తారు. దీని మీద ఒక హవుస్ కమిటీ కూడా ఎసంబ్లీ తరుపున పనిచేసి రాష్ట్రంలోని అన్ని యూనిట్లను పరిశీలించి రిపోర్టు యిచ్చారు. కాబట్టి వీరందరనూ రెగ్యులర్‌గా తీసుకుంటారా?

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, వారికి అన్ని విషయాలూ క్షుణ్ణంగా తెలుసు. తమరు కూడా యీ ఎలక్ట్రిసిటీ బోర్డువారు నియమించే వర్కర్స్ విషయంలో తెలుసుకునే ఉంటారు. వారి నేచర్ ఆఫ్ వర్క్‌ను బట్టి వారికి జీతాలు యిస్తున్నారు. దీని మీద అక్కడ పనిచేసే వర్కర్సు యూనియన్‌వారు కోర్టుకు వెళ్ళారు. హైకోర్టువారు వీరు బోర్డు ఎంప్లాయీస్ ... కారనే డెసిషన్ ఇచ్చినారు. అవన్ని కూడా ప్రక్కన పెట్టి లేబర్ మినిస్టర్, లేబర్ కమిషనర్, ఎలక్ట్రిసిటీ బోర్డు తరుపున వారు, వీరందరితో ఒక కమిటీ వేయబడింది. వారు అన్ని థర్మల్ పవర్ స్టేషన్స్‌ను చూస్తారు. ముందుగా విజయవాడలోని థర్మల్ పవర్ స్టేషన్‌ను వారు పరిశీలించినారు. అట్లాగే కొత్తగూడెం థర్మల్ స్టేషన్‌ను కూడా వారు పరిశీలించారు. మిగతా థర్మల్ స్టేషన్స్‌ను కూడా విజిట్ చేసి యీ లేబర్ విషయంలో ఏమి చేయాలనేది పరిశీలించడం జరుగుతుంది.

8.40 ఇప్పటివరకు విజయవాడు చేశారు. కొత్తగూడెం చేశారు. బహుశా త్వరలోనే
ఉ. రామగుండం కూడా చేయబోతున్నారు. ఈ ప్లేసెస్ అన్నీ పూర్తి చేసిన తరువాత కూడా ఏ మేరకు సహాయం చేయగలుగుతాము అని ఒక ఆలోచన చేస్తున్నాము. రెండవది, ఎక్కడయినా వేకెన్సీస్ వస్తే వాటిని ఫిలప్ చేసేటప్పుడు వీరికి ప్రిఫరెన్స్ ఇచ్చి బోర్డు ఎంప్లాయీస్‌గా తీసుకొనే దానికి కూడా ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- వారు చెప్పేది కంట్రాక్టు లేబర్ విషయమా, లేక రూ. 150 జీతగాళ్ల విషయమా? ఇప్పుడు మూడు రకాల వారు ఉన్నారు. ఎవరికి వారిది విడివిడిగా చెప్పండి.

శ్రీ కె. రోశయ్య :- నేను చెపుతున్నది కంట్రాక్టర్స్ దగ్గర పనిచేస్తున్న లేబర్ గురించి. తరువాత పెద్దలు రాఘవరెడ్డిగారు ఒక మాట అన్నారు. గవర్నమెంట్ ఇచ్చే ఉత్తరువులను ఖాతరు చేయలేదు. ఇది ఎట్లా న్యాయం? ఈ ఉత్తరువు తేదీ 7-5-1981 లేబర్ డిపార్టమెంట్ ఇచ్చినది. కొంచెము ఎమ్బిగ్యుయటీ ఉంది. ఈ ఆర్డర్‌లో, ".... Government have carefully considered the recommendations made by the Advisory Contract Labour Board constituted by the Government under Section IV of the Contract Labour (Regulation and Abolition) Act, 1970 with regard to the abolition of contract labour system in the following categories of employment in which less than 20 contract labour is employed.. " ఇది ఫస్ట్ ప్రియాంబుల్‌లో ఉంది. సబ్‌సేక్వెంట్‌గా ఏమి చేశారు అంటే.

మరల దీనిని రీడ్ చేసేటప్పుడు "Government direct that the contract labour system in respect of the above operation shall stand abolished with immediate effect". దీనిలో కొంచెము ఏమ్బిగ్యుయటీ ఉన్నమాట నిజమే. ఏమైనప్పటికి దీనిని కూడా వారు ఎగ్జామిన్ చేస్తున్నారు. ఎలక్ట్రిసిటీ బోర్డు దగ్గర ఉన్నటువంటి ఎంప్లాయీస్‌ని

వారు ఎలా చూస్తున్నారో. వారి దగ్గర నేరుగా లేకపోయినా కూడా వీరి పట్ల శ్రద్ధ తీసుకొని వీరి సమస్యలు, వీరి ఇబ్బందులు తొలగించడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇంతకు మించి వీరు చేసే నేచర్ ఆఫ్ది వర్క్‌ను బట్టి వీరిని కూడా బోర్డ్ ఎంప్లాయీస్‌గా ట్రీట్ చేయండని కోరిక ఏదయితే కోరుతున్నారో అది పరిశీలించడం కష్టం, అధ్యక్షా.

శ్రీ డి. శ్రీపాదరావు :- ఇప్పుడు సింగరేణి కోలరీస్‌లో కాంట్రాక్ట్ లేబర్ అన్నప్పుడు బిల్డింగ్ డిపార్ట్‌మెంట్, వేరే డిపార్ట్‌మెంట్‌లో అని ప్రిఫ్రయిబ్ చేశారు. ఈ డిపార్ట్‌మెంట్స్‌లో పనిచేసిన వారిని 5,6 సంవత్సరాలు పనిచేసిన తరువాత పెర్మనెంట్ చేయాలి. అట్లాగే ఎస్.టి.పి.లో కూడా. మొన్నటిసారి ముఖ్యమంత్రిగారు ఈ కంట్రాక్ట్ లేబర్, బిల్డింగ్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసినవారిని 7 సంవత్సరాలు సర్వీసు ఉంటే తీసుకోమని చెప్పారు. మరి ఎలక్ట్రిసిటీ బోర్డులో ఏ డిపార్ట్‌మెంటులో? పోల్స్ తీసుకొనిపోతున్న కంట్రాక్టర్ ఎవరైనా ఉండేది ఉంటే 20 మంది కంటె ఎక్కువ ఉన్నవారే అప్పాయింట్ చేసుకొనేవారు ఉన్నారు. వారు ఇన్ని సంవత్సరాలుగా పనిచేస్తూ ఉంటే అది కష్టం అనుకుంటే ఎందుకు రెగ్యులరైజ్ చేయకూడదు వెన్ దేరీజ్ అనెంప్లాయిమెంట్? ఈ పద్ధతిలో తొందరగా తీసుకుంటే ఇంకా నయం. ప్రభుత్వానికి వేరు. మీకు వేరు, రోశయ్యగారికి పర్టిక్యులర్ వేరు. ఇక తొందరగా తీసుకోడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుంది. మరి మీ దగ్గర ఏ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న వారిని తీసుకుంటామని అన్నారు.

శ్రీ కె. రోశయ్య :- ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఇతోధికమైన భారం. అల్టిమేట్‌గా మనందరి మీద కూడా తలకు మంచిన బరువు పడుతుందని హెజిటేట్ చేస్తున్నాము తప్ప ఎంప్లాయిమెంట్ ఆపర్‌ట్యూనిటీస్ క్రియేట్ చేయకూడదని కాదు. వీలున్నంతవరకు ఉన్నటువంటి వారిని. వారు నేరుగా బోర్డు ఎంప్లాయీస్ కాకపోయినా శ్రీపాదరావుగారు చెప్పినదే నేను చదివి వినిపించింది. వారు కూడా మోరీదేన్ 20 అన్నారు. దీనిలో లెస్‌దేన్ 20 అని ఉంది. కనుక వారిని అబ్‌సార్బ్ చేయడం అనేటువంటి మాట చాలా చిక్కులతో కూడినటువంటిది. చాలా వ్యయముతో కూడినటువంటిది. ఇదే సందర్భములో తమరు అనుమతి ఇస్తే ఎక్స్ కేజువల్ లేబర్ గురించి ఒక మాట చెప్పాలి. వారిని క్రమక్రమంగా బోర్డులో ఆపర్‌ట్యూనిటీస్ వచ్చినప్పుడు తీసుకుంటున్నారు. ఇప్పటివరకు 2,590 మందిని తీసుకున్నారు. ఇంకా 1306 మంది తీసుకోవాలి. వారిని కూడా క్రమేణా తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్) :- గ్రామీణ ప్రాంతంలో గణనీయంగా హెల్పర్ పోస్టుల వేకెన్సీస్ ఉన్నాయి. శాంక్షన్స్ ఉన్నాయి. ఆ పోస్టులలో నింపడం లేదు. దాని పర్యవసానంగా ఎంతోమంది నిరుద్యోగానికి గురవుతున్నారు. కాబట్టి గణనీయంగా హెల్పర్ పోస్టులన వెంటనే నింపేదానికి మీరు ఏమి ఆదేశాలు ఇస్తారో చెప్పగలరా?

శ్రీ కె. రోశయ్య :- దీనితో సంబంధము లేనిది. అయినా కూడా I will ask the Board to examine.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఇప్పుడు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ అని ఎవరైతే ఉన్నారో బోర్డు వారికి ట్రెయినింగ్ ఇచ్చింది. వారు రెండు మూడేళ్లుగా పనిచేస్తున్నారు. హెల్పర్స్ చేసే పని వారు చేస్తున్నారు. ఇప్పుడు మీరు ఖాళీగా ఉన్న హెల్పర్స్ పోస్టులు భర్తీ చేసేటప్పుడు కొత్తవారిని

తీసుకొని మళ్లీ ట్రెయినింగ్ ఇచ్చే బదులు వీరినే ఎందుకు తీసుకోకూడదు? వీరికి అనుభవం ఉంది. మీరు ట్రెయినింగు కూడా ఇచ్చారు. ఇంతవరకు రూ. 150తో మూడు నాలుగేళ్లుగా పనిచేస్తున్నారు. అటువంటి వారితో ఎందుకు పిలప్ చేయకూడదు? అలా చేయడానికి ప్రభుత్వానికి ఏమి ఇబ్బందో చెప్పండి.

శ్రీ కె. రోశయ్య :- అవకాశాలు వచ్చినప్పుడు తప్పకుండా వారిని కన్సిడర్ చేస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఇప్పుడు చేస్తున్నారు. ఇప్పుడు మీరు తీసుకుంటున్నారు. హెల్పర్ పోస్టులకు కొత్త వారిని తీసుకుంటున్నారు. వారు నాలుగేళ్లుగా పనిచేస్తున్నారు. తమరు గమనించండి. నాలుగేళ్లుగా పనిచేస్తున్నారు. వారిని వదిలిపెట్టి ట్రెయినంగ్ లేనివారిని తీసుకొని మరల ట్రెయినింగ్ ఇచ్చే పద్ధతి ప్రభుత్వానికి ఎందుకో నాకు అర్థం కావడం లేదు. ఎలక్ట్రిసిటి బోర్డు వీరిని తీసుకోవాలని మంత్రిగారి ద్వారా కోరుతున్నాను. ఏమిటంటే ఇలాంటి ఆదేశాలు ఇవ్వడం, వీరికి మొట్టమొదటి ప్రయారిటీ ఇవ్వమనండి.

శ్రీ కె. రోశయ్య :- నేచర్ ఆఫ్ ది వర్క్‌ని దయచేసి అర్థం చేసుకోమని కోరుతున్నాను. కంట్రాక్ట్ లేబర్ కంట్రాక్టర్ దగ్గర పనిచేస్తున్నారు. కొందరు కంట్రాక్టర్స్‌కి వీస్‌మీల్‌గా కంట్రాక్ట్ ఇస్తాము. వారి దగ్గర చేసే దానికి వారు ఎంగేజ్ చేసుకుంటారు. వారికి కూడా అవసరమైన ట్రెయినింగ్ ఆపరేషనల్‌గా నేర్పుతారు. వారిలో కూడా ఐ.టి.ఐ. క్వాలిఫికేషన్ వారిని హెల్పర్స్‌గా తీసుకుంటున్నాము. ఇంకా ఎంతోమందిని తీసుకోడానికి ప్రయత్నం చేస్తాము. డైరక్ట్‌గా కంట్రాక్టర్ దగ్గర పనిచేసే వారందరిని కూడా బోర్డు తీసుకోవాలంటే చాలా పెద్ద భారమవుతుంది. అది సాధ్యం అయ్యేది కాదు. కాని వారికి ఉన్నటువంటి సమస్యలు కూడా - పేమెంట్ ఉంది. కంట్రాక్టర్ ఇస్తాడా, ఇవ్వడా అని బోర్డు జాగ్రత్త తీసుకొని పేమెంట్ చేసేటట్లు అంతవరకూ జాగ్రత్త చేయగలుగుతున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- కంట్రాక్ట్ కాదు. సమాధానం సరిగా లేదు.

మిస్టర్ స్పీకర్ :- రాఘవరెడ్డిగారు, మీరు అది ఎన్నిసార్లు అడిగినా అదే సమాధానం వస్తుంది. చూస్తాము అన్నారు.

గౌరవసభ్యుడు :- ఇంతకు ముందు ఒక స్కీమ్ ఉండె. ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోయి రైతులకు నష్టం అవుతోందని చెప్పి ఇంతకు ముందు గ్రామపంచాయితీ వారు హాఫ్ కాంట్రిబ్యూషన్ చేస్తే ఎలక్ట్రిసిటీ బోర్డు వారు హాఫ్ కాంట్రిబ్యూషన్ చేసి లోకల్‌గా ట్రెయిన్డ్ అయి ఉన్న మనిషి చేత హెల్పర్ పని తీసుకొనేవారు. ఈ మధ్యలో ఆ స్కీమ్ ఆగిపోయింది. గ్రామ పంచాయితీ వారు కూడా ఇందులో కాంట్రిబ్యూషన్ చేస్తారు కాబట్టి మళ్లీ ప్రవేశపెడతారా?

శ్రీ కె. రోశయ్య :- తప్పకుండా ఆలోచిస్తాము.

శ్రీ వి. రామయ్య :- ఇప్పుడు గౌరవనీయ మంత్రిగారు సమాధానాలు చెప్పారు, బాగానే ఉంది. కాని కంట్రాక్టర్ క్రింద పనిచేసే కార్మికులైన మొత్తం సంస్థలో ఉండే కార్మికులతో సమానమైన పనిచేస్తున్నారు కాబట్టి వారికి సమాన వేతనం ఇవ్వాలని చట్టములో ఉంది. ఉందా, లేదా? అది ఉల్లంఘించినప్పుడు ప్రధానమైన సంస్థ బోర్డు దానిని అమలుపరచవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉందా, లేదా?

శ్రీ కె. రోశయ్య :- చట్టపరంగా అయితే వారిని బోర్డు తీసుకోవలసిన పనిలేదు. కోర్టుకూ కూడా వెళ్లారు. కోర్టులో తీర్పు ఇచ్చారు. అయితే కోర్టు తీర్పును దృష్టిలో పెట్టుకొని వారికి అన్యాయం జరుగుతూ ఉంటే కూర్చోవాలని కాదు. సాధ్యమైనంత వరకు ఎలక్షన్ బోర్డు ఫంక్షనింగ్ స్టాండ్‌స్టిల్‌గా వచ్చే పరిస్థితి రాకూడదు. తలకు మంచిన ఎంప్లాయిమెంట్ ఆఫర్‌ట్యూనిటీస్ క్రియేట్ చేసి నెత్తిన పెట్టుకుంటే వే బిల్ పే చేయడం కష్టమవుతుంది. కనుకనే కోర్టు అలా తీర్పు ఇచ్చినా కూడా కోర్టు ఇచ్చింది కాబట్టి మాకు సంబంధము లేదని అనుకుంటా వుయ్ ఆర్ ట్రయింగ్ టు డు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఇప్పుడు మంత్రిగారు కంట్రాక్టర్స్ దగ్గర ఉన్నవారు అంటున్నారు. నేను చెప్పేది కంట్రాక్టర్స్ దగ్గరు ఉన్నవారు కాదు. పంచాయితీ బోర్డు ద్వారా వారు డబ్బు ఇవ్వలేక కొద్ది డబ్బుతో వెళ్లదీయాలని తాతారావు గారు ఒక పద్ధతి పెట్టారు. పంచాయితీ బోర్డు ద్వారా మీరు మీ ఊరికి అప్పాయిమెంటు చేసుకుంటే రూ. 150 మేము ఇస్తామని అంటే అప్పాయింట్ చేసుకున్నారు. వారికి ట్రెయినింగ్ ఎలక్ట్రిసిటీ బోర్డు ఇచ్చింది. మూడు నాలుగేళ్లుగా వారు పనిచేస్తున్నారు. ఇప్పుడు హెల్పర్స్ పోస్టులలో వారిని తీసుకోడానికి ఏమిటి అభ్యంతరం? అందువల్ల మంత్రిగారు ఇది కాంట్రాక్టర్ల వ్యవహారం అని కాకుండా తీవ్రంగా చూడండి.

8.50 ఉ. **శ్రీ కె. రోశయ్య :-** నేను ఒకసారి చెప్పాను, వారిలో ఐ.టి.ఐ. పాసైన వారిని రెగ్యులర్ ఎంప్లాయీస్‌గా తీసుకొనడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఇప్పుడు మీరు పెట్టినవాళ్లు ఐ.టి.ఐ వున్నవాళ్లు కాదు. దయచేసి తెలుసుకోండి.

శ్రీ కె. రోశయ్య :- ఐ.టి.ఐ. లేనివారిని పెట్టుకోవడం సాధ్యంకాదు.

INCREASE OF TRAFFIC POLICE STATIONS IN TWIN CITIES

103 –

*1691-Q. --**Sri Md. Amanullah Khan (Chandrayanagutta) :-** Will the Chief Minister be pleased to state :

(a) whether it isa fact that the population of twin cities of Hyderabad and Secunderabad is increasing day by day causing traffic problems;

(b) if so, the action taken to increase the traffic police stations in the city; and

(c) the number of traffic policemen posted in old city and the new City of Hyderabad.

Sri D. Srinivas:- Minister for Backward Classes and Welfare, on behalf of the Chief Minister. (a) Not only the increased population but also

the bad road conditions, unexecuted road works, increase in multistoried complexes without proper parking places multiple modes of transport and existence of commercial establishments in residential areas, contribute to traffice problems.

(b) In September 1989, the strength of the city Traffic Police was augmented by sanctioning additional straff. Soon after the completion of recruitment and training of the staff, the traffice conditions in the Twin cities will improve to certain extent.

e.	Circle Inspector	Sub - Inspector	Road Constable	Police Constables
Old City	2	11	32	122
New City	6	40	138	413

شری محمد امان اللہ خان :۔ جناب اسپیکر صاحب، یہ بڑے افسوس کی بات ہے کہ حیدرآباد شہر کے اندر بڑھتی ہوئی آبادی اور ٹرافک پولیس کے مسائل اور خراب سڑکوں کے تعلق سے منسٹر صاحب نے اسے قبول کرلیا ہے۔ کئی منزلہ بلڈنگس بھی بنتے جارہے ہیں۔ اس لحاظ سے بھی ٹرافک مسئلہ بھی ایک گمبھیر بن گیا ہے۔ آپ نے جو جواب دیا ہے اس سے مسئلہ حل نہیں ہوسکتا۔ انسانی جانیں روزآنہ ٹرافک حادثات کی وجہ سے دو، چار آدمی مررہے ہیں۔ آپ نے جواب میں کہا کہ ٹرافک پولیس میں اضافہ کیا جارہا ہے اور (ج) کے جواب میں کہا کہ اولڈ سٹی میں ۲ سرکل انسپکٹر نئی سٹی میں ۶ سرکل انسپکٹر، اولڈ سٹی میں ۱۱ سب انسپکٹر اور نئی سٹی میں ۴۰ سب انسپکٹرز اور اولڈ سٹی میں ہیڈ کانسٹیبل ۳۲ اور نئی سٹی میں ۱۳۸ ہیڈ کانسٹیبل اور اولڈ سٹی میں پولیس کانسٹیبل ۱۲۲ اور نئی سٹی میں ۴۱۳ پولیس کانسٹیبل ہیں۔ یہ افسوس کی بات ہے کہ شہر حیدرآباد ایک عظیم تر شہر کی آبادی تقریباً ۵۰ فیصد آبادی اولڈ

سٹی میں رہتی ہے اسکے اندر جو اعداد و شمار بتائے گئے ہیں۔ ٹرافک پولیس کو کم سے کم ۵۰ فیصد اولڈ سٹی میں ہونا چاہیئے۔ اولڈ سٹی میں ٹرافک پولیس کا کوئی انتظام نہیں ہے۔ شہر حیدر آباد اولڈ سٹی میں ٹرافک پولیس کا کوئی عمل دخل نہیں ہے۔ کیا اولڈ سٹی میں انسان نہیں رہتے ہیں۔ کیا وہاں پر حادثات نہیں ہو رہے ہیں۔ میں آپ کے ذریعہ یہ کہنا چاہتا ہوں کہ آبادی کے تناسب کے لحاظ سے اولڈ سٹی میں ٹرافک پولیس کا انتظام کریں اور اسکی تعداد میں اضافہ کریں۔

مسٹر اسپیکر :۔ اتنی بڑی تمہید کی ضرورت نہیں ہے آپ سوال کیجیئے۔

شری محمد امان اللہ خان :۔ دبیر پورہ پل تقریباً ۴ سال سے تعمیر ہو رہا ہے۔ وہاں پر ٹرافک کا ایک کانسٹیبل بھی نہیں تھا۔ ٹرافک پولیس کو اولڈ سٹی اور نئی سٹی میں برابر تعداد میں رکھیں۔

Sri D. Srinivas :- In addition to regular police, we also taking the assistance of 150 home guards and we will try to improve the position as early as possible.

مسٹر اسپیکر :۔ آپ منسٹر صاحب کا جواب سنیئے۔ مہربانی کرکے بیٹھ جایئے۔

شری محمد امان اللہ خان :۔ یہ جھوٹ ہے۔

شری ڈی۔ سرینواس :۔ امان اللہ صاحب نے فرمایا کہ ۵۰ فیصد، ۵۰ فیصد پولیس آفیسرس کو اولڈ سٹی میں رکھنے کے تعلق سے کہہ رہے ہیں۔ پرانے شہر اور سکندرآباد ملاکر ہی حیدرآباد ہے۔

شری محمد امان اللہ خان :۔ مجھے شہر اور سکندرآباد کی پوری گلیوں سے واقف ہوں ۵۰ فیصد لوگ اولڈ سٹی میں رہتے ہیں۔

مسٹر اسپیکر :۔ آنریبل ممبرس سے خواہش کرتا ہوں کہ وہ بیٹھ جائیں منسٹر صاحب کو جواب دینے دیجیئے۔

Sri D. Srinivas :- 50%, 50% I don't think it is reasonable. Whatever is necessary in the Old City to maintain the regular traffic conditions, we will certainly consider.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి (ఖైరతాబాద్) :- పాత పట్టణంలో, అట్లాగే కొత్త పట్టణంలో ఎంతమంది కానిస్టేబుల్స్ వున్నారో, సర్కిల్ ఇనిస్పెక్టర్స్ వున్నారో చెప్పాలి. అదేవిధంగా పాతపట్టణం జనాభా ఎంత? కొత్త పట్టణం జనాభా ఎంత? స్టాటిస్టిక్స్ ఇవ్వండి. ఇకపోతే ఇంతమంది జనాభా వుంటే ఇంతమంది పోలీస్ కానిస్టేబుల్స్, సర్కిల్ ఇనిస్పెక్టర్స్ వుండాలని రేషియో ఏమైనా వుందా? ఇకపోతే మీరు హోంగార్డ్స్‌ను నియమించి వారిని ట్రాఫిక్ కానిస్టేబుల్స్ మాదిరిగా పనిచేయమంటున్నారు. కాని వారికి ఇస్తున్నది రోజుకు 15 రూపాయలు మాత్రమే. అది కూడా నెల కాగానే సక్రమంగా ఇవ్వరు. దీనివల్ల వారు పనిచేయడానికి ఎంతో బాధపడుతున్నారు. హోంగార్డ్‌కు ప్రభుత్వం ఫిక్స్ చేసిన జీతం ఎంత? ప్రస్తుతం ఇస్తున్నది ఎంత అనేది తెలియజేయాలి.

శ్రీ డి. శ్రీనివాస్ :- ఓల్డ్ సిటీ పాపులేషన్, న్యూ సిటీ పాపులేషన్ గురించి సపరేట్ ఫిగర్స్ నా దగ్గర లేవు. Depending on the intensity of the traffic, police personnel is divided not on the basis of population. Regarding the Home Guard's salary, right now I don't have the information.

Mr. Speaker :- The Member is saying that there is a Government Order .

శ్రీ డి. శ్రీనివాస్ :- అది తెప్పించుకొని ఇస్తాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- గవర్నమెంట్ రేట్ ఏమి వుంది?

మిస్టర్ స్పీకర్ (మంత్రిగారిని ఉద్దేశించి) :- ఎక్కువ చేయాలని గవర్నమెంట్ ఆర్డరు ఉంది. దానిని ఇంప్లిమెంట్ చేశారా అని అడుగుతున్నారు. Is it so? You check up with your officers whether it is a fact.

Sri D. srinivas :- Rs. 15/- per day.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :- గవర్నమెంట్ ఆర్డర్ ప్రకారం 22 రూపాయలు మినిమం రేట్.

Sri D. Srinivas :- Government rate is Rs. 15 per day and we are paying it.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- 22 రూపాయలు ఇవ్వాలని జి.ఓ ఉంది.

మిస్టర్ స్పీకర్ :- మీరు పాస్‌ఆన్ చేయండి. ఇక పాపులేషన్ ఫిగర్స్ లేవు అన్నారు.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :- నేను చెప్పిన ప్రతిదానికి లేదు అంటే ఎట్లా? రోప్పుపై గోతులు వుండడం వల్ల మల్లారెడ్డి అనే ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చనిపోయవడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :- గుంతలు వీరికి సంబంధం కాదు, దానికి ఇంకో మినిస్టరు వస్తారు.

9.00 **శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :-** ట్రాఫిక్ రోడ్లు గురించి చెప్పాలి... ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గారు
ఉ. చనిపోవడం జరిగింది. గోతిలో స్కూటర్ పడి చనిపోయారు. ఆ విషయం తెలుసా? అటువంటి వాటికి ఏమి చర్య తీసుకుంటున్నారు? రోడ్లు బాగులేక ఏక్సిడెంట్లు జరుగుతున్నాయి.

మిస్టర్ స్పీకర్ :- సబ్జెక్టు దీనికింద రాదు...

శ్రీ డి. శ్రీనివాస్ :- ఆ విషయం నేను మొదటే ఏక్సప్లై చేశాను...

శ్రీ ఎ. మాధవరెడ్డి (భువనగిరి) :- 1989లో ఎడిషనల్ స్ట్రెంత్ మంజూరు చేయడం జరిగింది. ఎంత స్ట్రెంత్ మంజూరు చేయడం జరిగింది? ఆ ఖాళీలను పూర్తి చేయడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది? అదేవిధంగా హైదరాబాదు పట్టణంలో రోజురోజుకు జనాభా పెరుగుతున్నది, ట్రాఫిక్ పెరుగుతున్న సందర్భంలో వాటిని దృష్టిలో పెట్టుకుని అదనంగా ట్రాఫిక్ పోలీసు స్టేషన్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది?

శ్రీ డి. శ్రీనివాస్ :- సార్ 1989లో ఒక డిప్యూటీ కమిషనర్, ఎసిపి 5, 25 సర్కిల్ ఇన్‌స్పెక్టర్స్, 89 సబ్ ఇన్‌స్పెక్టర్స్, 2 రిజర్వు ఇన్‌స్పెక్టర్స్, 39 అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్స్, 246 హెడ్ కానిస్టెబుల్స్, 519 కానిస్టెబుల్స్, 62 డ్రైవర్లు ఈ స్టాఫ్‌ను తీసుకోవడానికి ప్రభుత్వం పరిశీలిస్తున్నది. వుయ్ ఆర్ ఎగ్జామినింగ్.

మిస్టర్ స్పీకర్ :- సింపుల్ క్వశ్చన్... అదనంగా పోలీసు స్టేషన్స్ మీరు క్రియేట్ చేస్తారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి :- 1989లో మంజూరు చేయడం జరిగింది. ఆ ఖాళీలను ఎప్పుడు భర్తీ చేస్తారు?

శ్రీ డి. శ్రీనివాస్ :-1989లో ఒక శాంక్షన్ చేయడం జరిగింది. వుయ్ ఎగ్జామినింగ్ ఇట్ డిపెండింగ్‌ఆన్ ది ఫైనాన్షియల్ ఇంప్లికేషన్స్.

శ్రీ ఎ. మాధవరెడ్డి :- ఎగ్జామిన్ చేసింది ఏమి ఉంది? గత సంవత్సరం తెలుగుదేశం ప్రభుత్వంలో మంజూరు చేయడం జరిగింది. ఇంకా ఫైనాన్షియల్ ప్రాబ్లెమ్ ఏమిటి? రిక్రూట్‌మెంట్ చేయడమే.....

శ్రీ డి. శ్రీనివాస్ :- శాంక్షన్స్ యూజ్ ఆన్‌ది పేపర్. ఫైనాన్షియల్ రిసోర్సెస్ టుబి కన్‌సిడర్డ్.

శ్రీ ఎ. మాధవరెడ్డి :- శాంక్షన్ చేశాక ఇంకా ఎగ్జామిన్ చేయడం ఏమిటి? సంవత్సరం అయింది. నాకు అర్థం కావడం లేదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- అధ్యక్షా, జంటనగరాలలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని, చిన్న పిల్లలు చదువుకునే పాఠశాలలు కూడా బాగా పెరిగాయి. అటువంటి స్థలాల్లో

ట్రాఫిక్ జవాన్లను గాని, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లను గాని నియమించడం గురించి మీరు ఆలోచిస్తున్నారా? ఎక్సిడెంట్లు బాగా పెరుగుతున్నాయి. వివిపి మూవుమెంటు జరిగినప్పుడు తప్పితే ట్రాఫిక్ జవాన్లుగాని, ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టరుగాని అక్కడ కనిపించరు. దీని విషయం మంత్రిగారు చెప్పాలి.

శ్రీ డి. శ్రీనివాస్ :- వారు ఇచ్చిన సూచన మేరకు అటువంటి ఇర్రెగ్యులారిటీస్‌గల పోలీసు కానిస్టేబుల్స్, ఆఫీసర్ల మీద చర్య తీసుకుంటాము.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కార్వాన్) :- అధ్యక్షా, ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్నప్పటికి కూడా ట్రాఫిక్ పోలీసు స్టేషన్స్ పెరగడం లేదు. నియమ నిబంధనలు లేకుండా ట్రాఫిక్ వారు లారీలను నగరంలో దినం మొత్తం వదులుతున్నారు. ఔట్ స్కర్ట్స్‌లో లారీ టెర్మినల్స్‌లో ఆపాలి. మధ్యలో వస్తే ఇక్కడ ఉన్న జనసాంద్రతకు ఇబ్బంది కలుగుతున్నది. దాన్ని అపడానికి ఏమి ప్రయత్నం చేస్తున్నారు. ఓల్డ్ సిటీలో ఉన్న జనాభాను చూస్తు న్యూ సిటీలో ఉన్న జనాభాతో సమానంగా ఉన్నది. ఎక్కడో ట్రాఫిక్ జవాన్‌గాని, ఎక్కడో సబ్ ఇన్‌స్పెక్టరు గాని ఉండరు. అక్కడ ట్రాఫిక్ పోలీసులు లేరు. ఓల్డ్ సిటీలో పెరిగిన జనాభాను తీసుకుంటే, చార్మినార్ నుండి ఫలక్‌నుమా, లంగర్ హౌసు, గోల్కొండ. డబీర్‌పుర, యాకుత్‌పురా ఏరియాలలో అసలు పోలీసులు నిలవడడం లేదు. వారి గురించి ఏమి ఆలోచిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ :- లారీలకు టైమింగ్స్ పెట్టి సిటీలోకి రావద్దు అంటున్నారు. ట్రాఫిక్ పోలీసు సిస్టమ్ ఓల్డ్ సిటీలో లేదంటున్నారు.

శ్రీ డి. శ్రీనివాస్ :- ట్రాఫిక్ పోలీసు స్టేషన్స్ చార్మినార్, చాంద్రాయణగుట్ట, యాకూత్‌పుర ఇతర చోట్ల శాంక్షన్ చేయడం జరిగింది. వాటి ఓపెనింగు కూడా జరిగిపోయింది. వేరీమచ్ ఫంక్షనింగ్. అంతేకాకుండా చాంద్రాయణగుట్టలో ఇదివరకే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఉన్నది. మెహిదీపట్నంలో కూడా ఉన్నది.

(ఇంటరప్షన్)

శ్రీ మహ్మద్ అమానుల్లా ఖాన్ :- అసలు లేనేలేదు. దేర్‌యీజ్ నో పోలీస్ స్టేషన్ ఎట్ చంద్రాయణ గుట్ట.. హీ యీజ్ మిస్ గైడింగ్...

(ఇంటరప్షన్స్)

మسٹر اسپیکر :۔ آپ منسٹر صاحب کو بولنے دیجیئے ۔ امان اللہ خان صاحب سے درخواست کرتا ہوں کہ وہ بیٹھ جائیں ۔ ایک نئے نوجوان منسٹر صاحب ہیں ان کا جواب سنیئے ۔

شری محمد امان اللہ خان :۔ میں چیالنج کرتا ہوں کہ چندرائن گٹہ میں کوئی ٹرافک پولیس اسٹیشن نہیں ہے ۔

مسٹر اسپیکر :۔ آپ بیٹھ جایئے ۔ میں آپ کو ضرور موقع دوں گا ۔

మిస్టర్ స్పీకర్ :- మినిష్టరు గారు, మీరు శాంక్షన్ అయింది, వర్క్ చేస్తున్నదని అంటున్నారు. అక్కడి రిప్రజెంటేటివ్స్ అంటున్నారు, పనిచేయడం లేదని, ఖచ్చితంగా చెప్పండి.. సపోజ్ శాంక్షన్ అయింది అనుకో, స్టాఫ్ పని... చేస్తుందా లేదా?..

శ్రీ డి. శ్రీనివాస్ :- శాంక్షన్స్ అయి ఉన్నాయి. ఇవి ఫంక్షన్ చేస్తున్నట్లు ఇన్‌పర్‌మేషన్ అబ్‌సల్యూట్‌గా ఉన్నది ఇక్కడ. వారి కోరిన మేరకు అవసరం అనుకుంటే, వాటిని. వెళ్లి చూస్తాము. వారి వెంబడి వెళ్తాను.

మిస్టర్ స్పీకర్ : లారీ వర్కింగ్ అవర్స్ ఏమిటి. పీక్ అవర్స్‌లో రావద్దు అంటున్నారు....

శ్రీ డి. శ్రీనివాస్ :- సిటీలో లారీ మూవ్‌మెంట్ పీక్ అవర్స్‌లో ఆల్‌రెడీ రెస్ట్రిక్షన్ చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :- బిట్వీన్ వాట్ టైమ్... మీ ఆఫీసర్స్‌ను అడగండి? దీజ్ ఆర్ పాసిబుల్ సప్లిమెంటరీస్. వారు పండుకుంటె ఎట్లా?

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :- రోజురోజుకు యీ జనాభా పెరుగుదల ట్రాఫిక్ సమస్యకు కారణం అన్నారు. దానితోపాటు రోడ్లు బాగాలేనందువల్ల కూడా. అది కూడా 9.10 ట్రాఫిక్ సమస్యకు రిలవెంటు. మూడవది ఎప్పుడు వర్షం పడినా..... ఒక అరగంట ఉ॥ వర్షం పడినా కూడా డ్రయినేజిబాగాలేనందు వల్ల జంటనగరాలలో ట్రాఫిక్ హెజార్డ్ వస్తుంది. రోడ్లు కూడా...

మిస్టర్ స్పీకర్ :- ఆ సబ్జెక్ట్ రూల్ 304 క్రింద వస్తుంది. అప్పుడు మీరు మాట్లాడవచ్చు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :-అప్పుడు రోడ్స్ రిలవెంటా అనేది అబ్జెక్షన్ వస్తుంది.

మిస్టర్ స్పీకర్ : నిన్న పార్టీ లీడర్స్ అందరూ నోటీసు ఇచ్చారు. బహుశా రేపు వస్తుంది.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :- దాని ఫేట్ ఎట్లా ఉంటుందో? కొన్ని వందల కార్లు నిన్న వర్షానికి ఆగిపోయాయి. ఇది ఇంపార్టెంట్ ఇష్యూ.

మిస్టర్ స్పీకర్ :-నిజమే. నేను మీతో విభేదించడం లేదు. కానీ ఆన్సర్ రాకపోవచ్చు. రేపయితే రావచ్చు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- లెట్ మి ట్రై మై లక్.

మిస్టర్ స్పీకర్ :- ఆల్‌రైట్. రోడ్స్ బాగాలేక ఇబ్బంది అవుతోందంటున్నారు. మంత్రిగారూ. చెప్పండి.

Sri D. Srinivas :- We have already answered the question, Sir, there is no point. Anyhow, I have got the information. Regarding the traffic

regulations the timings are 8.00 AM to 11.00 AM and 5.00 to 8.00 in the evening.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :- మన హైదరాబాదు పట్టణంలో ఉండే ట్రాఫిక్ పోలీసు చాలా ఇన్‌ఎఫెక్టివ్‌గా. నించున్న చోటే నించుని ఉంటారు.ఏమీ చెయ్యడం లేదు. ఇర్రెగ్యులర్‌గా పోయే వారి మీద చర్య తీసుకోవడం లేదు. మెడ్రాస్, బాంబే, బెంగుళూరు నగరాలతో కంపేర్ చేస్తే, ట్రాఫిక్ రెగ్యులేషన్ ఉందా లేదా అను అనుమానం వస్తోంది. ఈ విషయం ప్రభుత్వం యొక్క దృష్టికి వచ్చిందా? వస్తే వారు ఎఫెక్టివ్‌గా పని చేసేందుకు తీసుకోబోయే చర్యలేమిటి?

మిస్టర్ స్పీకర్ :- ఉన్నవారు సరిగ్గా పనిచెయ్యడం లేదంటున్నారు. ఎట్లాఅయితే చేస్తారు? చర్య తీసుకుంటారా అంటున్నారు చెప్పండి? స్పెసిఫిక్‌గా ఉంటే ఫలానా చోట అని చెబితే, చర్య తీసుకుంటాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురము) :- ట్రాఫిక్ పోలీసు అసలు పని చెయ్యడం లేదు అంటే నర్సిరెడ్డిగారు ఉదయం గం. 8.30కు ఎట్లా అసెంబ్లీకి రాగలరు?

Sri D. Srinivas :- If it is not a general statement we will take action. If there is anything specific we will take action on that.

శ్రీ సి. నర్సిరెడ్డి :- నేను నా మోటారు కారును దాదాపు 40 సంవత్సరాల నుంచి నడుపుతున్నాను. నాకు చాలా అనుభవం ఉంది.It is not a general thing sir.

మిస్టర్ స్పీకర్ :- మీకు లాస్ట్ సప్లిమెంటరీ ఇస్తాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :- బాంబే, బెంగుళూరు, మెడ్రాస్‌లతో కంపేర్ చేస్తు మన వద్ద సిటీ ట్రాఫిక్ సిస్టం ఇర్రెగ్యులర్‌గా ఉంది. అందరికి తెలిసినదే. మంత్రిగారు కూడా మోటారు నడపగా చూశాను. అన్నీ వారికి తెలుసు. తెలియదని కాదు. జనరల్‌గా చెప్పడం కాదు. ఏమయినా ఇన్‌ఎఫెక్టివ్‌నెస్‌ని దూరం చేసే ప్రతిపాదన ఉందా? ఆలోచిస్తున్నారా? చెప్పండి.

Sri D. Srinivas :- I am so much grateful to the Hon'ble Member, Sir that he has not called the traffic police totally ineffective. Compared to Bombay, Bangalore and Madras he said and we will try our best to do as much as possible.

شری محمد امان اللہ خان :۔ اسپیکر صاحب، منسٹر صاحب نے کہا کہ اسمیں سکندرآباد بھی شامل ہے۔ آپ کے ذریعہ میں یہ بتانا چاہتا ہوں کہ شہر حیدرآباد اور سکندرآباد دونوں کی آبادی ملاکر اولڈ سٹی میں ۴۵ فیصد آبادی نئی سٹی میں ۵۵ فیصد آبادی

ہے۔آپ نے جو اعداد و شمار بتائے ہیں اسمیں بڑی ناانصافی ہے۔عوام کے منتخب نمائندوں پر مشتمل ایک اڈوائزری کمیٹی بنائی جائے ....

శ్రీ డి. శ్రీనివాస్ :- వారు సూచించిన రెండు ప్రతిపాదనలు కూడా పరిశీలిస్తాను.

ఎ.పి. కళాశాల సర్వీసు కమిషన్

104 -

*2523 - సర్వశ్రీ **బి. బాల్‌రెడ్డి, ఆర్. ఉపేంద్రనాథ్ రెడ్డి (ఆలంపూర్), బి. రాజేశ్వర రావు (వర్ధన్నపేట), వి. జయపాల్ (పర్కాల) సిహెచ్. విద్యాసాగరరావు, పి. నాగేశ్వరరావు (భద్రాచలం) మహమ్మద్ రజబలి (సుజాతనగర్)**:- ఉన్నత విద్యా శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) 1985 సంలో ఆంధ్రప్రదేశ్ కళాశాల సర్వీస్ కమిషన్‌ను ప్రారంభించిన నాటి నుండి ఇంతవరకు ఒక్క లెక్చెరర్ లేక ప్రిన్సిపాల్ పదవి కూడా భర్తీ చేయబడని విషయం వాస్తవమేనా;

(ఆ) 1988సం. ఫిబ్రవరిలో ప్రాతపరీక్ష, 1989 సం. ఆగస్టులో ఓరల్ పరీక్ష నిర్వహింపబడిన లెక్చరర్ పదవుల నియామకం గూర్చి పరిశీలించుటకు ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, సదరు ఉప సంఘం చేసిన సిఫార్సు లేవి : అందుకై తీసికొన్న చర్యయేమి;

(ఈ) ఎ.పి. కళాశాల సర్వీస్ కమిషన్ ప్రారంభం నాటి నుండి ఒక్క నియామకం కూడా చేయలేకపోయినందున ఖర్చు పొదుపు చేయడానికి దానిని ఎత్తివేయుటకు ప్రభుత్వం యోచిస్తారా?

(ఉన్నత విద్యాశాఖమంత్రి) శ్రీ ఎన్. జనార్దన్‌రెడ్డి :- (అ) లేదండీ. ఆంధ్రప్రదేశ్ కాలేజ్ సర్వీసు కమిషను నిర్వహించే రిక్రూట్‌మెంటు పరీక్షలకు హాజరవ్వనవసరం లేకుండా తమ సర్వీసులను రెగ్యులరయిజం చేయాలనే పార్టు టైం లెక్చరర్ల కోరికను పరిశీలించడానికి ఒక ఉప సంఘాన్ని ఏర్పాటు చేయడమైనది.

(ఆ) ఆ సిఫారసులను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

(ఇ) లేదండీ.

శ్రీ పి. నాగేశ్వరరావు :- అధ్యక్షా, మొదటి ప్రశ్నకు సమాధానంగా లేదు అని అన్నారు. భర్తీ చేయబడని మాట వాస్తవమా అంటే అవును అని అనాలి. లేదు అన్నారు కనుక ఒకవేళ

ఏమయినా రిక్రూట్‌మెంట్ చేశారా? ప్రశ్న తప్పుగా ఆన్సర్ చేశారు. లేదు అని సమాధానం ఇచ్చారంటే ఏమయినా భర్తీ చేశారా? చేస్తే చెప్పమనండి. ఎంతమందిని చేశారు? ఉపసంఘాన్ని వేస్తే, సిఫార్సులు చేసిందన్నారు. అవేమిటి?

శ్రీ కె. రోశయ్య :- డిగ్రీ కాలేజీలకు 49 మంది ప్రిన్సిపాల్‌ను రిక్రూట్ చెయ్యడం జరిగింది. జూనియర్ కాలేజీలకు 13 మందిని, బి.ఇడి కాలేజీలకు ఇద్దరు ప్రిన్సిపాల్స్‌ని రిక్రూట్ చేశాము. ఓరియంటల్ కాలేజీకి ఒక పోస్టులో, రెసిడెన్షియల్ కాలేజీలకు నాలుగు పోస్టులకు ప్రిన్సిపాల్స్‌ని రిక్రూట్ చేయడము జరిగింది. 454 మంది లెక్చరర్‌లని రిక్రూట్ చేశాము. మొత్తం 647 రిక్రూట్ చెయ్యబట్టే, సమాధానంలో ఒక్క లెక్చరర్ లేక ప్రిన్సిపాల్ పదవి కూడా భర్తీ చెయ్యబడని మాట వాస్తవమేనా అంటే లేదు అని చెప్పాము.

శ్రీ పి. నాగేశ్వరరావు :- కశాశాల సర్వీసు కమిషన్ ద్వారా కాదు. ఎవరు రిక్రూట్ చేశారు.

(సమాధానం లేదు)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, కాలేజ్ సర్వీస్ కమిషన్‌ను మంచి ఉద్దేశంతో 1985 సంవత్సరంలో తెచ్చినా, ఇంతవరకూ దీని ద్వారా రిక్రూట్‌మెంట్స్ కాలేదనే అభిప్రాయం మాకుంది. మంత్రిగారు క్రొత్తగా ఆన్సర్ ఇచ్చారు. ఇటీజ్ న్యూ ఫర్ అజ్. మంత్రిగారికి ధన్యవాదాలు. కాలేజ్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు హాజరు అయ్యే అవసరం లేకుండా, పార్ట్ టైం లెక్చరర్స్‌ని రెగ్యులర్ చేయడానికి గాను వారి కోరికలను పరిశీలించడానికి ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ధన్యవాదాలు. 5 వేల మంది పార్ట్ టైం లెక్చరర్లని సంతోషపరచాలని నా మనవి. ఉపసంఘం వివరాలను దాటేసి, ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు. ఆ వివరాలను దయచేసి సభలో ఉంచుతారా? మా వద్దకు చాలా మంది స్త్రీలు, పురుషులు వివిధ ప్రాంతాల లెక్చరర్లు వచ్చారు. 7 సంవత్సరాలుగా పార్ట్‌టైం లెక్చరర్స్‌గా పనిచూస్తూ గంటకు రు. 20 చొప్పున జీతం తీసుకుంటూ నానా బాధలూ పడుతున్నారు. వారి జీవితాలకు సంబంధించిన ప్రశ్న. 5 వేల మంది ఉన్నారు. వారి జీవితాలతో ముడిపడి ఉన్న ప్రశ్న కనుక దయచేసి తొందరపడకుండా తమరు సమాధానం ఇప్పించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- దయచేసి సప్లిమెంటరీ అడగండి. అప్పుడే గం. 9.30 అయింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- ఇదివరకే రెండు జీ.వోలు ప్రభుత్వం ఇచ్చింది. జీ.వో.ఎం.ఎస్.నెం. 122, 413. కాలేజీలలో పనిచేస్తున్న లెక్చరర్స్‌కు ఎటువంటి టెస్ట్ లేకుండా పర్మనెంట్ చెయ్యడానికి ఆ జీ.వోలు ఇచ్చారు. వారు రిప్రజంటేషన్స్ ఇచ్చారు. ఆ ప్రకారంగా ప్రయివేటు, గవర్నమెంటు కాలేజీలలో పార్ట్‌టైం లెక్చరర్లుగా పనిచేస్తున్న వారందరికి రెగ్యులరైజ్ చెయ్యడానికి వెంటనే హామీ ఇస్తారు? ఎంతకాలంలో చేస్తారు? ఆ జీ.వోలు. మీకు పంపుతున్నాను.

(కాపీలు అందజేసారు)

9.20 ఉ. **Mr. Speaker** : I am helpless. It is nearing 9.30. Please put the supplementary.

Sri Ch. Vidyasagara rao :- Let the Minister tell about G.Os No. 122 and 413. నేను ఇదివరకే మీ దృష్టికి తీసుకువచ్చాను.

Sri N. Janardhan Reddy :- As I mentioned in my answer, a Sub-Committee has been constituted and it has given some recomendations to overcome the problems. The report is being examined by the Law Department and various other Departments. It the practice that always when there is a committee report, unless it is examined throughly by the Government, it is not going to be implemented. But, anyway, we are going to solve the problem, as Mr. Vidyasagar Rao has mentioned. He is now telling that the figure is not that much of five thousand or so. We do not have an account of the Part-time Lecturers. It may be around two thousand. May be, this way or that way. But, we are trying our best to help them.

Sri Ch. Vidyasagara rao :- I have mentioned already two G.Os Sir.

Mr. Speaker :- I repeatedly request Hon'ble Members that unless a Minister completes his answer, do not interrupt in between. You try to catch my eye and save time. I will come to you. Do not argue with me.

Sri Ch. Vidyasagar Rao :- I am not at all arguing with you sir, I am ascertaining my right రెండు జి.ఓ.లు ఉన్నాయి. మీరు ఇంత సీరియస్‌కు వస్తే.. I will resume my seat. Pursuant to this G.O., I want to know whether you are taking any steps.

Sri N. Janardhan Reddy :- Sir, all these G.Os have been superseded by the appointment of College Service Commission under that Act. So, no further orders were issued by the Government after constituting the College Service Commission by this House.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి) :- అధ్యక్షా మంత్రిగారు ఓరియంటల్ కాలేజీలలో ఒక ప్రిన్సిపాల్‌ను రిక్రూట్ చేసామని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న ఓరియంటల్ కాలేజెస్‌లో సగం పైగా మూసివేస్తున్నారు. అందులో పనిచేస్తున్న ప్రిన్సిపాల్స్‌కూ, లెక్చరర్లకూ ఎక్కడో ఒకచోట ఉద్యోగాలు చూపించాలి. కాబట్టి మళ్లీ ఫ్రెష్ అపాయింట్‌మెంట్ ద్వారా ప్రిన్సిపాల్స్‌ను తీసుకోవడంలో అర్థం ఏమిటి?

మిస్టర్ స్పీకర్ :- అది రిలవెంటా రాజుగారూ?

శ్రీ డి. శివరామరాజు :- ఎస్ సర్. ఓరియంటల్ కాలేజీలలో ప్రిన్సిపాల్స్‌ను అపాయింట్ చేసామన్నారు. అపాయింట్ చేసిన దానిలో.....

Sri N. Janardhan Reddy :- We have appointed.

శ్రీ డి. శివరామరాజు :- అంతేకాదు సర్ ఆన్సర్ . ప్రాపర్‌గా రావాలి కదా?

Mr. Speaker :- Again, I am unhappy ఆటోమ్యాటిక్‌గా రెండవసారి అడిగే హక్కు లేదు. మీకు ఛాన్స్ ఇచ్చాను. మళ్లీ నేను పిలిచే వరకూ లేవకూడదు. కంటిన్యుయస్ డిబేట్‌లోకి కన్వర్ట్ చేస్తే ఎట్లా? మళ్లీ అడిగేది ఉంటే తరువాత అడగండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, 1985వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ కాలేజీ సర్వీస్ కమిషన్ కొంతమందిని రిక్రూట్ చేసామన్నారు. దేని ద్వారా చేసారు? కాలేజీ సర్వీస్ కమిషన్ ద్వారా చేసారా? ఏ రకంగా చేసారు? ఇవ్వాళ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం రాలేదు. అదేమంటే ఏ.పి. కళాశాల ప్రారంభం నాటి నుండి ఒక్క నియామకం కూడా చేయలేకపోయినందుకు ఖర్చుపోదుపు చేయడానికా లేక దేనికి ఉన్నారూ అన్న ప్రశ్నకు సరయిన సమాధానం రాలేదు. ఒకవేళ దాని ద్వారా చేయనట్లయితే అది ఎందుకు? ఆ అదనపు ఖర్చు ఎందుకు భరించాలి? దానిని రద్దు చేస్తారా? మంత్రిగారు మొట్టమొదట వాగ్దానం చేసిన సందర్భంలో 5.6 సంవత్సరాలుగా పార్ట్ టైం లెక్చరర్సుగా పనిచేసే వాళ్లు ఎవరియతే ఉన్నారో వాళ్లకు ఏ రకమయిన పరీక్షలు నిర్వహించనందున ఏజ్ బార్ అయ్యే పరిస్థితి ఉంది. రెండు సంవత్సరాలుగా పనిచేసిన వాళ్లను తీసుకోవాలంటూ విజ్ఞప్తులు అందాయి అన్నారు. దానిని తప్పనిసరిగా పరిశీలిస్తారా? ఈ మూడు ప్రశ్నలకూ జవాబు కావాలి.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి :- వారు అడిగిన మొత్తం సర్వీసు కమిషన్ క్రింద వస్తారా అంటే లేదండీ అని జవాబు ఇచ్చాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- తమరు కొన్ని రిక్రూట్ చేసామన్నారు. ఎవరి ద్వారా చేసారు?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :- ఏ.పి. ఎడ్యుకేషన్ సర్వీస్ కమిషన్ ద్వారానే చేసాము. అదే నేను చెప్పాను. వేరేగా చేయలేదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- కాలేజీ కమిషనరేట్ ఏర్పాటు చేసారు. 1987లో దాని ద్వారా పరీక్షలు కూడా నిర్వహించింది. దాని ద్వారా చేస్తామన్నారు. ఇప్పుడు ఎందుకు చేయడం లేదు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :- అక్షరాలా దాని ద్వారానే చేసింది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- మూడవ ప్రశ్నకు సమాధానం రాలేదు.

మిష్టర్ స్పీకర్ :- ప్లీజ్ బేర్ విత్‌మి. ఒక్క నిముషం ఆగండి. ఒకేసారి మూడు సప్లమెంటరీలు అడగడం వల్ల ప్రయోజనం కనపడడం లేదు. కనుక ఒక్కేటే అడిగి కూర్చోండి. మళ్లీ ఇంకోసారి ఇంకొకటి అడగవచ్చు. అప్పుడు సరయిన లైన్‌లో పోతుంది. మీరు మళ్లీ ఛాన్స్ వస్తుందో రాదోనని ఎక్యుమలేటెడ్ సప్లమెంటరీస్ వేయడం వల్ల అది మా భాషలో గడబిడ అయిపోతుంది.

శ్రీ పి. నర్సిరెడ్డి :- నేను సింపుల్‌గా అడుగుతున్నాను. కొన్ని వేల సంఖ్యలో వేకెన్సీస్ అలాగే ఉంచుతున్నారు. దానికి కారణం ఏమిటి కొన్ని ప్రాంతాలలో కర్నాటక నూకెండ్‌లో ఉన్నటువంటి ప్రాంతాలలో క్వాలిఫైడ్ వర్సన్స్ దొరకడం లేదు. పార్ట్ టైం లెక్చరర్స్ కూడా

దొరకడం లేదు. ఉదాహరణకు మక్తల్, నారాయణపేట ఇటువంటివి బాగా బ్యాక్‌వర్డ్ ఏరియాస్ ఉన్నాయి. పార్ట్‌టైం లెక్చరర్స్ కూడా దొరకక చదువు చెప్పలేకపోతున్నారు. అక్కడ జీరో రిజల్ట్ వస్తున్నాయి. దానిని గురించి ప్రభుత్వం ఏమి ఆలోచన చేస్తున్నది.

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి :- దాని గురించి సత్వరమే చర్యలు తీసుకుంటాము. చరిత్ర చూస్తే తమకే తెలుస్తుంది. ఎందువల్ల, ఎవరివల్ల బ్యాక్‌లాగ్ ఉన్నది తెలుస్తుంది. సర్వీస్ కమిషన్ 1985లో గైడ్‌లైన్సు నిర్ణయించడం జరిగింది. 1986లో జూన్‌లో కమిషన్ అపాయింట్ చేసారు. 1986లో రూల్స్ ఫ్రేమ్ చేసారు. 1987 మేలో వేకెన్సీస్ ఎన్నో తెలుసుకున్నారు. 1987 జూన్‌లో నోటిఫై చేసారు. అక్టోబర్ 1987లో అప్లికేషన్స్ స్క్రూటినీ చేయడం జరిగింది. ఇవన్నీ జరిగిన తరువాత 1989 సెప్టెంబర్‌లో ఓరల్ టెస్టులు కూడా అయ్యాయి. కానీ అప్పటి గవర్నమెంటు ఫిబ్రవరి 1990లో ఓరల్ ఇన్‌స్ట్రక్షన్స్‌తో రిక్రూటిమెంటు అంతా ఆపుచేసారు. తరువాత ఈ ప్రభుత్వం వచ్చింది. తమరు చెప్పినట్లు కాలేజీలలో లెక్చరర్లు లేరు. చాలా మంది ఉపాధ్యాయులు 5,6 సంవత్సరాలు ఉద్యోగాల చేసి గంటకు రూ. 20లు తీసుకుంటూ పర్మనెంటు అపాయింట్‌మెంటు కాకుండా ఉండటం బాగాలేదని సత్వరమే చర్యలు తీసుకుని ఇప్పుడు ఫస్ట్ బ్యాచ్‌గా మొదలు పెట్టడం జరిగింది. పెద్దల బోడేపూడి వెంకటేశ్వరరావుగారికి ఇంకా తెలియలేదు. మొన్ననే 454 మంది జూనియర్ లెక్చరర్స్‌ను అపాయింట్ చేయడానికి ఉత్తరువులు అయ్యాయి. ఇప్పుడు మళ్లీ జూనియర్ లెక్చరర్సు ఎన్ని ఖాళీలు ఉన్నాయో తెలుసుకుని వాటిని కూడా భర్తీ చేయడానికి ప్రయత్నిస్తాం. జూనియర్ కాలేజీ లెక్చరర్లకు డిగ్రీ కాలేజీలకు ప్రమోషన్ ఇవ్వడానికి నేషనల్ ఎడ్యుకేషన్ టెస్ట్‌పాస్ కావాలి. ఆ టెస్టులు కూడా ఈ సర్వీసు కమిషన్ ద్వారా నిర్వహించి ఆ చర్యలూ చేస్తున్నాము. ఈ రిజల్ట్ అన్నీ అయిన తరువాత వేకెన్సీలు ఎన్ని ఉన్నాయో తెలుసుకుని వాటిని అన్నిటినీ పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఇవన్నీ కూడా త్వరలో యుద్ధప్రాతిపదిక మీద చేసి అటు విద్యార్థులకూ, ఇటు ఉపాధ్యాయులకూ సర్దుబాటు చేసే ఉద్దేశ్యంతో సత్వర చర్యలు తీసుకుంటున్నాము. ఇది రద్దు చేయాలని లేదు. కాని అవసరమయిన మార్పులు సర్వీసు కమిషన్ రూల్సులో వేయడానికి అవకాశం ఉంటుందో వాటిని చేసి త్వరగా ప్రాసెస్ జరిగేట్లు చూస్తాము.

డాక్టర్ డి. వెంకటేశ్వర రావు (పరుచూరు) :- అధ్యక్షా, ఈ పార్ట్ టైం లెక్చరర్సుని రెగ్యులర్‌గా చేసే విధానంలో సర్వీసు కమిషన్ ఉన్నప్పుడు, దానిలో పరీక్షకు కూర్చోకపోయినా, రద్దుచేయకపోయినా పార్ట్‌టైం వారిని రెగ్యులర్ చేయడానికి చాలా చట్టపరమయిన ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది. దానిలో చాలా మంది బలయ్యే పరిస్థితి ఉంది. ఆ విధమయిన అనిశ్చిత పరిస్థితి కాంట్రడిక్ట్‌గా ఉంది. ఒక ప్రక్క రెగ్యులరైజ్ చేస్తూ, ఇంకో ప్రక్క సర్వీస్ కమిషన్ ఉంటే చాలా అనిశ్చిత పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉంది. దాదాపు 70, 80 కాలేజీలు అన్‌ఎయిడెడ్‌గా ఉన్నాయి. అవన్నీ గవర్నమెంటు నిబంధనలు పూర్తి చేసినప్పటికి ఎయిడ్ ఇవ్వనందువల్ల అలాగే ఉన్నాయి. దానిలో 7,8 సంవత్సరాల నుంచి పని చేసిన వాళ్లను దీనిలో ఎక్కడ పొందుపరుస్తారు. ఇటు పార్ట్‌టైం, అటు సర్వీస్ కమిషన్‌కు కూర్చునే పరిస్థితి కాదు. 7.8

సంవత్సరాల నుంచి పనిచేస్తున్న వారిని ఏ విధంగా రెగ్యులరైజ్ చేస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

Sri N. Janardhan Reddy :- These are the facts, which Mr. Venkateswara Rao stated. To overcome them, we are trying to come out with some legislation in this House. Most probably in the present session itself, if you permit, sir. అందువల్ల ఎన్నో బాధలున్నాయి. బాధలు సృష్టించబడ్డాయి. ఆ బాధలు అన్ని తప్పించుకోవడానికే ఎయిడెడ్ కాలేజీలను, సర్వీసు కమిషన్ లోంచి తీసి వేయడానికి ఏమయిన వీలున్నదేమో ఆలోచిస్తున్నాము. డిగ్రీ కాలేజీ లెక్చరర్లు 6 లక్షల మంది ఎంప్లాయీస్ ఉంటే దానిలో 3 లక్షల మంది టీచర్లు ఉన్నారు. వారిని సర్వీస్ కమిషన్ ద్వారా రిక్రూట్ చేయడమే కాకుండా, ట్రైనింగ్, రీసెర్చి, టీచర్స్ రిక్రూట్‌మెంటే కాకుండా ఇవన్నీ కూడా చేసి సర్వీస్ కమిషన్ ఎఫెక్టివ్‌గా బాగా చేయడానికి తీసుకురావాలని దానిని త్వరగా ఇంప్లిమెంటు చేయాలనీ ఆలోచిస్తున్నాము.

బోధన్ పట్టణంలో బస్ స్టేషన్

105 -

9.30 ఉ. *1525- శ్రీ కె. రమాకాంత్ (బోధన్) :- ఆర్థిక, రవాణాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) బోధన్ పట్టణంలో పక్కా బస్ స్టేషన్ నిర్మాణం నిమిత్తం 1976వ సంవత్సరంలో పునాదిరాయి వేయబడిన విషయం వాస్తవమేనా:

(ఆ) సదరు బస్‌స్టేషన్ నిమిత్తం సేకరించబడిన భూమి స్వంతదారులు కోర్టులో దావా వేసినందువల్ల గత 14 సంవత్సరాలు ఆ స్థలం వివాదములోనున్న విషయం కూడా వాస్తవమేనా:

(ఇ) అయినచో, క్రొత్తస్థలాన్ని ఎంపిక చేసి, బస్-స్టేషన్‌ను నిర్మిస్తారా?

(ఈ) సదరు బస్- స్టేషన్ నిర్మాణపు పనిని ఎప్పటిలోగా ప్రారంభించి, పూర్తిచేస్తారు?

రవాణాశాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య) :- (అ) అవునండి.

(ఆ) అవునండి.

(ఇ) సేకరించడానికి ఉద్దేశించిన 15.16 ఎకరాలలో 9.04 ఎకరాల భూమిని మాత్రమే కార్పొరేషన్ సేకరించింది. సేకరించిన 9.04 ఎకరాల భూమికి ముందు భాగంలో వున్న 6.12 ఎకరాల స్థలం మాత్రం తగాదాలో ఉంది. అందువల్ల 6.12 ఎకరాల భూమిని కొత్తగా సేకరించడం కోసం సంస్థ 1989 నవంబరులో ప్రతిపాదించింది. పై పరిస్థితి దృష్ట్యా బోధన్ వద్ద బస్‌స్టేషన్ కొనం సంస్థ క్రొత్త స్థలాన్ని ఎంపిక చేయలేదు.

(ఈ) 6.12 ఎకరాలు విస్తీర్ణం గల భూమి లభ్యమైన వెనువెంటనే, నిజామాబాద్ జిల్లా, బోధన్ వద్ద బస్‌స్టేషన్ నిర్మాణం ప్రారంభించడానికి సంస్థ చర్యను తీసుకొంటుంది.

శ్రీ కె. రమాకాంత్ :- గత 14 సంవత్సరాలుగా ఇదే జవాబులు వింటూ వచ్చాము. వివాదంలో గల భూమిని సేకరించి. పక్కా బస్‌స్టాండ్ నిర్మిస్తామని 14 సంవత్సరాలుగా చెబుతున్నారు. 80 వేల జనాభా గల పట్టణంలో రోజుకు రూ. 1.60.000 కలెక్షన్ ఉంటుంది. రోజుకు 200 బస్సులు.....

మిస్టర్ స్పీకర్ :- మీరు సమాధానం చదవండి అందులో నుంచి ఉత్పన్నం అయ్యే ప్రశ్నలు వెయ్యండి.

శ్రీ కె. రమాకాంత్ :- వారు సేకరించిన భూమిలో ఎటువంటి వివాదం లేకుండా 4 ఎకరాలకు పైగా ఉంది. దానిలో టెంపరరీ బస్ షెల్టర్ ఉంది. అక్కడ పక్కా బస్‌స్టాండ్ నిర్మాణానికి చర్య తీసుకుంటారా? మూడు నెలల క్రితం ఎం.డి.ని కలిస్తే రూ. 33 లక్షలు మంజూరు చేశామన్నారు. ఇది వాస్తవమా ?

శ్రీ కె. రోశయ్య :- సమాధానంలో కూడా వివరించాను. 1 ఎకరం 19 కుంటలు గోడకి ఆనుకుని ముందు ఉంది. మనం సేకరించిన భూమి వెనక్కి ఉంది. దానిలో మనం ప్లాన్ చేసిన ప్రకారం బస్ స్టాండ్ కట్టాలంటే ఇది కూడా తీసుకోవాలి. భూమి యజమానులతో స్వయంగా వారు మాట్లాడి వారిని ఒప్పిస్తే. ఈ కార్యక్రమం త్వరగా పూర్తవుతుంది. ఇందుకు వారు సహాయపడాలి అని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- కోర్టు స్టేని కన్‌సర్న్ అడ్వకేటుతో వెకేట్ చేయించడానికి ప్రయత్నించమనండి. సరిపోతుంది.

శ్రీ కె. రోశయ్య :- అట్లా చెబుతాము. సాధ్యమయినంత త్వరగా వెకేట్ చేయించే ప్రయత్నం మా వైపు నుంచి చేస్తాము.

రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీలో ప్రేలుడు

106 -

* 1706-(ఎల్)- **శ్రీ ఎం. కోదండరెడ్డి :-** కార్మిక, ఉపాధికల్పన శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) 1989 అక్టోబరులో రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీలో ప్రేలుడువలన ఆరుగురు కార్మికులు మరణించిన విషయం వాస్తవమేనా :

(ఆ) అందుకు తగిన భద్రతాచర్యలు లేకపోవుటయే కారణమన్న విషయం కూడా వాస్తమేనా :

(ఇ) చనిపోయిన వారి సమీప బంధువులను ఎక్స్‌గ్రేషియా చెల్లించినారా:

కార్మిక, ఉపాధికల్పనశాఖ మంత్రి (శ్రీ జె. చిత్తరంజన్‌దాస్):- (అ) అవునండీ.

(ఆ) అవునండీ.

(ఇ) అవునండీ.

శ్రీ ఎం. కోదండరెడ్డి :- అధ్యక్షా, ఈ సంఘటనకు బాధ్యులయిన వారి మీద ఏమయినా చర్య తీసుకున్నారా? ఇక ముందు ఇటువంటి సంఘటనలు జరగకుండా ఏమయినా చర్య తీసుకోబోతున్నారా?

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ :- అక్కడ ప్రమాదం జరిగిన తరువాత ....

మిస్టర్ స్పీకర్ :- హ్యూమన్ ఫెయిల్యూరా? మెషిన్ ఫెయిల్యూరా?

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ :- హార్ట్ ఎయిర్ పైప్‌లైన్ బర్స్టింగ్ జరిగి ప్రమాదం జరిగింది. మెషిన్ ఫెయిల్యూర్, టెక్నికల్ డిఫెక్ట్. దానికి గాను ఒక ఇంజనీర్‌ని, ఒక ఆపరేటర్‌ను సస్పెండ్ చేశాము. ఎంక్వయిరీ కండక్ట్ చెయ్యడానికి ఎం.డి. ఇండస్ట్రియల్ డిపార్ట్‌మెంట్ సెక్రెటరీతో మాట్లాడి కమిటీ వేశారు. వారు ఈ మధ్యనే రిపోర్టు ఇచ్చారు. అది సెక్రెటరీ వద్ద ఉంది. ఈ ప్రమాదం తరువాత ముందు జాగ్రత్త చర్యలు చాలా తీసుకున్నాము. ఇది చాలా పెద్ద సబ్జెక్ట్. ఇక ముందు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నాము.

శ్రీ పి. జవార్ధన రెడ్డి :- రిపబ్లిక్ ఫార్జ్‌లో యాక్సిడెంట్ అయినప్పుడు - అప్పుడూ ఇప్పుడూ కూడా నేను యూనియన్ ప్రెసిడెంటును. ఇది చాలా పెద్ద కంపెనీ. ఇండస్ట్రీలో సేఫ్టీ ఉందా లేదా అన్నది చీఫ్ ఇన్స్‌పెక్టరేటు, ఫ్యాక్టరీను టేకప్ చేశారా? లేక చేస్తున్నారా? ఈ ప్రమాదం ఎట్లా జరిగింది? చనిపోయిన వారికి ఏమయినా ఎక్స్‌గ్రేషియా ఇచ్చారా? దీనికి బాధ్యులెవరు? 6గురు చనిపోతే బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టారా? ముఖ్యంగా ఫ్యాక్టరీ ఎం.డి. బాధ్యులు. వారి మీద ప్రభుత్వం ఏమయినా చర్య తీసుకుందా? క్రిమినల్ కేసు పెట్టారా? ప్రాసిక్యూషన్ చేశారా లేదా?

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ :- ఈ ప్రమాదం జరిగిన తరువాత దానికి బాధ్యులైన ఇంజనీర్‌ను, ఆపరేటర్‌ను సస్పెండ్ చేశాము. తరువాత నిపుణుల కమిటీ ఇండస్ట్రియల్ డిపార్ట్‌మెంటు సహాయంతో వేశాము. రిపోర్టు కూడా ఈ మధ్యనే వచ్చింది. సెక్రటరీకి సబ్మిట్ చెయ్యడం జరిగింది. ఆ రిపోర్టు తెప్పించుకుని, ఏ విధంగా చర్య తీసుకోవాలి అనేది ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఈ ప్రమాదంలో 13 మంది గాయపడ్డారు. 6గురు చనిపోయారు. వారికి ఒక్కొక్కరికి రూ. 1 లక్ష, 43 వేల 800 చొప్పున ఇచ్చాము. మామూలుగా రూ. 70 వేలు కాంపెన్‌సేషన్ క్రింద ఇస్తాము. లేబర్ డిపార్ట్‌మెంటు ఇవ్వాల్సి వుండడంతో రూ. 1.43.800/- ఇచ్చాము. చనిపోయిన వారి భార్యలకు అందరికీ ఉద్యోగాలిచ్చాము.

శ్రీ పి. జవార్ధన రెడ్డి :- చిన్న క్లారిఫికేషన్.

మిస్టర్ స్పీకర్ :- తరువాత ఇస్తాను.

శ్రీ ఎ. మాధవ రెడ్డి :- ఈ యాక్సిడెంటు వల్ల ఉత్పత్తి తగ్గిన మాట వాస్తవమా? దీని వల్ల కోట్ల రూపాయల నష్టం జరిగిన మాట వాస్తవమా? ఈ నష్టాన్ని భర్తీ చెయ్యడానికి ఏమి

చర్యలు తీసుకున్నారు. ఉత్పత్తి ఎంత అవుతుంది? ఎంత తగ్గింది? దానిని భర్తీ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు.

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ :- కొంత ఎఫెక్ట్ అయింది. అది సరిచేయబడింది. ఎంత ఉన్న లెక్కలు ఇప్పుడు నా వద్ద లేవు. లేబర్ డిపార్ట్‌మెంట్ వద్ద ఉన్నాయి.

శ్రీ ఎ. మాధవ రెడ్డి :- ప్రొడక్షన్ ఎంత తగ్గిందో చెప్పకపోతే ఎట్లా? ఎంత నష్టం వచ్చింది? ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ ఎంత? ఎంత ప్రొడక్షన్ ఉంది అనేది చెప్పకపోతే ఎట్లా? నష్టాన్ని భర్తీ చెయ్యడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంది?

మిస్టర్ స్పీకర్ :- మంత్రిగారూ, చెప్పగలరా?

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ :- ఇప్పుడు నా వద్ద సరైన లెక్కలు లేవు. లేబర్ డిపార్ట్‌మెంటు వరకూ తెచ్చాము. ఈ ప్రశ్న వరకే సమాచారం ఉంది.

మిస్టర్ స్పీకర్ :- మంత్రిగారూ, ఇది పాజిబుల్ సప్లిమెంటరీస్. వివరాలు కావాలని మీ అధికారులను అడగండి. ఈ రకంగా చెప్పడం ఇవాళ మొదటిసారి కాదు. ఉదయం నుండి ఇది మూడోసారి. మీ అధికారులను టోటల్ ఇన్‌ఫర్మేషన్ పర్ఫిష్ చెయ్యమనండి. మీ ఆఫీసర్స్‌ని ఎలర్ట్ చెయ్యండి.

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ :- ఇది ఇండస్ట్రియల్ డిపార్ట్‌మెంట్ పని. క్వశ్చన్ లేబర్ డిపార్ట్‌మెంట్‌కు వచ్చింది.

మిస్టర్ స్పీకర్ :-మీ సెక్రటరీ, ఇండస్ట్రీస్‌తో మాట్లాడి సమాచారం తెప్పించి రికార్డులో పెట్టలేదా?

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ :- వెంటనే తెప్పిస్తాము. ఇంతవరకూ తేలేదు. సభ్యులకు అందచేస్తాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :-మంత్రిగారు సరిగ్గా నా ప్రశ్నలకు సమాధానం చెప్పలేదు. ఏదయినా ఫ్యాక్టరీలో యాక్సిడెంట్ అయితే...

మిస్టర్ స్పీకర్ :- ప్రాసిక్యూషన్ రిపోర్టు వచ్చిందని, అవసరమయితే.....

శ్రీ పి. జనార్ధన రెడ్డి :- ఎంక్వయిరీ రిపోర్టు వచ్చిందన్నారు. పోలీసు ద్వారా కూడా క్రిమినల్ కేసు పెట్టాలి. అట్లా పెట్టారా? ఎవరిని ప్రాసిక్యూట్ చేశారు?

మిస్టర్ స్పీకర్ :- అది హోం మినిస్టర్‌ను అడగండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- చీఫ్ ఇన్స్‌పెక్టరేట్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వీరి అండర్‌లోనే ఉంటారు. 6గురు చనిపోయినప్పుడు ప్రాసిక్యూట్ చెయ్యాలి కదా?

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ :- ఈ రిపోర్టు సబ్మిట్ చేశారు. తెప్పించుకుని చూడాలి. కేసు బుక్ చెయ్యాలా అనేది పరిశీలించాలి. ఒక ఇంజనీరును, ఆపరేటర్‌ని సస్పెండ్ చేశాము. ఇంకా ఎవరయినా బాధ్యులు ఉంటే తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ ఎం. కోదండ రెడ్డి :- నాకు తెలిసిన సమాచారం ఏమంటే ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంలో చాలా మందికి అన్యాయం జరిగింది. నేను సమాచారం సేకరించి, మంత్రిగారికి ఇస్తాను, న్యాయం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ :- సరే. రూ. 1లక్షకు పైగా ఎక్స్‌గ్రేషియా ఇచ్చాము. దాదాపుగా కోటిన్నర వరకూ లాస్ జరిగింది. ఇన్స్యూరెన్స్ ద్వారా ఆ నష్టాన్ని భర్తీ చేస్తాము.

మిన్టర్ స్పీకర్ :- ఇక ముందు ప్రశ్నలకు వన్ సప్లిమెంటరీనే.

శిశు సంక్షేమశాఖ ఉద్యోగులకు పింఛను మంజూరు చేయుటలో జాప్యము

107 -

* 1828-**శ్రీమతి జి. కుతూహలమ్మ (చేపంజరి), శ్రీమతి ఎం. లక్ష్మీదేవి (కళ్యాణదుర్గ)** :- మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) శిశు సంక్షేమ శాఖలో పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పింఛను మంజూరు చేయుటలో జాప్యం జరుగుతున్న విషయం వాస్తవమేనా :

(ఆ) అయినచో, ప్రస్తుతం ఎన్ని కేసులు అపరిష్కృతంగా ఉన్నవి: సత్వర మంజూరునకు తీసికొన్న చర్యలేవి?

మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి వి. శమంతకమణి) :- (అ) పరిపాలక సంబంధమైన, ఆర్థికపరమైన అక్రమాలకు పాల్పడిన కేసుల విచారణలు పరిశీలనలో ఉండి, పరిష్కారం కానందున కొన్ని పింఛను కేసుల విషయంలో జాప్యం జరిగింది.

(ఆ) గెజిటెడ్ ఉద్యోగుల విషయంలో ఎనిమిది (8), నాన్ గెజిటెడ్ ఉద్యోగుల విషయంలో రెండు (2) కేసులు పెండింగులో వున్నాయి. సంబంధించిన అధికారులను ముందుగా తేదీలను నిర్ణయించి ఆ ప్రకారం పెండింగులో వున్న పింఛను కేసులను పరిష్కరించవలసిందని కోరడమైనది.

9.40 ఉ॥ **డాక్టరు జి. కుతూహలమ్మ** :- అధ్యక్షా, మొదటి ప్రశ్నకు సమాధానం చెబుతూ మంత్రిణీ గారు కొన్ని కేసులు పరిశీలనలో వున్నవి అన్నారు. ఆ కేసుల డిటేల్సు ఇచ్చారు. ఇవి ఎప్పటి నుండి పరిశీలనలో వున్నవి? ఈ పరిశీలనలో వున్న కేసులకు సంబంధించిన వారు యీ భూమి మీద వున్నారా లేదా అనేది మొదటి ప్రశ్న. రెండవ ప్రశ్న. పరిష్కరించడానికి తేదీలు నిర్ణయించాలని జవాబు యిచ్చి వున్నారు. మేము ఈ ప్రశ్న ఇచ్చిన తరువాత ఆ తేదీలు నిర్ణయించడానికి కోరారా? లేకపోతే ముందుగా కోరారా? అసలు పరిష్కరించాలనే మనస్తత్వం గాని పెన్షన్‌దార్లకు సహాయం చేయాలనే నిర్ణయం గాని ప్రభుత్వం వద్ద వుందా లేదా అని అడుగుతున్నాను.

శ్రీమతి వి. శమంతకమణి :- అధ్యక్షా, రిటైరు అయిన ఉద్యోగులు, వారి పెన్షన్ పేపర్సును సక్రమంగా అందించలేకపోయినందువల్ల, తరువాత అందించిన పెన్షన్ పేపర్సు ఫార్మాలిటీస్ పైలు చేయనందువల్ల, మరి కొంతమంది లాంగ్ లీవ్‌లో వెళ్లినందువల్ల, వారి పే

ఫిక్సియేషను వల్ల, ప్రమోషను వల్ల కొన్ని కేసులు పెండింగ్‌లో వుండడం జరిగింది. కొంత మంది వుద్యోగుల అక్రమాలు, ఆర్థిక అవకతవకల వల్ల, సంబంధిత అధికారులు వారి మీద చర్యలు తీసుకోవడం వల్ల యీ జాప్యం జరిగింది. చాలామంది సజీవులుగానే వున్నారు. ఇంకేదైనా వారి దృష్టికి వస్తే స్పెసిఫిక్‌గా తెలియజేస్తే వాటిని పరిశీలన చేసి తగు న్యాయం చేకూరుస్తామని మనవి చేస్తున్నాను.

ఎ.పి.డి.డి.సి. చే పాల సేకరణ

108 -

* 2386-శ్రీ పాలడుగు వెంకట్రావు (నూజివీడు) :- పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ 1985-86 నుండి 1989-90 వరకు సేకరించిన సంవత్సర వారీ పాల పరిమాణమెంత :

(ఆ) పాల ఉత్పత్తిని మెరుగుపరుచుటకు తీసికొన్న చర్యలు ఏవి :

(ఇ) రాష్ట్రములో ఉన్న అన్ని పాల శీతలీకరణ కేంద్రములు వాటి గరిష్ట పరిమితి వరకు పని చేయుచున్నవా? లేనిచో దానికి గల కారణములేవి ?

పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ జి.వి. శేషు) :-

(అ)	సంవత్సరం	లక్ష. లీటర్లలో సేకరించిన పాల పరిమాణం
	1985-86	2344.83
	1986-87	2711.97
	1987-88	2692.42
	1988-89	2650.64
	1989-90	2825.03

(ఆ) పశుసంవర్ధక శాఖ పశుసంవర్ధక సంస్థల నెట్‌వర్క్ ద్వారా పాల ఉత్పత్తిని మెరుగు పరచడానికై పశు ఉత్పత్తి, పశుగ్రాస అభివృద్ధి, పశువైద్యం. టీకాల కార్యక్రమం తదితర కార్యకలాపాల నిమిత్తం వివిధ పథకాలను చేపడుతున్నది. యూనియన్లు/సమాఖ్య మిల్క్ షెడ్లు కూడ పై అవసరాలను సమకూర్చడమే కాకుండా గ్రామీణ పాల ఉత్పత్తి దార్ల సహకార సంఘాల ద్వార కార్యకలాపాలను చేపడుతున్నాయి. పశువైద్య సంరక్షణ. పశ్య వైద్య ప్రధమ చికిత్స. కృత్రిమ గర్భోత్పత్తి, మేత, పశుగ్రాస అభివృద్ధి వంటి సాంకేతిక అవసర విస్తరణ సేవలను యూనియన్లు చేపట్టాయి. స్థానిక పశువుల పాల ఉత్పత్తిని పెంచడానికై స్థానిక రకాల ఉత్పత్తి సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు గాను కృత్రిమ గర్భోత్పత్తి ద్వారాను కృత్రిమ గర్భోత్పత్తి సాధ్యం కానపుడు సహజ సర్వీసుల ద్వారా కూడా ప్రత్యేక కృషి జరుగుతున్నది ఉత్పత్తిని మెరుగు నిమిత్తం పాడి పశువులను మేపడానికి గాను పాలసేకరణ కేంద్రాల ద్వారా పాలు ఉత్పత్తిదార్లకు సమతుల్య పశువుల మేతను సరఫరా చేయడమవుతున్నది. పశుగ్రాస అభివృద్ధి కార్యకలాపాల

క్రింద, రైతులు అధిక దిగుబడినో పుష్టికరమైన పశుగ్రాసాలను పెంచడానికి వీలుగా పశుగ్రాస మినీకిట్లు, పశుగ్రాస స్లిప్పుల సరఫరాను చేపట్టడమైంది. ఇందువల్ల పాడిపశువులు ఆరోగ్యవంతంగా వుండడానికి, పాల ఉత్పత్తిని పెంచడానికి కూడా వీలవుతుంది.

(ఇ) లేదండి. రాష్ట్రంలోని శీతలీకరణ కేంద్రాలన్నీ తమ గరిష్ట సామర్థ్యం మేరకు పని చేయడం లేదు. ఎందుకంటే పశువులలో ఎక్కువగా అవి ఏ జాతికి చెందినవో వివరాలు తెలియవు. అవి తక్కువ పాలనిస్తాయి... పాల ఉత్పత్తి తక్కువుగా ఉంటుంది. పర్యవసానంగా సేకరణ గరిష్ట లేదు.

శ్రీ కె. విద్యాధర రావు :- అధ్యక్షా, సంజీవరెడ్డి .....

మిస్టర్ స్పీకర్ :- మీరు యిష్టం వచ్చినప్పుడు లేచి ఉపన్యాసం యివ్వవద్దు. I have not permitted you.

శ్రీ పి. వెంకటరావు :- అధ్యక్షా, మంత్రిగారిని యిబ్బంది పెట్టదలచుకోలేదు. వారు క్రొత్త వారు కొంత ఎక్స్‌పీరియన్స్ అవసరం. దానికి ఇబ్బంది ఏమీలేదు.

Mr. Speaker :- But your question is pertaining to the entire evolution of the Dairy Development.

శ్రీ పి. వెంకట్రావు :- 87 నుండి 89 దాకా చూచుకుంటే 27 లక్షల నుండి 26 లక్షలకు పడిపోయింది. అంటే ఒక లక్ష పడిపోయింది. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో, ఆంధ్ర ప్రాంతములో కూడ, కొన్ని ఆప్టిమం లెవల్ కూడా పనిచేయడం లేదు చిల్లింగ్ సెంటర్స్. అన్నింటి కంటే మించి వైట్ రెవల్యూషను తీసుకు వస్తామన్నారు. ఇది రైతుల పాలిట, ప్రొడ్యూసర్స్ పాలిట వైట్ ఎలిఫెంట్‌గా తయారు అయింది. వారు అనేక బటమ్స్ చెప్పారు. ప్రొడక్షను పెంచేది ఎట్లా? ఏది ఏమైనా గాని ముఖ్యంగా ప్రైస్ సిస్టమ్‌లో 100 పర్సంటు కాస్ట్ వేసుకుంటున్నారు ఓవర్ హెడ్స్‌లో - మొత్తం యీ రాష్ట్రములో కంజమ్షన్ పర్ హెడ్ రోజు రోజుకు పడిపోతున్నది. మిగతా రాష్ట్రాలతో పోల్చి చూస్తే మనము చాలా బ్యాడ్‌గా వున్నాము.

మిస్టర్ స్పీకర్ :- దయచేసి సప్లిమెంటరీ వేయండి.

శ్రీ పి. వెంకటరావు :- చనిపోయే లోపల కనీసం పాలు కూడ త్రాగనటువంటి ఆవేక లక్షల మంది ఈ రాష్ట్రములో వున్నారు. కాబట్టి ఏదైనా మార్గాలు కనుగొని ఓవర్ హెడ్స్‌ను తగ్గించి ప్రొడ్యూసర్సుకు ప్రైస్ పెంచడానికి అవకాశం వుందా?

మిస్టర్ స్పీకర్ :- వారు కొన్ని సలహాలు యిచ్చారు - యితర రాష్ట్రాలతో కంపేర్ చేసి కొన్ని మిల్క్ సెంటర్స్ డీఫంక్ట్ అయి వున్నవి వాటిని రెక్టిఫై చేసి ప్రొడక్షన్ పెంచాలని సలహా యిచ్చారు.

శ్రీ జి.వి. శేము :- వారు పెద్దవారు. వారు యిచ్చినటువంటి సలహాలు పాటించి ప్రొడక్షను పెంచడానికి ప్రయత్నం చేస్తాము.

INCREASE IN PURCHASE PRICE OF ARRACK

109 -

*2726-Q- **Sarvasri P. Nageswara Rao, C. Vittal Reddy and V. Narayana Rao** :- Will the Minister for excise and backward classes welfare be pleased to state :

(a) whether it is a fact that the purchase price of arrack has been increased in pursuance of an agreement with the Andhra Pradesh Distilleries Association ; if so, the rate of increase over the previous price ;

(b) whether it is also fact that a Committee has been appointed to go into the representation of the A.P. Distilleries Association ; and

(c) if so, the names of the members of the committee together with the recommendations made by them ?

Sri D. Srinivas :- (a) The purchase price of arrack has not been increased in pursuance of the agreement with A.P. Distilleries Association. However, on the representations of the A.P. Distillers Association for enhancement of purchase price of arrack due to hike in inputs like cost of molasses, coal price, Central excise duty etc., Government have enhanced the purchase price of arrack from Rs. 1.35 to Rs. 1.59 per litre of arrack for Captive and Rs. 1.50 to Rs. 1.74 per litre of arrack for non-captive Distilleries with effect from 1-10-1989.

(b) & (c) A Committee consisting of the following members has been constituted to go into the various demands in the representations of the A.P. Distiller's Association :

1. Prl. Secretery to Govt.
   Revenue Department .... Chairman
2. Secretary to Govt. Finance ..... Member
3. Commissioner of Excise ... Member

The Committee has submitted its report and it is under consideration of Government.

శ్రీ యం. రఘుమారెడ్డి :- అధ్యక్షా, తెలుగులో చెప్పమనండి.

Mr. Speaker :- You cannot compel him, according to rules. Only one supplementary.

శ్రీ పి. వాగేశ్వరరావు :- అధ్యక్షా, ఈ డిస్టిలరీస్ సంఘం వారి డిమాండ్లు ఏమిటి? అట్లాగే యీ కమిటీ ఏమి రికమండేషన్సు సబ్మిట్ చేసింది? What are the Demands ?

Mr. Speaker :- You please note down-demands of the distilleries; what are the recommendations of the Committee constituted by the Government ;

శ్రీ పి. వాగేశ్వర రావు :- నెంబరు 2, Which Government has taken the proposal of enhancement ? యీ గవర్నమెంటు టైములోనేనా, ఎప్పుడు ఎన్‌హాన్స్‌మెంటు కొరకు యీ ప్రతిపాదన చేశారు ?

9.50 ఉ॥ **Sri D. Srinivas** :- The purchase price of arrack has not been increased in pursuance of the agreement with the A.P. Distilleries Association. On the representation of the Association for enhancement of purchase price, Government have enhanced the price of arrack retrospectively from 1987-1988 to Rs. 2.50 per captive and Rs.3.07 per non-captive. A committee has been constituted and it had made some recommendations. Those recommendations are with the Government for the consideration of the Cabinet. The moment, the Government takes a decision, it will be placed before the House.

A meeting was conducted by the Excise Minister on 26-8-1989. Then the Minister gave an assurance for the enhancement of the price. After that, they went on a strike. The Minister then called for a meeting and in that meeting the Minister gave an assurance. In pursuance of the assurance, they have withdrawn the strike. In view of the position, the Government took an interim decision to increase the price from 1-10-1989.

శ్రీ పి. వాగేశ్వర రావు :- అధ్యక్షా...

(ఇంట్రప్షన్సు)

Mr. Speaker :- No, No, You know the rule position. Question are over. Please sit down.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం) :- అధ్యక్షా, ఇది పోస్టుపోన్ చేయండి.

శ్రీ పి. వాగేశ్వరరావు :- అధ్యక్షా, మాకు చాలా డౌట్సు ఉన్నాయి.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి) :- అధ్యక్షా ....

Mr. Speaker :- Please all of you sit down. Mr. Chandra Babu Naidu, I am here to conduct the proceedings according to the rules, please help me.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన క్వశ్చన్.

Mr. Speaker :- Please sit down.

శ్రీ పి. నాగేశ్వరరావు :- అధ్యక్షా, నాకు పూర్తి సమాచారం రాలేదు. మాకు అనేక డౌట్లు ఉన్నాయి. ఇప్పుడు అవకాశం ఇచ్చి డిస్కషను చేసినా ఫరవాలేదు లేకపోతే దీనిని పోస్టుపోన్ చేసినా ఫరవాలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా ....

Mr. Speaker :- Under the rules, the Legislator who puts the question. has got the right to put supplimentary question. ప్రశ్న అడిగిన వారికి సప్లిమెంటరీస్ అడిగే హక్కు ఉంది కాని అందరికీ లేదు. కొత్త సంప్రదాయం పెట్టకండి. మీరు ఎక్సయిజు పాలసీ మీద 304 ఇచ్చారు. దాని మీద డిస్కషను అయితే అయిపోతుంది కదా.

శ్రీ పి. నాగేశ్వరరావు :- దానిమీద ఎవరి అభిప్రాయాలు వారికి ఉన్నాయి. నా అభిప్రాయం నాకు ఉంది. వారి అభిప్రాయం వారికి ఉంది.

మిస్టర్ స్పీకర్ :- మంత్రిగారు సమాధానం చెప్పారు.

శ్రీ పి. నాగేశ్వరరావు :- నాకు జవాబు రాలేదు.

మిస్టర్ స్పీకర్ :- మొదట నేను ఎంత రిక్వెస్టు చేసినా మీరు కోఆపరేట్ చేయలేదు. లాస్టకు వచ్చేటప్పటికి మీరు ఇబ్బందులలో పడుతున్నారు.

శ్రీ పి. నాగేశ్వరరావు :- ఈ హౌసు సమావేశమైనప్పటి నుంచి ప్రశ్నల సమయంలో మేము ఎంత సమయం కిల్ చేసామో ఆలోచించండి. మా ప్రశ్న ఎప్పుడు వస్తుందో ఆలోచించండి.

Mr. Speaker :- I will allow supplimentary questions now only.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, తమరు రూలు పొజిషను చెప్పారు. దానికి మేము కాదని అనడం లేదు. ఇది రేట్లు ఎన్‌హాన్స్ చేసే విషయం. ఇందులో కొన్ని కోట్ల రూపాయల సమస్య ఇమిడి ఉంది. రాష్ట్రానికి జరిగేటువంటి నష్టం చాలా తీవ్రమైనది కనుక దయచేసి మా ఆవేదనను అర్థం చేసుకోమని కోరుతున్నాను. దయచేసి దీనిని పోస్టుపోన్ చేయమని కోరుతున్నాను.

Mr. Speaker :- I will allow further supplimentaries.

శ్రీ పి. నాగేశ్వరరావు :- రేట్లు ఎన్‌హాన్సు చేస్తూ జి.ఓ ఎప్పుడు ఇచ్చారు? రికమెండేషన్సు గవర్నమెంటు స్టడీలో ఉన్నాయని చెబుతున్నారు. ఆ స్టడీకి ఎంత కాలం పడుతుంది. ఆ జి.ఓ ఏమిటో చదివి వినిపిస్తారా?

Mr. Speaker :- Mr. D.K. Samarasimha Reddy, please assist the Minister.

Sri D. Srinivas :- I am ready to answer. Orders were issued in G.O.Ms.No. 108 Dt. 8-5-1990.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, ఈ సబ్జక్టు చాలా ముఖ్యమైనది. జి.ఓ.ఎమ్.ఎస్. నెంబరు 401, డేటెడ్ 8-5-1990 ప్రకారం ఒక కమిటీ వేసారు. అది వాస్తవమేనా? అందులో రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఫైనాన్సు సెక్రటరీ, కమిషనర్ ఆఫ్ ఎక్సయిజు - ఈ ముగ్గురిని వేసి వారి మొత్తం డిమాండ్సును ఎగ్జామిన్ చేయమని చెప్పిన మాట వాస్తవమా? నెక్స్ట్ జి.ఓ.ఎమ్.ఎస్. నంబరు 402, డేటెడ్ 8-5-1990లో రేట్సు పెంచుతూ కాప్టివ్ డిస్టలరీస్‌కు 1-35 నుండి 1-74 పైసలకు పెంచిన మాట వాస్తవమేనా? దీనివల్ల ప్రభుత్వానికి సంవత్సరానికి ఎంత నష్టం వస్తున్నది? గతంలో తెలుగదేశం ప్రభుత్వం 1-10-1987 న రేట్లు పెంచింది. కాప్టివ్ డిస్టలరీస్‌కు ఒక రూపాయి నుంచి 1-35 పైసలకు, నాన్‌కాప్టివ్ డిస్టలరీస్‌కు 1-15 నుంచి 1-50 పైసలకు పెంచడం జరిగింది. మీరు మళ్ళీ రెట్రాస్‌పెక్టివ్ ఎఫెక్టుతో 1987-88 నుంచి పెంచడానికి ఒక జి.ఓ ఇస్యూ చేయడం జరిగింది. దీనివల్ల ప్రతి సంవత్సరం 14 కోట్ల లీటర్లు మీరు ప్రొక్యూర్‌మెంటు చేస్తున్నారు. ఈ విదంగా లెక్క వేసుకుంటే, 25 పైసలు చొప్పున లెక్క వేసుకుంటే 3 1/2 కోట్ల రూపాయలు అవుతుంది.

Mr. Speaker :- It is possible, if you are a Minister, to answer to such a lengthy question. మీరు సప్లిమెంటరీ అడగండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు ఇస్తే ఎన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వానికి నష్టం వస్తుంది? ఎంత పే చేయవలసి వస్తుంది? 3-12-1989న ఈ గవర్నమెంటు వచ్చింది. అటువంటప్పుడు 1-10-1989 నుంచి ఇవ్వవలసిన అవసరం ఏమిటి?

మిస్టర్ స్పీకర్ :- మీరు దయచేసి ఒక సప్లిమెంటరీ అడగండి. ఏమైనా మిగిలిపోతే తరువాత అడగండి. ఇన్ని సప్లిమెంటరీస్ ఒకేసారి అడిగితే మీ కోరిక పూర్తికాదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, నా ఉద్దేశం ఏమిటంటే - 12 కోట్ల రూపాయలు నష్టం వస్తుంది.

10.00 శ్రీ డి. శ్రీనివాస్ :- వారు ఇన్ను ప్రకారం యిదివరకు చేసినాము. కమిటీ కాన్‌స్టిట్యూట్ చేసిన మాట నిజమే. సభ్యులు చెప్పినట్లుగానే - ఆ కమిటీలో రెవిన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి, ఛైర్మన్ గాను, ఆర్థికశాఖ కార్యదర్శి, అబ్కారి శాఖ కమిషనరు సభ్యులుగా ఉన్నారు.

Mr. Speaker :- Mr. Chandra Babu Naidu, you have got the right to put a supplimentary question but utilise it in a better and larger interest.

శ్రీ డి. శ్రీనివాస్ :- ఆ విధంగా కమిటీ ఫార్మ్ చేయబడింది. ఆ రిపోర్టును యిచ్చినారు. గత ప్రభుత్వ కాలంలో -- 1987 సంవత్సరములో క్యాప్టివ్ డిస్టిలరీలకు రూ. 1-00 నుంచి 1-35 రూ.లకు, నాన్-క్యాప్టివ్ డిస్టిలరీలకు రూ. 1-15 ల నుంచి 1-50 వరకు పెంచడం జరిగింది. యిప్పుడు ఆ ధరను 1-35 రూ.ల నుంచి 1-59 రూ.ల వరకు క్యాప్టివ్

డిస్టిలరీలకు 1-50 నుంచి 1-74 రూ.ల వరకు నాన్ క్యాప్టివ్ డిస్టిలరీలకు పెంచడం జరిగింది. Their demand has been there from 1987. These were the recommendations made by the Excise Commissioner during the previous regim. We have gone into the recommendations of the Commissioner and all the parts of the demands are left to the Committee.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- వారు కోరిన మేరకు కమిటీ చేసినామని చెప్పినారు. కమిటీ రికమెండేషన్సు ఏమిటి? ఆ కమిటీ రిపోర్టును ఎప్పుడు బయటపెడతారో మంత్రిగారు సభకు సమాధానం చెబుతారా?

Sri D. Srinivas :- After the Cabinet goes through the report, we will place it on the Table of the House. ఈ నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

మిస్టర్ స్పీకర్ :- ఎప్పుడు రిపోర్టు బయటపెడతారు.

శ్రీ డి. శ్రీనివాస్ :- వెరీ షార్టలీ

శ్రీ సి హెచ్. విఠల్‌రెడ్డి :- ఉపసంఘాన్ని నియమించారు. ఉపసంఘం రిపోర్టు రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఈలోగా 1-50 పైసల నుంచి 1-74 పైసలకు సారా కొనుగోలు ధర పెంచుతూ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీని వలన రాష్ట్ర ప్రభుత్వమునకు ఎంత నష్టము వస్తున్నదో దయచేసి మంత్రిగారు శెలవిస్తారా?

శ్రీ డి. శ్రీనివాస్ :- రేట్సు పెంచడం 1989లో జరిగింది. గత ప్రభుత్వ కాలంలో 1985 సంవత్సరంలోను, 1987 సంవత్సరములోను రేట్సు పెంచడం జరిగింది. అదే విధంగా యిప్పుడు కూడా పెంచడం జరిగింది. వారి రిట్రాస్‌పెక్టివ్ జని 1987 నుంచి డిమాండు చేస్తున్నారు. అయితే మొలాసిస్, బొగ్గుధర, ట్రాన్స్‌పోర్టు కేంద్ర ఆబ్కారీ సుంకం మున్నగు అవసర సరుకులలో పెరుగుదల వున్న కారణంగా 24 పైసలు పెంచడం జరిగింది. వారు డిమాండు చేసిన ప్రకారం 1987లో పెంచడం జరిగింది. 1-10 నుంచి ఎక్సయిజు ఇయరు స్టార్టు అవుతుంది కాబట్టి కన్సిడరు చేసి యివ్వడానికి ఒప్పుకోవడం జరిగింది. దీనివలన ప్రభుత్వానికి ఎక్స్‌చెకర్ 2.88 కోట్ల రూపాయలు ఉంటుందని ఉద్దేశ్యం...

శ్రీ యస్. రాఘవరెడ్డి :- ప్రభుత్వము పెంచింది జని చెబుతున్నారు. రెండు సంవత్సరాల వెనుక నుంచి ఎందుకు పెంచినారు..

Sri D. Srinivas :- Their demand is from 1987, The remaining part, we have left it to the Committee to go through and say whether their demands are acceptable or otherwise.

శ్రీ యస్. రాఘవరెడ్డి :- ప్రభుత్వం రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ యివ్వడంలో దురుద్దేశ్యం ఉంది. ఎప్పుడో తీసుకున్న సారాయికి మనం యిప్పుడు డబ్బు చెల్లించడం జరుగుతున్నది. యిదివరకు పెంచినారు. మరల పెంచినారు. 1985 సంవత్సరములో పెంచినారు. 1987 సంవత్సరంలో పెంచినారు. యిప్పుడు మేము పెంచినామని చెబుతున్నారు. 1985లో

పెంచినప్పుడు, 1987లో పెంచినప్పుడు రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ యిచ్చినారా? యిప్పుడు పెంచుతూ రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ ఎందుకు యిచ్చినారు? దీనివలన అనుమానం పడవలసి వస్తున్నది.

Mr. Speaker :- Whether there was any example like this earlier? Whenever such a rate is increased, whether it was restrospective or prospective?

Sri D. Srinivas :- Earlier, there was no example like this. As I have said earlier, this was the decision of the Commissioner of the previous Government. The recommendations of the Commissioner have been gone through, taking into consideration the recommendations made by the earlier Commissioner, we have taken the decision and the other parts of the report, we have referred to the Committee. దురుద్దేశ్యం గాని, యింకొక ఉద్దేశ్యం గాని లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- డిస్టల్లరీస్ డీలర్సు దగ్గర నిబంధనలు గాని, గాంధీయన్ ప్రిన్సిపుల్స్ గాని ఉండవు. Basing on that, the Government has paid more than Rs.2 crores retrospectively. వారికి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌గా వర్తించుతూ పెంచడం వలన సుమారు రెండు కోట్ల రూపాయల పై చిలుకు వారికి గిఫ్ట్‌గా యిచ్చినట్లు అయింది. కమిషనరు ఎప్రూవ్ కాలేదు. కేబినెట్ కమిటీ రిపోర్టు బయట పెట్టలేదు. ఈలోగా ధరలు ఎగ్‌హార్‌బిటెంట్‌గా పెంచినారు. దీనివలన కుమ్మక్కు అయినట్లుగా స్పష్టంగా కనపడుతున్నది. Alredady, there is a rumour. We are receiving number of representations. ప్రభుత్వంలో కొంతమందికి పే చేసినారు .... Number of representations we are receiving daily. ప్రభుత్వం మీద అపవాదు తొలగించుకోవడానికి ఆల్ పార్టీస్ లీడర్సుతోను ఒక కమిటీ వేసి ఆ రికార్డు పరిశీలించేటట్లు చూస్తారా?

Mr. Speaker:- Are you agreeable for a Committee ?

శ్రీ డి. శ్రీనివాస్ :- సభ్యులు ఎగ్జ్‌హారిబిటెంట్‌గా పెంచారు అని చెప్పారు. 1987 సంవత్సరములో 35 పైసలు పెంచినారు. కేవలం యిప్పుడు మేము 24 పైసలు పెంచినాము.

మిస్టర్ స్పీకర్ :- రికార్డు చూసేందుకు కమిటీ ఏర్పాటు చేసే కొరకు మంత్రిగారు ఒప్పుకుంటారా?

Sri D. Srinivas :- After the Cabinet reviews the recommendations of the Committee, I have no objection.

శ్రీ సి. నర్సిరెడ్డి :- మంత్రిగారు సమాధానం చెబుతూ గత ప్రభుత్వము 35 పైసలు పెంచితే ఈ ప్రభుత్వము 24 పైసలు పెంచిందని చెబుతున్నారు. దాని వలన యిదివరలో కుంభకోణము జరిగింది. కాబట్టి యిప్పుడు మేము కూడా చేస్తున్నామనే అర్థము అవుతున్నది.

వారు చెప్పిన మాటలను బట్టి నాకు తెలిసింది ఏమిటంటే -- వారు 35 పైసలు పెంచారు. మేము 24 పైసలే పెంచినాము. యిదివరకటి వారు కుంభకోణం చేశారు. మేము కూడా చేస్తామని వారి ఉద్దేశ్యమా?

10.10 మిస్టర్ స్పీకర్ :- ఆ ప్రశ్నకు సమాధానము రాదండి.

ఉ॥

శ్రీ సి. నర్సిరెడ్డి :- రాకపోయినా ఫర్వాలేదు. ఆ తరువాత ఒక సబ్ కమిటీని వేసిన తరువాత, ఆ సబ్ కమిటీ రిపోర్టు రాకముందే, రేటు పెంచవలసిన అవసరం ఏమి వచ్చింది? దానికి సమాధానము చెప్పాలి.

Sri D. Srinivas :- We are awaiting committee's report. In the meantime we have taken interim measures. ఇంటరిమ్ మెజరుగా నిర్ణయం తీసుకొన్న తరువాత 1-10-89 నుండి ఇచ్చేది జరిగింది. తరువాత కమిటీని వేయడం జరిగింది.

శ్రీ సి. నర్సిరెడ్డి :- నాకు ఆన్సర్ రాలేదు. సబ్ కమిటీని వేసే ఉద్దేశము పోయిందా కదా. సబ్ కమిటీని ఎందుకు వేశారు..

(ఇంటరప్షన్స్)

శ్రీ జె. కోదండరామిరెడ్డి :- సారా బట్టీ సంఘాల వారి విజ్ఞప్తి మేరకు రేటు పెంచే ప్రతిపాదన గత ప్రభుత్వము తీసుకొన్నది. దాని అమలు ఇపుడు మేము చేశామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు ఈ ప్రభుత్వము చేయవలసిన అవసరం లేదు. రేటు పెంచడం. అందులో రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ నుండి - ఎప్పుడో 1989 అక్టోబరులో వేలం పాట అయిపోతే అప్పటి నుండి రేటు పెంచవలసిన అవసరం లేదు. ఎందుకు పెంచారో స్పెసిఫిక్‌గా చెప్పలేదు. గత 1985-87 నుండి పెంచారు. అప్పటి నుండి పూర్తి విచారణకు కమిటీని వేస్తారా?

మిస్టర్ స్పీకర్ :- అది చెప్పారు క్యాబినెట్ డెసిషన్ అయిన తరువాత అవసరం అయితే కమిటీని వేస్తామని అన్నారు. ఎందుకు పెంచారంటే, టెంటేటివ్‌గా పెంచామని అన్నారు.

శ్రీ కె. విద్యాధరరావు :- మంత్రిగారు చెప్పడం - ముందు యడ్‌హాక్‌గా పెంచి. తరువాత కమిటీని వేశామని అన్నారు. జి.ఓ. 401లో మీరు కమిటీని వేశారు. జి.ఓ. 402లో రేటును పెంచారు. యాడ్‌హాక్‌గా ఆ విధంగా చేసినప్పుడు. హౌస్‌ను ఎందుకు తప్పుత్రోవన పట్టిస్తున్నారు? ఆ రెండు జి.ఓ.లను ఒకే రోజున ఇష్యూ చేశారు. There are two G.Os. what is G.O. 401? They are issued on the same date. He is intentionally misleading the House.

Mr. Speaker :- Are you having those G.Os?

Sri K. Vidyadhara Rao :- Yes. We are having copies of those G.Os.

Mr. Speaker :- Yes. I know. You possess them.

Sri D. Srinivas :- Sir, I will explain. There was a threat of the distillery being closed, as they were going on strike. Simultaneously, a decision was taken the same day and rates were enhanced in the excise year. They were referred to a committee. The Committee has been asked to go in all the details. సైమల్టేనియస్‌గా రేటు కూడా పెంచడం జరిగింది. పీబ్బంది. స్ట్రయిక్ మీద పోతామని గత 5-6 రోజులు స్ట్రయిక్ చేశారు. In view of this threat, we had to take this decision

శ్రీ కె. విద్యాధరరావు :- క్లియర్‌గా మంత్రిగారు రెండు వర్షన్స్ ఇచ్చారు. ఎక్సయిజు రేటు పెంచామని అన్నారు. తరువాత కమిటీని వేశామని అన్నారు. ఇపుడు రెండు ఒకేసారి అని అన్నారు.

మిస్టర్ స్పీకర్ :- వారు స్ట్రయిక్ మీద పోతామని అన్నారు గనుక ఇపుడు యాడ్‌హాక్‌గా పెంచామని అన్నారు.

శ్రీ కె. విద్యాధరరావు :- అది ఇప్పుడు చెప్పారు. First he said, we had orise prices. Now, he says something different. He is clearly misleading the House. కమిటీని వేశారు? ఆ కమిటీని ఎవరు వేశారు? ఈ ప్రభుత్వము వేసిందా? గత ప్రభుత్వము వేసిందా? కమిటీని వేసిన తరువాత ఎందుకు యాడ్‌హాక్‌గా రేట్లు పెంచారు ?

మిస్టర్ స్పీకర్ :- కమిటీని ఎవరు వేశారని అడుగుతున్నారు ?

శ్రీ డి. శ్రీనివాస్ :- కమిటీలను వేశామని నేను క్లియర్‌గా చెప్పాను. అప్పుడు ఏ ప్రభుత్వముందో విద్యాధరరావు గారికి తెలుసు. 85-90న కమిటీని వేశాము.

మిస్టర్ స్పీకర్ :- అంటే ప్రజెంట్ గవర్నమెంటులో అన్నమాట.

శ్రీ కె. విద్యాధరరావు :- రేటు ఎపుడు పెంచారు ?

మిస్టర్ స్పీకర్ :- ఆన్సర్ వచ్చింది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- రెండూ ఒకటే రోజని మంత్రిగారు చెప్పారు. సంతోషం. యదార్థం బయటపడక మానదు. రెండూ ఒకే రోజు చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? ఆ కమిటీ ఏమి రెకమెండ్ చేసింది? ఒకవైపు పరిశీలన చేస్తామని అంటూనే. రెండవసారి ధర పెంచి జి.ఓ. ఇష్యూ చేశారు. ఆ కమిటీ ఏమి అన్నది ?

మిస్టర్ స్పీకర్ :- దీనికి ఆన్సర్ వచ్చింది. మినిష్టరును డిఫెండ్ చేయడం కాదు. నేను సీరియస్‌గా ఫాలో అవుతున్నాను. వాళ్లు స్ట్రయిక్‌లోపోతామని అన్నారు గనుక మేము యాడ్‌హాక్‌గా ఎక్కువ వేశామని చెప్పారు. బేసిక్‌గా కమిటీ రిపోర్టు క్యాబినెట్ ముందు పెట్టమని. కమిటీ పరిశీలన చేసి తొందరగా ఆచరణ చేస్తామని అన్నారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- కమిటీని వేసిన ఉద్దేశము ఏమంటే. వారు కోరిన మేరకు పరిశీలన చేయడానికి కమిటీని వేశామని అన్నారు. కాని ప్రభుత్వము తిరిగి ఆ రకంగా రేట్లు పెంచడం, అది కూడా రెట్రాస్‌పెక్టివ్ ఎఫెక్ట్ పెంచవలసిన అవసరం ఎందుకు వచ్చింది? వారు

ఎందుకు మెన్‌షన్ చేశారు? ఒకవైపు కమిటీ పరిశీలన చేయాలని అంటూనే, దాని వెనుకనుండి రేటు పెంచే అవసరం ఎందుకు వచ్చింది?

శ్రీ డి. శ్రీనివాస్ :- నేను చాలా క్లుప్తంగా మనవి చేశాను. వాళ్లు 1987-88 నుండి డిమాండు చేస్తూ వచ్చారు. దానితో పాటు ఇతర డిమాండ్లు కూడా వున్నాయి. డిస్టిల్లరీస్ క్లోజ్ చేశారు రెండు రోజులు. దాని మూలంగా ఒక నిర్ణయం తీసుకొని, 1-10-1989 నుండి ఇచ్చి, మిగతా డిమాండ్లు కొరకు రెట్రాస్‌పెక్టివ్ ఎఫెక్ట్ కొరకు గాను కమిటీని వేయడం జరిగింది.

Sri. D.K. Samarasimha Reddy :- Sir, much fuss is being made out of it; though there is nothing in it. Here is a case where there had been a constant demand for enhancement of price in the last three years. The decision was taken by the earlier Government enhancing the price. That was signed by the then Excise Minister.

Sri. N. Chandra Babu Naidu :- Sir, I want to know from the ...

Mr. Speaker :- No interruption please. Discipline has to be maintained at all cost.. I have been so generous and allowing so many questions. then why interrupt.

Sri D.K. Samarasimha Reddy :- Sir, I have not finished. Why interrupt and stall the proceedings. Sir, after this Government took over to avoid the crises and to solve the problem we have not given any retrospective effect. They did not do anything for three years. We have given effect tentatively from the excise year, and to further resolve the crisis we appointed a committee. So, what is wrong in it sir? We have followed democratic methods, No final decision has been taken yet. Ultimately, whatever final decision is there, that will be implemented. Now it is purely an adhoc payment.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- జి.ఓ. 401 ప్రకారం రెండు వారాల్లో రిపోర్టు ఇమ్మని అడిగారు. సేమ్‌డేనే కమిటీని వేశారు. 8-5-90వ తేదీన కమిటీని వేశారు. జి.ఓ. 402లో ఇంటెరిమ్ రిలీఫ్ అని ప్రయిస్ పెంచారు. దానిపైన....

మిష్టర్ స్పీకర్ :- 401 జి.ఓ. ఏ తేదీన ఇష్యూ అయింది ?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- జి.ఓ. తేది 8-5-90. రెండు వారాల్లో రిపోర్టు ఇమ్మని అన్నారు. జి.ఓ. 402ను ఇష్యూ చేసి అర్జెన్సీ వల్ల ఇంటరిమ్ రిలీఫ్‌గా 25 పైసలు పెంచామని అన్నారు. ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత జరిగింది. కమిటీని వేసినప్పుడు రెట్రాస్‌పెక్టివ్ ఎఫెక్ట్ ఎందుకు ఇచ్చారు ?

మిస్టర్ స్పీకర్ :- వారి రిప్రజెంటేషన్ డేట్ నుండి కాదు. ఎక్సయిజ్ ఇయర్ నుండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- యింకో విషయం. 2.88 కోట్ల రూపాయలు ఒక సంవత్సరానికి రఫ్‌గా ఇంకా పైన కూడా కావచ్చు. మొత్తం రెండు సంవత్సరాలకు ఇస్తే 6 కోట్ల వరకు అవుతుంది. 1-10-87లో రేట్లు పెంచారు. మరలా 1987 నుండి రేట్లు పెంచడానికి ఒక కమిటీని వేశారు. అంటే 6 కోట్ల రూపాయలు ఎక్సయిజ్ కాంట్రాక్టరుకు ఇవ్వడం కోసము, ఇందులో ప్రభుత్వ ధనము దుర్వినియోగం అవుతున్నది. 6 కోట్ల రూపాయలకు కుమ్మక్కయి. ముఖ్యమంత్రిగారు ఒక కోటి రూపాయలు తీసుకున్నారు సార్.

(ఇంటరప్షన్)

తొందరపడి కమిటీని వేయడం జరిగింది.

Mr. Speaker :- Please stop your speech. Please sit down first.

Sri K. Prabhakar Rao :- Sir, he has....

Mr. Speaker :- Mr. N. Chandra Babu Naidu and Mr. Prabhakar Rao, please sit down. Mr. Naidu, stop here. Under rules, if you are making any allegations or intend to make (allegations) you must give prior intimation to the Chair, in writing. Then only I may permit. No allegations against anybody can be made, unless prior intimation is given and permission obtained. Therefore, the ...

Sri G. Muddu Krishnama Naidu (Pattur) :- Sir, when the member is ....

Mr. Speaker :- No, no, I am not allowing anybody. Look here, Mr. Muddu Krishnamma Naidu, except (your) Leader of opposition, none from your benches has the privilege to stand up any time and start talking. I am here to run the House according to Rules. If you want any allegation to make, you must give prior intimation and take my permission. Allegations will have to be supported by some material facts. I am allowing complete debate. It is a serious subject. Don't create a situation where House goes into disorder.

Sri K. Prabhakara Rao :- Certain remarks have.....

Mr. Speaker :- I am here. Whenever there is in fringment of Rules, that will be set right, and whichever and whatever utterances are against Rules, will not go on record.

10.20 ఈ॥ శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, నేను ఏమి అంటున్నాను అంటే 1-10-87 నుంచి పెండం కోసం 1-10-87లో తెలుగుదేశం ప్రభుత్వం పెట్టింది. అయినప్పటికీ కూడ ఆ డేటు నుంచి పెంచడం కోసం ఈ కమిటీ వేయడం జరిగింది. దీంట్లో క్లియరుగా మిస్

ఎప్రోప్రియేషన్ ఉంది. ప్రభుత్వంలో ఉండే కొంతమందికి డబ్బులు ముట్టినాయి. 2 కోట్లు ముట్టినాయి. దీనిపైన జుడిషియల్ ఎంక్వయిరీ వేయండి లేకపోతే హవుసు కమిటీ వేయండి. నేను ప్రూవ్ చేస్తాను అధ్యక్షా .

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా, అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్ :- మిస్టర్ విద్యాధరరావు, మీరు ప్రతిదానికి కోపానికి వస్తే ఎట్లా....

శ్రీ డి. శివరామరాజు :- మమ్మల్ని మాట్లాడనివ్వండి అధ్యక్షా, అధ్యక్షా,.

Mr. Speaker :- Mr. Raju (P. Sivarama Raju), I am repeatedly trying to put you on right line. You are not the Leader of Opposition. That privilege (of speaking) is only to Mr. N.T. Rama Rao, and in his absence if at all I can consider anyone, that is Mr. Vidyadhara Rao. He may be allowed but not you. మీ అంతట మీరు లేచి మాట్లాడే హక్కు మీకు లేదు. మీరు దయచేసి కూర్చోండి. సర్ అనగానే *** అని ప్రజలు అనుకుంటారు. కనుక చాల నెమ్మదిగా ఓపికగా ప్రశ్నలు అడగండి. నేను పర్మిషన్ ఇస్తాను. దయచేసి ఊరుకోండి. వారు ఒక ప్రశ్న అడిగారు. సమాధానం రానివ్వండి. Yes, You can assist. I have permitted him.

(ఇంటరప్షన్సు)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, మీరు మాట్లాడుతూ మీ మాటలలో మీరు సారా త్రాగినట్లు భావిస్తారు అనేటటువంటి మాట మాట్లాడారు సర్....

Mr. Speaker :- I am sorry, I withdraw it.

Sri Ch. Vidyasagar Rao :- No, Sir, the feelings ...

Mr. Speaker :- Yes, I said, "I have withdrawn".

Sri Ch. Vidyasagar Rao :- Thank you, sir.

(ఇంటరప్షన్సు)

శ్రీ డి. శివరామరాజు :- మాకు అనుభవాలు ఉన్నవి. మాకు అనుభవాలు ఉన్నవి.

Mr. Speaker :- Have you finished your shouting ?

Mr. Vidyasagar Rao :- I have used correct language. If I am misunderstood I said "I AM SORRY", and that I have withdrawn. Where is the need, then, for further 'shouting'? Is it culture? I allowed Agriculture Minister to assist the Excise Minister, becuase he happens to be a new Minister.

*** Expunged as order by the Chair

This being the fag-end of the session, I request you to let the things go in a humble and polite way.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- ఇప్పుడు నేను మొదటనే మనవి చేశాను అధ్యక్షా. తమరి అనుమతితో నేను చెబుతున్నాను కాబట్టి. ఇంతకు మునుపు అధ్యక్షా. 1-10-87 నుంచి 16-7-88న ఇచ్చిన జి.ఓ. ప్రకారం రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు వారు ఇచ్చారు అధ్యక్షా. మేము ఆ పని చేయలేదు. కాని మేము చేసినదల్లా ఈ క్రైసిస్ రిజాల్వు చేయడానికి టెన్‌టెటివ్‌గా. టెంపరరీగా ఇచ్చాము. అంతకు మించి చెప్పవలసింది ఏమీ లేదని మనవి చేశాను...

Mr. Speaker :- Mr. N. Chandra Babu Naidu suggested either a House Committee or a Judicial enquiry. At this stage the Minister said. "After the Cabinet meeting, if necessary, I may agree for the House Committee.

Sri D. Srinivas :- I never said about it (the House Committee). I only said, "After the Cabinet takes a decision, and if it is necessary, I will discuss with them".

Mr. Speaker :- The whole difficulty in this House is that I am going out of way (and help you) because you are a junior minister. Otherwis, it is none of my business to explain. చైర్ చెప్పేప్పుడు వినరుమీరు. మీరు అన్నదే నేనూ అన్నాను. సమరసింహారెడ్డిగారు మీరు ఒకటి చెప్పండి కన్సట్లు చేసి. మీరు హవును కమిటీకి గాని జుడిషయల్ కమిటీకి గాను ఈ దశలో ఒప్పుకునేందుకు సిద్ధముగా ఉన్నారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- లేదు సర్. కాని ఒక్క మనవి. వారు చెప్పిన అభిప్రాయం మీరు చెప్పారు. కాని ఇక్కడ ఉన్న పరిస్థితులలో there is already a committee which is going in to merits. Let that Committee decide. Situation may arise.

Sri. Ch. Vidyasagar Rao :- Sir, there is contradiction!

Mr. Speaker :- When the Chair asks, you must cooperate. You have other froms. Moreover. a motion under 304 is also coming.

Sri. Ch. Vidyasagar Rao :- But what the Government ...

Mr. Speaker :- Whatever Government wanted to say they have said. and whatever you wanted to, I permitted. More than this I am helpless. The Chair says, "No more supplementaries". But if this goes on. I would sit quiet. But I insist, no more supplementaries.

Mr. Speaker :- Question and answers are over. విద్యాసాగరరావు గారూ చైర్ నుంచి ఇన్నిసార్లు రిక్వెస్టు చేసినాక ఎవరికైనా దయ వస్తుంది. మీకు రాకపోవడం నాకు చాల బాధగా

ఉంది. తరువాత ప్రశ్నకు పోదాము. You are very responsible people. When Chair says, No more supplementaries, you must cooperate. ఇంతకంటే ఈ శాసనసభలో 30 ఏళ్లలో ఏ ప్రశ్నకు కూడా ఇంత ఓపికతో సప్లిమెంటరీలు అడిగే అవకాశము ఇవ్వబడలేదు. ఇంతకంటే ఎక్కువ ఎప్పుడూ అడగనివ్వలేదు. మీరు దీనికి సంప్రదాయం చూపించండి. 30 ఏళ్ల నుంచి సభ్యులుగా ఉన్నావారుకూడా ఇక్కడ ఉన్నారు. మీరు తృప్తి పడకుంటే నేనేమి చేయను?

శ్రీ కె. విద్యాధరరావు :- అది కాదు అధ్యక్షా, సీనియర్ మినిష్టరుని ఎస్సిస్టు చేయమంటే ఊగాన ఆయన్ని మిస్‌లీడ్ చేసి కాంట్రడిక్టు చేశారు. He said, "The Report has not come". On the other he also says, "A representation has come and Cabinet is examining." రెండు రకాల ఆన్సర్లు ఇద్దరు మంత్రులు ఇస్తే వాటిని శ్వాలో చేసి కూర్చోమనడం తమరికి న్యాయం కాదు. దయచేసి నాకు ఒక అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ :- ప్రతిసారి మీరు చెప్పినప్పుడు నూటికి 90 ఇచ్చాము. ఒకసారి పరిస్థితులను బట్టి ఉంటుంది. ఇంకా ఫైనాన్షియల్ బిల్లు ఉన్నాయి. వాటికంటే కూడ ఇదే ముఖ్యము అని మీరు అనుకుంటే ఎట్లా ?

Sri. K. Vidyadhara Rao :- This House is going into pandemonium, becuase of this Minister, who is misleading the House. కావాలని మిస్‌లీడ్ చేస్తూ ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ :- నేను దీనిమీద సప్లమెంటరీలు అడగనివ్వను. దానిని క్రాస్ చేస్తున్నాను.

మార్కెట్ యార్డుల వర్తకుల నుండి రైతులకు బకాయిలు

110 -

10.30 * 1657 - సర్వశ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు, ఎ. మాధవరెడ్డి, :- మార్కెటింగ్ శాఖ
గం॥ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :-

(అ) రాష్ట్రములో ఉన్న వివిధ మార్కెట్ యార్డులలో ఉన్న వర్తకులు రెండువేల కోట్ల రూపాయలు బాకీ ఉన్న విషయము వాస్తవమేనా :

(ఆ) అయినచో, రైతులకు ఆ బాకీలు తిరిగి చెల్లింపచేయుటకు ప్రభుత్వము తీసికొన్న చర్యలేమి?

మార్కెటింగ్ శాఖ మంత్రి (శ్రీ ఎం. వెంకటేశ్వర రావు) :- (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

సంతాప ప్రతిపాదన

ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ పి. పమిడేశ్వరరావు గారి మృతి పట్ల సంతాపము

మిస్టర్ స్పీకర్ :- ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ పి. పమిడేశ్వరరావు గారి మరణం పట్ల యీ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ శోకార్తులైనా వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియ జేస్తున్నారు.

శ్రీ పి. పమిడేశ్వరావుగారు స్వాతంత్ర్య సమర యోధుడు. సంఘ సంస్కర్త. రాజకీయ రంగంలో వారు కురువృద్ధులు. వీరు మల్లేశ్వరం నియోజక వర్గం నుండి మూడుసారులు శాసన సభ సభ్యులుగా ఎన్నికైనారు. వీరు గత అయిదు రోజులుగా మెదడు సంబంధం వ్యాధితో బాధ పడుతున్నారు. అక్టోబరు 6వ తేదీన గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు.

వీర ఆత్మశాంతికై రెండు నిమిషాలు మౌనం పాటిద్దాం.

(గౌరవ సభ్యులు రెండు నిముషములు నిలబడి మౌనము పాటించారు.)

సభా కార్యక్రమము

శ్రీ. పి. నాగేశ్వరావు :- అధ్యక్షా. నేను చెప్పబోయేది హోమ్ మినిష్టరు గారికి సంబంధించిన నబ్బెక్టు. రేపు 21 తేదీనాడు ఎస్.ఐ.లకు ఒక టెస్టు పెడుతున్నారు. ఇదే టెస్టు 1983 సంవత్సరంలో వారికి పెట్టారు. మరల 7 సంవత్సరాల తరువాత ఒక టెస్టు పెడుతున్నారు. ఈ టెస్టు మూలంగా ఈ సబ్ ఇన్‌స్పెక్టర్లకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. ట్రెయినింగ్ అయిన వారికి టెస్టులు పెడితే బాగుంటుంది కాని 7 ఏళ్ళ సర్వీసు పూర్తి చేసిన ఎస్.ఐ.లకు కూడా టెస్టులు పెడుతున్నారు. ఈ ఎస్.ఐ.లు సెలక్షను ఇదివరకు 7వ తరగతి పాస్ అయిన వారికి కూడా ఇచ్చారు. కాని ఇపుడు ఈ టెస్టులు వారిని ఇంగ్లీషులో వ్రాయమనడం మంచిది కాదు. ఇపుడు ఈ విషయం 1000 మంది ఎస్ .ఐ లకు సంబంధించినది. ఇపుడు ఈ టెస్టులు ఇంగ్లీషులో వ్రాయమనడం అన్యాయం కాబట్టి తెలుగులో వ్రాయడానికి అవకాశం కలిగించాలని ముఖ్యంగా అసలు యిటువంటి టెస్టులు సర్వీసులో 7 సంవత్సరాలు పనిచేసిన వారికి పెట్ట కూడదని మంత్రిగారిని కోరుతున్నారు. ఇపుడు ఈ టెస్టులలో పాస్ కాని పక్షంలో ఈ ఎస్.ఐ. ల పరిస్థితి ఏమిటి ? వారిని రివర్ట్ వేస్తారా?

Sri D. Srinivas :- We will examine this.

Mr. Speaker :- Will you tell the House sometime tomorrow or day-after? Did you follow? Now the entire topic is in Telugu and the examination is in English language.

శ్రీ. పి. నాగేశ్వరరావు :- ఇపుడు ఈ టెస్టులు పెట్టకుండా మంత్రిగారు చూస్తారా ?

మిస్టర్ స్పీకర్ :- మంత్రిగారు పరిశీలన చేస్తామని చెబుతున్నారు.

Sri D. Srinivas :- At the earliest possible I will tell.

శ్రీ డి. వెంకటేశ్వరరావు :- మంత్రిగారు ఎవరైనా సరే యీ సభలో సభ్యులు అడిగే ప్రశ్నలకు లేవనెత్తిన అంశాలు నోట్ చేసుకోవడానికి ఒకరు ఉండాలి. అట్లా ఈ సభలో ఎవరూ ఉండడం లేదు. నేను ఇపుడు కోఆపరేటివ్ మినిస్టరుగారికి ఒకటి చెప్పదలచుకున్నాను. ఈ శాసనసభ సమావేశములు జరుగుతన్నపుడు జిల్లాలలో 4.5 జిల్లాలలో అక్కడ కోఆపరేటివ్ బ్యాంకుల వారు మేనేజంగు కమిటీ మీటింగులు పెట్టుకుంటున్నారు. అక్కడకు యీ శాసన సభ్యులు వెళ్లే పరిస్థితి లేదు.

మిస్టర్ స్పీకరు :- వరల్డ్ బ్యాంకు వారితో సంప్రదింపులకు మీటింగులు చెస్తున్నారు. వరల్డు బ్యాంకువారి ఆర్డరు ప్రకారం చేస్తున్నారు. అది కూడా ముఖ్యమే అనుకుంటాను.

శ్రీ డి. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, ఈ సహకార సంఘాల రుణాలు విషయంలో రైతులకు రుణాలు యివ్వడం ఆలస్యం చేస్తున్నారు. ఒక భాగం సైక్లోను. వరదలు రావడం వల్ల రైతులు చాలాఇబ్బందులు పడుతున్నారు. అందువల్ల ఈ రైతులు చెల్లించే రుణాలు విషయంలో ప్రభుత్వం వారు రుణాలు పేమెంటును రీషెడ్యూలు చేసి మరల వారికి అప్పులు ఇచ్చేట్లు ఈ ప్రభుత్వం చూడడం లేదు. అందువల్ల ఈ పేద రైతాంగం పరిస్థితి చాలా ఇబ్బందిగా ఉంది. సైక్లోను వచ్చిన జిల్లాలలో అయినా వెంటనే రైతులకు ఇచ్చిన రుణాలు రీషెడ్యూలు వేసి రైతులకు మరల అప్పులు ఇప్పించకపోతే ఈ రైతులు కృంగిపోతారు. ఇపుడు 100 కోట్ల రూపాయలు వాబార్డ్ నుండి వస్తున్నదని చెప్పి అందులో నుంచి 15 కోట్ల రూపాయలు తిరిగి చెల్లిస్తున్నామని చెబుతున్నారు. కాని ఇపుడు మనం అక్టోబరు నెలలో ఉన్నా రైతులకు ఇచ్చిన రుణాలు రీ షెడ్యూలు చేసి అప్పు తిరిగి ఇప్పించే వీలు ఈ ప్రభుత్వం చేయడం లేదు. కాబట్టి మంత్రిగారు ఈ రైతులకు ఇచ్చిన రుణాలు రీషెడ్యూలు చేయడం విషయంలో ఏమి చర్యలు తీసుకోబోతున్నారో వెంటనే ఈ సభ ద్వారా ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య :- గౌరవనీయులైన మార్క్సిస్టు ప్రతిపక్ష సభ్యుల అందోళనతో నేను కూడా పేరు వేసుకుంటున్నాను. ఈ విషయంలో జిల్లాలలో ఉన్న కోఆపరేటివ్ బ్యాంకులు. ఇతర జాతీయ బ్యాంకుల వారితో సంప్రదించడం జరుగుతోంది. ఉదయం నుండి కూడా వరల్డు బ్యాంకువారితో మీటింగులు ఏర్పాటు చేయడం జరిగిన విషయం ఇక్కడ అందరికీ తెలుసు. ఇపుడు నాబార్డ్ వారి నుండి కొంత డబ్బు రిలీజ్ అవుతున్నది. మేము కూడా ఈ రుణాలు ఇచ్చే విషయంలో ఏమి చేయవలసి ఉందో అన్నీ కూడా చేసి ఈ రైతులకు ఇబ్బంది కలుగకుండా చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. చంద్రశేఖర్ (తాండూర్) :- రంగారెడ్డి జిల్లా లో జిల్లా హెడ్ క్వార్టర్సులో ఉన్న పేద ప్రజలకు స్థలం కేటాయించడం విషయంలో అక్కడ ప్రజలు బందులు నిరాహార దీక్షలు

చేస్తున్నారు. ఈ విషయంలో రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన ఎస్.పీ. కలెక్టరు గారు కలిసి అమరణ నిరాహార దీక్ష చేస్తున్నవారిని రాత్రికి రాత్రే బెదిరించి అపహరించుకొని పోయారు. ఈ విషయంలో రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన అఖిల పక్ష నాయకులతో సంప్రదించి ముఖ్యమంత్రిగారు వెంటనే ఒక నిర్ణయానికి రావాలని కోరుతున్నారు. ఏమైనా ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో వెంటనే ఒక నిర్ణయానికి వచ్చి వారికి ఒక స్థలము ఏర్పాటు చేయించాలని కోరుతున్నాను. తరువాత అక్కడ రోడ్లు కూడ ఏమీ బాగా లేవు. కాబట్టి రోడ్లు మరియు బిల్డింగ్లు శాఖామంత్రిగారు వెంటనే ఒక నిర్ణయానికి వచ్చి అక్కడ బైపాస్ రోడ్లు ఏర్పాటు చేయడం విషయంలో శ్రద్ద తీసుకోవాలని కోరుతున్నాను. ఎన్.టి.ఆర్గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు అక్కడ ఆ పనులకు గాను 30 లక్షల రూపాయలు శాంక్షన్ చేయడం జరిగింది. ఆ డబ్బుతో అక్కడ బైపాస్ రోడ్లు పని ప్రారంభించాలని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- ఇపుడు సభ్యులు చెప్పిన విషయాలు నేను నోట్ చేసుకున్నాను. వెంటనే ఈ విషయంలో పరిశీలన చేయిస్తానని మనవి చేస్తున్నాను.

10.40 శ్రీ బి. బాల్‌రెడ్డి :- గత నెల 29వ తారీఖునాడు, విజయదశమి రోజు.....

ఉ॥

శ్రీ జె.సి. దివాకర రెడ్డి :- వర్క్ ఆల్‌రెడీ స్టార్ట్ అయింది.

Mr. Speaker :- Zero Hour mention. Please note it.

శ్రీ బి. బాల్ రెడ్డి :- గత నెల 29వ తారీఖున విజయదశమి రోజున పాత పట్నంలోని రెయిన్ బజారు లోని హనుమాన్ దేవాలయములో అక్కడ సాంప్రదాయ ప్రకారంగా 100 సంవత్సరముల పై నుంచి స్థానికులు, మహిళలు దసరా ఉత్సవ సందర్భాన బతకమ్మలు హనుమాన్ దేవాలయం ప్రక్కన ఉన్న దానిలో వేయడానికి, అక్కడ ఉన్నటువంటి. డి.సి.సి. సౌత్ జోన్ అధ్వర్యాన పెద్ద పోలీసు బందోబస్తు చేసి మహిళలను సాయంత్రము ఆరుగంటల నుండి మధ్య రాత్రి 12-40 నిముషాల వరకు బతకమ్మలను వేయనీయకుండా హిందూ సాంప్రదాయాన్ని దెబ్బ తీయడానికి మహిళలను విచక్షణా రహితంగా లాఠీ ఛార్జి చేసి, అందులో భాగంగా.....

మిస్టర్ స్పీకర్ :- ఎన్ని రోజులు అయింది?

శ్రీ బి. బాల్ రెడ్డి :- 29వ తారీఖు..

మిస్టర్ స్పీకర్ :- ఇది జీరో అవర్ మెన్షనా...

శ్రీ బి. బాల్‌రెడ్డి :- ఆరోజు నుంచి ప్రయత్నం చేస్తున్నాము. దొరకలేదు.

మిస్టర్ స్పీకర్ :- క్వశ్చన్ వేయండి. ఇంక ఏదైనా ఇవ్వండి.

శ్రీ బి. బాల్‌రెడ్డి :- 304 క్రింద ఇచ్చాము. అది అడ్మిట్ చేస్తామంటే అభ్యంతరం లేదు. సుభాశ్ చందర్ ఉస్మానియా హాస్పిటల్‌లో చాలా బాధకరంగా ఉన్నాడు. హెడ్ ఇంజరీ అయింది. చేయి విరిగింది. మరి నగేశ్ స్టాబింగ్ అయంది. గాంధీ ఆసుపత్రిలో వేశారు. ఓల్డ్ సిటీలో స్టాబింగ్ అయితే ఉస్మానియా హాస్పిటల్‌లో వేయాలి.

మిస్టర్ స్పీకర్ :- మీరు ఇవి అన్నీ గంప గుత్తగా చెప్పేటందుకు అధికారం లేదు. చెప్పినా రికార్డులలోకి పోదు. జీరో అవర్ మెన్సన్ అంటే మళ్లీ ఒకసారి చెపుతాను. 48 గంటలలో ఏదైనా సంఘటన ఉంటే లేక రివైవ్ అయితే, ఏదైనా అర్జంట్ మేటర్ వితిన్ వన్ వీక్.

శ్రీ బి. బాల్‌రెడ్డి :- హిందువులకు బతకడం కష్టమయిపోయింది. పోలీసులు తప్పుడు కేసులు పెడుతున్నారు. వారిని దౌర్జన్యముతో చిత్రహింసలు చేస్తున్నారు.

Mr. Speaker :- Let him move under any other Rule. How can we allow in Zero Hour ?

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :- ఇప్పుడు ఈ ఆర్.టి.సి బస్సులు నడపడంలో డీసిల్ కొరత, కొరత పేరిట తక్కువ బస్సులు నడుపుతున్నారు. దీని వల్ల గ్రామాల నుంచి వచ్చే వారికి అసలు బస్సులు చాలకుండా ప్రయాణీకులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రయాణీకులకు ఇబ్బంది కంటి. రెండవది. ఎంప్లాయీస్ ఎవరయితే ఉన్నారో - డ్రైవర్స్ కండక్టర్స్ టెంపరరీగా పని చేస్తున్న వారిని వేలాది మందిని రిట్రెంట్ చేయడానికి దీనికి ఆయుధంగా ఉపయోగిస్తున్నారు. ఈనాడు వేలాది మంది కండక్టర్స్ , డ్రైవర్స్‌ను రిట్రెంట్ చేయమని ప్రభుత్వం ఈ సభకు హామీ ఇవ్వాలి. ఎక్కువ బస్సులు నడిపి ప్రయాణీకులకు ఇబ్బందులు కలిగించమని - ఈ రెండు హామీలు గౌరవనీయ మంత్రి రోశయ్యగారు ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య :- ఈ సందర్భంగా ఒక రిజల్యూషన్ కూడా తమ అనుమతితో సభలో ప్రవేశ పెట్టబోతున్నాను. మొన్ననే నేను స్టేట్‌మెంట్ చేస్తూ అన్ని వివరాలు చెప్పాను. వేలాది మందిని రిట్రెంట్ చేయాలనేటటువంటి దురుద్దేశంతో కాని, పనివారికి ఇబ్బంది కలిగించాలనే దురుద్దేశముతో కాని కానే కాదు. డీజిల్ కొరత మూలంగా తప్పని పరిస్థితి అయి, అదికూడా ప్రాన్సక్టీవ్‌గా కాకుండా రిట్రాన్సెక్టీవ్‌గా ఇచ్చినందువల్ల వారితో కూర్చుని టోటల్‌గా డిటెయిల్స్ వర్కవుల్ చేసి ఇంతకు మించిన మార్గం వారు ఏదైనా అంటే ఆ మార్గములో పోవడానికి మాకు ఏమీ అభ్యంతరం లేదు. రెండవది, ప్రయాణీకులకు అసౌకర్యం కలిగించకుండా ఉండాలనే ప్రయత్నం చేస్తున్నాము. పెర్మనెంట్ ఎంప్లాయిస్‌కి సంబంధించినంతవరకు దేరీజ్ నో రిట్రెంట్‌మెంట్.

శ్రీ సి. నర్సిరెడ్డి :- కోపరేటివ్ డిపార్టమెంట్‌కు సంబంధించిన విషయం. ఈ రాష్ట్రంలో కోపరేటివ్ వ్యవస్థ స్థంభించి పోయింది. ఆర్డినెన్స్ ద్వారా ఉండేటటువంటి సింగిల్ విండో డిస్ట్రిక్ట్ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్స్, మార్కెటింగ్ సొసైటిస్ ప్రెశిడెంట్సును మేనేజింగ్ కమిటీలను

అన్నిటిని కూడా రద్దు చేయడం జరిగింది. ఇప్పుడు ఏ సంస్థలు కూడా పని చేయడం లేదు, అధికారులను పెరనన్స్ ఇన్‌ఛార్జిగా వేశారు. వారికి ఎలాంటి ఇంటరెస్ట్ లేదు. మరి తొందరగా ఎన్నికలు జరిపితే తప్ప ఈ మూవ్‌మెంట్ వచ్చే అవకాశం లేదు. దానికోసం ప్రభుత్వం ఈ ఎలక్షన్స్ ఎప్పుడు జరుపుతుంది? ఈ మూవ్‌మెంట్ సరిగా, సక్రమంగా జరిగే దానికి ఏమి ఆలోచిస్తోందని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఎమ్. రవీంద్రనాధచౌదరి :- తొందరగా ఎలక్షన్ జరపడానికి ఆలోచిస్తున్నాము. దాని గురించి మేము మా పార్టీకి నెపము రాకుండా ఎలక్షన్స్ జరపాలన్నా కోరికతోనే ఆదుర్తాగా ఆలోచిస్తున్నాము. దానికి మింజువలె ప్రీవియస్ ఎలక్షన్ జరిగినవి బోగస్ సభ్యత్వాలు ఇవి అన్నీ ఉండబట్టే ఇవి అన్నీ ఆలోచించి చేద్దామనే ఉద్దేశముతో ఆలోచిస్తున్నాము.

శ్రీ సి. నర్సిరెడ్డి :- వారి పార్టీ వారిని వేస్తున్నారట. వారి పార్టీ వారిని నామినేట్ చేస్తున్నారట. అది నిజమా ?

మిస్టర్ స్పీకర్ :- మీరు దయచేసి కూర్చోండి. మీరు అన్సర్ చేయండి. ఏమైనా టైమ్ చెప్పగలుగుతారా - ఎన్ని రోజులలో ఎలక్షన్స్ ?

శ్రీ ఎమ్. రవీంద్రనాధచౌదరి :- తొందరలో అధ్యక్షా ..

మిస్టర్ స్పీకర్ :- తొందరలో అంటే మూడు నెలలా. ఆరు నెలలా?

శ్రీ ఎమ్. రవీంద్రనాధ చౌదరి :- అధ్యక్షా, ఆరు నెలలు అనవచ్చు. సంవత్సరం అనవచ్చు. అది ఆర్డినెన్స్‌లో ఉంది.

శ్రీ సి. నర్సిరెడ్డి :- ఈలోపల నామినేట్ చేయరా?

Mr. Speaker :- Are you prepared to give any time or not for them ?

శ్రీ ఎమ్. రవీంద్రనాధచౌదరి :- నామినేట్ చేద్దామని, - ఎలక్షన్స్ తొందరగా జరుపుదామని ఆలోచిస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ :- ఎన్నికలు పెట్టేది ఎంత వ్యవధిలో అని మీరు చెప్పగలుగుతారా?

శ్రీ ఎమ్. రవీంద్రనాధ చౌదరి :- అది ఆలోచిస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ :- చెప్పేటందుకు సిద్ధముగా లేరు కదా!

శ్రీ ఎమ్. రవీంద్రనాధ చౌదరి :- లేరు.

మిస్టర్ స్పీకర్ :- అది అంటే అయిపోయింది కదా! ఆరు నెలలు కావచ్చు. మూడు నెలలు కావచ్చు, సంవత్సరం కావచ్చు అంటే అది *** అన్సర్.

*** Expunged as ordered by the Chair

శ్రీ ఎమ్. రవీంద్రనాధచౌదరి :- కాదు సార్. దానిలో ఉంది. ఆరు నెలలు కాని. సంవత్సరం కాని అని దానిలో ఉంది. *** చెపుతున్నారని మీరు అనుకున్నారు.

మిస్టర్ స్పీకర్ :- అలా చెప్పడం కాదు. ఈ శాసనసభకు మీరు టైమ్ చెప్పేది.. చెప్పని అధికారం మీకు ఉంది. ఎప్పుడయినా కావచ్చు అని చెప్పే ***

శ్రీ ఎమ్. రవీంద్రనాధచౌదరి :- *** అని అంటే ఇంక ఏమంటాము !

Mr. Speaker :- Don't argue with me *** you must be co-operative - you must be with patient

శ్రీ ఎమ్. రవీంద్రనాధ చౌదరి :- మేము రాజ్యానికి రావడములో పాలెట్‌గా ఉండాలనే ఉద్దేశముతో వచ్చాము అధ్యక్షా,

శ్రీ సి. నర్సిరెడ్డి :- ఈ లోపల నామినేట్ చేయరు కదా !

Mr. Speaker :- Leave it there please.

شری سید سجاد :۔ جناب اسپیکر صاحب، حیدرآباد کے اندر وشوا ہندو پریشد کا رام جیوتی ہفتہ وشوا ہندو پریشد اور رام کار سیوا سمیتی آندھرا پردیش کی جانب سے ۱۲ر اکتوبر سے رام جیوتی ہفتہ منایا جارہا ہے۔ مسٹر کے راجیندر ریڈی سابق ڈی جی پی جو کار سیوا سمیتی کے صدر نشین ہیں شہر حیدرآباد و سکندرآباد میں رام جیوتی یاترائیں منظم کی جارہی ہیں۔ جس کا مقصد عوام میں رام مندر کی تعمیر کی جانب توجہ مبذول کروانا ہے۔ سابق ڈی جی پی پولیس آفیسرس کی خفیہ میٹنگ رکھکر ہدایتیں دی جارہی ہیں۔

** Expunged as ordered by the Chair.

مسٹر اسپیکر :۔ آپ پہلے ہی احتیاطی اقدامات کرنے کیلئے کہہ رہے ہیں۔

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ شہر حیدرآباد کی فضا خراب نہ ہوں ایسے جلسے رکھنے کی وجہ سے شہر حیدرآباد کی ہندو مسلمان میں جو محبت ہے وہ پارہ پارہ ہو جائیگی۔

مسٹر اسپیکر :۔ فوری احتیاطی اقدامات کیلئے کہہ رہے ہیں۔

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ یہاں کے حالات خراب نہ ہونے پائیں۔ یہاں پر جو امن و سکون ہے وہ برباد ہونے نہ پائے۔ میں ہوم منسٹر سے گذارش کرتا ہوں کہ کم سے کم نظم و ضبط کو برقرار رکھیں۔

Sri D. Srinivas :- Sir, I have noted down the points. We will take necessary precautions.

మిస్టర్ స్పీకర్ :- ప్రికాషన్స్ తీసుకొని వాతావరణం మంచిగా ఉంచండి.

శ్రీ ఎమ్. ఓంకార్ :- ఇది హోమ్ మినిష్టర్ గారికి సంబంధించిన విషయం. 16 డిశంబరు, 1989 న కానిస్టేబుల్స్ ప్రమోషన్ కోసం రిటెన్ ఎగ్జామినేషన్స్ జరిగాయి. అక్కడ కొంతమంది కేండిడేట్స్‌ను పాల్గొననివ్వలేదని కోర్టుకు వెళ్ళి వారు స్టే తెచ్చుకున్నారు. డిశంబరు 16, 1989న వారు స్టే తెచ్చుకున్నారు. ఈరోజు వరకు దానికి కౌంటర్ వేయలేదు. దాని వల్ల ఎగ్జామినేషన్ రిజల్ట్ ప్రకటించడం సాధ్యం కాలేదు. పైగా అర్హులైన వారికి ఆ ఉన్నత స్థానాలకు ప్రమోట్ చేయడానికి అవకాశం లేకపోయింది. మీ ద్వారా కోరేది ఏమిటంటే ఏనాటికి కౌంటర్ వేస్తారు. 11 నెలలు అయింది కదా ?

Mr. Speaker :- Do you expedite the matter please ?

10.50 మిస్టర్ స్పీకర్ :- కేసు హియరింగ్‌కు రావడానికి మీ లాయర్‌ను వెంటనే కౌంటర్ వేయమనండి.

శ్రీ కె. ఎర్రం నాయుడు (హరిశ్చంద్రాపురం) :- అధ్యక్షా, మీద్వారా ట్రాన్స్ పోర్ట్ మినిష్టరు గారి దృష్టికి తెచ్చేది ఏమిటంటే విద్యాసాగర్‌రావుగారు రిట్రెంచ్‌మెంట్ గురించి చెప్పారు. నా ఆందోళన మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. శ్రీకాకుళం జిల్లా మొత్తం గ్రామీణ ప్రాంతాలతో కూడుకొన్నటువంటిది. మాకు ఏటీ బస్సులు వున్నటువంటి అర్బన్ ఏరియా ఏమీ లేదు.

నిన్నటినుంచి నాకు వందలమంది లెటర్స్ వ్రాస్తున్నారు. 50 పర్సెంట్ బస్సులను కట్‌చేసినందువల్ల మా జిల్లాలో చాలా ఆందోళనగా వుంది. డీజిల్ కొరత వల్ల మీరు బస్సుల సంఖ్యను తగ్గించి వుండవచ్చు. కాని దానికి ప్రత్యామ్నాయంగా ఏమి చేస్తున్నారో చెప్పకపోతే గ్రామీణ ప్రాంతాలలో విప్లవం వచ్చే పరిస్థితి ఉంది.

శ్రీ కె. రోశయ్య :- శ్రీకాకుళం జిల్లాలో ఉన్నటువంటి ఇబ్బంది నాకు కూడా తెలుసు. సింగిల్ సర్వీస్ వున్న రూట్స్‌లో కట్ చేసే ప్రశ్నలేదు. ఎక్కడైనా పొరపాటు జరిగితే ఇమిడియట్‌గా రెక్టిఫై చేయిస్తాను. ఇక 50 పర్సెంట్ కట్ చేసినట్టు పత్రికలలో రావడం నేను కూడా చూశాను. కాని అది కరెక్ట్ కాదు. 30 పర్సెంట్ కోత కూడా లేకుండా పరిస్థితిని మెరుగు పరచాలని ప్రయత్నం చేస్తున్నాం. ఆ ప్రయత్నంలో భాగంగా స్నేహితులతో మాట్లాడుతున్నానని మనవి చేస్తున్నాను.

డాక్టర్ ఎం.వి మైసూరా రెడ్డి (కమలాపురం) :- అధ్యక్షా, శాసన సభ ఈరోజు స్కెలిటన్ సర్వీస్‌గా నడుస్తున్నది.

Mr. Speaker :- Today , then reason is we permitted to attend the meeting. The motion is moved in the House and I agreed with it with the approval of the Members.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి :- శాసనసభ అయిన తరువాత పెట్టుకోవచ్చు కదా. ఇక నేను చెప్పబోయేది ఎండోమెంట్ మినిస్టరుగారికి సంబంధించి, వారు లేరు.

శ్రీ కె. రోశయ్య :- నేను నోట్ చేసుకొని పాస్ ఆన్ చేస్తాను.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :- ఈ శాసనసభ సమావేశాలు అయిపోయిన తరువాత టి.టి.డి. ట్రస్ట్ బోర్డును ఏర్పాటు చేస్తారని , దానికి చైర్మన్‌ను కూడా నియమిస్తారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసిందని పత్రికలలో వచ్చింది. చైర్మన్‌గా ఎవరిని నియమించాలని కూడా డిస్కస్ చేశాము. ఇంతకు పూర్వం తెలుగుదేశం ప్రభుత్వం వుండగా తిరుపతి రాయలసీమలలో ఉంది కాబట్టి రాయలసీమ ప్రాంతానికి చెందిన వ్యక్తినే చైర్మన్‌గా నియమించాలని కోరాము. ఇతర ప్రాంతానికి చెందినవారిని కాకుండా రాయలసీమ వానినే నియమిస్తామని హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

Mr. Speaker:- I request the Hon'ble Finance Minister to convey it to the Minister for Endowments. Here, the point is the temple is located in Rayalaseema area and preference has to be given to the people of Rayalaseema.

Sri K. Rosaiah :- I will convey what all the Member, has said.

శ్రీ కె. ప్రభాకరరావు :- దేవుడికి ప్రాంతీయ భావం ఏమిటి?

Mr. Speaker :- No discussion on Zero - Hour discussion. No debate on. Zero-Hour mention. You are fully aware of this. You are a senior Member. You are harassing me.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య :- అతి త్వరలో హైదరాబాదులో అతి పెద్ద ప్రమాదం జరగబోతున్నది. దీనిగురించి నేను ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ప్రమాదం జరగబోయేది జీరో అవర్ కాదు. సంఘటన జరిగింది జీరో అవర్.

శ్రీ ఎన్.వి కృష్ణయ్య (సిరిసిల్ల) :- రెండురోజుల్లో ప్రమాదం జరగబోతున్నది, అది ప్రారంభమైంది. రామ జన్మభూమి - బాబ్రీ మసీదు సమస్యపై హిందువులకు. మహమ్మదీయులకు మధ్య ఘర్షణ జరగడానికి ప్రాతిపదిక ప్రారంభమైంది. దానిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- తమరు రాకముందు ఇది చర్చకు వచ్చింది. మినిస్టరుగారు సరైన చర్యలు తీసుకొంటామని. చక్కగా లా అండ్ ఆర్డర్‌ను మెయింటెయిన్ చేస్తామని చెప్పారు.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య :- మత కలహాలకు ఒక ముహూర్తం వస్తుంది.

మిస్టర్ స్పీకర్ :- మీరు రాకముందు చర్చకు వచ్చింది. ఒక గౌరవ సభ్యులు మెన్షన్ చేశారు, మినిష్టరుగా ఎన్యూరెన్స్ ఇచ్చారు, అక్కడితో వదలి వేయండి.

Sri Ch. Vidyasagar Rao :- I take objection to it. It will not go on record.

మిస్టర్ స్పీకర్ :- మీరు అందులో జోక్యం కలిగించుకోకపోవడం మంచిదని నా సలహా.

I will solve the problem. I will solve your problem. No discussion on Zero-Hour mention. With the approval of the House, I allowed two Zero - Hour mentions to two Members because lot of pressure from the Members, viz., A. Veerappa and Naik. But, it will not be a precedent for the future. Only for today. No discussion on Zero- Hour mention.

(ఈ సందర్భంలో శ్రీ ఎ. వీరప్ప, శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుగారు లేచినిలబడ్డారు)

మిస్టర్ స్పీకర్ :- చంద్రబాబునాయుడుగారూ, మీరు ఇట్లా చేస్తే ఎట్లా ? మీ అప్రూవల్ వుంటే వారికి (వీరప్పగారికి) అవకాశం ఇస్తాను. కాని వారికి అవకాశం ఇచ్చారు కాబట్టి మాకు కూడా అవకాశం ఇమ్మని మీరు అడగడం ధర్మం కాదు. I am sorry. I regret for not helping you. Please execuse me. Others have objections. You resume your seats. I will give you opprtunity. You mention tomorrow.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- మీరు ఆయనకు ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ :- ప్రతి దానికి గొడవలు ఎందుకు? ఐ హావ్ విత్‌డ్రాన్ పీడప్పగారూ మీకు రేపు అవకాశం ఇస్తాను, రేపు మెన్షన్ చేయండి. చేతిలోంచి జారిపోయాక మళ్లీ మీదికి రాదండి.

(Interruptions)

Mr. Speaker : If members want to dictate to the Chair, I am here eto oblige. I am a helpless man here.

304(1) :- To raise the matter regarding 'Aware'

రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయములు - అవేర్‌నుగూర్చి

శ్రీ పి. నాగేశ్వరరావు :- అధ్యక్షా, బివేర్ ఆఫ్ అవేర్ అని ఒక మాట అన్నారు. 'ఆవేర్' అంటే యాక్షన్ ఫర్ వెల్ఫేర్ అండ్ ఎవేకెనింగ్ ఇన్ రూరల్ ఎన్విరాన్‌మెంట్. మాకు ఇచ్చిన నోట్‌లోరూరల్ డెవలప్‌మెంట్ అని అన్నారు. అది కరెక్ట్ కాదు. మాకు ఇచ్చిన నోట్‌లో అందులో పని చేస్తున్న సిబ్బంది యాజమాన్యంతో ఒక ఒప్పందానికి వచ్చినట్లు చెప్పారు. అది కరెక్ట్. చాలా డెలిబరేషన్స్ తరువాత, ఏప్రిల్ నుంచి సంప్రదింపులు జరిపి, జరిపి చివరకు రిలే నిరాహారదీక్షలు చేసి ఆమరణ నిరాహారదీక్షలు కూడా ప్రారంభించిన తరువాత 29-8-90 నాడు ప్రాజెక్ట్ డైరెక్టర్ విమల్‌కుమార్ - Next to Madhavan he is the Chairman of Aware.

-ఆయన ఖమ్మంవెళ్ళి నిరాహార దీక్ష చేసే వారికి నిమ్మరసం ఇచ్చి మనం సంప్రదింపులు ద్వారా ఫైనలైజ్ చేసుకుందాము, మేము కక్షసాధింపు చర్యలు తీసుకోము, మీ కొక్కెలు పరిష్కార చేస్తామని రిటెన్‌గా కూడా ఇచ్చారు. ఆ రిటెన్ డాక్యుమెంట్ జిరాక్స్ మీకు తరువాత పంపుతాను. కాని మాకు ఇచ్చిన నోట్‌లో సమస్య పరిస్కారం అయినట్లు భావించబడుతున్నది అన్నారు. It is not correct. కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారు. ఎవరు అయితే స్ట్రైకుకు నాయకత్వం
11.00 వహించాలో ఆ నాయకత్వం వారిని సర్వీసుల నుండి టెర్మినేట్ చేశారు. వారిని దేవర
ఉ॥ కొండలో, వారి ఇళ్ళ మీద పడి కొట్టారు. అందుకని, ఒప్పందం అయితే చేసు
కున్నారు. కాని ఆ ఒప్పందాన్ని అమలు చేయడం లేదు. 'అవేర్' యాజమాన్యంలో వర్కర్స్‌తో చేసుకున్న ఒప్పందాన్ని అమలు జరిపించడంలో ఈ ప్రభుత్వం ఏరకమైన చర్య తీసుకుంటుంది అనేది కావాలి. ఇందులో ఇంటరెస్టింగు అంశాలు చాలా ఉన్నాయి. ఎందుకు ఇది 'అవేర్' సంస్థ మీద, ఒక వాలంటరీ ఆర్గనైజేషన్ మీద ఇటువంటి చర్చ రావలసి వచ్చిందనే విషయం లోతుకు పోయే ముందు ఒకటి ఆలోచించాలి. ప్రభుత్వం ధనం అక్కడ దుర్వినియోగం అవుతున్నది. డాక్యుమెంటరీ ఎవిడెన్సుతో సహా మీ ముందు పెడతాను. అనే సందర్భాలలో ప్రభుత్వం మార్జిన్ మనీ ఐటిడి డి.ఆర్. డి.ఎ ఎన్‌సి కార్పొరేషన్ ఫండ్సుకు సంబంధించి లక్షలాది రూపాయలు ఈ ఆర్గనైజేషన్‌కు ఇవ్వడం జరిగింది. దె హావ్ స్వాలోయింగు ఇట్. మాకు ఇచ్చిన నోట్‌లోవే ఒక విషయాన్ని మీదృష్టికి తేదలచుకున్నాను. ది. 31-10-88న ఒక కమిటీని ఎర్పాటు చేశారు. దానికి చీఫ్ సెక్రటరీని చైర్మన్‌గా వేశారు.

దేనికోసం ఎప్పాయింటు చేశారు? ఇప్పుడు మళ్లీ ఒక మెమోరాండం చీఫ్ మినిష్టరుగారికి ఇచ్చిన తరువాత డైరెక్టరు (జనరల్ ఆఫ్ పోలీసు, ఐజిపి, (ఇంటిలిజెన్సు) కి ఈ కమిటీలో అవకాశం కల్పించారు. అంటే. గవర్నమెంటుకు కూడా అంటే గత ప్రభుత్వం ఇప్పుడు మీరు ఉన్నారు. యుహావ్ సీజ్డ్ ది మాటర్. సంతింగ్ ఫిషి. లేక పోతే కమిటీ వేయవలసిన ప్రశ్న లేదు. ఇవాళ వారి జీతభత్యాలు బాగానే ఉన్నాయని ఒక సర్టిఫికేట్ ఇవ్వడానికి ప్రభుత్వ పరంగా సర్క్యులేట్ చేసిన నోట్‌లో ఇచ్చారు. అది కరెక్టు. కాదు రు. 200/- నుంచి 600/- వరకు ఇస్తున్నారని చెప్పారు. అది కరెక్టు కాదు. 400 CDO's (Class Development Officers) అని అంటారు. వారికి రు. 400 ఇస్తూ బాండెడ్ లేబర్‌లాగా పని చేయిస్తున్నారు. రోజు కూలీ 15 రూపాయలు తక్కువ లేదు. ఇట్‌యీజ్ నాట్ కరెక్టు. జరిగిన ఒప్పందాన్ని అమలు జరపడం లేదు. గవర్నమెంటు ఏమి చర్య తీసుకుంటుంది ? నేను మీ ద్వారా హోం మినిష్టరుగారికి. ప్రభుత్వానికి చెప్పదలచుకుంది. ఏమిటంటే, ఇది వాలంటరీ సోషల్ ఆర్గనైజేషన్ అని బిగిన్ చేశారు. డ్యూబియస్ లో ప్లే చేస్తుంది. పాలిటికల్ ఆర్గనైజేషన్‌గా మారుతున్నది. అయితే . నేను ప్రాపర్‌గా వర్డ్సు యూజ్ చేస్తే 'అవసరం అయితే ఎన్నికలు పెట్టి చేయగలిగితే చీఫ్ మినిష్టరు కాగలుగుతాను అని ' ఈ సంస్థ చైర్మన్ ప్రెస్‌లో చెప్పారు. ఆంధ్ర దేశంలో ఉన్నటువంటి, బాగా సర్క్యులేషన్‌లో ఉన్నటువంటి అన్ని డైలీస్‌లో వ్రాశాడు. అవసరమైతే పాలిటిక్సులో చీఫ్ మినిష్టరును అవుతాను అని స్టేటుమెంటు ఇచ్చారు 'అవేర్' సంస్థ చైర్మన్ అంటే వాలంటరీ ఆర్గనైజేషన్ నుంచి ఛాలెంజి చేస్తున్నారు. డెమాక్రటిక్ సిస్టమ్‌లో ఒక చారిటి కోసం నెదర్ లాండ్సు, కెనడా నుంచి వారికి ఫండ్సు ఇస్తున్నారు.

చాలా డాక్యుమెంటరీ ఎవిడెన్సు ఉన్నది. చీటింగు చేసే సంస్థలను సోషల్. ఆర్గనైజేషన్స్ పేరు మీద ఎలా చేస్తున్నది ప్రభుత్వము. సప్తగిరి ఏజెన్సీస్ వంటివి ఉన్నాయి చూడండి. అట్లా ఆంధ్రదేశంలో మోసం చేసి పారిపోయే పరిస్థితి ఉన్నది. దీనియొక్క సీరియస్‌నెస్‌ను అర్థం చేసుకోవాలి. ఒక చారిటబుల్ సంస్థగా ప్రారంభించింది. ఒక పాలిటికల్ మోటివేషన్స్‌తో ఎలక్షన్స్‌లో సంబంధాలు పెట్టుకుంటున్నది. నేను లోతుగా పోవడంలేదు. ఆయన స్టేటమెంటు ఇచ్చారు. అవసరమైతే చీఫ్ మినిష్టరును కాగలుతాను అని. పాలిటికల్ మోటివేషన్‌తో ఉన్నది డ్యూబియన్‌తో ప్లే చేస్తున్నది. చారిటబుల్ ఇన్‌స్టిట్యూషన్ కింద ఉన్నది. ఇవాళ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటును మోసం చేసి ఐటిడిఎ, డిఆర్‌డిఎ, ఎన్‌సిమార్టిన్ మని స్వాలో చేస్తున్నది. ఆడిటెయిల్స్‌లోకి పోవడం లేదు. తరువాత చైతన్య నిధి అని వుమెన్ ఆర్థనైజేషన్ కోసం ఒకటి స్థాపించారు. 50 మంది ఆడవారిని, 5 రూపాయలతో సభ్యత్వం పెట్టుకున్నారు. ఒక్కొక్కరికి రు. 500 లోన్ ఇస్తారు అంటే, సభ్యులు 50 మంది 5 రూపాయలు సభ్యత్వంతో 250 ఇచ్చారు. వీరు 250 రూపాయలు కలిపి మొత్తం 500 లోన్ ఇస్తారు. రు. 500 లకు ప్రామిసరీ నోటు వ్రాస్తారు. సభ్యులు, ఎవరు అయితే వ్యవసాయ కూలీలు ఉన్నారో వారు లోన్ కొరకు ఎగబడుతున్నారో వారి దగ్గర దినసరి కూలీలు 5రూపాయలు సభ్యత్వం కింది తీసుకుని వాలంటరీ కంట్రిబ్యూషన్ తీసుకుని వారి డబ్బులు కూడా కలిపి నోటు వ్రాయించుకునే పరిస్థితుల్లో పని చేస్తున్నాయంటే చీటింగు కాదా? వ్యవసాయ కూలీలను చీట్ చేయడం కాదా? ఈ గవర్నమెంటు ఎలా చేస్తున్నది హోం డిపార్టుమెంటు, సిఐడి ఈ సంస్థలు

ఏమి చేస్తున్నాయి; పరిశీలించవలసిన అవసరం ఉన్నది. అట్లాగే, నెదర్‌లాండ్సు ఫండ్సు నుంచి ఏదో బ్యాకువార్డ్ ఏరియాస్‌లో డెవలప్‌మెంటు కోసం ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ కోసం ఇతర వాటికోసం ఈ ఆర్గనైజేషన్‌ను పెట్టినట్లు ప్రభుత్వం నోట్‌లో ఇచ్చింది. అది కరెక్టు కాదు. ఎందుకంటే వారు ఇచ్చిన డాక్యుమెంటులో మాకు తెలియచేసింది ఏమిటంటే, 30 కోట్ల రూపాయలు కార్పస్ ఫండు ఏర్పాటు చేస్తున్నామన్నారు. డాక్యుమెంటరీ ఎవిడెన్సు ఉన్నది. 30 కోట్లు..

మిస్టర్ స్పీకర్ :- ఇంతసేపు చేస్తే ఎట్లా...

శ్రీ పి. నాగేశ్వరరావు :- ఆగిపొమ్మంటే ఆగిపోతాను. అయాం రిక్వెస్టింగు ది ఆనరబుల్ చైర్... ఏ మోసం చేసినా...

మిస్టర్ స్పీకర్ :- నేను కన్‌సిడరేట్‌గా టైమ్ ఇస్తున్నాను. మీరు ఆగండి అంటే త్రెటెన్స్ ఇస్తారా ?..

శ్రీ పి. నాగేశ్వరరావు : నేను త్రెటెన్ ఇవ్వడం లేదు. అసలు నేను ఇంత వరకు ఏమి చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ :- దినం అంతా ఈ 304 డిస్కస్ చేద్దామా...

శ్రీ పి. నాగేశ్వరరావు :- నిన్న 3 గంటలు డిస్కస్ చేశారు. 30 కోట్ల రూపాయల గురించి నేను చెప్పుతున్నాను.

వారు ఇచ్చిన నోట్ లోనే 30 కోట్లు రూపాయలు కార్పస్ ఫండు క్రియేట్ చేసి, సమస్యలను పరిష్కారం చేస్తామని డాక్యుమెంటరీ ఎవిడెన్సు ఉన్నది. అందుకని వారు, సోషల్, వాలంటరీ ఆర్గనైజేషన్ అని నెదర్‌లాండ్సు నుంచి వచ్చే ఫండుతో ప్రభుత్వం పేద ప్రజలకు సహాయం చేస్తామని చెప్పడం వాస్తవం కాదు. వారు కార్పస్ ఫండు ఏర్పాటు చేయడానికి ఎవరు పర్మిషన్ ఇచ్చారు. ఆంధ్రదేశం గవర్నమెంటును అడిగారా? ఏమైనా రిజిస్ట్రేషన్ చేయించారా? ఏ చట్టం ప్రకారం 30 కోట్లు కార్పస్ ఫండు ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించారు.? మీరు మీ మేటర్‌ను సీజ్ చేస్తారా, లేదా? ఈ ప్రభుత్వం ఎవరు అయినా అన్ని కోట్లు కార్పస్ ఫండు ఏర్పాటు చేస్తామంటే మాట్లాడకుండా ఉంటారా. మిమ్మల్ని 11.10 బాధపెట్టి ఎక్కువ మాట్లాడి ఉద్దేశం లేదు. పాయింట్ వరకే చెబుతాను. మీకు ఉ॥ పంపిన డాక్యుమెంటులో 1983లో అదే మార్టిన్ మనీ ఇచ్చారు. తరువాత ఈ ప్రభుత్వానికి ఏమీ సంబంధం లేదని ఆ రకమైన ఆర్థిక లావాదేవీలతో అవేర్ సంస్థతో సంబంధం లేదని అన్నారు. ఇది కరెక్ట్ కాదు. 1986- 87 లో ఖమ్మం జిల్లాలో ఎస్.సి. కార్పొరేషన్ రు. 1.50 లక్షల మార్టిన్ మనిని 800 మంది లబ్దిదారులకు ఇవ్వడం కోసం, అక్కడ గల అవేర్ సంస్థకు ఇచ్చారు. అవేర్ సంస్థ వారికి ఎస్. సి. కార్పొరేషన్, ఖమ్మం జిల్లా శాఖ రు. 1.50 లక్షల ట్రాన్స్‌ఫర్ చేసిన డాక్యుమెంట్ మీకు పంపుతున్నాను.

(సభాపతికి అందచేయడం జరిగింది)

1986-87 లో ఇది జరిగింది. 1987 లో వెస్ట్ గోదావరి జిల్లాలో ఐ.టి.డి.ఎ., డి.ఆర్. డి.ఎ ఏలూరు శాఖ వారి ఆధ్వర్యంలో రు. 8 లక్షల 29 వేల 500 మార్జిన్ మీని అవేర్ సంస్థకు ట్రాన్స్‌ఫర్ చేశారు. పోనీ వాలంటరీ ఆర్గనైజేషన్ అని శాంక్షన్ చేశారని అనుకోవచ్చు. నేను చెప్పేది - ఈ అవేర్ సంస్థ రు 2.48, 850 వాటాను పెట్టుబడిగా పెట్టింది. రు. 8.29.500 లలో వారి పెట్టుబడి పోను మిగతాది అంతా కూడా ఐ.టి.డి.ఎ, డి.ఆర్.డి.ఎ ఇచ్చింది. కానీ అవేర్ ద్వారానే ఈ రు. 8,29.500కి అప్పులు ఇచ్చినట్లు నోట్ వ్రాయించుకున్నారు. 'విత్‌యూ పర్మిట్ దిస్'? ఆ మార్జిన్ మనీ మనదే. ప్రభుత్వం తరపున ఐటి.డి.ఎ., డి.ఆర్.డి.ఎ ఇచ్చింది? కేవలం రు. 2 లక్షల 48 వేల 850 మాత్రమే వారిది. వారు నోట్ వ్రాయించుకుని వసూలు చెయ్యడానికి ఎట్లా అంగీకరిస్తారు ? ఇది చీటింగ్ కాదా? దీనికి మీరు అనుమతిస్తారా? ఐ.టి.డి.ఎ, డి.ఆర్.డి.ఎ ప్రభుత్వం తరపున మన డబ్బును అన్యాయంగా వారి సంస్థకు ట్రాన్స్‌ఫర్ చేస్తూ, ఉన్న డాక్యుమెంటును మీకు సబ్మిట్ చేస్తున్నాను.

(సభాపతికి అందచేయడం జరిగింది)

1989-90 సంవత్సరంలో నల్గొండ జిల్లాలో దేవరకొండ, చెన్నారం కోలుముంత పహాడ్ మొదలైన ప్రాంతాలలో 79 మంది లబ్దిదారులకు 'మాడా' స్కీము క్రింద రు. 7,29,201 .50 శాతం మార్జిన్ మనీ క్రింద అవేర్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు.

మిస్టర్ స్పీకర్ :- నాగేశ్వర రావుగారూ, ఇది చెడ్డ సాంప్రదాయం అవుతుంది. ఈ డాక్యుమెంట్ అంతా మొత్తం చదివి, 304 నిబంధన క్రిందకే వస్తుంది అంటే చాలా కష్టం. టైము అడ్జెస్ట్ చెయ్యడం కష్టం. సారాంశం చెప్పండి ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయి. గవర్నమెంటు ఏం చర్య తీసుకుంటుంది అని అడిగి ఎస్యూరెన్స్ తీసుకోండి. ఫ్యాక్ట్స్ ప్రూవ్ చేసే ప్రయత్నం సందర్భం కాదు. మీరు చాలా మంచి మెటీరియల్ కలెక్ట్ చేశారు.

శ్రీ పి. నాగేశ్వరావు :- ఫ్యాక్ట్స్ ఉన్నాయి కనుకనే ఇచ్చాను. వారు ఇచ్చిన నోట్ చూశారా. సోషల్ ఆర్గనైజేషన్ అన్నారు..

మిస్టర్ స్పీకర్ :- డాక్యుమెంట్స్ మెన్షన్ చేసుకుంటూ పోతే ఎట్లా? హవుస్ ఎగ్రీ అయితే దీనిపైనే రోజంతా కూర్చుందాము.

శ్రీ పి. నాగేశ్వర రావు :- బయటపెట్టడం అంటారా?

మిస్టర్ స్పీకర్ :- ఇది చెడ్డ సాంప్రదాయం అవుతుంది. మంచి మెటీరియల్ ఇచ్చారు. సాంప్రదాయం ప్రకారం డాక్యుమెంట్స్ నా ద్వారా కానీ లేదా డైరెక్టుగా కానీ ఇస్తారు. వారు ఇచ్చిన నోట్‌కి భిన్నంగా ఉంది కనుక దానిపై వారు సమాధానం చెబుతారు. ఏదో ఎస్యూరెన్స్ తీసుకుంటారు. అంతేకానీ ఆర్గ్యుమెంట్స్ చేసినట్లు ఉండరాదు కదా? మీకు తెలయదని కాదు చెప్పేది.

శ్రీ పి. నాగేశ్వరరావు :- ఆర్గ్యుమెంట్ కాదు. మీ ద్వారా ప్రొటెక్షన్ అడుగుతున్నాను. ఈ సంస్థని ఓవ్ చేస్తూ, వారి మీటింగ్స్ లో కొందరు గౌరవ సభ్యులు మంత్రులు కూడా

పార్టిసిపేట్ చేస్తున్నారు. ఏం చేయాలి? మీ ద్వారా వారిని ఎలర్ట్ చెయ్యడానికి చెబుతున్నాను. ఆసంస్థ ప్రభుత్వాన్ని చీట్ చేస్తున్నది. ప్రభుత్వ డబ్బును ఇన్‌వాల్వ్ చేస్తున్నారు. కెన్‌యూ పుట్ దిస్' ? నేను డాక్యుమెంట్స్ చదివే ప్రయత్నం చెయ్యడం లేదు. ఇన్సిడెంట్స్ మాత్రమే చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- సాంప్రదాయమేమంటే డాక్యుమెంట్స్ ఏవయితే మీరు క్యారీ చేస్తారో, వాటిని మెన్షన్ చేసి, ఫార్వర్డ్ చెయ్యాలి.

శ్రీ పి. నాగేశ్వర రావు :- రికార్డులో చెప్పకపోతే ఇవి కూడా మాయం చేస్తారు అనే అనుమానం ప్రభుత్వం మీద నాకు ఉంది.

మిస్టర్ స్పీకర్ : ఇక నేను మీతో వాదించను. మీకూ, సభకీ దీనిని వదిలేస్తాను.

శ్రీ పి. నాగేశ్వర రావు :- అధ్యక్షా, నేను ఎక్కువ టైం తీసుకోను. నల్గొండ జిల్లాలో మాడా స్కీము క్రింద రు. 7,29,201 ఈ సంస్థకు ఇచ్చారు. ఏమిటండీ ఈ ప్రేమ ఎందుకు? ఈ ప్రత్యేకత ఎందుకు? దీని వెనుక ఏమి లావాదేవీలున్నాయో పరిశీలించ వలసిన అవసరం ఉంది. నూటికి నూరు శాతం వారు ఆ డబ్బును తమ పేరు మీద నోట్ వ్రాయించుకుని, వసూలు చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇది కూడా ఇర్రెగ్యులర్. ఈ డాక్యుమెంట్స్ కూడా మీకు పంపుతున్నాను.

(సభాపతికి అందచేశారు.)

(శ్రీమతి కె. ప్రతిభా భారతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మరొక చిన్న విషయం. ఇది వాలంటరీ ఆర్గనైజేషన్ అన్నారు. కానీ కమీషన్ కలెక్ట్ చేస్తున్నారు. క్రింద ఆఫీసర్స్‌ని - ట్రస్ట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లని సస్పెండ్ చేసి, డిస్‌మిస్ చేశారు. వారిని రీఇన్‌స్టేట్ చేయాలని ఒప్పుకున్నారు. అయినా కూడా వారిని రీఇన్‌స్టేట్ చెయ్యకుండా. మనీ డిస్ట్రిబ్యూట్ చేసిన తరువాత 5 శాతం కమిషన్ వసూలు చేసి, డి.డి. రూపంలో హైదరాబాదు హెడ్ ఆఫీసుకు పంపారు. భద్రాచలంకు సంబంధించే దాదాపు రూ. 5,200 లు కమిషన్‌గా డి.డిలు నాలుగు ఉన్నాయి. నెంబర్లు చదవమంటే చదువుతాను. టైం వేస్ట్ అవుతుంది కనుక చదవడం లేదు. ఈ నాలుగు డి.డి.లను తమకు పంపుతున్నాను.

(అధ్యక్షులకు అందజేశారు)

ఒక వైపు లోన్ ఇస్తూ, అందులో 5 శాతం కమీషన్ అనో లేదా లంచం క్రిందో డి.డి. రూపంలో పైకి పంపిన సంఘటనలు కూడా ఉన్నాయి. అధ్యక్షా, టైము కొరత వల్ల చైర్ చాలా అసహనంగా ఉంది. త్వరగా ముగిస్తాను. ఇటువంటి మోసకారి సంస్థను, సోషల్ ఆర్గనైజేషన్ పేరు మీద లక్షలు దుర్వినియోగం చేస్తుంటే, మనం చూస్తూ కూర్చోవడం అన్యాయం. 1988లో కమిటీ వేశారు. ఆ కమిటీ ఏం చేసిందో తెలియదు. రెండు సంవత్సరాలు అయిపోయింది. ఇప్పుడు డి.జి.పి., ఇంటెలిజెన్స్ ఐ.జి.పి గారిని కూడా దానిలో యాడ్ చేశారు. నలుగురికి బదులు ఆరుగురు అయ్యారు. ఈ కమిటి ఏం చెయ్యబోతోందో నాకు తెలుసు. ఈ కమిటీ వేసిన

తరువాత కూడా 1989-90లో, ఈ సంవత్సరంలో కూడా మార్టిన్ మనీ ఐ.టి.డి.ఎ., డి.ఆర్.డి.ఎ వారు ఇస్తుంటే ఈ కమిటీ నిద్రపోతున్నదా? ఈ రకంగా గవర్నమెంటు సోషల్ ఆర్గనైజేషన్‌కు ఫండ్స్ డైవర్ట్ చేసి, సహాయం చేస్తోందో? ఇందులో కూడా ముడుపులున్నాయా? మంత్రులు వారు ఏర్పాటు చేసే ఫంక్షన్స్‌కు ఎటెండ్ అవుతున్నారంటే ఏమని అనుకోవాలి? వాలంటరీ ఆర్గనైజేషన్ వారు వారి లిమిట్స్ దాటిపోయి, ఒక పొలిటికల్ ఆర్గనైజేషన్‌గా చీట్ చేస్తుంటే, దీనిని గమనించాలి. వెంటనే కేసు బుక్ చేయాలి. ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేశారు. 700 మంది పర్మనెంట్ ఆర్గనైజేషన్‌లో ఉన్నారు అని ఒప్పుకుంటున్నారు. వారు సమ్మెకి పోయారు. అగ్రిమెంట్ జరిగింది. నెగోషియబుల్ ఇన్‌స్ట్రమెంట్స్ యాక్ట్ వారికి వర్తిస్తుందా, లేదా అనేది ఆలోచించాలి. నెగోషియేట్ చేసి, అగ్రిమెంటు చేశారు. ఒక సోషల్ ఆర్గనైజేషన్ 700 మందితో చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందా? కొందరిని టెర్మినేట్ చేశారు. వారి ఇళ్ల మీద దాడి చేస్తున్నారు. దీనిని మీరు పర్మిట్ చేస్తారా? వారికి ప్రొటెక్షన్ ఇస్తారా? వారి ప్రెసిడెంటుకు త్రెటెన్ చేస్తూ లెటర్ వ్రాశారు. ఆయనకు నోటీసు ఇచ్చారు. యాక్షన్ తీసుకుంటామన్నారు. ఇవ్వమనండి. ఫరవాలేదు. నేను మాట్లాడినా నన్ను కూడా త్రెటెన్ చేయవచ్చు. బ్యాంకులో రు. 30 కోట్లు ఉంది. వారు చెబుతున్నారు. ఇంకా గవర్నమెంటు నుంచి అదనంగా వస్తుంది. మార్టిన్ మనీగా తీసుకొంటున్నారు. చీట్ చేస్తున్నారు. బుక్ చేయాలి. యాజమాన్యం చేసిన ఎగ్రిమెంటును అమలు చెయ్యడానికి ప్రభుత్వం ఏదయినా హామీ ఇవ్వవలసిన అవసరం ఉంది. లేకపోతే ఇంకా అనుమానం వస్తుంది. ఈ ప్రభుత్వంలో మంత్రులు షీల్డ్ చేస్తున్నారని, పెద్ద పెద్ద ఆఫీసర్స్ కూడా కలక్షన్‌గా ఏర్పాటు చేసుకుంటున్నారనే అనుమానం నిజం అని అనుకోవలసి వస్తుంది. ఈ అవేర్ సంస్థ రూరల్ ఎవేరేనెస్ కోసం కాదు. ఫారిన్ ఎయిడ్‌తో తీసుకున్న డబ్బు అంతా దుర్వినియోగం చేస్తున్నారు. బుక్ చేయాలి. వర్కర్స్‌కు న్యాయం చేయాలని కోరుతున్నాను.

11.20 ఉ॥ శ్రీ బి. వెంకటేశ్వర రావు :- అధ్యక్షా, సహచర శాసన సభ్యులు గౌరవ నాగేశ్వర రావు గారు చాలా వివరాలు చెప్పారు. ఈ సంస్థను గురించి నేను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియ చేయదలచుకున్నదేమంటే ముఖ్యంగా ఈస్వచ్ఛంద సేవా సంస్థల పేరిట విదేశాల నుంచీ కోటానుకోట్ల రూపాయలను గుప్పించి ఈ దేశంలో అనేక అల్లర్లకు కారకులవుతున్నారు. ఇక్కడున్నటువంటి ఈ ప్రభుత్వం పై ప్రజలపై వ్యతిరేకం కలిగించే పరిస్థితులలో విదేశీ సంస్థలు కోటానుకోట్ల రూపాయలు దుర్వినియోగం చేసే పరిస్థితి మనం వింటున్నాము. చూస్తున్నాము.

ముఖ్యంగా ఈ అవేర్ సంస్థ గురించి ప్రభుత్వం నుంచీ వచ్చిన ప్రకటనలో చాలా తక్కువ ఎమౌంటు చెప్పారు. గౌరవ నాగేశ్వరరావు గారు చెప్పినట్లు ఈ డబ్బులు ఎన్ని ఉన్నాయో అన్న వివరాలు విమల్ కుమార్ అన్న ఆయన అవేర్ సంస్థ ఉద్యోగులకు లెటరు వ్రాస్తూ రు 25 కోట్లు బ్యాంకులో ఉన్నట్లుగా స్పష్టంగా వ్రాయడం జరిగింది. ప్రతి సంవత్సరం రు. 3కోట్లు వడ్డీ వస్తుందని. ఆరకంగా మన నాయకుడు ఇప్పుడు చాలా పని చేస్తున్నాడు. ఉద్యోగస్థుల యొక్క యోగక్షేమాలు కూడా కాపాడుతాడు అని వ్రాస్తారు. దానిని అమలు జరపకుండా ఉద్యోగస్తులలో చేసుకున్న ఒప్పందాన్ని ప్రక్కన పెట్టే వాళ్ళు సంఘం పెటుకున్నారన్న

ఉద్దేశంతో అది నేరంగా భావించి వాళ్ళను దెబ్బలు కొట్టించారు. చంపించేందుకు ప్రయత్నం చేసారు. ఆ రకంగా వాళ్ళు అధికారం దుర్వినియోగం చేసారు. అవేర్ సంస్థ అధ్యక్షుడు ఎవరియతే ఉన్నారో మాధవన్ అనే ఆయనను ఢిల్లీలో స్పెషల్‌గా సత్కరించడం కోసం ఈ స్వచ్ఛంద సంస్థకు చాలా పెద్ద ఎత్తున చేస్తున్నాడన్న పేరుతో ఈ సంస్థకు సంబంధించిన ఉపాధ్యక్షుడు ఒక ప్రెస్ కాన్ఫరెన్సు జరిపి అక్కడ భారత ఉప రాష్ట్రపతికి ఈ కాగితాలు పంపించారు. ఈ ప్రాజెక్టు డైరెక్టర్ విమల్‌కుమార్ అన్న ఆయన ఉపవాస దీక్షలో ఉన్న వాళ్ళ దగ్గరకు వెళ్ళి మీ కోర్కెలను ఫలానా తేదీ నుంచి అంగీకరిస్తాము అని చెప్పి ఉపవాస దీక్షను విరమింపచేసి వాళ్ళ కోర్కెలను ఎలాంటి మినహాయింపు లేకుండా అంగీకరిస్తామని చెప్పారు. ఆ డాక్యుమెంట్సు కూడా మీకు పంపిస్తున్నాను. నేను మనవి చేసేది ఒక్కటే 1988 నుంచీ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఒక సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ సంఘంలో హోమ్‌శాఖ ముఖ్య కార్యదర్శి, సాంఘిక సంక్షేమ కార్యదర్శి, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి, విద్యాశాఖ కార్యదర్శి విజిలెన్సు అండ్ ఎన్‌పోర్స్‌మెంట్ డైరెక్టర్ ఇంతమంది సభ్యులుగా ఉన్నారు. ఈ సంస్థపైన అనేక ఆరోపణలు వస్తున్నాయి.ఇప్పుడు గౌరవ నాగేశ్వరరావు గారు సాక్ష్యాధారాలతో తమ ముందు ప్రొడ్యూస్ చేసారు. వాళ్ళు ఇచ్చిన డబ్బులు ప్రభుత్వం నుంచీ డి.ఆర్.డి.ఏ నుంచీ, ఐ.టి.డి.ఏ నుంచీ డబ్బులు తీసుకుని మార్జిన్ మని పేరుతో వాళ్లు ఆ డబ్బులు ఇస్తూ మొత్తం స్వాహా చేసి ఆ రకంగా ఈ డబ్బును దుర్వినియోగం చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ? ప్రభుత్వం ఏమయినా దానిపైన కఠిన చర్యలు తీసుకుందా? స్వచ్ఛంద సేవా సంస్థల పేరుతో ఈ రకంగా ప్రజలనూ, ప్రభుత్వాన్ని మోస పుచ్చుతూ, చీటింగ్ చేసిన వాళ్ళపైన యాక్షన్ తీసుకోవాలి. నా అభిప్రాయం ఏమంటే ప్రభుత్వం హౌస్ కమిటీ ఏర్పాటు చేసి దాని ద్వారా నివారణ చేయాలనీ ఈ డబ్బులు కార్పస్ ఫండ్ పేరుతో ఏరకంగా దుర్వినియోగం అవుతన్నాయో తీసుకోవాలని, ప్రభుత్వ ఆజమాయిషీ క్రింద ఈ రకంగా దుర్వినియోగం చేయబడుతోంది కనుక దాని మీద విచారణ చేయాలని. ప్రభుత్వాని ఏమయినా చిత్తశుద్ధి మిగిలి ఉంటే ఖచ్చితంగా దీని పై హౌసు కమిటీని వేయాలనీ మనవి చేస్తున్నాను. వాళ్లు ఎంత దూరంలో ఉన్నారో ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. ఈ సంస్థయొక్క గౌరవ అధ్యక్షుని ఒడంబడిక చేసుకున్న తరువాత నామీద ప్రతికా స్టేటుమెంట్ నీవు ఇచ్చినందువల్ల నా గౌరవానికి నష్టం జరిగిందీ, దీనివల్ల నా సంస్థలో పని చేసే వాళ్ళు అనేకమంది ఉద్యోగస్తులు ప్రిజుడిస్ అయి ఉన్నారు. వాళ్ల ద్వారా నీకేమయినా హాని జరిగితే నేను బాధ్యత వహించను అంటూ దెబ్బలు కొట్టించారు. ఆ సంఘ అధ్యక్షుడిని సంఘం పెట్టుకున్నందుకే దెబ్బలు కొచ్చించి పైగా వాళ్ళు ఈ రకంగా నోటీసు ఇచ్చారు. నేను తమరికి పంపిస్తాను. దానిని కూడా పరిశీలించమని మనవి చేస్తున్నాను. ఎంత దారుణమోచూడండి. దీనిని చూచిన తరువాత అయినా ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని కోరుతున్నాను. అందుకని సభా సంఘాన్ని వేయడంలో ఏమాత్రం కూడా హెజిటేట్ చేయవద్దు. భద్రాచలం ప్రాంతంలో కొన్ని ఉదాహరణలు నాగేశ్వరరావు గారు చెప్పారు. రు. 5,201 లకు డి.డి ద్వారా. వాళ్ళు అక్కడ డబ్బు 18 వేలు ఇస్తే అందులో రు. 5,201 వసూలు చేసి ఆడబ్బును అవేర్ చైర్మన్ పేరుతో డి.డి.లు పంపించినవి కూడా తమకుపంపిస్తున్నాను. అవి కూడా తమరు పరిశీలించాలి. ఇంకా

నాదగ్గర చాలా ఉదాహరణలున్నాయి. విమల్ కుమార్ ఉద్యోగస్థులకు హామీ ఇచ్చిన లెటరు ఉంది పైగా వాళ్లు డెబ్బలు కొట్టించిన విషయాలున్నాయి. ఆధారాలున్నాయి. ఈ సంస్థచేసే కార్యకలాపాలు జరిగే దగ్గర అనేక ఊళ్ళలో వాళ్లు డబ్బులు వసూలు చేసిన రసీదులున్నాయి. ఆవివరాలలోకి పోకుండా, ఇంతవరకూ చాలా వచ్చాయి. కాబట్టి ఈ అవేర్ సంస్థపైన సభా కమిటీని వేసి, విచారించి ఇందుకు బాధ్యులయిన వారిపైన చర్యలు తీసుకోవాలి. లేదూ అంటే వేరే పోతుంది. ప్రభుత్వ ఉద్యోగస్థులు ఈకమిటీలో ఉన్నట్లుగా ప్రభుత్వం మాకు ఇచ్చిన నోట్‌లో చెప్పింది. ఒక పోటీ ప్రభుత్వాన్ని నడుపుతున్న ఈ సంస్థ ప్రజలను దోపిడీ చేస్తున్న ఈ అవేర్ సంస్థపై నిస్పాక్షికంగా విచారణ జరపాలి. ప్రభుత్వం ఏరకమయిన తటాపటాయింపూ లేకుండా హౌసు కమిటీని వేయాలని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(అధ్యక్షులకు డాక్యుమెంట్లు అందచేశారు)

శ్రీ కె. విద్యాధర రావు :- అధ్యక్షా, ఈ అవేర్ సంస్థ అన్నది స్వచ్ఛంద సేవా సంస్థ అనీ ఆంధ్ర రాష్ట్రంలో వెనుకబడ్డ జిల్లాల్లో గిరిజనులకూ, హరిజనులకూ ఏదో సేవ చేసే దృక్పథంతో విదేశీ సహాయంతో, హోం డిపార్టుమెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అనుమతితో లెక్కలు వీళ్లకు జమకడుతూ ఇక్కడ కొన్ని కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. కోట్లాది రూపాయలు విదేశీ సహకారం పొంది లబ్ధి పొంది కూడా స్థానిక ప్రజలను మోసగిస్తూ, ప్రభుత్వానికి తప్పుడు లెక్కలు చెబుతూ కోటాను కోట్లు గడించిన వ్యక్తి ఈ అవేర్ సంస్థ యొక్క చైర్మన్ మాధవన్ అదేవిధంగా ఇటువంటి సంస్థలు అనేకం మన రాష్ట్రంలో ఉన్నాయి. వీటిపైన ప్రభుత్వానికి అధికారం తీసుకునే అవకాశం ఉంది.లెక్కలు ఆడిట్ చేయడానికి కూడా ఉంది. కారణం ఏమంటే వేరే సంస్థ ఒకటి టి.డి.హెచ్ సంస్థ డెర్రాడేన్ హోం అని చెప్పి వెస్ట్ జర్మనీ ప్రభుత్వం వచ్చే ఏషియన్ ట్రస్ట్ ద్వారా వచ్చే ఆర్థిక సహాయం మిస్‌యూజ్ అవుతోందని వారికి వ్రాసాను. వెంటనే వారు నాకు జవాబు ఇచ్చారు.

The State Government can also audit the accounts and verify the accounts. అని చెప్పడం జరిగింది. నేను ముఖ్యంగా అధ్యక్షా, ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చేది అవేర్ సంస్థ అన్నది. మేము నోటీసు ఇస్తే మాకు జవాబిచ్చారు 29.8.90న ఎంప్లాయీస్‌తో ఒక అండర్‌స్టాండింగ్‌కు వచ్చారు. ఇప్పుడు అక్కడ ఎటువంటి లోపం లేదు. సక్రమంగా జరగుతోందని మీ యొక్క సిబ్బంది ఇచ్చిన సమాచారాన్ని చదువుకున్నారు కానీ వాస్తవం అన్నది కూడా కొంతయినా పరిశీలించలేదు.

దురదృష్టం ఏమంటే గత ప్రభుత్వం మీద స్టీరియో టైప్ ఆన్సర్లు వస్తున్నాయి. ఆఫీసర్లు ఏమి వ్రాస్తే అదే జవాబు చెబుతున్నారు. చదువుకున్నారు. ఆని ఆరోపణ చేసిన వ్యక్తులే దానిని రిపీట్ చేస్తున్నారు. 29.8.90 న ఒక అండర్ స్టాండింగ్‌కు వచ్చిన మాట నిజమే. వాళ్ళ ప్రాజెక్టు ఆఫీసర్ విమల్ కుమార్ అన్న ఆయన ఈ సంస్థతో ఈ ఎంప్లాయీస్ అసోసియేషన్‌తో ఒక అవగాహనకు వచ్చి ఒక అగ్రిమెంటు కూడా ఎగ్జిక్యూట్ చేసిన మాట వాస్తవం. కానీ దానిని ఇంతవరకూ అమలు చేయక రిట్రెంచ్ చేయడం కూడా జరిగింది.

సస్పెండు చేయడం జరిగింది. దాదాపు 100 మంది పై చిలుకు కత్తివాట్లు మొదలైన పెట్టి గెంటి వేయడం జరిగింది. అందువల్ల నేను మంత్రిగారిని అడగేది ఏమిటంటే మీరు 11.30 ఇచ్చిన జవాబుతోనే ఒక స్టేటుమెంటు ఇస్తూ ఈ ఆవేర్ సంస్థ వారితో ఒక ఉ॥ సెటిల్‌మెంటు జరిగిందని అన్నారు. ఆ సెటిల్‌మెంటు అమలు జరిగిందా లేక అమలు జరగలేదా? అసలు ఆ సెటిల్‌మెంటును అమలు చేయడానికి గాను ఈ ప్రభుత్వంలో హోమ్ డిపార్టుమెంటు గాని, లేబర్ డిపార్టుమెంటు గాని ఉందా? లేదా? ఇపుడు ఆ వేసుకున్న సెటిల్‌మెంటును అమలు పరుస్తామని మంత్రిగారు ఇక్కడ హామీ ఇవ్వాలని కోరుతున్నాను. తరువాత తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నది ఏమిటంటే మంత్రిగారు ఇచ్చిన లెక్కల ప్రకారం గానే డాక్యుమెంటరీ ఎవిడెన్సు ఉంది. కాబట్టి ఆ 'ఆవేర్' సంస్థ మీద మంత్రి గారు తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఇకపోతే ఈ విధంగా ఈనాడు అనేక సంస్థలు ఉన్నాయి. వారికిఈ ప్రభుత్వం ద్వారా సబ్సిడీలు మార్జినల్ మని రూరల్ డెవలప్‌మెంటు ఏజన్సీల ద్వారా, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ద్వారా డి.ఆర్.డి. ఏ కూడా స్కీముల ద్వారా ఆర్థిక సహాయం అందచేస్తున్నారు. బ్యాంకుల ద్వారా ఈ డి.ఆర్‌డి.ఎ వారు ఎస్.సి. ఎస్.టి బి.సి కార్పొరేషన్స్ వారు ఈ మార్జినల్ మనీ రిలీజ్ చేస్తున్నాయి. విదేశాల నుంచి తీసుకువచ్చిన డబ్బుతో ఏర్పడిన సంస్థల వారు ఆ డబ్బును తీసుకొని ఆ డబ్బు అసలైన బెనిఫిషియరీస్‌కు అందజేయకుండా దొంగలెక్కలు వ్రాసి ఈ సంస్థలవారే తీసుకుంటున్నారు. పేదలకు ఈ డబ్బు యిస్తున్నట్లుగా లెక్కలు చూపిస్తున్నారు. ఈ పేదవారికి ఈ సబ్సిడీల ద్వారా కనీసం 5 వేల రూపాయలు అందుతున్నాయి. కానీ. ఈ సంస్థలు గవర్నమెంటువారికి విదేశీయులకు పెదలకు ఈ డబ్బు పించియిచ్చినట్లు లెక్క లు చూపుతున్నారు. కాని ఈ సంస్థలవారు వారి ఎక్కౌంట్సు లోకి ఆ డబ్బును జమ వేసుకుంటున్నారు. అంతే కాకుండా ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే చైతన్య నిధి అని చెప్పి 450 రూపాయలు ఒక్కొక్క బెనిఫిషియరీ వద్దనుండి వసూలు చేసిఅవి ఎక్కౌంటు షేర్ కాకుండా విదేశీ సహాయం పొందిన ఆ సంస్థలవారు విదేశాలవారికి ఈ పేదలనుండి దొంగ రసీదులు తీసుకుని డబ్బును వారి ఎక్కౌంటులో జమ చేసుకుంటున్నారు. ఈ 450 రూపాయలలోను పేదవారికి కేవలం 180 రూపాయలు మాత్రమే అంద చేస్తున్నారు. వాటికి సంబంధించిన రసీదులు మంత్రిగారి వద్ద ఉన్నాయో లేదో తెలియదు నేను ఆ రసీదులను తమ ద్వారా మంత్రిగారికి అంద చేస్తున్నారు.

(గౌ. మంత్రిగారికి అందచేశారు)

ఈవిధంగా కోట్లాది రూపాయలు దొంగ ఎక్కౌంట్సుగా వ్రాసి వసూలు చేసి జమ చేసుకున్న మొత్తమును వెలికి తీయడానికి గాను మంత్రిగారు వెంటనే దీనిమీద సి.బి.సి.ఐడి. ఎంక్వయిరీని వేయించాలని కోరుతున్నాను. ఈవిషయంలో రాష్ట్ర ప్రభుత్వం వారు ఏమైనా సరే ఈ అవకతవకలు లోటుపాట్లు అరికట్టడానికి ప్రయత్నం చేసే ఉద్దేశ్యం ఉందో లేదో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఖమ్మం జిల్లాలో ఈ సంస్థవారు ఒక లక్షా ఎనభైవేల రూపాయలు రుణాలు పంపినపుడు ఈ సంస్థవారు డైరక్టుగా రుణాలు పంపకుండా ఎందుకు మూడవ

వ్యక్తిద్వారా ఈ రుణాలు పంపిణీ చేసారు? బెనిఫిషియరీస్ కు ఆ డబ్బు అందలేదు కాబట్టి ఆ డబ్బు ఏమైంది మంత్రిగారు వెంటనే ఎంక్వయిరీ జరిపించాలని కోరుతున్నాను ఈవిధంగా ఆ సంస్థవారు 23 కోట్ల రూపాయలు వారి లెక్కలలో జమ చేసుకోవడం జరిగింది. కాబట్టి దీనిమీద ఒక హవుస్ కమిటీని వేసి ఈ మొత్తములు ఏమైంది ఎంక్వయిరీ చేయించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, యిపుడు 'అవేర్' గురించి చాలా విషయాలు నాగేశ్వరరావుగారు విద్యాధరరావుగారు చెప్పారు. ఇపుడు ఈ 'అవేర్' సంస్థ ద్వారా కొన్ని కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీలు ఐ.టి.డి.ఏ. గాని, మాడా గాని డి.ఆర్.డి.ఏ గాని లేక రాష్ట్ర ప్రభుత్వం కు సంబంధించిన ఎస్.సి. ఎస్.టి. బి.సి ఫైనాన్స్ కార్పొరేషన్స్ ద్వారా ఈ బీద ప్రజానీకానికి ఇచ్చే కోట్లాది రూపాయలు మార్జిన్ మనీ 15 శాతం తరువాత సబ్సిడీ రూపంలో యిచ్చే డబ్బు ఈ సంస్థలకు అందచేయడం జరుగుతోంది. ఇటువంటి పరిస్థితులలో కొన్ని స్వచ్ఛంద సంస్థలు ఈ 'అవేర్' లాంటివి విదేశాలనుంచి కూడా డబ్బు తీసుకొని, ఈ మార్జిన్ మనీ, సబ్సిడీ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం వద్దనుండి కోట్లాది రూపాయలు తీసుకొని బీదవారికి సహాయం చేస్తామని చెప్పి వారికి ఆ డబ్బు అందచేయకుండా స్వచ్ఛంద సేవా సంస్థలు కోట్లాది రూపాయలు డబ్బును తమ ఖాతా క్రిందకు జమ చేసుకోవడం జరుగుతోంది. ఇటువంటి పరిస్థితులలో ఈడబ్బు స్వచ్ఛంధ సేవా సంస్థల ద్వారా డిస్ట్రిబ్యూషన్ చేస్తున్నపుడు పేదవారికి ఈ మార్జినల్ మనీ, సబ్సిడీ రూపంలో ఇచ్చే డబ్బు అందుతున్నదా? సద్వినియోగం అవుతున్నదా ? లేదా బెనిఫిషియరీస్ సరిగా లబ్ధి పొందుతున్నారా లేదా అనేది పరిశీలించి ఈ డబ్బు మిస్ ఆప్రాప్రియేషన్ కాకుండా చూడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఈ ప్రభుత్వంలో పని చేస్తున్న డిపార్టుమెంటులపైన ఉంది. ఏమైనా లోపాలు ఉండి అవి ప్రభుత్వ దృష్టికి వచ్చినపుడు వాటిని పోలీసు డిపార్టుమెంటుద్వారా ఇంటిలిజెన్సు డిపార్టుమెంట్ ద్వారా ఈ ప్రభుత్వం ఇన్‌వెస్టిగేషన్ చేయించవలసి ఉంది. ఇపుడు ఈ 'అవేర్' సంస్థకు సంబంధించిన మాధవన్ పేరు ఇక్కడ ప్రస్థావనకు వచ్చినపుడు ఆయన విషయంలో ఈ ప్రభుత్వం ఏమి చేయదలుచుకున్నవి చెప్పాలని కోరుతున్నాను. ఎందుకంటే ఆయన చాలా పలుకుబడి గల వ్యక్తి. ఆయనకు జస్టిస్ భగవత్‌గారు బెస్ట్ మాన్‌గా బెస్ట్ సిటిజన్‌షిప్ సర్టిఫికేటు ఇచ్చారు. అటువంటి మాధవన్‌గారి మీద ఈ ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకోగలదా? దానికి ఈ మంత్రిగారు సూచిగా జవాబు ఇస్తారా? ఈయనను మంత్రులు అందరూ కూడా ఆహ్వానించి డిన్నర్స్ ఇస్తారు. నేను కూడా ఒక మంత్రిగారి ఇన్‌విటేషన్ మీద వెళ్లడం జరిగింది.కాబట్టి ఈయన మీద చర్య తీసుకోవడానికి గాను ఈ సభనుంచి ఒకసభా సంఘమును నియమించడమే ఉత్తమమైన మార్గంగా నేను భావిస్తున్నాను. నేను మంత్రిగారి మీద ఏ ఎట్రిబ్యూషనన్ చేయడం లేదు. కాని ఖచ్చితంగా ఈ విషయంలో మిస్ ఆప్రాప్రియేషన్ జరిగిందా లేదా అనేది తేల్చడానికి గాను ఒక సభా సంఘాన్ని వేయాలని కోరుతున్నాను. కాబట్టి ఈ 'అవేర్' సంస్థ అధిపతి అయిన మాధవన్‌గారికి పెద్దపెద్ద వారితో పరిచయం ఉన్న మాట వాస్తవం. కాబట్టి ఆయనమీద ఈ ప్రభుత్వం యాక్షన్ తీసుకోవడం కష్టము కావచ్చును. కాని ఇపుడు పి. నాగేశ్వరరావుగారు ఇతరులు కూడా కొన్నిడాక్యుమెంటరీ

ఎవిడెన్సులు ఆయన విషయంలో ప్రూవ్ చేయడానికి సిద్ధంగా ఉండి రసీదు కూడా ఈ సభలో చూపించినారు. వీరికి ఇదతర దేశాలతో కూడా సంబంధం ఉంది. ఇతర దేశాలవారు వీరికి సహాయంగా కోట్లాది రూపాయలు డబ్బు ఇస్తున్నారు. ఇపుడు ఈ అవేర్ సంస్థ వారు బీద ప్రజల వద్ద నుండి 1000 రూపాయలకు 200 రూపాయలు ఇచ్చి 1000 రూపాయలకు రసీదులు వ్రాయించుకొని అటు ప్రభుత్వమును, ఇటు విదేశీ ఆర్థిక సహాయం చేసే సంస్థలను కూడా మోసము చేస్తున్నారు. కాబట్టి దీని మీద మంత్రిగారు వెంటనే యాక్షన్ తసుకోవాలని కోరుతున్నాను. ఈనాడు బెనిఫిషరీస్ దగ్గర డొనేషన్సు తీసుకోవాలనేది - డిఆర్. డి.ఏ నుండి 11.40 గాని మిగతా సంస్థల నుండి గాని ఎస్.సి. ఎస్.టి. లకు లోన్స్ ఎక్సటెండు చేసేవి ఉ॥ - అందులో డొనేషను తీసుకునే పద్ధతి లేదు. ప్రభుత్వం డబ్బు మార్జిన్ మనీగా తీసుకున్నప్పటికి కూడా అతని సంస్థ డొనేషన్సు తీసుకోవడం చట్టవిరుద్ధం. కాబట్టి ఈ పాయింటు మీద వెంటనే అధికార్లు ఇంటర్ఫియర్ అయ్యే అవకాశం వుంది. రెండవది, ఇన్నికోట్లు ఈ సంస్థలో కేంద్రీకృతం అయినప్పుడు చాలా అభియోగాలు వున్నవి. అతను ఏమంటాడంటే, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినా నేను కాగలుగుతాను. ఇంకేదైనా కాగలుగుతాను. ఈ రాష్ట్రములో రాజకీయాలను మార్చ గలుగుతారు. ఈ రాష్ట్రములో జలగం ప్రసాదు గారిని ఎన్నుకునే విధంగా నేను చేయగలగుతాను. అదేవిధంగా ఎన్.టి. రామారావుగారిని ఓడించి చిత్తరంజన్ దాసు గారిని కూడా గెలిపించ గలుగుతారు. అని చెప్పడం ఆ నియోజక వర్గాలలో కూడా తన కార్య కర్తలతో క్యాన్వాస్ కూడ చేయించాడు. తెలుగుదేశంయాంటి (తెలుగుదేశం) అపొజిషన్ పార్టీస్ క్యాన్వాస్ చేవారని స్పష్టంగా వుంది ఈ ఎలిగేషన్సు వున్నవి కాబట్టి కౌంటర్ ఎలిగేషన్సు కూడా ఎఫేర్ ఫెవర్లలో కూడ ఆ కొంచెము మాట్లాడే అవకాశం వుండవచ్చు. ఏది ఏమైనప్పటికి అటువంటి ప్రైమాఫేసి కేసు వుంది. కాబట్టి వెంటనే పోలీసు వారు రంగంలోకి దిగి ప్రోబ్ చేయాలి. అదొకటి రెండవది ఎంప్లాయిస్ విషయం - అగ్రిమెంటు అయింది అన్నారు - ఖమ్మంలో ఇంద్లకు చెక్లి కొట్టించడం - అగ్రిమెంటు అయినప్పటికి కూడ - వారిని నానా విధాల బెదిరించడం టర్మినేట్ చేయడం ఇవన్ని చేశారు. బాండెడ్ లేబరు కింద రాదని జవాబు ఇచ్చారు బాండెడ్ లేబర్ కిందకు రాకున్నా మీ చట్టం వున్నటువంటి పరిధిలో రాకున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి మరి ఏ విధంగా అయినా అతని మీద వత్తిడి తెచ్చి వారికి జీతభత్యాలు యిప్పించే బాధ్యత ప్రభుత్వానికి వుంటుంది. దాని గురించి ఒక మాట అయినా జవాబు చెప్పలేదు. అగ్రిమెంట అయింది అంటున్నాను. కొంతమంది రిట్రెంచ్ చేయడం జీతాలు ఇవ్వకపోవడము ఇదేది వాస్తమని ఒప్పుకుంటున్నారు. లేబరు యాక్టు క్రింద మేము ఏమి చేయలేము. వారు ఏవేర్ ఎంప్లాయీస్‌గా వున్నారు. వారు బాండెడ్ లేబరు కాదని చెబు తున్నారు. కానప్పటికి ఇంత మంది ఎంప్లాయిస్ రెస్క్యూకు మీరు రావాలి. వారు అన్ని వదిలిపెట్టి వేరే ఉద్యోగాలువదలి పెట్టి, ఎన్నో సంవత్సరాల నుండి అందులో వుంటున్నారు. వెంటనే ప్రభుత్వం దాని మీద చర్య తీసుకొని ఎంప్లాయిస్‌కు ఏ విధంగా సహాయం చేయాలనేది ఆలోచించాలి. ఇవి అన్ని ప్రోబ్ కావాలంటే - యీయన పెద్ద ఘనాపాటి, సామాన్యుడు కాదు, రాష్ట్ర ప్రభుత్వాలను మార్చగల శక్తి తనకు వుంది అంటున్నాడు - హౌస్ కమిటీని వేస్తే బాగుంటుంది. లేబరుకు

సంబంధించి వుంది గాబట్టి లేబరు మినిస్టరు గారి అధ్యక్షతన హౌస్ కమిటీని వేయడానికి ప్రభుత్వం ఒప్పుకోవాలి. ఒప్పుకుంటే. మంచి వుంటే మంచి అనవచ్చు. చెడు వుంటే ఖచ్చితముగా యాక్షను తీసుకోడానికి అవకాశం కలుగుతుంది. అందుకని వెంటనే హౌస్ కమిటీకి ఒప్పుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ యం ఓంకార్ (నర్సంపేట) :- మేడవ్ చైర్ వరకు చాలా వివరాలు చెప్పారు నేను ఆ వివరాల్లోకి పోకుండా ఒక విషయం మీద ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇంతతీవ్రమైనటువంటి ఆరోపణలు వున్నప్పుడు వాస్తవం ఏమిటో ప్రజలకు తెలియవలసిన అవసరం ఉంటుంది. పైగా మనన సభకు తెలియవలసి అవసరం ఉంటుంది. అందువల్ల ఒక హౌస్ కమిటీని వెస్తె సరిపోతుంది దయచేసి హౌస్ కమిటీకి అంగీకరించాని కోరుతున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, దీనిమీద అందరు మాట్లాడింది ఒక్కటె బలమైన ఆధారాలు చాలా వున్నవి. హౌస్ కమిటీనీ వేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్న సమస్య. నేను ముఖ్యంగా చెప్పదలచుకున్నదేమంటే, ఆవేర్ తో సహా కొన్ని స్వచ్ఛంద సంస్థల కార్యకలాపాలను పరిశీలించడానికి 31.10. 88 తేదీని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఒక సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సంఘంలో హోం శాఖ ముఖ్య కార్యదర్శి. సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి, విద్యాశాఖ కార్యదర్శి. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరు జనరలు సభ్యులుగా వున్నారు మరి యింత మంది వుండగా యిది జరిగిందింటే చాలా సీరియస్‌గా భావించవలసిన పరిస్థితి వస్తుంది. అందువల్ల ఒక వేళ జరగలేదని ప్రభుత్వం చెప్పదలచుకుంటే, వారి నిజాయితీ నిరూపించుకో డానికి హౌస్ కమిటీ వేయుచున్నాము. డాక్యుమెంటరీ ఎవిడెన్సు మీముందు పెట్టబడింది. రాష్ట్రములో రోజ ఒక సంస్థ వెలసి పబ్లిక్‌ను చీట్ చేయడం జరుగుతున్నది. సర్వీస్ సొసైటీస్ పేరుతో ఏర్పడి సర్వీసు చేయకపోగా ప్రజలను చీట్ చేయడమే ఒక పద్ధతి అయిపోయింది. విదేశాల నుండి వచ్చే డబ్బును దిగమింగే పద్ధతిలో ఇది తయారు అయింది. అందుకని ఈ సమస్యను చాలాతీవ్రముగా ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీమహమ్మద్ రజాబ్ ఆలీ :- అధ్యక్షా, ఈ విషయం పది జిల్లాలలో జరుగుత్నుటువంటి కుంభకోణానికి చిహ్నమనే చార్జిషీటు మన ముందుకు వచ్చింది. ఆ చార్జిషీటులో చాలా అనుమానాస్పదమైనటువంటి విషయాలు కూడా వున్నవి. ఈ ఎవేరు సంస్థ జరపుతున్న మంచి ఏమో గాని ఆ చెబ్బెర వారి చుట్టే గాకుండా మిగతా అందులో బాగస్వాములైన వారిని వెనక వేసుకొని వున్నట్లు తెలుస్తున్నది. అందువల్ల కమిటీని వేయడం మంచిది. ప్రబుత్వం ఆ కమిటీకి ఒప్పుకొని వారి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. లేకపోతే కాంగ్రెస్‌కు అనుకూల మైనటువంటి ధోరణిలో వున్నటువంటి ఈ సంస్థ యొక్క జిడ్డు దీనికి తాకకుండా ఉండాలంటే తప్పకుండా కమిటీని వేయవలసిన అవసరం వుంది. కమిటీ ద్వారా నిజానిజాలు తెలుసుకోవలసిన అవసరం వుంది. అప్పుడే కోట్ల రూపాయల ట్రాన్జాక్ట్ అయ్యే ఆ సంస్థ మీద నిందలు లేకుండా మంచి సంస్థగా రాణించడానికి వీలుంటుందని. కమిటీ వేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట) :- అధ్యక్షా, ఈ ఎవేరు సంస్థ గురించి చాలా వివరాలు మాట్లాడారు. ఈ రెండు పేజీల రిపోర్టు ఏదైతే ఇచ్చారో అది సక్రమంగా లేదు. ఈ ఎవేరు సంస్థ కార్యకలాపాలు మా జిల్లాలోని దేవరకొండ తదితర ప్రాంతాలలో విస్తృతంగా వున్నాయి. ఈ ఎవేరు సంస్థ ద్వారా ఉద్యోగులకు జరిగినటువంటి అన్యాయాన్ని ప్రభుత్వము పరిశీలించి వారికి న్యాయం కలగచేయడానికి ఏమైనా అదేశిస్తుందా? వారు వ్యవసాయము పేరుతో వివిధ ప్రాంతాలలో ఎకరాలకొద్ది భూముల కొని భవనాలు కట్టి వాటిని అమ్ముకుంటున్నారు. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? స్వచ్ఛంద సంస్థ పేరుతో ప్రభుత్వం ఇచ్చిన డబ్బును తమ డబ్బుగా ఆ సంస్థ ప్రచారం చేసుకుంటున్నది. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? గ్రామీణ ప్రాంతాలలో వున్నటువంటి ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల మీద నిర్బంధం ఎలా సాగించారో చెప్పారు. మిగతా యాజమాన్యం ఆంధ్ర ప్రదేశ్‌వారు గాకుండా బెంగాల్, కేరళ రాష్ట్రాలకు చెందినవారై ఉండి, వారు హైదరాబాదు నగరములో కోట్ల రూపాయల భవనాలు కట్టించుకుంటూన్నరు. ఆ డబ్బు ఎక్కడిది అని ప్రభుత్వం ఏమైనా పరిశీలిస్తుందా? ఈ సంస్థ హైదరాబాదులో కట్టించే భవనాల గురించి అలాగే గ్రామాలలో వ్యవసాయ క్షేత్రాలను కొని భవనాలు కట్టించి అమ్ముకుంటూ లక్ష రూపాయలు సంపాదించే ఈ యాజమాన్యం పైన ప్రభుత్వం సవివరమైనటువంటి పరిశీలన చేయడానికి హౌస్ కమిటీని వేయాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ యం. రఘుమారెడ్డి :- అధ్యక్షా, ఏ ఆర్గనైజేషను అయినా ఏ స్వచ్ఛంద సంస్థ అయినా ఏదో ఒక పార్టీ రాజకీయ అలలతో ప్రమేయం కల్పించుకొని, రాజకీయాలలో కుమ్మక్కయి పార్టీ వారిగా పని చేసినప్పుడు అవి అన్ని బయటకు వస్తాయి. అలాంట్ సంస్థ ఇక్కడ ఉంది. ఆ ఛైర్మన్ మొదటి నుండి నాకు తెలుసు, చాలా కాలమునుండి తెలుసు. ఆ ఛైర్మన్‌గాని వారి వర్కర్సు గాని స్వచ్ఛందంగా పని చేస్తే ఎవరికీ అభ్యంతరం లేదు. ఆ సంస్థ కార్యకాలాపలు మొదటి నుండి నల్గొండ జిల్లాలో వున్నాయి. ప్రక్కన మహబూబ్‌నగర్‌లో జిల్లాలో కూడ ఉన్నాయి. ముఖ్యంగా మంత్రి చిత్తరంజన్‌దాసుగారి నియోజక వర్గంలో చాలా ఎక్కువగా అది వుంది. చిత్తరంజన్ దాసుగారికి నేను ఇక్కడ వేడిక మీద చెప్పవలసిన అవసరం లేదు. అక్కడ ఈ ఎవేర్ సంస్థ ఏమి చేస్తుందో వారికి బాగా తెలుసు నాకంటే - దాని కార్యక్రమాలు - చాలా మంది వివరంగా చెప్పారు. డి.ఆర్.డి.ఎ క్రింద, మాడా క్రింద, ఏకరు సెక్షన్లు హౌసింగు ప్రోగ్రాం క్రింద ఇచ్చినటువంటి దానికి వారు ఏమి చేస్తున్నారంటే బినిఫిషయరి 311 రూపాయలు హౌసింగ్ కోరకు కట్టాలి. వారు ఇవ్వలేని పరిస్థితి వుంటే ఈ ఎవేర్ సంస్థ ఆ 311 రూపాయలు వారి తరపున ఇచ్చి ఈ ఇండ్లు అన్ని మేమే కట్టిస్తామని, దానికి ఎవేర్ బోర్డు, కథా కార్యక్రమం, ఇనాగిరేషను ఇవన్ని వారివే. అసలు ఆ డబ్బు ఎవరిది ? ప్రభుత్వం ఇచ్చింది. వారే డబ్బు ఇచ్చినట్లుగా చెప్పుకొని దుష్ప్రచారం ఆ విధంగా చేసి అక్కడ వున్న బెనిఫిషరీస్‌ను రాజకీయ దురుద్దేశముతో తమవైపు తిప్పుకొని ఒక పార్టీకి సపోర్టు చేయడం, ఒక పార్టి ఏజంటుగా వ్యవహరించడం, మొదటి నుండి వస్తున్న పరిస్థితి. ఈరోజు ముఖ్యంగా నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలో అది చేస్తున్నకార్యక్రమము అదే. మిస్సప్రాప్రియేషను చాలా అయింది. 50, 70 పర్సంటు ఇస్తా 100 పర్సంటు ఇస్తున్నట్లు రశీదులు ఇస్తారు. పాతే

వారు వేసిన ఫోటోలు ఇప్పుడు నా దగ్గర లేవు. ఇక్కడ అడుక్కు తింటున్నట్లు, వీపు మీద కాలు పెట్టి భూస్వాములు బీదవారిని తన్నుతున్నట్లు ఏవేవో చిత్రీకరించి, అక్కడి వారికి పంపించడం ఈ దేశములో ఏమీ లేదు. దానధర్మాలే విదేశాల నుండి తెప్పిస్తున్నాము అనే విధంగా ఈ దేశాన్ని ఎన్నో విధాల అవమానం చేశారు. ఈ పోస్టర్లు చూస్తే తెలుస్తుంది. నిజంగా మనమంతా సిగ్గు పడాలి ఈ హౌస్‌లో వున్నవారము ఈ దేశములో ఎవరికి తిండి లేదు. బట్ట లేదు అని అంటున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 40 సంవత్సరాలు అయింది. దేశము చాలా అభివృద్ధి చెందింది. చెందడం లేదు. ఇండ్లు కట్టించాము. మంచి నీరు ఇచ్చాము. రోడ్లు వేశాము. కాకపోతే చేయవలసింది ఇంకా చాలా ఉంది. ఎంత దీనస్థితిలో ఈ దేశం ఉందంటే

11.50 ఈ విధమైనటువంటి పరిస్థితులు - ఈ ఫోటోలు తీసి అక్కడికి పంపించి డబ్బు ఉ॥ తెస్తున్నారు. ఈ డబ్బు మీద ఆజమాయిషి ఎవరిది? నోటులో ఇచ్చారు. ఆర్.బి.ఐ. ద్వారా వస్తుంది కేంద్ర ప్రభుత్వం ఆడిట్ చేస్తుందని అన్నారు. నాకు తెలుసు. పోయినసారి పార్లమెంటులో కూడా ఈప్రశ్న ఉత్పన్నం అయింది. హోం మినిష్టరు శ్రీ చిదంబరం గారు సమాధానం చెప్పారు. దానిలో లొసుగులు ఉన్నాయి, అన్నీ తెలుసు. ఈ రాష్ట్రానికి సంబంధించినంతవరకు ఇదివరలోలాగా పోకుండా చూడాలని ఇన్‌ఛార్జిగా ఉన్న హోం మంత్రిగారికి నేను మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో ఎంత డబ్బు ఖర్చు చేస్తున్నారు. ఏఏ జిల్లాలలో ఎంత ఖర్చు చేస్తున్నారు. జిల్లావారీగా ఆ ఖర్చు వివరాలు ఆ జిల్లా ప్లానింగు బోర్డుకు కాని ఆ జిల్లా ప్రజా పరిషత్తుకు కాని అక్కడ వారు చర్చించే అవకాశం రావాలి. నిజంగా వెడుతున్నారా? దానిలో డూప్లికసీ ఉండవద్దు. గవర్నమెంటు అక్కడ ఇస్తూ ఉంటే వారు కూడా అక్కడ ఇస్తూ ఉంటే దీనిలోమిసెప్రాప్రియేషన్సు చాలా జరుగుతున్నాయి. ఉదాహరణకు దేవరకొండ నా నియోజక వర్గం కాకపోయినా చెబుతున్నాను. అక్కడ 3,4 గ్రామాలలో వారు ఇచ్చారు. కులమంతలపాడు, చెన్నారం అనే గ్రామాలలో 2 లక్షల 89 వేల రూపాయలు ఇచ్చారు. డూప్లికసీ అవుతున్నది. సబ్సిడీ మనీ, మార్జిన్‌మనీ గవర్నమెంటు ఇచ్చిన తరువాత ఆ ఇచ్చినది 30% మాత్రమే. టోటల్‌గా మేము ఇచ్చామని బోర్డు పెట్టుకున్నారు. ఇది అవేర్ సంస్థద్వారా ఇవ్వబడిందని బోర్డులు పెట్టుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితులు వస్తున్నాయి. ఇంతకు ముందు శ్రీ రజాబ్‌ఆలీగారు చెప్పారు. దీనిమీద ఆజమాయిషీకి ఆల్ పార్టీస్ కమిటీ ఉండాలి. ఎక్కడెక్కడ ఖర్చు చేస్తున్నారు. ఎలా ఖర్చు అవుతున్నది, ఆడిట్ ఏమిటి అనేది ఆజమాయిసీకి ఆల్ పార్టీస్ కమిటీ ఉండాలి. అదేవిధంగా జిల్లాలో జిల్లా ప్లానింగు బోర్డుకు కాని జిల్లా ప్రజా పరిషత్‌కు కాని వీటి వివరాలు అందచేసి, ఆ జిల్లా ఇన్‌ఛార్జికి అక్కడ ఏమి చేస్తున్నారో తెలియ చేయాలి. ప్రజలకు తెలియచేయాలి. వారు ఇచ్చే దానిలో గవర్నమెంటు డబ్బు ఎంత. వారు ఏఏ వాటికి ఎంత ఇస్తున్నారు. ఆ జిల్లాలో ఎంత ఖర్చు అయిందని చెప్పింది ఆ సర్టిఫైడ్ కాపీ ఏ దేశంనుండి మనకు సహాయం వస్తుందో ఆ దేశానికి పంపించడానికి ఆస్కారం కలిగించాలి. సర్టిఫైడ్ కాపీ ఆఫ్ ది జిల్లా ప్లానింగు బోర్డు, జిల్లా ప్రజా పరిషత్ ఆఫీసు ద్వారా పంపించాలని కోరుతున్నాను. ఈ విధంగా మంత్రిగారు చర్య తీసుకొని చేసిన ప్రతి విషయాన్ని జిల్లా అదిష్టాన వర్గానికి, జిల్లా అధికారులకు తెలిసే విధంగా ఉండాలనీ, రాష్ట్రంలో ఆల్ పార్టీ కమిటీకి కూడా తెలియ చేయాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, గౌరవసభ్యులు చాలామంది అవేర్ సంస్థపై వారివారి అభిప్రాయాలు చెప్పడం జరిగింది. దానిలో ముఖ్యంగా గవర్నమెంటుకు సంబంధించిన ఒకవిషయాన్ని కొంతమంది సభ్యులు లేవనెత్తడం జరగింది. గవర్నమెంటు ఒక కమిటీని వేసిందని అన్నారు. కమిటీని వేసిన మాట వాస్తవమే. కమిటీ కేవలం అవేర్ కోసం అని కాదు - ఈ రాష్ట్రంలో 33 వాలంటరీ ఆర్గనైజేషన్సు నడుస్తున్నాయి. చాలామటుకు వీటికి ఫారిన్ కంట్రీస్ నుండి డొనేషన్సు వస్తున్నాయి. ఆ డొనేషన్సు ద్వారా ఇక్కడ వాలంటరీ ఆర్గనైజేషన్సు సోషల్ కార్యక్రమాలు అనండి. పబ్లిక్ వెల్‌ఫేరు, కార్యక్రమాలు అనండి - వాటిని చేబడుతున్నట్లు మనకు ఒక ఇన్ఫర్మేషను ఉంది. దీనిలో ఏ ఆర్గనైజేషను ఏమి చేస్తున్నదీ, వీటి కార్యకలాపాలు ఏమిటి అనే దానికి 1988లో ఈ కమిటీ వేయడం జరిగింది. ఆ తరువాత ఇటీవలనే పోలీసు డిపార్టుమెంటు నుంచి కూడా ఇద్దరు సభ్యులు ఉంటే బాగుంటుందనే ఉద్దేశంతోదానిలో ఇంకొక ఇద్దరు సభ్యులను వేయడం జరిగింది. కేవలం అవేర్ సంస్థ ఒక్కటే కాదని నేను మనవి చేస్తున్నాను. అదీకాకుండా ఈ అవేర్ ఆర్గనైజేషనుతో డైరక్టుగా మనకు జూరిస్‌డిక్షను లేదు. ఈనాడు సభ్యులు అందోళనపడుతూ దీనిలో చాలా అవకతవకలు ఉన్నాయని చెప్పారు. వారు కొన్ని స్పెసిఫిక్‌గా చెప్పడం జరిగింది. స్పెసిఫిక్‌గా ఏవైతే చెప్పారో అవేకాకుండా వారి దగ్గర ఏమైనా ఇన్ఫర్మేషను ఉంటే ప్రభుత్వానికి పాస్ అన్ చేయండి. మాట్లాడని సభ్యుల దగ్గర కూడా ఏమైనా ఇన్ఫర్మేషను ఉంటే అది కూడా దయచేసి ప్రభుత్వానికి పాస్ ఆన్ చేయండి. అది దయచేసి ప్రభుత్వానికి పాస్‌ఆన్ చేస్తే ఈ ఆర్గనైజేషన్ మీద ఏ చర్య తీసుకోవాలని అన్నా మనం ప్రయర్‌గా గవర్నమెంటు ఆఫ్ ఇండియా పర్మిషను తీసుకోవలసిన అవసరం ఉంటుంది.

Sri P. Nageswara Rao :- What is the necessity ? Government of India permission is not necessary. It is D.R.D.A money. He is misleading.

Sri D. Srinivas :- I request the member to hear me first. You bear with me. Let me first tell, then you may cross -question. I have not referred to the money given by State. I am talking in general term. వారి మీద మనకు జూరిడిక్షను లేదు. కొన్ని స్పెసిఫిక్ కంప్లయింట్సు ఇచ్చారు. డాక్యుమెంటరీ ఎవిడెన్సు ఇచ్చారు. దాని మీద నేను కూడా అందోళన చెందుతున్నానని నేన ఇదివరకే క్లుప్తంగా చెప్పడం జరిగింది. శ్రీ విద్యాధర రావుగారు ఒక మాట అన్నారు. వారు ఏదో ఒక లెటరు వ్రాస్తే అక్కడినుంచి రిప్లయి వచ్చిందని అన్నారు. ఒకవిషయం మనవి చేస్తాను. ఇక్కడ ఈ వాలంటరీ ఆర్గనైజేషన్సు ఉన్నీ చెలామణీ అవుతున్నాయి. వాటి కార్యక్రమాలను వాచ్ చేయడానికి ఒక క్లాస్ వన్ ఆఫీసరును ఇక్కడ పోస్టు చేస్తే బాగుంటుందని ప్రభుత్వం గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు వ్రాయడం జరిగింది. గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు దానిని రిజక్టు చేసారు. ఫారిన్ కంట్రీస్ నుండి రిజర్వు బ్యాంకు ద్వారా డబ్బు వస్తుంది. ఆ డబ్బు ఏవిధంగా ఖర్చు చేయబడుతుంది అనేది ఒక సమస్య. రాష్ట్ర ప్రభుత్వం కూడా డబ్బు ఇస్తున్నది. ఈ డబ్బు మిస్ యూస్ కాబడుతున్నదనేది రెండవ సమస్య. శ్రీ నాగేశ్వరరావుగారు. చెప్పినట్లు మన డబ్బు ఏదైతే

ఇస్తున్నారో అది సక్రమంగా వాడుతున్నారో లేదా అనేదానిలో మనకు పూర్తిగా జూరిస్‌డిక్షను ఉంది. నేను కాదని అనడం లేదు. వారి ఫంక్షనింగును ఎంక్వయిరీ చేయించాలని అన్నారు. ఏవైతే స్పెసిఫిక్ కంప్లయింట్సు ఇచ్చారో అవికాకుండా ఇంకా ఏమైనా వారుఇస్తే వాటిని కూడా డైరెక్టర్ జనరల్, విజిలెన్సు అండ్ ఎన్‌పోర్సు మెంటుద్వారా ఎంక్వయిరీ చేయించి దానిలో అవకతవకలు ఉంటే వారిని ప్రాసిక్యూట్‌చేయడానికి మాత్రం మనం తప్పకుండా గవర్నమెంటు ఆఫ్ ఇండియా పర్మిషను తీసుకోవలసిన అవసరం ఉంటుందని నేను మీద్వారా మనవి చేస్తున్నాను. మీరు ఇచ్చిన కంప్లయింట్సు అన్నీ దృష్టిలో ఉంచుకొని వాటిని డైరక్టరు జనరల్, విజిలెన్సు అండ్ ఎన్‌పోర్సుమెంటుకు రిఫర్ చేయడం జరుగుతుంది. ఎంప్లాయీస్ ప్రాబ్లం ఒకటి చెప్పారు. ఎంప్లాయీస్ ప్రాబ్లం అనేది రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుంది. వాలంటరీ ఆర్గనైజేషన్సు అన్న భావనతో ఇది జరుగుతున్నది. పూర్ పీపులకు లాభం చేస్తున్నామనే దృష్టితో వారు పేస్కేలు తక్కువ ఇస్తున్నమాట వాస్తవమే. సభ్యులందరూ ఆందోళన చెందుతున్నారు. దీనిలో సోషల్ యాక్టివిటీ కంటే ప్రజాసేవ కంటే అవకతవకలు ఉన్నాయని అంటున్నారు. ఇప్పుడున్నటువంటి లేబరు ప్రాబ్లమ్‌ను మీ అనుమతితో లేబరు మినిష్టరుకు ట్రాన్స్‌ఫర్ చేస్తాను. మేనేజిమెంటు అండ్ లేబరు ప్రాబ్లమ్‌ను వారు డీల్ చేయాలని నేను మనవి చేస్తున్నాను. ఇన్ జనరల్ మాత్రం డైరెక్టర్ జనరల్,విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్సుమెంటుకు వెంటనే రిఫర్‌చేసి ఎంక్వయిరీ చేయిస్తామని మీద్వారా మనవి చేస్తున్నాము.

12.00 మ॥ శ్రీ యం. ఓంకార్ :- అధ్యక్షా, మంత్రిగారు రిప్లయి ఇచ్చినారు. ఓంకార్ గారూ ఈ రోజు ఇంకా చాలా విషయాలు చేపట్టవలసి ఉంది. ఈ రోజు ఎజెండాలో చాలా ఐటమ్సు ఉన్నాయి. మీరు అంతా సహకరించక పోతే ఆ ఐటమ్సు పూర్తి కావు.

శ్రీయం ఓంకార్ :- దానిమీద ఎంక్వయిరీకి కమీషను వేయాలంటే సెంట్రల్ గవర్నమెంటు అవసరం ఉంటుంది. కాని హౌస్ కమిటీ వేయడానికి అటువంటి అభ్యంతరం ఉండదు. టెక్నికల్‌గా వారు అన్న దానికి - హౌస్ కమిటీ వేయడానికి అభ్యంతరం లేదు. అన్ని విషయాలు వెలుగులోకి రావాలంటే హౌస్ కమిటీ వేయడానికి మంత్రిగారు అంగీకరించాలి.

శ్రీ చి. వెంకటేశ్వరరావు :- విదేశాల నుంచి ఏవైతే డబ్బులు వస్తున్నాయో అందుకు సంబంధించి సెంట్రలు గవర్నమెంటు ప్రమేయం ఉంటుంది. వారి పర్మిషను కావాలి. అందులో మాకేమి అభ్యంతరం లేదు. వారు సెంట్రలు గవర్నమెంటుకు ప్రాసినామని అన్నారు. వారు విచారణ చేయవచ్చు. మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకుని వస్తున్న విషయం ఏమిటంటే ఈ సంస్థ రాష్ట్రంలో కార్యకలాపాలు చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం యిస్తున్నటువంటి డబ్బును స్వచ్ఛంద సంస్థ ద్వారా బి.టి.డి. ఎ కళ్ళు మూసుకుని వీరికి ఇచ్చి, ఇష్టము వచ్చినట్లు ఖర్చు చేసి డబ్బును దుర్వినియోగం చేస్తున్నారు. అక్రమాలు జరుగుతూ ఉన్నట్లుగా అనేక జిల్లాలకు సంబందించి సాక్ష్యాధారాలు ఇచ్చాం. ప్రకటించిన దానికి అనుగుణంగా వ్యవహరించ లేదని చెబుతూ ఉంటే ప్రభుత్వానికి హౌస్ కమిటీ వేయడానికి ఎందుకు అభ్యంతరం ఉండాలి. విదేశాల నుంచి వచ్చిన డబ్బు విషయంలో - సెంట్రలు గవర్నమెంటుకు

మీరు వ్రాసినారు. సెంట్రల్ గవర్నమెంటు విచారిస్తుంది. మన రాష్ట్ర ప్రభుత్వం డబ్బును వారు దుర్వినియోగం చేశారు. స్వచ్ఛంద సంస్థ సేవకులుగా గుర్తించి వారికి డబ్బులు ఇచ్చినారు. ఆ డబ్బును వారు దుర్వినియోగం చేశారు. హౌస్ కమిటీని వేయడానికి ప్రభుత్వము వెనుకాడనవసరం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ :- అధ్యక్షా,

Sri P. Nageswara Rao :- He is not entitled to answer. He should not be permitted.

(ఇంటరప్షన్స్)

ఛైర్మను :- మినిష్టరు గారు క్లారిఫికేషను ఇస్తారు. చిత్తరంజన్‌దాస్ గారూ మీరు కూర్చోండి

శ్రీ పి. నాగేశ్వరరావు :- కాంట్రవర్సిన్ ఎందుకు ? ఆ మంత్రిగారిని రిప్లయి ఇవ్వమనండి. ఈ మంత్రిగారు రిప్లయి ఇస్తే కౌంటరు చేసే అవకాశం ఉండి మాకు. ఇది సాంప్రదాయం కాదు.

శ్రీ. జె. చిత్తరంజన్ దాస్ :- నన్ను సమాధానం చెప్పనివ్వండి. నా పేరు ఎత్తారు. నేను గవర్నమెంటులో ఉన్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు :- మీకు పర్మిషను ఎవరు ఇచ్చారు. మాట్లాడటానికి. Are you going to reply on behalf of Minister. No. No. You are not entitled. మీరు ఇప్పుడు ఇంటర్‌పేస్ కాకూడదు. మీరు ఏమీ చెప్పకూడదు.

ఛైర్మను :- (శ్రీ జె. చిత్తరంజన్ దాస్‌ను ఉద్దేశించి) మంత్రిగారూ మీరు సభను సక్రమంగా నడిపించడానికి సహకరించాలి. హోం మినిష్టరు గారు రిప్లయి ఇస్తారు. మీరు సహకరించాలి.

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ :- అధ్యక్షా, ..

శ్రీ పి. నాగేశ్వరరావు :- అయ్యా మంత్రిగారూ. మీరు కూర్చోండి. ఈ సభ వర్కిట్ చేస్తే ఎంప్లాయీస్ గురించి అడిగితే అప్పుడు మీరు సమాధానం చెబుదురు గాని.

ఛైర్మను :- మీరు కూర్చోండి. హోం మినిష్టరు గారు సమాధానం చెబుతారు. హోం మినిష్టరు గారూ సమాధానం చెప్పండి.

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ :- నాపేరు ఎత్తారు.

శ్రీ పి. నాగేశ్వరరావు :- మీకు వ్యతిరేకంగా ఏమీ చెప్పలేదు.

ఛైర్మను :- హోం మినిష్టరు గారు దయచేసి రిప్లయి ఇవ్వండి.

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ :- నా పేరు మెన్షను చేసినందువల్ల నేను మాట్లాడడానికి లేచాను. ఎందుకు పదే పదే నా పేరు ఎత్తవలసి వచ్చింది?

Sri P. Nageswara Rao :- It is irregular ...

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ :- యన్.టి. రామారావు గారు నా చేతిలో ఓడిపోయారని ...

శ్రీ యం. రఘుమారెడ్డి :- యన్ టి రామారావు గారు అని పేరు ఎత్తి ఆ మాట ఏమీ చెప్పలేదు మేము.

చైర్మను :- మినిష్టరు గారూ మీరు మాతో సహకరించాలి. హోం మినిష్టరు గారూ మీరు రిప్లయి ఇవ్వండి.

Sri P. Nageswara Rao :- Our purpose of motion under rule 304 is quite different.

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ :- వారు చేస్తున్నటువంటి ఎలిగేషన్సు నేను కాదనడం లేదు. నేను వాటిని సమర్థించడానికి లేవలేదు. మినిష్టరు గారు సెంట్రల్ గవర్నమెంటుకు వ్రాసి ఎంక్వయిరీ చేయించుతామని చెప్పినారు. అందులో నాకేమీ అభ్యంతరం లేదు. ఎవేర్ రాష్ట్ర వ్యాప్తంగా ఇస్తున్నది. చిత్తరంజన్ దాస్ అని నాపేరు ఎందుకు ఎత్తవలసి వచ్చింది? మీరు ఎలిగేషన్సు గురించి ఇవ్వండి ? నేను వాటి గురించి ఎంక్వైరీ చేయించుతాను. ఏమైనా ఉన్నట్లయితే. నా కానిస్టిట్యూషన్సీలో ఎంతో డెవలప్ చేశారు. ఎంతో సహాయం చేశారు. ఆ విదంగా ఆంధ్ర ప్రదేశ్ మొత్తం అంతా చేశారు. Not only my constituency.

శ్రీ పి. నాగేశ్వరరావు :- ఐ.టి.డి.ఎ. డి.ఆర్. డి.ఎ., యస్.సి కార్పొరేషను ద్వారా ఇచ్చిన డబ్బును ఆ సంస్థ దుర్వినియోగం చేసింది. మిమ్ములను గురించి ఏమీ మాట్లాడలేదు. You are unnecessarily diverting the issue.

శ్రీ డి. శ్రీనివాస్ :- గౌరవనీయులైన సభ్యులు శ్రీ బి. వెంకటేశ్వరరావు గారు హౌస్ కమిటీ గురించి మరొకసారి ఆలోచించమన్నారు. ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే యివన్నీ బయట పెట్టడానికి హౌస్ కమిటీ చేయాలి అని చెప్పారు. వారు ఏమి అనుకోకపోతే - వారి 'కంటే' వయస్సులో చిన్నవాడిని. కేవలం హౌస్ కమిటీ చేస్తేనే చిత్తశుద్ధి ఉన్నట్లు- లేకపోతే లేదు అని అనడం బాగా లేదు. సెంట్రల్ గవర్నమెంటుకు వ్రాసినాము. డైరెక్టరు జనరల్. విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ చేత ఎంక్వయిరీ చేయించుతారు. వారి రిపోర్టు వచ్చాక సెంట్రల్ గవర్నమెంటు పర్మిషను తీసుకుని డబ్బు గురించి -

Sri P. Nageswara Rao :- Why permission ? That is where you are diverting.

Sri. D. Srinivas :- I am not diverting. I am talking under rules. We will have to seek the permission of Government of India.

12.10 మ॥ శ్రీ పి. నాగేశ్వరరావు :- మన డబ్బుకు పర్మిషన్ ఎందుకండీ? This is not necessary . He is cheating. స్టేట్ గవర్నమెంటు ఇచ్చిన డబ్బు కాబట్టి సెంట్రల్ గవర్నమెంటు యొక్క పర్మిషన్ అవసరం లేదు. We can prosecute him. Because he is misusing the money . He is cheating the people of Andhra Pradesh.

చైర్మన్ :- సభ్యులు ఈ విధంగా మాట్లాడితే ఇంకా బిజినెస్ చాలా వుంది దయచేసి సహకరించండి. మంత్రిగారు రిప్లయి ఇచ్చారు. ఇంకా 304 లు ఉన్నాయి

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- సీనయర్ మంత్రి గారు నిమ్మకు నీరెత్తినట్లున్నారు.

శ్రీ కె. బాపిరాజు :- అధ్యక్షా, లిటిల్ క్లారిఫికేషన్. వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ మంత్రిగారు నిమ్మకు నీరెత్తినట్లుగా కూర్చున్నారని సీనియర్ మంత్రియని చెప్పారు. దయచేసి మీరు ఆలోచించండి. శ్రీనివాస్ గారు అందరి అధికారులతో సంప్రదించి తగిన వివరాలు ఇచ్చారు కానీ, పి. నాగేశ్వరరావు గారు ఇన్‌సిస్టు చేస్తున్నారు. ఆరెస్ట్ చేయించాలని అంటున్నారు కాని జాగ్రత్త పడి, చిత్తశుద్ధి ఉండి గ్యారంటీగా చెప్పారు రూలు పొజిషన్ వివరంగా తెలుసుకుని చేస్తామని, అది కూడా ఎన్యూరెన్స్‌గా భావించి సహకరించమని నేను కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు :- ఆయనను ప్రాసిక్యూట్ చేయాలంటే గవర్నమెంటు ఆఫ్ ఇండియా పర్మిషన్ కావాలా ? హౌస్ కమిటీని వేయండి ప్రాసిక్యూట్ చేయడానికి .

Sri K. Bapi Raju :- It is also an assurance ..

(Interruptions)

శ్రీ డి. శ్రీనివాస్ :- వాటిలో వున్న అవకతవకలను ఎంక్వయిరీ ద్వారా ప్రూఫ్ అయిన తరువాత, ప్రాసిక్యూట్ చేయడానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పర్మిషన్ అక్కరలేదని అంటున్నారు. వారి పర్మిషన్ అక్కరలేదని వుంటే ఆలాగే ప్రాసిక్యూట్ చేస్తాము. మాకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి పర్మిషన్ తెచ్చుకోవలెనని కాదు. రూలు పొజిషన్ ఎట్లా వుంట ఆవిధంగా చేస్తాము.

శ్రీ. ఎన్. చంద్రబాబు నాయుడు :- స్టేట్ గవర్నమెంటు ఫండ్సుకు మిసప్రాప్రియేషన్ జరిగిందని నాగేశ్వరరావు గారు అన్నారు. ఈ సంస్థ నుండి మిసప్రాప్రియేషన్ జరిగిందని అన్నారు. దానిపైన యాక్షన్ తీసుకొవచ్చు. రాష్ట్రములో ఇలాంటి సంస్థలుచాలా వున్నాయి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నాయి. ఏ డబ్బును పేద ప్రజలకు అందచేయాలో ఆ డబ్బు ఆ పేద ప్రజలకు అందాలంటే హౌస్ కమిటీని వేయండి. అన్ని సొసైటీలపైన ఎలిగేషన్స్ చర్చించవచ్చు. అవసరమయితే ఎంక్వయిరీ వేయవచ్చు. హౌస్ కమిటీ రిపోర్టును గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించి, వాళ్ళను కూడా చర్య తీసుకొమ్మని చెప్పవచ్చు కాలయాపన కాకుండా, హౌస్ కమిటీకి ఒప్పుకోండి.

శ్రీ కె. రోశయ్య :- ఎవరినీ షీల్డ్ చేయాలని గాని లీనియంట్ వ్యూ చూపుతామని గాని ఏమీ లేదు. వాస్తవాలను తెలుసుకొని,తరువాత చట్టపరంగా చర్యలు తీసుకొంటామని రిపీటెడ్‌గా చెప్పారు. ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ 1976 ప్రకారం..

Sri P. Nageswara Rao :- We are particular about our money. We have given evidence. ఫారిన్ మనిని ఎట్లా పట్టుకొంటారు. ఆ ప్రభుత్వము పట్టుకొంటుందా. ఈ ప్రభుత్వము పట్టుకుంటుందా అది వదలి పెట్టండి.

శ్రీ కె. రోశయ్య :- మన ఫండ్సుకు సంబంధించినంతవరకు మిస్ యూజ్ చేశారని అన్నారు. ఏది ఏమైనా..

శ్రీ పి. నాగేశ్వరరావు :- ఆరోపణ అనే కాదు. We have given the evidence. We have given documentary evidence.

శ్రీ కె. రోశయ్య :- ఏది ఏమైనప్పటికి జాగ్రత్తగాచూచి . Without any hesitation - without any favour for them, difinitely. మేము డెఫినెట్‌గా యాక్షన్ తీసుకొంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు :- హౌస్ కమిటీని వేయాలి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- హౌస్ కమిటీ కావలెను.

శ్రీ కె. రోశయ్య :- హౌస్ కమిటీని కాన్‌స్టిట్యూట్ చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. హౌస్ కమిటీ రిపోర్టులు ఎపుడు వస్తున్నాయి, ఏమి చేస్తున్నామనేది అందరికి తెలుసు. ప్రిలిమినరీగ ఆప్రభుత్వము ఆలోచన చేసి చర్య తీసుకోవడం - definitely you will have another opportunity to demand any type of enquiry. అప్పుడు ఏరకమైన యాక్షన్ తీసుకోవాలని డిమాండు చేయవచ్చు.

శ్రీ పి. నాగేశ్వరరావు :- కండలేరు మీద హౌస్ కమిటీ రిపోర్టు ప్రెజెంట్ చేసిందికూడా దీనిపైన కూడా తొందరగా రిపోర్టు ఇమ్మని అడగండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- మీరు ఎంత ఆలస్యము చేస్తే అంత షీల్డ్ చేయడానికి వీలుంటుంది

శ్రీ ఎం. వి.మోహన్ (దేవరకొండ) :- ప్రభుత్వానికి ఇంత భయం ఎందుకు కమిటీని వేయడానికి ?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- ప్రభుత్వానికి ఏమి భయం లేదు.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

Sri : D.K. Samarasimha Reddy :- Sir, I would like to just make a submission. We have been discussing about this Aware issue. The grave-man of the charge has been that some of the funds that came from the foreign agencies would fall within the ambit of the Foreign Contribution Regulation Act. రెగ్యులేషన్ ఏదయితే వుందో that has been mis-utilised and misappropriated ఆన one of the grave-man of the cahrge - added to that. డి.ఆర్.డి.ఎ. ఫండ్సు ఇచ్చినవి కూడా ప్రాపర్ యుటిలైజేషన్ లేదని. to analyse the submission made by the Hon'ble Members this is the sum and substance of the charge. Sir, the Hon'bel Minister gave a reply categorically saying that an enquiry has been done under the provision of Foreign Contribution Regulation Act of 1976, under particular section, there has been specific emrargo barring the prosecution without permission of the Government of India.

Sir, you are aware, sanction is necessary to prosecute any person who has said to have either utilised or mis-utilised or mis-appropriated tne funds that have come under this regulation. To that extent the Hon'ble Minister made it very clear. So far as the DRDA enquiry is concerned - even there, the Hon'bel Minsiter has gone a step further and said that he is getting the matter handed over the Vigilance people and that he will take appropriate action. There ends the matter. For this, why the House Committee Sir ? The matter is under enquiry. There are two things Sir. It has been divided into two. The first one is pertaining to the contribution made by the foreign agencies. The second one is pertaining to the State funds. I think, I am making the things very clear.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :- మినిస్టరు గారు లేచి చెబుతున్నప్పుడు మధ్యలో లేచి డిస్టర్బ్ చేయడం మంచి పద్ధతి కాదు.

Sri. D. K. Samarasimha Reddy : - So far as the first aspect is - that this provision definitely comes in that way. After finding that there has been some case made out by these officers, necessrily the Union Government has to be approached and necessary sanction has to be obtained to prosecute these people.

So far as the second aspect, he is getting the matter enquired into. and the investigation is being done. Afterwards if something is to be there and if something arises - it has to be viewed. For the time being let them

be content with the discussion Sir, That is my respectful submission to the august House.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- గత శాసన సభలో అవేర్‌మీద 74 నిబందన క్రింద చర్చ జరిగింది. అది చూడండి తెలుస్తుంది. దానిపై ఏమి చర్యలేదు. విదేశాల నుండి వచ్చిన ఎమౌంటురిజర్వు బ్యాంకు డబ్బు 15 శాతం రాష్ట్ర ప్రభుత్వం పెడుతుంది. రాష్ట్ర ప్రభుత్వంలో వున్నఅధికారులు వారితో కుమ్మక్కయి - he is capable of purchasing your officials - they have been misappropriated. There is documentary evidence. On the name of educaton he has taken the money. It is very clear. Crystal clear evidance is before you and why you hesitate to take action against him ? మొత్తం డాక్యుమెంట్సును పెట్టించేటట్లు చేయించండి. We humbly request you to send a team.

12.20 మ॥ మిస్టర్ స్పీకర్ :- గవర్నమెంటు హవును కమిటీకి ఎగ్రీ అవుతారా?

Sri. D.K. Samarasimha Reddy :- No Sir,

Mr. Speaker :- Then what is the purpose of discussing ? I am not compelling the Government, many issues are like that... టైము సేవ్ చేయండి. వాళ్ళు ఎగ్రీ అవడం లేదు. లాభంలేదు. నేను చాల టైము ఇచ్చినాను దీనికి. We have lot of business. Governemnt Bills are pending before the House. One thing is very clear.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, ఇప్పుడు నాగేశ్వరరావు గారుచెప్పారు. మేము మొదట స్పష్టంగా చెప్పినాము. సర్. మీరు లేరు సర్ అప్పుడు.

Mr. Speaker :- No, I hear all.

Sri Ch. Vidyasagar Rao :- Sir, he has proclaimed that he can beocme the Chief Minsiter of Andhra Pradesh whenever he desires. That is his utterances.

(Interruptions)

Sri D.K. Samarasimha Reddy :- Sir, in the Indian democracy everybody is entitled to talk and any body may proclaim enything and make any speech anywhere..

(Interruptions)

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు :- అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం మీద లాగప ఎన్ని కపాదించినాము. ఎన్నో రుజువులు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వము ఎట్లా అవినీతికి పాల్పడింది నీసం ఈ ఫారిన్ డబ్బుకి, దీనికి మార్జిన్ మనీ అంటూ ఇచ్చి ప్రభుత్వంలో ఉన్నటువంటి ధికారులు, ప్రభుత్వంలో ఉన్నటువంటి కొంతమంది శాసన సభ్యులు ఒక ఆధికారిని ప్రల్ల కేయడం ఇది చాల విచారకరం. హవుసు కమిటీ ఎందుకు ప్రభుత్వము వ్యతిరేకిస్తున్నది ంటే ఖచ్చితముగా దీనిలో కుమ్మక్కు ఉంది. ఇన్ని కోట్ల రూపాయలతో వాళ్ళకు సంబంధం ంది కాబట్టి ఈచర్యలకు వ్యతిరేకంగా మేము ఈ సభనుండి వాకౌట్ చేస్తున్నాము

(బి.జె.పి.కి చెందిన గౌ. సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ వి. వెంకటేశ్వరరావు :- మా పార్టీ కూడా, విదేశాల నుంచి డబ్బు తెచ్చుకునె ఎజెంటు ప్రభుత్వం ధనం దుర్వినియోగం చేశాడు అంటే మంత్రులు శాసనసభ్యులు సమర్థించడం అర్థం కావడంలేదు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నది

(సి.పి.ఐ. (ఎం) పార్టీకి చెందిన గౌ. సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ పి. నాగేశ్వరరావు :- అధ్యక్షా, ఇందాక నేను డాక్యుమెంట్సు పంపిస్తాను అంటె మీరేమో..

మిస్టర్ స్పీకర్ :- నేను కలెక్టు చేశాను I have collected and passed it on to the Secretary.

శ్రీ పి. నాగేశ్వరరావు :- అవి వేస్ట అని అన్నారు...

Mr. Speaker :- Please don't misquote me. I am very considerate I know your sentiments, belonging to your district. I heard every speech from inside doing some office work. Please don't misquote me. It never happened, 304 notice - converted into a discussion.

శ్రీ పి. నాగేశ్వరరావు :- మిస్ కొట్ చేయడం లేదు సర్. డ్రైమని దృష్టిలో పెట్టుకుని చెప్పారు. అని. ఇంత ఎవిడెన్సు మీ ద్వారా ప్రభుత్వానికి పంపించినా. డి.ఆర్.డి.ఎ. ఐ.టి.డి.ఎ .ఎస్ సి. కార్పొరేషన్ మార్జిన్ మనీ లక్షల లక్షల రూపాయలు ధర్మ పార్టీకి ఇవ్వడం అనేది ఏ ఏక్టు ప్రకారం కూడ ఇర్రెగ్యులర్. ఆయన ఇక్కడ ఉండి. ఎవరు చెప్పినా కూడా కనీసం ప్రభుత్వం హవుసు కమిటీ వేయడానికి కూడా భయపడుతూ ఉంటె వారు ఓల్డు చెస్తున్నాము కాబట్టి దానికి నిరసనగా మేము వాకౌటు చేస్తున్నాము.

(సి.పి.ఐ పార్టీకి చెందిన గౌ. సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ ఎం. ఓంకార్ :- ప్రభుత్వం హవుసు కమిటీని వేయడానికి విరాకరించినందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నాను.

(వాకౌట్ చేశారు)

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ :- అధ్యక్షా..

శ్రీ కె. రఘుమారెడ్డి :- ఇంత చర్చ జరిగింది..

మిస్టర్ స్పీకర్ :- ఈ ప్రాసీజరు కంప్లీట్ కానివ్వండి. ఇది ప్రాసెస్‌లో ఉంది.

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ :- వీరు ఎలిగేషన్ పెట్టారు. మంత్రిగారు హామీ ఇచ్చారు. వారు ఎంక్వయిరీ చేయిస్తాము అన్నారు. ఏక్షన్ తీసుకుంటాము అన్నారు. దానిని గురించి మాట్లాడదలచుకోలేదు. కాని ఈ వాలంటరీ ఆర్గనైజేషన్ గురించి ఎవేర్ గాని ఇంకా ఏదైనా గాని గతం ఎసంబ్లీలో కూడ వచ్చింది. అధ్యక్షా, ఈ రోజు ఒకరు కూడా మాట్లాడలేదు.

మిస్టర్ స్పీకర్ :- మీకు తరువాత అవకాశం ఇస్తాను. ఇప్పుడు వాకౌట్ ప్రాసెస్ జరుగుతున్నది. అది కానివ్వండి.

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ :- వాళ్ళు వాకౌట్ చేసే ముందే చెప్పాలి. Already the Minsiter has promised to take action, against their allegations. వచ్చేటటువంటి పండ్లు మొత్తం వారు ఇతర ఎం.ఎల్.ఎ.లు కూడా ఉపయోగించుకున్నారు. వాళ్ళు ప్రతి ఒక్కరు ఏమి మాట్లాడుతారు అంటే - రాష్ట్ర వ్యాపితంగా అందరు ఉపయోగించుకున్నారు. ఒక కల్వకుర్తిలో చిత్తరంజన్ దాస్ ఉపయోగించుకున్నాడు. డబ్బు ఖర్చు పెట్టి డెవలప్‌మెంటు చేసినందుకే అక్కడ ప్రజలు ఎన్.టి.రామారావు గారిని ఓడ గొట్టారు అని ఒకే ఒక మాట మీద మాట్లాడుతున్నారు. గాని ఏడు సంవత్సరాలు ఎందుకు సహాయం చేయలేదు.

మిస్టర్ స్పీకర్ :- మీ పేరు మెన్షన్ చేసినారా ?

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్ :- ఎందుకు అప్పుడు హవుసు కమిటీ వేయలేదు.

మిస్టర్ స్పీకర్ :- మీరు సెల్ఫు ఎక్సప్లనేషన్‌కు ఛాన్సు ఇస్తాను.

శ్రీ కె. రఘుమారెడ్డి :- ఇప్పుడు జరిగిన వాస్తవాలతో డాక్యుమెంటరీ చెప్పిన ఉద్దేశం ఏమిటంటే సంతకాలతో సహా అంటే డి.ఆర్.డి.ఏ. గాని, మాడా గాని, జ.టి.డి.ఏ గాని అన్నిటిలో జరిగింది. 50 పర్సంటు రాష్ట్ర ప్రభుత్వము డబ్బు తీసుకుని మొత్తం సబ్సిడీ క్లెయిమ్ చేస్తున్నారు. దీంట్లో మిస్ ఎప్రోప్రియేషన్ అయిందని తమకు ఇచ్చాము. అంతకంటే ప్రూఫ్ ఏమి ఉంటుందో అర్థము కావడంలేదు. ఇంత ప్రూఫ్ ఇచ్చినా కూడా ఈ గవర్నమెంటు హవుసు కమిటీ వేయడానికి మా డిమాండును ఎందుకు అంగీకరించడం లేదు. ? ఎందుకు షీల్డు చేస్తున్నారు? ఈ మిస్ ఎప్రోప్రియేషన్‌లో ప్రభుత్వాని ఏమైనా పాలు ఉందా? ఈ ప్రభుత్వంలో ఉన్న నాయకులకు ఏమైనా పాలు ఉందా? ఇందులో మంత్రిగారికి మన చిత్తరంజన్..

Mr. Speaker :- The debate is over but one thing I will tell you. It is unfair on the part of anybody whoever has mentioned any Members name

without prior intimation to me. You have no right under the rules to mention any allegations against any body. If anybody has mentioned also, I will remove from the Record.. No arguments please. You come to the final point.

శ్రీ కె. రఘుమారెడ్డి :- అధ్యక్షా, వారు చెప్పింది. ఎన్. టి. రామారావుగారిని ఓడగొట్టడం అనేది మీరు రిమూవ్ చేస్తాను అంటే..

మిస్టర్ స్పీకర్ :- వారు ఎన్.టి. రామారావుని అగౌరవంగా ఏమీ అనలేదు. నేను కూడ విన్నాను.

శ్రీ కె. రఘుమారెడ్డి :- ***

మిస్టర్ స్పీకర్ :- మీరు కూర్చుంటున్నారా లేదా చెప్పండి. వాకౌట్ చేస్తున్నారా?

శ్రీ కె. రఘుమారెడ్డి :- అందుకు మేము నిరసనగా వాకౌట్ చేస్తున్నాము.

Mr. Speaker :- I request the Press also to note. Wherever any allegations are made against any member, under our rules, prior notice is necessary. Without such notices, whichever M.L.A.'s name is mentioned and attributed something, it will be deemed as removed from the Record. I request the Press also to kindly note it.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ . సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య :- భారతదేశంలో ఒక కుట్ర -

మిస్టర్ స్పీకర్ :- వాకౌట్ చేస్తున్నారా ? చెప్పండి..

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య :- వాకౌట్‌కి అభిప్రాయాలు చెప్పాలి కదా. భారత దేశం విషయాలు అన్ని విదేశాలకు ఎగుమతి చేయడానికి ఉన్న ఒక కుట్ర సంస్థతో పాలక వర్గం ఏకీభవించి ఉన్న విషయాలను బయట పెట్టిన తరువాత హవుసు కమిటీ వేయడానికి నిరాకరిస్తున్నందువల్ల ప్రభుత్వ విధానాలకు నిరసనగా నేను వాకౌట్ చేస్తున్నాను.

(వాకౌట్ చేశారు)

మిస్టర్ స్పీకర్ :- వెంకటేశ్వరరావు గారు కొంచెము అర్థము చేసుకోండి. మనకు టైము సరిపోదు.

12.30 మి॥ మిస్టర్ స్పీకర్ :- నేను ఇక్కడ జరిగిన మాటలు అయన చబ్బు తీసుకొన్నాడు. అవేది అంటే నేను రికార్డులు పెరిపై చేసి ఆ పార్టును పెక్‌పంజ్ చేస్తున్నాను.

*** Expunged as ordered by the Chair.

(2) రూలు. 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము. హైదరాబాదు పబ్లిక్ స్కూలునుండి జి. వికాస్ అను బాలుని అపరహణను గూర్చి

శ్రీ. పి. శంకర్‌రావు (షాద్‌నగర్) :- అధ్యక్షా, యీ సంవత్సరం ఏప్రిల్‌లో ఒక పిల్లవానిని కిడ్‌నాప్ చేసారు. ఈ అసెంబ్లీలో కూడా చర్చకు వచ్చింది. ఈ కేసు జరిగినపుడే 7 నెలలు అయినది. దాని ఇన్‌వెస్టిగేషన్ ఏ స్టేజిలో ఉంది? సి.బి.సి.ఐ.డి ఇన్‌వెస్టిగేషన్‌కు వేసామని మంత్రిగారు చెబుతున్నారు. కాని ఆ ఇన్‌వెస్టిగేషన్ ఏ స్టేజిలో ఉంది. ఇపుడు బిర్లా. రంగా వంటి పెద్ద పెద్ద స్మగ్లర్ల కేసుల విషయంలో కూడా ఇన్‌వెస్టిగేషన్ వెంటవెంటనే చేయగలుగుతున్నారు. అటువంటి కేసులలో ప్రభుత్వం చాకచక్యంగా బయట పడగలుగుతోంది. కాని ఈ కేసుకు సంబంధించిన విషయంలో ఎంతవరకూ ఇన్‌వెస్టిగేషన్ జరిగిందో తెలియడం లేదు. అసలు ఆ ఇన్‌వెస్టిగేషన్ ఏమి అయింది ఏ స్టేజీలో ఉంది. ఎందుకు ఇంతవరకూ బయటపెట్టడం లేదు. ఇది మొత్తం దేశంలో ఆందోళన కలిగించిన సంగతి కాబట్టి వెంటనే చర్య తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

Sri D. Srinivas :- Now, C.B., C.I.D. is seized of the matter and no information whatsoever about it.

మిస్టర్ స్పీకర్ :- సి.బి.సి.ఐ.డి వారు సీజ్ చేసిన తరువాత మన చేతిలో ఏమోలేదని మంత్రిగారు అంటున్నారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- మరల అదే నేను చెబుతున్నాను. సి.బి.సి.ఐ.డి. వారు సీజ్ చేసిన తరువాత ఈ కేసు విషయంలో మనము ఏమీ చేయలేము.

Mr. Speaker :- You could have got the information, Srinivas garu.

నేను ఈ విషయంలో ఈ 304 రూలుక్రింద వేసిన దానిని పూర్తి ఇన్‌ఫర్‌మేషన్ లేదు. కాబట్టి మంత్రిగారు ఈ విషయంలో ఎల్లుండి లేటెస్ట్ ఇన్‌ఫర్‌మేషన్ తెప్పించాలని కోరుతున్నాను. I suggest to you to ask your Police Officers to contact the C.B., C.I.D peopel and find out the latest position. I will post it today after towmorrow. It is a child's matter. It is a very important matter. మంత్రిగారు పోలీసు డిపార్టు మెంటు వారిని సి.బి సి.ఐ.డి వారిని సంప్రదించి ఎల్లుండికి ఇన్‌ఫర్‌మేషన్ తెప్పించుకోవలని కోరుతున్నాను. Let them develop some report with them and find out the information from the C.B. C.I.D. Let the House know what is the progress ultimately made in this matter.

Sri D. Srinivas :- Yes, Sir.

శ్రీ బి. బాల్‌రెడ్డి :- నేను కూడా ఈ కిడ్‌నాప్‌విషయంలో ఒక విషయం మాట్లాడాలి

మిస్టర్ స్పీకర్ :- పోస్టుపోను అయినది దానిమీద కూడా మాట్లాడవచ్చు

సభాకార్యక్రమము

Mr. Speaker :- Mr. Siva Prasad Rao, I request you to be concise to save the time. Yes, please send it to me. He has gone on record that he has presented the petition. No more petitions are there. Now, discussion on Supplementary Estimates. It has been moved yesterday.

డా. కె. శివప్రసాదరావు :- అధ్యక్షా, మండల పరిషత్తుకు సంబంధించినంత వరకు 10, 15 లక్షల రూపాయలు దుర్వినియోగం జరిగింది. దీని మీద పంచాయితీ రాజ్ మంత్రి గారు ఇన్‌వెస్టిగేషన్ చేయలేదు.

మిస్టర్ స్పీకర్ :- దీని మీద ఇది వరకే పిటిషన్ తీసుకోవడం జరిగింది. ఇప్పుడు సప్లమెంటరీ డిమాండ్సును తీసుకోవడం జరుగుతుంది.

Mr. Speaker :- Rule 74 I am postponing for tomorrow. There are four items under Rule 74. Unfortunately, I am postponing them.

సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. Notifiction issued in G.O.M.S. No. 567, Revenue (Endts. I) Dept. dt. 16.6.1990

"A copy of the notification issued in G.O. Ms. No. 567, Revenue (endts. I) Dept., dt 16.6.1990 containing the rules issued under sub-section (7) of Section 23 read with Section 153 of the A.P. Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987 as required under sub-section (2) of Section 153 of the said Act."

2. Amendments to the rules relating to prescribing of competent authority.

"A copy of the amendments to the rules relating to prescribing of competent authority issued in G.O. Ms. No.147 Education dt. 21.6.1990 as required under sub-section (3) of Section 99 of the Andhra Pradesh Education Act, 1982."

3. 14th Annual Report of the A.P. State Civil Supplies Corporation Ltd. "A copy of the 14th Annual Report of the A.P. State Civil Supplies Corporation Limited for the year 1988-89 as required under section 619 (A) (3) (B) of the Indian Companies Act, 1956."

Mr. Speaker :- Now, we will go to the fourth item. Discussion on Supplementary Estimates. If any petition presentation is there, please mention it and send it to me. Mention in one sentence and send the petition to me.

గ్రాంట్ల కొరకు అభ్యర్థన :

1990 - 91 సంవత్సరపు వ్యయమునకు మొదటి విడత అనుబంధపుటంచనాలు

శ్రీ ఎం. రఘుమారెడ్డి :- అధ్యక్షా, ప్రభుత్వం తరపునుంచి సప్లిమెంటరీ ఎస్టిమేట్సు పాస్ చేయడానికి గాను ఆర్థికమంత్రిగారు ఈ సభలో ప్రవేశ పెట్టారు. వారు ఇచ్చిన నోట్‌లో దాదాపు 714 కోట్ల రూపాయలు వరల్డ్ బ్యాంకు నుంచి మనకు సైక్లోన్ రిలీఫ్ ఫండ్ క్రింద వచ్చిన దానిలోనాలుగవ వంతు ఫైనాన్స్‌ర్ ఈ ఆర్థిక సంవత్సరంలో ఖర్చు పెట్టాలని ఉంది. కాని సైక్లోన్‌కు సంబంధించిన పనులు ఈ జిల్లాలలో ఎక్కడా కూడా జరగలేదు. కాని సైక్లోన్ ఫండ్సు నుంచి ఖర్చు పెట్టడమే తప్పని నేను అనడం లేదు. కాని సైక్లోన్ కాకుండా ఇంకా ఇతర ప్రాంతాలలో కూడా కొన్ని కార్యక్రమాలు రోడ్లు బాగుచేయడం, మురుగునీటి పారుదల వంటి సౌకర్యాలు చేకూర్చడం వంటివి చేయాలి. అయినా రోడ్స్ అండ్ బిల్డింగ్సు గ్రాంటు క్రింద ఒక పైసాకూడా ఇవ్వలేదు. హైదరాబాదులో నిన్నమొన్న పడ్డ వర్షములకు రోడ్డుమీద ఒక వెహికిల్ కూడా నడిచే పరిస్థితి లేదు. నెహ్రూ రోజ్‌గార్ పధకం వచ్చిన తరువాత రోడ్లకు ఏమీ కూడా ఇవ్వడం లేదు. ఈ రోడ్డు బాగు చేయడానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలి. నల్లగొండ జిల్లాలో ఒక్కరోడ్డు కూడా బస్సు నడవడానికి ఆస్కారంగా లేదు. ఇపుడు వేసిన కొత్త బస్సులను కూడా ఈ పెట్రోలు కొరత మూలంగా రద్దు చేస్తున్నారు. డీజల్ కొరత వల్ల 10 శాతం బస్సులు జిల్లాలలో కట్ అన్నారు. అట్లాగయితే ఉద్యోగాలకు పోయే కార్మికులకు ఏ విధంగా ట్రాన్స్‌పోర్ట్ లభిస్తుంది ? గ్రామీణ ప్రాంతాలలో పరిస్థితి అయితే మరీ అధ్వాన్నంగా ఉంది. బస్సులు సగం దూరం నడిపి మిగతా దూరం నడిపిపెట్రోలు లేక నడపలేక పోతున్నారు.

మిస్టర్‌స్పీకర్ :- రఘుమారెడ్డి గారూ ఇది చిన్నఅయిటమ్. కొత్తగా చెప్పదలచుకున్నది ఏమైనా ఉంటే చెప్పండి మీరు చెప్పిన విషయాలు ఇక్కడ అందరు సభ్యులూ చెప్పారు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి :- నేను కోరేది ఏమిటంటే ఈ బస్సులు జిల్లాకు ఒకటి చొప్పున కొత్తగా శాంక్షన్ ఇవ్వాలని కోరుతున్నాను. ఇకపోతే జిల్లాలలో ఎన్నో మైనర్ ఇరిగేషన్ టాంకులు పాడయిపోయి రిపైర్స్ చేయించని పరిస్థితి ఉంది. మైనర్ ఇరిగేషన్ టాంకులు రిపేరు ఏమీ చేయించడం లేదు. చెరువులను కూడా రిపైర్స్ చేయిస్తామన్నారు. కాని అవి కూడా ఏమీ చేయించలేదు. మరి మంత్రిగారి దగ్గర పవర్ పోర్టుఫోలియో లేదు. అయినా కూడా పవర్‌కు 12.40 వారే రిప్లయి యిస్తున్నారు.. వ్యవసాయదారులకు 25 వేల కనక్షన్ ఇస్తాము మా అన్నారు. ఇంతవరకు ఒక్క కనక్షన్స్ కూడా ఇవ్వలేదు. హమ్‌లెట్స్‌కి కనక్షన్స్ లేవు.

మరి ఏమిటి? గత ప్రభుత్వం ఉన్నప్పుడు లక్ష కనక్షన్స్ ఇస్తే, మిమ్మల్ని లక్ష కాకపోయినా 50 వేలు ఇవ్వమని మొత్తుకుంటే 25 వేలు అన్నారు. అందులో కూడా ఇప్పుడు దీనిలో ఏమీ ఇవ్వలేదు. మంత్రిగారు కనీసం. ఈ విధంగా ఈ ప్రభుత్వం యొక్క రైతు వ్యతిరేక విధానాలను నష్ట పరుస్తోందని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. మరి అనేకమైనటువంటి ఇబ్బందులు ఉన్నాయని చెపుతున్నారు. మరి అన్నిటికంటె అట్టడుగున ఉన్న, హరిజన, గిరిజనులను పైకి తెస్తామని ఎన్నో సూత్రాలు చెపుతున్నాము. హరిజనులకు, వీకర్ సెక్షన్స్‌కు 75 వేల ఇళ్లు ఎలాట్ చేసి ఒక జి.వో. ద్వారా రద్దు చేసిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని మనవి చేస్తున్నాను. వానలు వచ్చినా, వరదలు వచ్చినా, ఏమి వచ్చినా మీరు ఎండకి ఎండండి, వానకి నానండి, మీకు ఇళ్లు కట్టించడం మాపద్దతి కాదు, మా ప్రభుత్వం పద్దతి కాదు కాబట్టి ఇళ్లు కట్టించే కార్యక్రమం నిలుపుదల చేశామని ఒక జి.వో. ఇచ్చారు. మరి ఈ ప్రభుత్వానికి ఇది ఏవిధంగా గొప్పతనమో మరి ఏమిటో తెలియదు. అదేకాదు. కనీసం హవుస్‌సైట్స్‌లో ఎవరైతే కోర్టుకి వెళ్ళారో - నేను ఇందులో చూశాను - ఎవరైతే రిట్ పటిషన్స్ వేశారో వారికి మాత్రమే కాంపెన్సేషన్‌గా కొంతమందికి కొంత డబ్బు ఇచ్చామన్నారు. కొత్తగా హవుస్ సైట్స్ ఇస్తామన్న ప్రతిపాదన ఒక్కటి కూడా లేదు. ఇంకా ఎంత మంది రైతులు ఉన్నారో తమరు కూడా రైతే. ఎవరైతే వకీళ్ళ ద్వారా పోకుండా,పైరవీ కారుల ద్వారా పోకుండా స్వచ్ఛందముగా ఉన్నవారికి ఒకటి రెండు ఇన్‌స్టాల్‌మెంట్స్ ఇచ్చి ఇంకా ప్రభుత్వం నుండి వస్తాయి వస్తాయి అని చూసే వారికి ఎప్పుడు వస్తుందో తెలియదు. కలెక్టర్స్, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్స్‌ను అడిగితే మా దగ్గర ఒక్క పైసా కూడా లేదు. మేము ఇచ్చే పరిస్థితి లేదని చెపుతున్నారు. మరి వారికి ఇళ్ళు లేవు. ఇళ్ళ స్థలాలు లేవు. ఇళ్ళ స్థలాలుగా ఇచ్చినటువంటి భూములు ఉన్నచోట ఒకటి, రెండు ఎకరాలు పోగొట్టుకున్నరైతాంగానికి కాంపెన్సేన్ లేకుండా ఇన్ని విధాలుగా ఈ ప్రభు త్వం గ్రామీణ ప్రాంతాల ప్రజలను వ్యధలకు గురిచేస్తోందని వారిని బాధ పెడుతోందని ఈ ప్రభుత్వానికి వారి పాపంని తప్పకుండా తగులుతుందని మనవి చేస్తున్నాను. కాని నేను అన్నింటిని కాదనలేదు. కొన్ని నవ్యతూ చెప్పవలసినటువంటి పరిస్థితి. కాని క్రొకడైల్ గుడ్లు కొనడానికి రు. 5.45 లక్షలు పెట్టారు. నేను కాదనను. ఎందుకంటే కావలసిందే, పెట్టారు. మంత్రిగారు మాకు ఎంతో దయతో సూట్‌కేసులు ఇచ్చారు అనుకున్నాము. అందులో కూడా రు. 2 లక్షలు మాకు ఇచ్చిన సూట్‌కేసులకు కూడా ఉంది. నా ఉద్దేశం వ్యతిరేకం కాదు. ఎమ్. ఎల్ ఏస్‌కు సూట్‌కేసులు ఇవ్వడం కనీసం దానికి దీనిలో స్థలం ఉంది. రోడ్ల గురించి స్థలం లేదు. వీకర్ సెక్షన్స్ హవుసింగ్ గురించి ఈ బడ్జెట్‌లో ఎక్కడా పొందుపరచలేదు. ఇలాంటి పరిస్థితి - అంటే నా ఉద్దేశం ఏమిటంటే ఇలాంటి ఎటమ్స్ - ప్రయారిటీ ఏమిటో ప్రభుత్వానికి తెలియని పరిస్థితి ఉంది. ఈ ప్రభుత్వానికి ఏది ప్రయారిటీ ఐటమో తెలియని పరిస్థితి ఉంది. బీద ప్రజలకు కావలసినవి ఏమిటో అనే దానిలో పొంతన లేకుండా ఈరోజు మనము ఉన్నాము. సరే, రేషన్ కార్డు గురించి నేను ఎక్కువగా చెప్పదలచుకోలేదు. వారు బియ్యము పంచరని నిర్ణయం తీసుకుంటున్నారు. పంచలేము అంటున్నారు. పంచుతాము అంటున్నారు. అది అసందిగ్ధంగా ఉంది. ఏ విధంగా చేస్తారో తెలియని పరిస్థితి ఉంది.

మరి ఈ రాష్ట్రములో ముఖ్యంగా పోలీసు వ్యవస్థ - మనము నిన్న, మొన్న డిస్కస్ చేశాము లా అండ్ ఆర్డర్‌సిట్యుయేషన్ అని పోలీసు సిబ్బందిని పెంచాలని, కొన్ని ఆయుధాలను పంచాలని అన్నారు. నేను మనవి చేస్తున్నాను. ఇంత విపత్కర పరిస్థితిలో స్టేట్ ఉంటే పోలీసు సిబ్బందికి మీరు ఏమి చేశారు? ఇక్కడ వారికి రు. 3.2 కోట్లు కొన్ని జీప్‌లు కొనడానికి ఇచ్చారు. కొద్ది ఆయుధాలు అంటున్నారు. డిటెక్షన్‌లో రీసెర్చి ఏమైనా చేస్తున్నారా? రోజుకు వేలాది దొంగతనాలు జరుగుతున్నాయి. నిన్న జరిగింది మీకు తెలుసు. ఎక్కడో కాదు మన గౌరవ శాసన సభ్యులు రాఘవరెడ్డిగారి ఇంటిని రాళ్ళతో పగలగొట్టడానికి ప్రయత్నం చేస్తే వారు పాత పద్ధతిలో ఇనపకడ్డీ అడ్డము పెట్టారు ? అది ఆగిపోయింది. లేకపోతే పెద్ద ఇబ్బందికర పరిస్థితి వచ్చేది. వారు స్థైర విహారం చేస్తే వారిని పట్టుకోడానికి పోలీసులు అశక్తులయ్యారు. మోడరనైజ్ చేసే దానికి వారికి తగినటువంటి నిధులు ఇచ్చి ఆ డిపార్ట్‌మెంటును శక్తివంతము చేయాలనేటటువంటి ఆలోచన ఈ ప్రభుత్వానికి రాలేదంటే ఈ ప్రభుత్వము ఎంత నిద్రావస్థలో ఉందో ఆలోచించుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. మరి ఈ పోలీసు వ్యవస్థకు అటానమీ కలిగించాలని చెప్పి ఇదివరకు రామచంద్రారెడ్డి గారు ఇచ్చిన రిపోర్టు మీద ఏమైనా చర్య తీసుకున్నారా? మీరు పోలీసు వ్యవస్థను అటానమస్ బాడీగా చేసి డి.జి.పి. గారికి కొన్ని ఎక్స్‌ట్రా పవర్స్ ఇచ్చి ప్రతి ఫైల్ గవర్నమెంట్‌కు పోయే పరిస్థితిని తొలగిస్తున్నారా? ఎక్కువ మంది సబినస్పెక్టర్సును, కానిస్టేబుల్స్‌ను రిక్రూట్ చేసుకొనే పద్ధతి ఆలోచిస్తున్నారా? మరి ఎక్కువ మందికి ట్రెయినింగ్ ఇచ్చి ఇప్పుడు ఉన్నటువంటి లా అండ్ ఆర్డర్ సిట్యుఏషన్‌ను ఈ శాంతి భద్రతల పరిస్థితిని ఎక్కువ సమర్థవంతముగా ఎదుర్కోడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా అనేది దీనిలో ఎక్కడా పొందుపరచలేదు. కాని కొన్ని వింతయినటువంటివి చేశారు. అక్కడక్కడ వెహికిల్స్ మాత్రం కావలసి వచ్చింది. మరి నేను చూసిన దానిలో - నాన్ ప్లాన్‌లో వెహికిల్స్ కొనుక్కున్నారు. ఎవరికంటే సి.ఎమ్ గారి డిప్యూటీ సెక్రటరీకి, సి.ఎమ్‌గారి జాయింట్ సెక్రటరీకి, ఇంకా ఎవరికో వెహికిల్స్‌కి మాత్రం బాగా డబ్బులు పెట్టుకున్నారు. డిప్యూటీ చైర్మన్, స్టేట్ ప్లానింగ్ బోర్డుకి వెహికిల్స్ కావాలని కొనుక్కున్నారు. ఇప్పుడు ఈ అంబాసిడర్ కార్స్ ఎవరికంటే కన్‌టిన్‌జెన్సీ ఫండ్ - ఫర్‌ది ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నమెంట్. రెవిన్యూ డిపార్టుమెంట్ - ఇవన్నీ నేను కొనవద్దని అనడం లేదు. ఇక్కడ వెహికిల్స్ కొంటున్నారు. ఉన్న వెహికిల్స్ అమ్ముతున్నారు. మరి దురదృష్టం, పంచాయితీ రాజ్ వ్యవస్థలు ఎప్పుడో పుట్టాయి. తమరు కూడా పంచాయితీ సమితి ప్రెసిడెంట్‌గా చేశారనుకుంటాను. తమరు ఉన్నప్పుడు కొన్నారో ఏమో జీపులు. చాలా మంది అప్పటి పంచాయితీ సమితి అధ్యక్షులు వారి దగ్గర ఉన్న పెట్రోలు జీపులు అమ్ముతామని, వాటిని అమ్మి కొత్తవి కొనుక్కోడానికి పర్మిషన్ ఇవ్వమంటే పర్మిషన్ ఇవ్వకుండా అసలు వాటి గురించి అలోచనే రాలేదు. ఆ వెహికిల్స్ అట్లాగే ఉన్నాయి. మరి రోశయ్యగారికి - ఆర్థిక శాఖామాత్యులకు తెలియదా? మరి ఇక్కడ ఉండేటటువారందరికి కొత్త వెహికిల్స్, హైదరాబాదులో తిరిగే వారికి కావాలి కాని ఆ గ్రామాలలో గ్రామ పనులు సూపర్‌విజన్ చేసే పంచాయితీ రాజ్ సిబ్బందికి అక్కడ ఉన్నటువంటి పాత జీపులకు రిపేర్స్‌కు లక్షలాది రూపాయలు ఖర్చవుతూ ఉంటే వాటిని

తీసేసి కొత్త వెహికల్స్ కొనాలి అక్కడ ఉండే జనరల్ ఫండ్స్‌కో అంటే కొనుక్కోడానికి కూడా పర్మిషన్ ఇవ్వలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉన్నదని మనవి చేస్తున్నాను. అంటే ప్రజా సమస్యలు పట్టని ప్రభుత్వంగా గ్రామీణ ప్రజల కోర్కెలు తీర్చలేని ప్రజా వ్యతిరేక ప్రభుత్వముగా వర్ణించక తప్పదు. మరి ఈ విధంగా అనేకమైనటువంటి కార్యక్రమములు చేస్తున్నటువంటి ఈ ప్రభుత్వములో వారికి మాత్రము అన్నీ జ్ఞాపకము వస్తాయి. సమర్థవంతముగా దొంగతనాలు ఆరికట్టడం చేతకాదు. సమర్థవంతముగా లా అండ్ ఆర్డర్ - శాంతిభద్రతలు కాపాడడం చేతకాదు. మరి ఏది చేతాకాదు కాని కొన్ని మాత్రము వారికి చేతనవును. ఏమిటి - పాత ముఖ్యమంత్రిగారు ఇంత ఖర్చు పెట్టారు. రికవరీ. లేదూ అక్కడ ఎక్కడో దొంగతనం జరిగింది కాబట్టి సిబిసిఐడి అధ్యక్షా. మీ ద్వారా వారిని నేను ఛాలెంజ్ చేస్తున్నాను. మరి మాజీ ముఖ్యమంత్రిగారు దాదాపు రు. 14.40 లక్షలు ఖర్చు పెట్టారు ఆరు సంవత్సరాలకు. రికవరీ అని నోటీసు ఇచ్చారు. ఇది ఏవిధంగా సమంజసం ? మరి వారు ఇచ్చిన దానికి నేను సమాధానం చెప్పదలచుకొన్నాను. వారు ముఖ్యమంత్రిగా తన స్వంతముగా ఉండేటటువంటి ఇల్లు పార్టీషన్‌లో ఆయన కొడుక్కి ఇవ్వడం జరిగినటువంటి పరిస్థితి ముఖ్యమంత్రిగా ఎక్కడయినా ఉండవచ్చునే నిర్ణయం ఉంది. ఛాయిస్ అనే నిర్ణయం ఉంది. సెక్షన్ 3(2) ప్రకారం - సేలరీస్ అండ్ పెన్షన్స్ సెక్షన్ ప్రకారం. వారు ఈ పరిస్థితిలో ఉంటే ఖర్చు పెట్టుకోవచ్చునని ఉన్నదివారి ఛాయిస్ ప్రకారం ఫర్నిష్ చేయాలని ఉన్నది. మరి చేసిన దానిని భద్రతా సిబ్బంది ఆ రోజు చేస్తే అక్కడ కొన్ని కన్‌టిన్‌జెన్‌సీస్‌కి ఖర్చు పెడితే. ఆరోజు భద్రతా సిబ్బంది, అయ్యా, ఇది రూల్‌కి వ్యతిరేకముగా ఉందని చెప్పలేకపోయారా? దానిలో ముఖ్యమంత్రిగారు ఒకవేళ అడిగితే ఎందుకు తలియచెప్పలేదు? ఇది చట్టానికి వ్యతిరేకముగా ఉంది దీనిని ఆమోదించవద్దు. ఆమోదించడానికి వీలులేదు. ఎక్స్‌ట్రా ఖర్చు ఉందని చెప్పవచ్చు కదా? ఈ రోజువారు వెళ్లిన తరువాత ఆరున్నర సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న ఒక పెద్ద మనిషి మీద రికవరీ కావాలిన అడగడం ఇది ఏవిధంగా న్యాయమో మీరు ఆలోచించవలసిందిగా ఈ సభకు నేను మనవి చేస్తున్నాను. న్యాయం అంటే పెట్టవచ్చు. మనము రెంట్ ఇవ్వలేదు. మొన్నటి వరకు తన పేరు మీదనే ఉన్న ఇల్లు పార్టీషన్‌లో కొడుకు పేరు మీద సోయినటువంటి ఇల్లు. అదే ఇంటిలో అతని ఛాయిస్‌లో ఉన్నటువంటి ఇంటిలో ఉంటే - ఇప్పుడు సెక్షన్స్ ప్రకారం మీరు ఇచ్చిన రూల్స్ ప్రకారం కాకపోతే ఒక క్లారిఫికేషన్ అడిగేది ఉండే ఆఫీసర్స్ ఖర్చు పెట్టేటప్పుడు. దీనికి రెంట్ తీసుకోవడం లేదు. స్వంత ఇంటికి అయితే పెడతాము అని అడిగేది ఉండే. ఒక ముఖ్య మంత్రికి ఇవన్నీ తెలియవు కదా! తెలియ జేయకుండా ఆ రోజు ఖర్చు పెట్టారు ఆ ఆఫీసర్స్ మీద చర్య తీసుకోవలసి ఉండె. కాదూ ముఖ్యమంత్రిని సరిగా గైడ్ చేయని ఆఫీసర్స్ మీద చర్య తీసుకోవలసి ఉండె. కాని ఈరోజు రికవరీకి అడగడం, ఇది అసమంజసం. కేవలం రాజకీయ దురుద్దేశముతో మీరు చేస్తున్నారని మనవి చేస్తున్నాను. మీరు ఖర్చులు అడిగారు. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ఇప్పుడు ముఖ్య
12.50 మంత్రిగారు అమెరికా వెళ్ళి వచ్చారు. అమెరికా ఖర్చు ఎంత ? ఆయన అమెరికాలో
మ॥ వుండగా ఇక్కడి నుండి ప్రతి మంత్రి, ప్రతి నాయకుడూ ప్రభుత్వ ఫోన్‌లను

ఉపయోగించి ఎంత ఖర్చుపెట్టారు ? 1984 లో ఎన్.టి. రామారావుగారు అమెరికా వెళ్ళినప్పుడు పెట్టిన ఖర్చుతో పోల్చి చెప్పండి. మీరు ఎక్కువ ఖర్చుచేశారో తక్కువ ఖర్చు చేశారో ప్రభుత్వం వివరాలతోనహా చెప్పాలి. అంతేకాదు. రామారావుగారు ముఖ్యమంత్రిగా వుండగా 14 లక్షలు ఎక్కువ ఖర్చు పెట్టినందుకు రికవరీ చేయమన్నారు. 1978లో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు వారి ఇంటిమీద ఎంత ఖర్చు పెట్టారు. ఆదేవిధంగా ఆ తరువాత వచ్చిన ముఖ్యమంత్రుల స్వంత ఇళ్లమీద ఎంత ఖర్చు పెట్టారో చెప్పండి. ఒక్క రామారావుగారే చేయలేదు. వారు ముఖ్యమంత్రిగా ఆ ఉన్నప్పుడు సెక్యూరిటీ గురించి ఆఫీసర్లు ఖర్చు పెట్టారు. సెక్యూరిటీ గురించి ప్రధానమంత్రికి, మంత్రులకూ ఎన్ని కోట్లు ఖర్చు పెట్టడం లేదు. ఇంత చిన్న దానిని రాజకీయ దురుద్దేశంతో చిల్లరగా చేయడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి చెన్నారెడ్డి గారు అమెరికా వెళ్లినప్పుడు ఎంత ఖర్చు అయింది. ఇక్కడనుంచి వారితో టెలిఫోన్‌లో మాట్లాడేందుకు ఎంత ఖర్చయింది. వారు టెలిఫోన్ ద్వారా మెసేజెస్ పంపించినందుకు ఎంత ఖర్చు అయింది - ఆ వివరాలన్నీ సభకు సమర్పించవలసిందిగా ఆర్థిక శాఖా మంత్రిగారిని అడుగుతున్నాను. ఇక ఈనాడు అనేక విషయాలు పెండింగులో ఉన్నాయి. కోనేరు రంగారావుగారి మంత్రి పదవిపోయింది. ఫైల్సులో ఏవో అవకతవకలు జరిగాయని చెప్పి ఇప్పటికి 8 నెలలు అయింది. ఆ ఫైల్స్ ఎక్కడికి పోయాయి ? దాని గురించి హౌస్ కమిటీ వేయమని అడిగాము. ఎవరు ముడుపులు తీసుకున్నారో వివరాలు కావాలన్నాం. అలాగే సింగూరు ప్రాజెక్టులో ముడుపుల సంగతి ఏమైంది? కందలేరు ప్రాజెక్టు గురించి హౌస్ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ ఏమైంది? సింగూరుకు సంబంధించిన కమీషన్ రిపోర్ట్ హౌస్‌లో పెట్టమని అడిగాము. ఆ పని ఎందుకు చేయలేదు ? మీరు తప్పులు చేసిన చోట దాచుకొంటారా? ఎవరైనా తప్పులు చేస్తే వారిపై బురద చల్లుతారా? ఈ దుర్నీతిని ఇక ఎంతోకాలం రాష్ట్ర ప్రజలు సహించరిని మనవి చేస్తున్నాను. అక్రమంగా కోట్లాది రూపాయలు గడించిన కరప్ట్ ఆఫీసర్స్‌ను మీరు ఏ బేసిస్ మీద రిఇన్‌స్టేట్ చేశారు ? ఈ రోజు 'ఆంధ్రజ్యోతి' పత్రికలో సంజీవరెడ్డి గారు రాజినామా చేశారని చూశాము. ఆతను ఏ కారణాలవల్ల రాజినామా చేశారు?

Mr. Speaker : - (Bell) Please conclude . Last sentence.

మేము చేసిన ఛార్జెస్ మూలంగా రాజినామా చేశారా? అసలు చేశారా లేదా తెలియజేయాలి. ఈ విధంగా అస్తవ్యస్థ పాలనకు, అసమర్థ పాలనకు మారుపేరుగా తయారైన ప్రభుత్వం మా జిల్లాకు ఒక బోర్ ఇవ్వండి అంటే ఇస్తానని చెప్పలేని అసమర్థ ప్రభుత్వం..

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయము)

Mr. Spaker :- Please sit down. Please keep quiet. It is not your drawing room. Sit down. Yes, Raghumareddy gari conclude it please.

Mr. Raghumareddy :- Actually your time is over.

శ్రీ యం. రఘుమారెడ్డి :- సన్నకారు, చిన్నకారు రైతులకు సహాయం చేయాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకమైనదిగా అభివర్ణిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్ విఠల్ రెడ్డి :- అధ్యక్షా, సప్లిమెంటరీ డిమాండ్స్ పైన బిల్లుపైనా ఈ రెండింటిపైనా మాట్లాడుతున్నాను. 1990-91 వ సంవత్సరానికి గాను మనం బడ్జెట్ పాస్ చేశాము. అందులో డబ్బు ఎలా మిగిలిందో అర్థం కావడంలేదు. ప్రభుత్వ అసమర్థత వల్ల డబ్బు ఖర్చు పెట్టడంలేదన్నది దృష్టిలో పెట్టుకోవలసిన విషయం. వేమ రెండు, మూడు ఉదాహరణలు ఇస్తాను. సోమశిల ప్రాజెక్టుకు 1990-91 బడ్జెట్‌లో 5 కోట్లు కేటాయించారు. మీరు 2 కోట్లు మాత్రమే విడుదల చేశారు. ఆ ప్రాజెక్టు 1984-85 లో పూర్తి అయింది. ఇప్పటికీ కెనాల్ త్రవ్వలేదు. దానివల్ల లక్షా, రెండు లక్షల ఎకరాల భూమి సేద్యం కాకుండా ఆగిపోయింది. మీరు బడ్జెట్‌లో కేటాయించిన డబ్బును రిలీజ్ చేయలేదు. అలాగే నాగార్జున సాగర్ ప్రాజెక్టు లెఫ్ట్ కెనాల్‌కు 10 కోట్లు కేటాయించాం. దానిని ఖర్చుపెట్టకుండా ఇతర ప్రాజెక్టులకు డైవర్ట్ చేశామని చెపుతున్నారు. అదేవిధంగా 'తెలుగు గంగ' ప్రాజెక్టుకు డబ్బు కేటాయించాం. కాని అదికూడా పూర్తిగా రిలీజ్ చేయలేదు. తమిళనాడు నుంచి వచ్చిన డబ్బును కూడా మీ ఖాతాలో జమ చేసుకున్నారు. అది కూడా సకాలానికి రిలీజ్ చేయలేదు. అదేవిధంగా శ్రీశైలం కుడికాలువ, తెలుగు గంగ కాలువ త్రవ్వేందుకు బడ్జెట్ కేటాయించాం కాని, అది కూడా సక్రమంగా రిలీజ్ చేయలేదు. దాని పర్యవసానంగా బ్రహ్మంగారి మఠం, ఇతర ప్రాంతాలలో రిజర్వాయర్స్ కూడా సకాలంలో నిర్మించలేదు. అదేవిధంగా 1988లో మెదక్ జిల్లాలో హల్ది ప్రాజెక్టు కట్టారు. కాని ఆ ప్రాజెక్టు కెనాల్‌కు ఇప్పటికీ డబ్బు రిలీజ్ చేయలేదు. అక్కడ సుమారు 23 వేల ఎకరాల భూమి సేద్యం అయ్యేది వున్నది. కాని అది నిరుపయోగంగా పడి ఉన్నది. ఇమిడియట్‌గా డబ్బు రిలీసుచేసి కెనాల్ త్రవ్వితే 23 వేల ఎకరాల భూమికి నీరు అందించే అవకాశం ఉంటుంది. అట్లాగే జూరాల ప్రాజెక్టు వెనుకబడిన ప్రాంతమైన కరువు కాటకాలతో బాధపడుతున్న మహబూబ్‌నగర్ జిల్లాలో ఉంది. ఆ ప్రాజెక్టును 17 టి.ఎం.సి. నీటి కెపాసిటీతో కట్టడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించినా దానిని కుదించి 10 టి.ఎం.సిలు వాడుకోనడానికి ఆ ప్రాజెక్టు కడుతున్నారు. దానికి కూడా మీరు సకాలంలో నిధులు విడుదల చేయడం లేదు. ఇక మైనర్ ఇరిగేషన్ విషయం మీకు తెలుసు. 1988-89 వ సంవత్సరంలో అధిక వర్షాల వల్ల కుంటలకు. చెరువులకు అనేక గండ్లు పడ్డాయి. ఆ గండ్లను పూడ్చే పరిస్థితి లేదు. వాటికి కేటాయించిన డబ్బు కూడా రిలీజ్ చేయక మీరు సేవింగ్ క్రింద చూపెడుతున్నారు . 187 కోట్ల రూపాయలు మీరు సేవింగ్ క్రింద చూపిస్తున్నారు. అసలు సేవింగ్ అనేదే వుండదు. మీరు సకాలంలో డబ్బు ఎందుకు విడుదలచేయలేదు? అందుకు బాధ్యులు ఎవరు? ప్రభుత్వ ఉద్యోగులపైన చర్య తీసుకొంటే సేవింగ్ అనేది ఉండదు. ఇక తెలుగుదేశం ప్రభుత్వం పోయాక ఈ ప్రభుత్వం వచ్చింది.

కాంగ్రెస్‌పై ఆశలు పెట్టుకొని ప్రజలు ఓటు వేశారు. ప్రజలు ఓట్లు వేసి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం భూసంస్కరణల గురించి నామమాత్రంగా అయినా ఆలోచించడం లేదు. భూ సంస్కరణలు ఎటు పోయాయో అర్థం కావడంలేదు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం చట్టానికి ఎమెండ్‌మెంట్ తెచ్చి భూ సంస్కరణలు అమలు చేసి అన్యాక్రాంతాన్ని నిషేధించినట్లయితే 10 లక్షల ఎకరాల మిగులు భూమి లభిస్తుంది. కాని ఈ ప్రభుత్వం భూ సంస్కరణ పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభించి జాప్యం చేయడం జరుగుతోంది. అంతేకాక భూస్వాములు సరండర్ చేసిన భూములను కూడా తిరిగి భూస్వాములు తీసుకొంటున్నారు.

1.00 దాని గురించి కూడా చర్య తీసుకోవడం లేదు. నేను ఒకటి రెండు విషయాలు చెప్పి
మ॥ ముగించడానికి ప్రయత్నం చేస్తాను. కందిలో 149 ఎకరాలు మహారాజ్‌గారు
సరెండర్ చేశారు. ఏదోకారణాలవల్ల బాంకులో లోన్ ఉన్నదని, తిరిగి మళ్లీ 149 ఎకరాలు కాజేశారు. సుమారు 150 ఎకరరాలు ఆ భూస్వామి అధీనంలో ఉన్నది. అది విక్రయించినా 5 కోట్లు రూపాయలు వస్తాయి. బాంకులోను కేవలం 13 లక్షలు మాత్రమే ఉన్నది. ఆ భూమి అట్లా ఉంది. సరెండరు చేసిన ఆయన తిరిగి కాజేశారు. అలాగే. హౌసెన్ గురించి - ఎలాంటి హౌసెన్ నిర్మాణం చేస్తున్నారు? జీ.వో. ఇస్యూ చేశారు. కొంత మంది ఫౌండేషన్ వేసుకున్నారు. కొంతమంది గోడలు వేసుకున్నారు. కొన్ని ఇండ్లు ముగింపు దశలో ఉన్నాయి. దీనికి డబ్బులు లేవని చెప్పి అసలు మొత్తం ఆపేశారు. దాని పర్యవసానంగా వీకర్ సెక్షన్స్.బలహీన వర్గాల వారు గిరిజనులు. ఇళ్ళు కట్టుకో లేకుండా ఉన్నారు. వాటిని ఆపివేయడం జరిగింది. ప్రభుత్వం ఆలోచించవలసిందిగా మనవి చేస్తున్నాను. రహదారులు అనావృష్టివల్ల, అతివృష్టివల్ల మొత్తం పాడై పోయాయి. జిల్లా పరిషత్తు రహదారులు గాని అర్ అండ్ బి రహదారులు చూసినా బస్సులు, వెహికిల్స్ నడవడం లేదు. ప్రైవేటు వాహనాలు కూడా పోవడం లేదు. ఈవిధంగా అధ్వాన్న పరిస్థితుల్లో ఈనాడు రహదారులు ఉన్నాయి. వీటి గురించి మనం బడ్జెటులో కేటాయించినవి కూడా విడుదల చేయకుండా సేవింగ్స్ అని చెప్పి ఈనాడు డైవర్షన్ చేస్తున్నారు. కాబట్టి, హౌసింగు స్కీంకు కూడా వెంటనే విడుదల చేయవలసిన అవసరం ఉన్నది. వాటిని పూర్తి చేయవలసిన బాధ్యత ఉన్నది. పూర్తి చేయడానికి మీరు హామీ ఇస్తేనే ఈ సప్లిమెంటరీ బడ్జెట్ ఆమోదం ఇవ్వవలసి ఉంటుంది. అదే విధంగా విద్యావిధానంలో మీరు మార్పులు తెస్తామని చెప్పారు. ఇప్పటికే 9 -10 నెలలు అయింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యావిధానంలో మార్పులేదు. జూనియర్ కాలేజీలను అప్‌గ్రేడ్ చేయవలసిన అవసరం ఉంది లాకాలేజీలను ఆఫ్ గ్రేడ్ చేయాలి. ఇంజనీరింగు కాలేజీలు పెట్టాలి. విద్యార్థుల సంక్య కూడా బాగా పెరిగింది. విద్యావిధానం కూడా తగ్గించారు. జూనియర్ కాలేజీలనుపెట్టే పరిస్థితి లేదని ఇంజనీరింగు, లా.కాలేజీలు పెట్టే పరిస్థితిలో లేమని చెప్పారు. ఈనాడు ఎన్నో జూనియర్ కాలేజీలను ఓపెన్ చేయాల్సి ఉంటుంది. ఇంజనీరింగు కాలేజీలను, వృత్తి విద్యా కాలేజీలను ఓపెన్ చేయాలి. ఇవన్నీ కూడా ఆలోచించాలి. ఒక విషయం మీకు చెప్పదలచుకున్నాను. కంటిన్‌జెన్సి ఉద్యోగులు పేదవారు, బలహీనవర్గాల వారికి సుమారు అప్పుడు రు. 75 ఇచ్చేది. జిల్లా ప్రజా పరిషత్తులో

మండల స్థాయిలో పనిచేసేవారికి ఇస్తున్నారు. ఇప్పుడు మనం మండల స్థాయిలో పనిచేసే వారికి రు. 250 లకు పెంచాము. 6 శాతం మాత్రమే రిలీజ్ చేస్తున్నారు. జీతం సరిపోవడం లేదు. విచిత్రం ఏమిటంటే జిల్లా పరిషత్తులో కంటిన్‌జెన్సి పోస్టుల మీద మంత్రిగారు బాన్ పెట్టారు. దయచేసి ఇవ్వండి . కంటిన్‌జెన్సిగా పనిచేసేవారికి రు. 150 జీతం ఇస్తున్నారు. మండల స్థాయిలో పనిచేసేవారికి జీతాలు పెంచాలి. నా దగ్గర జీవో ఉన్నది. కాబట్టి నేను ఒకటి కోరుతున్నాను. జిల్ల పరిషత్తులో పనిచేసేవారికి మండల స్థాయిలో పనిచేసేవారికి సరిసమానంగా ఇవ్వడానికి వెంటనే ఆదేశాలు పంపించాలని కోరుతున్నాను. మీరు జీతాలు పెంచారు కాని 6 శాతం రిలీజ్ చేస్తున్నారు. 10 శాతం రిలీజ్ చేయవలసిన అవసరం ఉన్నది. 18 నెలల నుంచి జీతాలు లేవు- ఈ సమస్యలను గురించి మీరు ఆలోచించాలి. మీరు సేవింగ్స్ బ్యాలెన్సు ఉన్నదని పర్మిషన్ అడిగారు. ఇది సక్రమంగా ఖర్చు చేస్తే సేవింగ్స్ ఉండేదికాదు. సేవింగ్స్ మీరు అడుగవలసిన అవసరంలేదు. మీరు అన్నట్లు సంపూర్ణంగా విఫలం అయ్యారు. 1990-91 బడ్జెట్‌ను ఇంప్లిమెంటు చేయడానికి సంపూర్ణంగా విఫలం అయ్యారు. సేవింగ్స్ తేలింది కాబట్టి ఈ విషయం ఉన్నది. స్పష్టంగా, ఇప్పుడు అయినా మీరు, హౌస్ ఇచ్చే అనుమతితో సకాలానికి ఖర్చు చేయాలని నేను ఆర్థిక మంత్రిగారితో తమ ద్వారా కోరుతున్నాను.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :- తమరు ఎప్రాప్రియేషనల్ బిల్లు మీద మాట్లాడే అవకాశం ఉంది. ఇది ఓటింగు పెట్టాలి. ఇది పాసు చేసిన తరువాత ఎప్రాప్రియేషన్ బిల్లు వస్తుంది.... మీ పార్టీ నుంచి మీరు స్టార్టు చేస్తారా? (రాఘవరెడ్డిగారి నుద్దేశించి)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అది ఎప్పుడు సార్? ఎప్రాప్రియేషన్ బిల్లు ఎప్పుడు వస్తుంది....

మిస్టర్ స్పీకర్ :- ఇది పాసు అయితే.... దీనికి దానికి లింకు ఉన్నది.

శ్రీ కె. రోశయ్య :- ఇది పాసుకాగానే ఈ రాత్రికే ప్రింటు అయి రేపు వస్తుంది. రేపు తమరు ఎప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడవచ్చు.

1.10 మ॥ శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- బేసిక్ ఇష్యూ సర్ ఇది. ఫిగర్స్ చాలా ఉన్నాయి. దారుణంగా ఉన్నాయి. అవకాశం ఇస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :- నిజమే కాని టైం లేదు. రెండింటికే లింక్ ఉంది. తరువాత మీకు అవకాశం ఇస్తాను. రోశయ్యగారు రిప్లయ్ క్లుప్తంగా చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ప్రప్రథమంగా తమకు, గౌరవ సభ్యులకు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను. దినిపైన చాలా మంది చాలా సలహాలు ఇవ్వాలని అనుకున్నప్పటికీ, సమయాభావం వల్ల అవకాశం ఇవ్వలేకపోతున్నాము. వారి సలహాలు, సూచనలు విని తప్పకుండా ప్రభుత్వం వాటిని సాధ్యమయినంత వరకూ అమలు చేసే ప్రయత్నం చేస్తుంది.

రఘుమా రెడ్డిగారూ, విఠల్ రెడ్డిగారూ కొన్ని సలహాలు చెప్పారు. సోమశిల, తెలుగుగంగ, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ మొదలైన ప్రాజెక్టులకు కేటాయించిన డబ్బు సక్రమంగా ఖర్చు చేయలేక పోతున్నామని అన్నారు. వారికి తెలుసు. అందరికి తెలిసినదే. ఇరిగేషన్‌కు, విద్యుచ్ఛక్తికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, ఈ రాష్ట్రాన్ని మళ్ళీ ప్రగతి పథంలోకి ముందుకు ఉంచాలనే ప్రయత్నం చేస్తున్నాము. వాటికి వాస్తవంగా ఎంతకేటాయించాలని అనుకున్నామో, ఆర్థిక ఇబ్బందుల కారణంగా అంతగా చెయ్యలేకపోతున్నాము. కంప్లీట్‌గా చెయ్యడం కాదు. ఇప్పుడు సభ ముందుకు వచ్చింది. సప్లిమెంటరీ డిమాండ్స్ - మనంపోటు చేసినవి కాకుండా. అనుకోకుండా ఖర్చులు వచ్చాయి. క్యాష్‌లో లేకుండా అడ్జెస్ట్‌మెంట్స్ ఉంటాయి. కొంత క్యాష్‌లో ఉంటుంది. వివరాలు సభలో ఉంచాము. పోలీసు వ్యవస్థకు సంబంధించి పటిష్టం చేయాలి ఇంకా అని రఘుమా రెడ్డి గారు అన్నారు. నేను ఎవరి మీదా కూడా ఆరోపణలు చెయ్యడం లేదు. దురదృష్టవశాత్తు పోలీసు వ్యవస్థ చాలా నీరసించిన స్థితిలో ఉంది. 7,800 కానిస్టేబుల్స్ పోస్టులు చాలా కాలంగా ఖాళీగా ఉన్నాయి. వాటిని నూతనంగా బాధ్యతలోకి వచ్చిన ప్రభుత్వం బ్యాక్‌లాగ్ పూర్తి చేసి, క్రాష్ ట్రెయినింగ్ ప్రోగ్రాం ప్రారంభించిందని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. 7,800 పోస్టులు చాలాకాలంగా పెండింగులో ఉన్నాయి. వాస్తవంగా చెప్పాలంటే నేషనల్ ఏవరేజీలో మనం చాలా తక్కువగా ఉన్నాము. దానిలోకూడా కొంత బ్యాక్‌లాగ్ ఉంది. జీపుల పరిస్థితి గురించి భవనాల గురించి చెప్పారు. ఒక్కమాట చెబితే వాస్తవం చెప్పడమే అవుతుంది కానీ మరొకటి కాదు. కానిస్టేబుల్స్ పరిస్థితి ఎట్లా ఉందంటే ఉన్న కొద్ది మందికి కూడా చేతిలో లాఠీ, కాళ్లకు చెప్పులు, నడుముకు బెల్ట్ కూడా లేదు. ఇవేమీ లేకుండా, శాంతి భద్రతలు, రావాలి అంటే ఎట్లా ?

శ్రీ సిహెచ్. విద్యా సాగర రావు :- క్లారిఫికేషన్ అధ్యక్షా, రోశయ్యగారు పాత ప్రభుత్వాన్ని ఎటాక్ చేయాలని ఆ మాట చెప్పడం తప్ప మరొకటి కాదు. చెప్పులు, బెల్టు, లాఠీ లేకుండా ఉంటారా అసలు ? ఉంటే .... డిపార్టుమెంటు వారు రంగంలోకి వస్తే బాధ్యులెవరు?

శ్రీ కె. రోశయ్య :- వారిని అనడం కాదు. ఉన్న పరిస్థితి చెప్పాను. 7,800 కానిస్టేబుల్స్‌ను రిక్రూట్ చేశారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- సర్. ఐ.జి.పి గారి రూం పర్మిషన్ లేకుండా ఎ.సి. చెయ్యడానికి రు. 4 లక్షలు ఖర్చు చేశారు కదా? .....

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :- ప్లీజ్ కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య :- పాయింటే క్రాష్ ట్రెయినింగ్ ప్రోగ్రాం ప్రారంభించారు. తిరపతిలో వరంగల్‌లో పోలీసుకు ట్రెయినింగ్ ఇచ్చే కళాశాలలు ప్రారంభించాము. ఎగ్జిస్టింగ్ ట్రెయినంగ్ స్కూల్సు విజయనగరం, అనంతపూర్, అంబర్‌పేట, కురిజేడులలో ఉన్నవి అప్‌గ్రేడ్ చేశాము. డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ ట్రెయినంగ్ ఫెసిలిటీస్ అప్‌గ్రేడ్‌కు గాను రు. 36 లక్షలు కేటాయించాము.

50 ప్లాటూన్స్ క్రొత్తగా శాంక్షన్ చేశాము. ఇదంతా పోలీసు వ్యవస్థను పటిష్టం చెయ్యడానికే చేస్తున్న ప్రయత్నము. రోడ్స్‌కి సంబంధించి గౌరవ సభ్యులు చెప్పిన దానితో 100 శాతం ఏకీభవిస్తున్నాను. పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ప్రయాణాలకు అనువుగా లేవు. రైతాంగం తెచ్చే ఉత్పత్తులను మార్కెట్‌కు తెచ్చి, సరైన ధరలు పొందడానికి కూడా అస్కారం లేకుండా ఉంది. వారు కూడా ఇబ్బంది పడున్నమాట వాస్తవం. అట్లాగే ప్రయివేటు ట్రాన్స్‌పోర్టలోగల వెహికిల్స్ చెడ్డగా ఉన్న రోడ్ల మీద ప్రయాణం చెయ్యడం వల్ల వేర్ అండ్ టేర్ అయి, విపరీతంగా జాతీయ సంపద నష్టమవుతోందని మనవి చేస్తున్నాను. ఇటీవల సైక్లోన్ వచ్చిన తరువాత ప్రపంచ బాంకు వారు మన ప్రాంతం వచ్చి చూసినపుడు వారి ముందు డిఫరెంట్ యాస్‌పెక్ట్స్ ప్రెజెంట్ చేసిన సందర్భాలలో రోడ్ల గురించి వివరిస్తే వారు అన్నారు. 'ఈ రోడ్లు 1990లో వచ్చిన సైక్లోన్ వల్ల డేమేజి అవడం అంటే అంగీకరించము. చిరకాలంగా నిర్లక్ష్యం చెయ్యడం వల్ల జరిగింది'. అని అన్నారు. వారు చెప్పేదేమంటే తమ ప్రిన్సిపుల్ ప్రకారంగా, పర్టిక్యులర్‌గా సైక్లోను వల్ల ఏ ఎస్సెట్స్ దెబ్బతిన్నాయో వాటిని రీకన్‌స్ట్రక్ట్ చేయడానికి లోన్స్ ఇస్తామే తప్ప, క్రొత్తగా ఎసెట్స్ క్రియేట్ చేయడానికి కానీ ఇదివరకు నష్టం జరిగిన వాటికి సరి చేసేందుకు గాను ఇవ్వడానికి కాని కుదరదని చెప్పారు. అందు వల్లనే ఈ రోడ్స్ పరిస్థితిని విరిస్తూ సహాయం చెయ్యాలి అంటే వారి గైడ్ లైన్స్ ఫిట్ ఇన్ కావు అన్నారు. సైక్లోన్ వల్ల నష్టం కాదు. చిరకాలంగా నిర్లక్ష్యం చేయడం వల్ల జరిగిందని అన్నారు. ఏమయినా కానీ బాగుచేయాలి. ప్రపంచ బ్యాంక్ సహాయంతో కార్యక్రమాలు చేపట్టి, కొంత వరకూ ఆర్ అండ్ బి మరికొంత వరకూ పంచాయతీ రోడ్లను టేకప్ చేయడం జరుగుతుంది. ఆ ప్రాంతాలలో ఇదివరలో ప్లాన్‌లో, నాన్ ప్లాన్‌లో కేటాయించిన డబ్బని, వరల్డ్ బ్యాంకు వారు కేటాయించని ప్రాంతాలలో వాటిని సర్దుబాటు చేయడానికి, రోడ్స్ కమ్యూనికేషన్‌కి అధిక ప్రాధాన్యత ఇచ్చి, వాటిని మెరుగుపరచడానికి తప్పకుండా శ్రద్ధతో, ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను. వాటి రెవిన్యూకి ప్రయత్నం చేస్తాము. కేంద్ర ప్రభుత్వాన్ని ఈ రోడ్ల పరిస్థితి ఇట్లా ఉంది. రోడ్ బాండ్స్ ప్రారంభిస్తాము. అందుకు అవకాశం ఇవ్వాలని కోరితే ఇంతవరకూ వారి అంగీకారం రాలేదు. మళ్లీ మళ్లీ అడుగుతున్నాము. రోడ్స్ కమ్యూనికేషన్‌ని ఒకేసారి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద మొత్తంలో చేపడితే తప్ప, ఈ పరిస్థితిని చక్క పెట్టలేము. అయితే రాష్ట్ర పరిమిత నిధులతో ఇది సాధ్యం కాదు. అదనంగా నిధులు కేటాయించే ప్రయత్నం చేస్తున్నాము.

పంపు సెట్ల గురించి చెప్పారు. 25 వేలు అన్నారు. వారన్నది వాస్తవమే. అయితే శాసన సభలో చర్చల సందర్భంగా సభ్యులు పదే పదే చెప్పిన మాటపైన మేము కూడా ఆలోచించాము. తక్కువగా కనెక్షన్స్ ఇచ్చి ఇబ్బంది పెట్టాలని కాదు. పవర్ జనరేట్ చెయ్యకుండా, ఊరికే పంపుసెట్లు ఇస్తే ప్రయోజనం లేదు అనుకున్నాము. కానీ సభ్యులందరూ సూచించిన మేరకు ఒక లక్ష వరకూ ఈ సంవత్సరంలో నూతనంగా అధికంగా పంపుసెట్లకు కనెక్షన్ ఇవ్వడానికి ఈ ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంటుకి సూచించడం జరిగింది. హవుసింగ్‌కి సంబంధించి చెబుతాను. ఈ సంవత్సరం ఏ కార్యక్రమం చేపట్టామో.

దానిని ఆపలేదు. కొంత వివరాలు ఇస్తాను. గతంలో శాంక్షన్ అయి, కావలసిన ఫండ్స్ ప్రొవైడ్ చేయ్యకుండా ఉండి, ప్రొవైడ్ చెయ్యకుండా కూడా టేకప్ చేసి, ఫౌండేషన్, లింటల్స్ వరకూ వచ్చి ఉంటే వాటిని ఆపలేదు. అసలు ప్రారంభించకుండా ఉన్నవి మాత్రమే ఆపాలని చెప్పాము. క్లారిఫికేషన్ అవసరమైతే ఫర్థర్‌గా డిపార్ట్‌మెంట్‌కి, కలెక్టర్లకు ఇస్తామని మనవి చేస్తున్నాను.

కోనేరు రంగారావుగారి కేసు గురించి మెన్షన్ చేశారు. జ్యుడిషియల్ ఎంక్వయిరీలో ఉంది. దాని గురించి ప్రత్యేకంగా చెప్పగలిగేది లేదు. అందరూ కోరితేనే ప్రభుత్వం అంగీకరించింది అట్లాగే ప్రతిపక్ష నాయకులు శ్రీ ఎన్.టి. రామారావుగారి ఇంటికి సంబంధించి, ఇంటిమీద చేసిన ఖర్చు, ప్రభుత్వం రాబట్టడానికి నోటీసు ఇస్తుంది. న్యాయం కాదు అన్నారు నేను ఆ వివరాలలోకి వెళ్ళి, ప్రతివివాదం చేసే కొంత శ్రమ వారికి ఇవ్వను. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మంత్రులకి కానీ, ముఖ్యమంత్రులకి కానీ హవుసింగ్ ఎలవెన్సు అని ఉంది. ఇంటి మీద ఇంత వరకూ ఖర్చు చేయవచ్చు అని ఉంది. దీనికి సంబంధించి, ఖర్చు చేయడానికి, వారికి బహుశా తెలియకుండానో, వారి ప్రమేయం లేకుండానో అధికారులు మాత్రమే ఖర్చు చేసి ఉంటే తెలియపరచవచ్చును. అట్లా జరిగితే , ఏ అధికారులూ ఉపేక్షించడం జరగదు. అయితే, ముఖ్యమంత్రి గారు వారి ఇల్లు రిపైర్స్ చేస్తుంటే 'నాకు ఏమీ తెలియదు' అనడం ఎంతవరకూ సబబో అనేది దయచేసి ఆలోచించాలి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి :- అధక్షా, ఒక క్లారిఫికేషన్..

మిస్టర్ స్పీకర్ :- క్లారిఫికేషన్‌కు తరువాత అవకాశం ఇస్తాను. డొంట్ డిస్టర్బ్.

శ్రీ కె. రోశయ్య :- నేను టెక్నికాలిటీస్‌లోకి పోవడం లేదు. వారే చెప్పారు రెండు సందర్భాలలో చెప్పారు. 'వేను ఉంటున్న ఇల్లు నాది కాదు'. అన్నారు. ఒకపారి వారు గుర్తు చేసుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వానికి చెప్పవచ్చు. 'మా ఇల్లు కాదు. నేను ఆక్యుపయర్‌గా ఉంటున్నాను అని చెప్పకుండా, సంబంధం లేని ఇంటి మీద - ఒక్క రూపాయి కాదు. రెండు రూపాయలు కాదు లక్షల రూపాయలు వ్యయం చేస్తే ఎట్లా? కోపంతో, తాపంతో కాదు. ఇంతవరకూ ఎవరు ముఖ్యమంత్రిగా చేసిన వారు కానీ, ఇప్పుడు చేస్తున్న వారు కానీ, నియమనిబంధనలకు అనువుగా ఖర్చు చేస్తే, దాని జోలికి వెళ్ళకుండా, దానిని సెట్‌పార్ట్ చేసి, నియమాలకి సంబంధం లేకుండా, కొంత సక్రమంగా ఖర్చు చెయ్యకుండా ఉంటే, "ఏమిటి ఇది" అని అడగడమే తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. పోతే అధ్యక్షా, వారు ఒక మాట చెప్పారు. ఎం.ఎల్.ఎ. లకు సూట్‌కేసులు ఇచ్చామన్నారు. బహుశా రఘుమారెడ్డి గారు వదిలిపెట్టారనుకుంటున్నాను. ఏమయినప్పటికీ నేను కోరేది రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకోవలసిన అవసరం ఉంది. సభ యావత్తు కూడా ఆలోచించి కొన్ని సూచనలు చేస్తే తప్ప ఇప్పుడున్నటు వంటి పరిస్థితులలో నడిచేది కాదు. తమకు తెలుసు కొన్ని సందర్భాలలో మనకు తుఫాను వచ్చినప్పుడు విపరీతమయిన భారం

1.20 మా॥

ప్రభుత్వం మీద పడింది. ఆన్ ఫారిన్ ఎక్స్‌పెండిచరు కూడా వస్తున్నది. వాటినన్నిటిని దృష్టిలో పెట్టుకుని మీ సలహాలు ఇవ్వాలి. విఠల్ రెడ్డి గారు కొన్ని సూచనలు చేసారు. క్రొత్త విద్యాలయాలు స్థాపించాలి అన్నారు. ఉన్నవాటిని అప్‌గ్రేడ్ చేయాలని చెప్పారు. అన్నిటికి మించి వారికి ఒకటి చెప్పాలి. ఇప్పుడు కాంగ్రెసు పార్టీకి నిండు విశ్వాసం ఉన్న భూసంస్కరణలకు సంబంధించినంతవరకూ ఒక మాట వారు చెప్పారు. సుప్రీంకోర్టు జడ్జిమెంటు ఏదయితే విచ్చందో దానిని దృష్టిలో పెట్టుకుని గతంలో జాప్యం జరిగినా భవిష్యత్తులో జాప్యం జరగకుండా అందుకు సవరణలు తీసుకు రావడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని మనవి చేస్తూ ఈ అడిషనల్ ఎక్స్‌పెండిచర్‌ను ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఎం, రఘుమారెడ్డి :- మంత్రిగారు మాట్లాడుతూ ఒక విషయం చెప్పారు. వారికి కూడా క్లారిఫికేషన్ గురించి - నేను ఎక్స్‌పెక్ట్ చేసిన సమాధానం వారి నుంచి రాలేదు. ఆ ఇల్లు ఏదయితే ఉన్నదో రామారావు గారి పేరు మీద ఉన్నది వాస్తవం. పార్టిషన్ తరువాత ఆయన కుమారుని పేరు మీద పోయింది. కాని మొదటి నుంచీ వారు ఉంటున్న ఇల్లే. ఆ ఇంటికే ఖర్చు చేసారు. ఖర్చు పెట్టడం ఒకవేళ రూల్సుకు వ్యతిరేకంగా పెడుతుంటే ఇది ఇట్లా ఉంది. మీపేరు మీద ఉందా, లేదా అన్న వివరణ తీసుకోకుండా చేసారా ? వివరణ తీసుకోవలసిన బాధ్యత అధికారులకు లేదా ? ముఖ్యమంత్రి ఇల్లు కాబట్టి సెక్యూరిటీ పేరు మీద బాష్డ్ వైర్, ఇంకా ఏవో డెవలప్‌మెంట్స్ చేసారు. దానిమీద ఖర్చుకు సంబంధించి ఆఫీసర్సు ఈ రోజున క్రోరీ వేసే బదులు పరిస్థితి ఇదీ. దీనికి ఈ రూలు అడ్డం వస్తుంది. ఇది పట్టెడానికి వీలు లేదూ, లేకపోతే ఈ విధంగా సవరించాలీ అని వారికి తెలియ చెప్పవలసిన బాధ్యత ఆ ఆఫీసర్లకు లేకపోయిందా ఆ రోజు స్వంత ఉండే ఇల్లే అనుకుని ఈ రోజు రాజకీయ కక్షతో. రాజకీయ దురద్దేశ్యంతో చేసిన పని కాదా?

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, వారి దగ్గరనుంచి తగు సమాధానం వచ్చినతరువాత తప్పకుండా జాగ్రత్తగా పరిశీలన చేసి, కక్ష కానీ, కార్పణ్యం కానీ, వైమనిష్యం కానీ లేకుండా నిర్ణయం తీసుకుంటాము. అంతే తప్ప మరొకటి కాదు. అధ్యక్షా, తమరు ఇదివరకు స్పీకర్‌గా పని చేయకపోయినా అనేకమయిన శాసనసభ అనుభవాలున్నాయి. మేమంతా మంత్రులుగా చేసాము. అధ్యక్షా, ఒక డోర్ క్లోజ్ లేక ఒక కాలు తుడుచుకునే పట్టా, అని మాకు 1980 లో ఇస్తే ఆపట్టాలు వాపసు చేయలేదని చెప్పి గత ప్రభుత్వం మా అందరికీ నోటీసులు ఇవ్వడం - దురుద్దేశ్యంతో అని నేను అనను నిబంధన ప్రకారం ఇచ్చి ఉంటారు. అలాగే ఇది కూడా తప్ప కక్ష మాత్రం కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :- అధ్యక్షా, కంటింజెన్సీ ఉద్యోగస్థులున్నారు. మండలి స్థాయిలో ఉన్న వాళ్లకు రు. 250 లు ఇస్తున్నారు. జిల్లా పరిధిలో ఉన్న హైస్కూలులో పని చేసే వాళ్లకు రు. 150 లు ఇస్తున్నారు. 250 వాళ్లకు ఇచ్చి రు. 150 లు వీళ్లకు ఇస్తే బాగుండదు. కాబట్టి వాళ్లకు సమాన వేతనం ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా ? జీతాలు పెంచారు 8 నెలల నుంచి, 10 నెలలు నుంచీ జీతాలు లేవు. కాబట్టి జీతాలు పెంచిన దానికి సరిసమానంగా 10 శాతం రిలీజ్ చేయాలా? వద్దా? చేయవలసి ఉంటుంది.

శ్రీ కె. రోశయ్య :- కంటింజెన్సీ స్టాఫ్‌కు సంబంధించి నంతవరకూ వ్యత్యాసం ఏదయితే ఉన్నదో ఫైనాన్సు డిపార్టుమెంటు వాళ్లతో మాట్లాడతాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, ఈ భూ సంస్కరణలకు సంబంధించి ఒక స్పష్టమయిన ఆలోచన గౌరవ రోశయ్య గారు కానీ, లీగల్ ల్యామనరీ సమరసింహారెడ్డి గారు కానీ చెప్పాలి. కొన్ని లక్షల ఎకరాల భూమిని పంచినట్లు ప్రభుత్వం చెప్పింది. ఆ భూమి వాళ్లు పంచింది కాదు నక్సలైట్లు పంచిపెట్టించిన లెక్కలు కూడా వాల్లు పెట్టుకుని చెప్పుకున్నారు. He was kind enough to convene a meeting to discuss the issue, in the light of the Supreme Court's judgement. ల్యాండ్ రీఫారమ్స్ 9వ షెడ్యూలులో చేర్చారా లేదా? 9వ షెడ్యూలులో చేర్చినట్లయితే మీరు వెంటనే సర్‌ప్లస్ ల్యాండ్ తీసుకోవచ్చు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్ ఎమెండుమెంటు తీసుకు రావచ్చు. కొన్ని లక్షల ఎకరాలను వెంటనే హస్తగతం చేసుకుని బీదలకు పంచే దానికి అవకాశం ఉంటుంది. అది ఒక బేసిక్ ప్రాబ్లమ్ ఈ రాష్ట్రంలో ఈ రెండింటి గురించి మీరు ఆలోచన చేయండి.

Mr. Speaker :- In the last Assembly, we have passed the Bill.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- కాలేదండి అప్పుడు రిజెక్టయింది. On some objections, it was rejected. That is about the inclusion in the 9th Schedule. You are well aware that Act 1 of the Ceiling Act was already included in the 9th Schedule and the validity of the Act cannot be questioned. That is the position.

The Parliament has returned back the amendment. If the amendment was passed once again, It shall be included in the 9th Schedule. Under such circumstances now an idea has been mooted from Govt. of India to include Land Reforms, Enactments etc. in the 9th Schedule. We are committed, to implement the land refors. We will implement. We will implement the judgment rendered by the Supreme Court, in toto.

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా, ఇప్పుడు గౌరవ ఆర్థిక శాఖామాత్యులు క్లారిఫికేషన్ ఇస్తూ, ఇళ్లు ఎక్కడయినా ప్రారంభించినా, లేకపోతే ప్రాసెస్ లో ఉన్న గతంలో ఎప్పటివో కేన్సిల్ చేసామన్నారు. నేను ఆర్థిక శాఖామాత్యుల వారికి ఒకటి మనవి చేయదలచుకున్నాను. మీరు ఇళ్లు మంజూరు చేసారు. ప్లానింగ్ బోర్డు అప్రూవల్ అయి: వారి గుడిసెలు పీకేసారు. For want of pattas. లేఅవుట్ చేసి పట్టాలు గ్రాంట్ చేయడానికి ప్రభుత్వ జాప్యం వల్ల ఇళ్ళు పోగొట్టుకుని బయట ఉన్నారు. ఇటువంటి వాళ్ళకు ఇళ్లు ఆపేసారు. వాటి సంగతి ఏమిటి? 1989- 90కి తెలుగుదేశం ప్రభుత్వం లక్షా 40 వేల ఇళ్లు మంజూరు చేసింది.

The housing year is from June to June whereas the financial year is from March to March. అ రకంగా చూస్తే ఈ 70 వేల ఇళ్లు ఏవయితే కాన్సిల్ చేసారో, అవి ప్రారంభించారో లేదో తెలుసుకోండి. గత ప్రభుత్వం 1989-90 ఆర్థిక సంవత్సరంలో కేటాయింపులు చేయలేదు అన్నారు. దానికి కావలసిన ఫైనాన్షియల్ సబ్సిడీ that has to be hardly provided for the year 1990-1991. దాని కారణం చేత కాన్సిల్ చేయడం అన్యాయం. అదీ కాకుండా మీ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ సోకాల్డ్ రెడీ ఆగస్టు 15వ తేదీన అన్ని పత్రికలలో ఫుల్ పేజీ అడ్వర్టైజుమెంటు ఇవ్వడం జరిగింది. రెండు లక్షల ఇళ్లు కట్టే సూచన ఈ సంవత్సరం అని ఇటువంటి పరిస్థితులలో 70వేల ఇళ్ళు ఎందుకు కాన్సిల్ చేసారు? దానికి సమాధానం ఏమిటి? ఈ ఇచ్చిన జి.ఓ. ఉపసంహరించు కుంటారా? హౌస్ సైట్స్ కోసం ల్యాండ్ అక్విజేషన్ కోసం బ్యాన్ లిఫ్ట్ చేసామన్నారు. The collectors have given written instructions to all the Social Welfare Officers not to acquire even a cent of land without Governments release of funds.

ఈ రెండింటికీ నిర్దుష్టంగా సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య :- హౌసింగుకు సంబంధించినంతవకరూ 11వ తేదీ డిస్కషన్ అని బి.ఏ. సిలో అనుకుంటే ముఖ్యమంత్రిగారు వారే ఇనిషియేట్ తీసుకుని నేను ఉన్నప్పుడు డిస్కస్ చేసుకుందాము. నేను జవాబు చెబుతాను. కనుక 12వ తేదీ డిస్కస్ చేద్దాం అన్నారు. ఈ డిటెయిల్స్ అన్నీ కూడా 12వ తేదీ డిస్కస్ చేసుకుని దానికి వీలుంటుంది. బ్యాన్ లిఫ్ట్ చేసిన మాట వాస్తవం. దాని అర్థం బ్యాన్ లిఫ్ట్ చేసాము కాబట్టి ఊళ్లలో ఏకకాలంలో లక్షల ఎకరాలు తీసుకుని పంచి పెట్టడం కానే కాదు: కొన్ని చోట్ల తప్పని పరిస్థితులలోడబ్బు కూడా చూసుకుని అవసరాలకు ఈ బ్యాన్ అర్థం రాకూడదని తప్ప. Lifting of ban does not mean that we should go ahead. మనకున్నటువంటి పరిమితమయిన పరిధులలో తీసుకొంటున్నాము.

Mr.Speaker :- The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 188,45,90,000 for further expenditure in the year 1990-91 as per the Heads shown in the Notice, dated 4th October, 1990."

(Pause)

The motion was adopted and the Supplementary Estimates were granted.

Notice: 4th October, 1990

THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEMANDS FOR GRANTS FOR FURTHER EXPENDITURE IN THE YEAR 1990-91

On the recommendation of the Governor, the Minister for Finance will move that a sum not exceeding 188,45,90,000 rupees be granted for further expenditure in the year 1990-91 as per the Heads of Demands shown in the annexure.

ANNEXURE

Demand Number	Service and Purpose	Sums not exceeding
(1)	(2)	(3)
		Rs.
III.	Administration of Justice	35,86,000
IV.	Elections	1,36,76,000
V.	Revenue and District Administration	17,50,000
VIII	Commercial Taxes Administration	1,25,000
IX.	Transport Department	14,60,000
X.	Treasury, Accounts and Other Fiscal Services	1,11,30,000
XI.	Secretariat and Other Miscellaneous Administrative Services	71,04,000
XII.	Police Administration	3,14,46,000
XV.	Public works	3,37,96,000
XVIII.	General Education, Sports, Art and Culture	3,34,30,000
XX.	Medical and Health Service	92,00,000
XXI.	Urban Development	14,86,25,000

(1)	(2)	(3)
XXII.	Information and Publicity	4,80,000
XXIV.	Social Welfare	15,80,00,000
XXV.	Tribal Welfare	22,50,000
XXVI.	Tribal Sub-Plan	8,50,000
XXVII.	Women and Child Welfare	6,14,000
XXXI.	Agriculture	11,98,96,000
XXXIII.	Fisheries	13,59,86,000
XXXIV.	Forests	2,66,20,000
XXXV.	Co-operation	1,63,33,000
XXXVI.	Rural Development	23,27,00,000
XXXVII.	Irrigation	34,53,23,000
XXXVIII.	Minor Irrigation	15,60,00,000
XXXIX.	Power Development	20,00,00,000
XL	Village and Small Industires	27,00,000
XLI.	Industries	6,12,07,000
XLII.	Mines and Minerals	2,50,000
XLIV.	Roads and Bridges	2,76,79,000
XLVI.	Survey amd Statistics	10,23,74,000
	Total:	188,45,90,000

ప్రభుత్వ తీర్మానము : ఇంధనం పొదుపు గురించి

Sri K.Rosaiah:- Minister for Finance and Transport :-Sir, I beg to move.

"The Andhra Pradesh Legislative Assembly noted with deep concern the 10% cut imposed on H.S.D. based on the last year's consumption

and with retrospective effect from 1-7-1990, because of the serious implications on the functioning of the A.P.S.R.T.C., the sole public sector organisation catering to Transport needs of the common man through out the state. The House, While appreciating the need to save fuel in the present situation, likes to emphasise that the A.P.S.R.T.C. which is one of the efficiently managed transport orgnisations, that the levy of 10% out on H.S.D. should not be imposed. Since, the House believes that consumption of public sector transport system is relatively low, when compared to other sectors. Further, the House Strongly fells that this cut imposed if implemented will adversely affect the operation of buses, cause inconvenience to the people dependant on public transport lead to unemployment, and affect financial viability of A.P.S.R.T.C. Hence, The Andhra Pradesh Legislative Assembly unanimously resolves to request the Government of India to withdraw the cut imposed on H.S.D. consumption of A.P.S.R.T.C. and restore normal supplies."

Mr.Speaker:- Resolution moved. The question is:

"The Andhra Pradesh Legislative Assembly noted with deep concern the 10% cut imposed on H.S.D. based on the last year's consumption and with retrospective effect from 1-7-1990, because of the serious implications on the functioning of the A.P.S.R.T.C., the sole public sector organisation catering to transport needs of the common man throughout the State. The House, while appreciating the need to save fuel in the present situation, likes to emphasise that the A.P.S.R.T.C. which is one of the efficiently managed transport organisations, that the very of 10% out on H.S.D. should not be imposed. Since, the House believes that consumption of public sector transport system is relatively low, when compared to other Secotors. Further, the house strongly feels that this cut imposed if implemented will adversely affect the operation of buses, cause inconvenience to the people dependant on public transport lead to unemployment, and affect financial viability of A.P.S.R.T.C. Hence the Andhra Pradesh Legislative Assembly unanimously resolves to request the Government of India to withdraw the cut imposed on H.S.D. consumption of A.P.S.R.T.C. and restore normal supplies."

(Pause)

The Motion was adopted and the Resolution was passed.

ప్రభుత్వ బిల్లులు :

1. 1990, ఆంధ్రప్రదేశ్ వేతనముల, పింఛనుల చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు

Sri K. Bapi Raju :- Sir, I beg to move "That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1990."

Mr. Speaker :- Motion moved "That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1990. "

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(2) 1990, జవహర్‌లాల్‌నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు.

Sri K. Eswar Kumar :- Minister for Technical Education Sir, I beg to move that leave be granted to introduce The Jawaharlal Nehru Technological University (Amendment) Bill, 1990.

Mr. Speaker :- Motion moved the question is : "That leave be granted to introduce The Jawaharlal Nehru Technological University (Amendment) Bill, 1990."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

సభా కార్యక్రమము

1.30 మ॥ **Mr. Speaker :-** Before going to other business listed on the Agenda, I may mention that in the morning in Question time I commented on the Minister for Cooperation (Sri M. Ravindaranath Chowdary). By his appearance, he seems hurt. I am sorry for it. I withdraw those words. Please do not take seriously.

శ్రీ పి. నర్సిరెడ్డి :- బిల్లు మూవ్ చేశారు. డిస్‌క్వాలిఫికేషన్ ఆఫ్ ద మెంబర్ అనే దానిలో .....

మిస్టర్ స్పీకర్ :- ఇంట్రడ్యూస్ చేసినారు అంతే.

శ్రీ సి. నర్సిరెడ్డి :- ఇంట్రడ్యూస్ చేసినారు అధ్యక్షా, ఆ ఇంట్రడక్షన్‌లో మొన్న ఎమినిటీస్ కమిటీలో జరిగిన అంశాలు అన్నీ అందులో జేర్చలేదు. అది సగముగా వున్నది. దానిని ఏమన్నా అఫిషియల్ అమెండ్‌మెంట్స్ క్రింద రేపు చర్చకు తెస్తారా?

మిస్టర్ స్పీకర్ :- ఫైనాన్స్ మినిస్టర్ గారు నాకు చెప్పారు. మరి మీకు కూడా చెబుతాడేమో రహస్యం.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, మనం మొన్న ఎమినిటీస్ కమిటీలో డిస్‌కస్ చేసిన వాటిల్లో మేజర్‌గా రెండు ఇష్యూలు వున్నాయి. కన్‌వీయన్స్ అలవెన్స్ ఇదివరలో మీటర్‌కు 55 పైసలు వున్న దానిని రు. 2 లు చేయవలసిందిగా గౌరవనీయ సభ్యులందరు సూచించారు. దానిని ప్రభుత్వం ఆమోదిస్తుంది. అయితే యాక్ట్‌లో దానికి ప్రావిజన్ అక్కర లేదు. రూల్స్‌లో సరిగ్గా దానిని సవరించడం జరుగుతుంది. రెండవది డైలీ అలవెన్స్‌కు సంబంధించి ఇదివరలో రు. 60 లు వున్న దానిని రు. 75 లు చేయవలయునని అనుకున్నాము. ప్రస్తుత పరిస్థితులలో రు. 75 లు చాలదు, రు. 100 లు చేయమని సభ్యులందరు కోరారు. దానికి కూడా ప్రభుత్వం అంగీకరిస్తున్నది. దానిని కూడా రిలవెంట్ రూల్స్‌లో మార్పు చేసి ఇస్తున్నాము. ఇక మెడికల్ బిల్స్ సెటిల్‌మెంట్‌లో కొంచెము ఇబ్బంది వున్నదని చెప్పారు. వాటన్నిటి విషయంలో నేను ఆఫీసర్స్‌తో తమ దగ్గరే కూర్చుని సార్టౌట్ చేసే దానికి, సింపిల్‌పై చేసే దానికి, డిలే లేకుండా చేసే దానికి ప్రయత్నం చేస్తాను. ఇక టెలిఫోన్ కాల్స్ విషయంలో నేను మరల మాట్లాడి అవసరమయితే ఇప్పుడున్నటువంటి దానిని కొంచెము పెంచడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ కె. విద్యాధరరావు :- ఇక రైల్వే ఛార్జెస్ విపరీతంగా పెరిగిన కారణంగా ఇప్పుడు రు. 7,500 వున్న దానిని ఇతర రాష్ట్రాలతో పాటు పెంచాలి.

శ్రీ పి. అశోకగజపతి రాజు :- అధ్యక్షా, 3,500 లు .....

మిస్టర్ స్పీకర్ :- ఆ బిల్లు విషయం చర్చించేప్పుడు చూద్దాము. ఈ సభ తిరిగి ఈ రోజు సాయంత్రము గం॥ 4-00 లకు తిరిగి సమావేశమగుటకు గాను వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned at 1-37 p.m. to meet again at 4-00 p.m.)

4-00 సభ తిరిగి సాయంత్రం 4-00 గం॥లకు సమావేశమైనది. (సభాపతి అధ్యక్ష సా. స్థానములో వున్నారు.)

ప్రభుత్వ బిల్లులు

1990, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల (రెండవ సవరణ) బిల్లు

Mr. Speaker :- Now the Minister for Co-operation will move the motion.

శ్రీ యం. రవీంద్రనాథ్ చౌదరి :- అధ్యక్షా, 1990, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల (రెండవ సవరణ) బిల్లును పరిశీలనలోకి తీసుకోవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

Mr. Speaker :- Motion moved.

Shri P. Ashok Gajapathi Raju :- Sir, let the Hon'ble Minister explain the salient features of the Bill.

శ్రీ యం. రవీంద్రనాథ్ చౌదరి :- అధ్యక్షా, ఈ బిల్లును తీసుకురావడానికి కారణం - రిజిస్ట్రారు గారు నియమించిన అధికార్లకు డబ్బుతో సంబంధం లేని వుత్తర్వులను అమలు చేయడానికి వీలు లేకపోతున్నందున, ప్రతి పట్టణములో గృహ నిర్మాణాలు, స్థలాలు ఎలాట్‌మెంటులో అవకతవకలు జరుగుతున్నాయనే దానివల్ల యీ రెండవ సవరణ బిల్లును తీసుకురావడం జరుగుతున్నది.

శ్రీ యం. ఓంకార్ :- అధ్యక్షా, దీనిని బలపరుస్తాము. కాని ఒక విషయము. సందేహం ఏమంటే యీ యాక్టు తయారుచేసి కొన్ని దశాబ్దాలు అవుతున్నది. కాని యీ రోజు వరకు ఎవరు కూడ దీనిని పెట్టలేదు. ఇండ్ల స్థలాలు ఎలాట్ చేసిన తరువాత, అవి చేతులు మారడం, యినెలిజిబుల్ పర్సన్స్ చేతుల్లో వుండడం అనేది జరిగినప్పుడు, వాటిని ఏ పద్ధతుల్లో యింతవరకు నిరోధిస్తున్నారు? మరి యీ చట్టం ద్వారా అధికారాన్ని సివిల్ కోర్టుకు దఖలుపరుస్తున్నారు - నాన్ మానేటరీ వ్యవహారములో కోఆపరేటివ్ డిపార్టుమెంటు వారు నిర్వహించలేరని - ఇంతవరకు ఎలాగ నిర్వహించారు? దీని ప్రత్యేకత ఏమిటి? ఈ బిల్లు వుద్దేశాలు చదివినా అర్థం కాలేదు. ప్రత్యేకమైనటువంటి సెక్షన్ పెట్టారు. ఏమిటి దీని ప్రత్యేకత?

శ్రీ యం. రవీంద్రనాథ్ చౌదరి :- 1964 చట్టం వుంది. కాని యీ మధ్యన ఎక్కువగా ఫిర్యాదులు రావడం వల్ల యీ సవరణ బిల్లు చేయవలసి వచ్చింది. ఓంకార్ చెప్పిన దానికి యిప్పటి వరకు ప్రభుత్వం కండ్లు తెరువలేదా అంటే, యిప్పుడు ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయి - యిండ్లు, స్థలాల ఎలాటిమెంటులో - కాబట్టి యీ సవరణ చేస్తే కొంత న్యాయం జరుగుతుందని యిది తెచ్చాము.

శ్రీ యం. ఓంకార్ :- నా వ్యక్తిగత ఎక్స్‌పీరియన్స్ చెబుతాను. కట్టిన యిండ్లు ఏదో రకంగా మార్పులు జరిగినప్పుడు జిల్లా కలక్టరు అక్కడికక్కడే స్పాట్ మీద డెసిషను తీసుకొని యివెలిజిబుల్ వారిని ఎవిక్ట్ చేసేవారు. ఎవిక్ట్ కాబడిన వారెవరూ కోర్టులకు వెళ్ళలేదు. ఏదో కాంపన్సేషను రాబట్టుకోడానికి ప్రయత్నం చేసేవారు. అయితే బిల్లు వుద్దేశాలు శంకించడం లేదు. కాని సివిలు కోర్టులకు దఖలుపరచడం వల్ల లిటిగేషను పెరుగుతుందనిపిస్తుంది. అట్లాగాక డిపార్టుమెంటు వారు అక్కడికక్కడే సమ్మరి ఎంక్వయిరీ చేసి ఎవిక్ట్ చేసే పద్ధతిని ఎందుకు పెట్టకూడదు.

Mr. Speaker :- They thought it better.

శ్రీ యం. రవీంద్రనాథ్ చౌదరి :- సివిల్ కోర్టుకు పోవడం వల్ల న్యాయం జరుగుతుందని తీసుకురావడం జరిగింది.

Mr. Speaker :- The question is :

"That the Andhra Pradesh Co-operative Second Amendment Bill be taken into consideration."

(Pause)

The Motion was moved and the Bill was considered.

Mr. Speaker :- There are no amendments to Clause II, I, Enacting Formula and Long Title.

The Question is :

"The Clause II, I Enacting Formula and Long Title do stand part of the Bill.

(Pause)

Motion was adopted and Clauses II, I, Enacting Formula and Long Title were added to the Bill.

Shri M. Ravindranath Choudhary:- Sir, I beg to move :

"That the Andhra Pradesh Co-operatives (Second Amendment) Bill, be passed."

Mr. Speaker :- Motion Moved.

శ్రీ యం. రవీంద్రనాథ్ చౌదరి :- అధ్యక్షా, బిల్లును ఆమోదించవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ :- అధ్యక్షా, ఒక విషయం. నా పర్సనల్ విషయం, నా నియోజకవర్గానికి సంబంధించిన విషయం. చెన్నారావుపేటలో విశాల సహకార పరపతి సంఘం అని వుంది. అయిదు సంవత్సరాల నుండి రాజకీయ వివక్షతకు గురి అవుతున్నది. ఇప్పుడు దాని విషయం మినిస్టరు గారి వద్ద పెండింగులో వుంది. దివాకరరెడ్డి గారి చేత హియరింగ్ అయిపోయింది. వారు జడ్జిమెంటు యివ్వలేదు. పర్సన్ యించార్జీ నడుపుతున్నాడు. కనీసం ఏది న్యాయం అనుకుంటే అదైనా చేయండి: అని అడుగుతున్నాను. దాని గురించి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ యం. రవీంద్రనాథ్ చౌదరి :- ఆ విషయం వారు ఇప్పుడే చెప్పారు. కాబట్టి వెంటనే చర్య తీసుకుంటాము.

Mr. Speaker : The Question is :

"That the Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill be passed."

(Pause)

Motion was adopted and the Bill was passed.

(2) 1990, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల (సవరణ) సవరింపు బిల్లు

శ్రీ యం. రవీంద్రనాథ్ చౌదరి : అధ్యక్షా. "1990. ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల (సవరణ) సవరింపు బిల్లును" పరిశీలనలోకి తీసుకోవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

Mr. Speaker :- Motion moved.

Now discussion please.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని) :- అధ్యక్షా, మంత్రిగారు తెచ్చిన యీ కోఆపరేటివ్ అమెండుమెంటు బిల్లును సమర్పించవలసిన అవసరం వుంది. ఆనాడు మా ప్రభుత్వములో సింగిల్ విండో రీఆర్గనైజేషను అయిన తరువాత ఎలక్షన్లు పెట్టడానికి కొంత గడువు ఇవ్వడం జరిగింది.

4-10 సా॥ ఆనాడు ఒక ప్రొవిజను సెక్షను 36 పెట్టాము. ఎలక్షన్లు అయిన తరువాత ఆ ప్రొవిజను యాక్టులో ఉండవలసిన అవసరం లేదు. అది డ్రాప్ చేస్తూ మినిస్టరు గారు బిల్లు తీసుకొని రావడం సమంజసమైనదే. దీనిని మేము సమర్థిస్తున్నాము. అయితే ఈ సందర్భంగా నేను మినిస్టరు గారిని ఒక ప్రశ్న అడుగుతున్నాను. మొన్న ఒక బిల్లు తీసుకొని వచ్చి ఈ హౌసు ద్వారా పాస్ చేసుకొనడం జరిగింది. ఇప్పుడున్నటువంటి రూమర్సు ప్రకారం ఒకవైపు ఎలక్టెడ్ బాడీస్‌ను తీసి ఇంకొకవైపు కాంగ్రెస్ పార్టీకి చెందినవారిని మళ్లీ ఏడ్మిన్ ఇన్‌ఛార్జిలుగా తీసుకొనడానికి ప్రయత్నాలు చేస్తున్నారని వింటున్నాము. అది ఎంతవరకు నిజమో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- సెక్షను 36 డిలేట్ చేస్తున్నారు, సంప్రదిస్తున్నారు. మీరు ఎన్నికలు జరపబోరు, నామినేటెడ్ బాడీని వేస్తారని మాకు అపోహ ఉందని గౌరవసభ్యులు అంటున్నారు.

శ్రీ ఎమ్. రవీంద్రనాథ్ చౌదరి :- నామినేటెడ్ బాడీ ఇదివరకు ఆఫీసర్సుతో ఉంది. 14 రోజుల వ్యవధిలో దానిని కన్సిడర్ చేయాలని కోర్టు డైరక్షను ఉంది. కాంగ్రెస్ శాసనసభ్యులను అడిగారనే అపోహతో శ్రీ రామకృష్ణుడు గారు అడుగుతున్నారు. దానికి నిర్ణయం ఏమీ తీసుకోలేదు.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :- ఇంతవరకు నిర్ణయం తీసుకోలేదని అన్నారు. ఇప్పుడు తీసుకోబోతున్నారా?

మిస్టర్ స్పీకర్ :- దీనికి సంబంధించి కోర్టు ఆర్డర్సు ఉన్నాయి, అందువల్ల నిర్ణయం తీసుకోలేదని అన్నారు.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :- కోర్టు ఆర్డర్సు ఉన్నాయి కనుక ఇప్పుడు తీసుకోరన్న మాట. రిట్ మీద కొన్ని డిసిషన్సు వచ్చాయి. మొత్తం కార్యవర్గాన్ని రద్దు చేసారు. దాని పర్యవసానంగా వారు హైకోర్టుకు పోయారు, హైకోర్టులో కేసు ఉంది. కాని గవర్నమెంటు ఏ డెసిషను ఇచ్చిందో

దానిని సపోర్టు చేస్తూ హైకోర్టులో ఇంటీరియం ఆర్డరు పాస్ చేసారు. అది మాకు తెలుసు. కాని సంపూర్ణమైన ఆర్డరు పాస్ చేసిన తరువాత మీరు స్పెషల్ ఆర్డరు ఇచ్చి నామినేషను చేసే ప్రమాదం ఉంది. ఇప్పుడు మీరు ఎన్నికలు జరిపే పరిస్థితులో లేరు. వారు ఎన్ని చెప్పినా 6 మాసాలకు, సంవత్సరానికి జరగవు. కనుక స్పెషల్ ఆఫీసరుగా రాజకీయ నాయకులను వేస్తారా? పెయిడ్ సెక్రటరీస్ ఉన్నారు, సెక్రటరీస్ ఉన్నారు. వారినే స్పెషల్ ఆఫీసరుగా చేస్తారా? వేస్తే ప్రతిపక్ష పార్టీలను కూడా గమనంలోకి తీసుకొని వేయండి. వేస్తే ఆదర్శంగా, మార్గదర్శకంగా నడిపించే అవకాశం ఉంటుంది. ఏకపక్షంగా వేస్తే బాగుండదని నా అభిప్రాయం. సెంట్రల్ గవర్నమెంటు ఏమి చేసిందంటే - ఒక సంవత్సరం కూడా డ్రౌట్ వస్తే లోన్సు 10 వేల రూపాయలు ఎగ్జంప్షను ఇస్తామని మొన్ననే ఆదేశాలు ఇస్యూ చేసారు. మొన్న మంత్రిగారు వాగ్దానం చేసారు. 10 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇస్తున్నదని అన్నారు కాని క్లియర్ చేయలేదు. ఒక సంవత్సరం కరువు పడితే 10 వేల రూపాయలు మాఫీ ఇవ్వడానికి సెంట్రల్ గవర్నమెంటు ఒప్పుకున్నది. మీరు కూడా అదే విధంగా ఇస్తారా లేకపోతే మీ మార్గం వేరే ఉంటుందా?

మిస్టర్ స్పీకర్ :- మీరు అఫీషియల్సును వేయబోతున్నారా, నాన్‌అఫీషియల్సును వేయబోతున్నారా, నాన్‌అఫీషియల్సును వేస్తే అపోజిషను పార్టీల రిప్రజంటేటీవ్స్ కూడా అందులో ఉంటారా అని వారు అడుగుతున్నారు.

శ్రీ కె. విద్యాధర రావు :- శ్రీ విఠల్‌రెడ్డి గారు చెప్పింది మా ఉద్దేశం కాదు. ఆఫీసర్సుతోనే రన్ చేయండి. కాని మీరు ఏమి చేస్తారో చెప్పండి.

మిస్టర్ స్పీకర్ :- శ్రీ విఠల్ రెడ్డి గారు చెప్పింది నేను చెప్పాను.

శ్రీ ఎమ్. రవీంద్రనాథ్ చౌదరి :- అధ్యక్షా, ఈ మధ్యనే శాసనసభ కొత్త చట్టాన్ని ఆమోదించింది. ఆ చట్టం ప్రకారం తదుపరి ఎన్నికల కార్యక్రమం జరుగుతుంది. ఆ ఆఫీసరు నియామకం ముందే జరిగింది, కొత్తగా ఏమీ లేదు.

శ్రీ డి. శివరామరాజు :- అధ్యక్షా, ఇప్పటికే ఒక్కొక్క బ్యాంకుకు మూడు పేర్లు తెప్పించుకున్నారు. త్రి మాన్ కమిటీ ఇన్‌ఛార్జిగా వేయాలని జిల్లాల నుంచి అప్పుడే పేర్లు రావడం వ్యవహారం అంతా జరిగింది. మీరు ఎలక్షన్లు జరిపే లోపల - త్రి మాన్ కమిటీని వేయకుండా ఎలక్షన్సు ఫేస్ చేస్తారా లేదా?

శ్రీ ఎమ్. రవీంద్రనాథ్ చౌదరి :- వారు చెప్పింది నిజం. కోర్టు డైరక్షను రాగానే - వారు 14 రోజుల లోపల దానిని కన్సిడర్ చేయాలని అన్నారు. దానిని బట్టి మేము మా శాసనసభ్యులకు లెటరు వ్రాసిన మాట యదార్థం. ఇదివరకు బిల్లు రాక ముందు ఎలాగ ఆఫీసర్సు ఉన్నారో అదే విధంగా ఇప్పుడు ఉన్నారు. గౌరవ సభ్యులు ఇప్పుడు కంగారు పడవలసిన అవసరం లేదు. అధికారులను ఉంచుతామో, కొత్తవారిని వేస్తామో అది ఇంకా ఏమీ నిర్ణయం కాలేదు. అది ఆలోచిస్తున్నాము. ఏదైనా న్యాయపరంగా చేద్దామనే లైనులో ఆలోచిస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ :- మీరు ప్రపోజల్సును డిస్ట్రిక్టు ఎడ్మినిస్ట్రేషనును అడిగారా లేకపోతే ఎవరిని అడిగారు?

శ్రీ ఎమ్. రవీంద్రనాథ్ చౌదరి :- మేము ఎవరిని అడగలేదు. 14 రోజులు అని కోర్టు డైరక్షను రాగానే దగ్గరకు వస్తున్నదనే లైనులో మా శాసనసభ్యులతో సంప్రదింపులు చేసాము. అంతేగాని ఇంకా ఏమీ నిర్ణయం తీసుకోలేదు.

(నవ్వులు)

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- అధ్యక్షా, కోర్టు డైరక్షను ఏమిటంటే - మీరు ఎన్నికలు జరిపేంత వరకు అక్కడున్నటువంటి పాలకవర్గం వారంతా డిఫాల్టర్సు కాకుండా ఉంటే ఆ పాలకవర్గాన్ని వేయవచ్చు అని కోర్టు డైరక్షను ఉంది. ఇప్పుడు అక్కడ ఉన్నటువంటి డిస్ట్రిక్టు పర్సన్ ఇన్‌ఛార్జి డిస్ట్రిక్టు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకు కలెక్టరు. కలెక్టరుతో కూడా సంప్రదించకుండా తమ పార్టీ నాయకులను సంప్రదించి ఆ పద్ధతులలో చేసే పరిస్థితి ఉంది. ఇది అప్రజాస్వామికం అని గౌరవసభ్యులు చెప్పారు. ప్రజాస్వామికం ప్రజాస్వామికం అని చెప్పుకోవడం కాదు. మీరు ఎన్నికలు జరపాలి లేకపోతే ఆఫీసరును ఇన్‌ఛార్జి ఉంచండి లేకపోతే అక్కడున్నటువంటి కలెక్టరును అడిగి కలెక్టరు ద్వారా ప్రపోజల్సు తీసుకొని చేయవలసిన అవసరం ఉంది తప్ప డైరెక్టుగా ఇక్కడ నుంచి చేయడానికి వీలులేదు. అది సరైనది కాదు. దీనిమీద స్పష్టమైన హామీ ఇస్తారా?

శ్రీ ఎమ్. రవీంద్రనాథ్ చౌదరి :- ఇక్కడి నుంచి డైరక్టుగా వేయడానికి మాకు అధికారం లేదు. మేము సంప్రదింపులు జరిపాము అంతే. అక్కడ కలెక్టరుగారు, డిసిఓ గారు వేసేసుకున్నారు, ఇక్కడి నుంచి పంపించవలసిన పని లేదు.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- తమరు అర్థం చేసుకోండి. డిస్ట్రిక్టు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులకే కాకుండా గ్రామాలలో ఉన్నటు వంటి వరపతి సహకార సంఘాలకు సంబంధించినంతవరకు కూడా గ్రామాలలో రెండు ముఠాలు పడి కొట్టుకొంటున్నారు. ఈవేళ గ్రామాలలో తామే ప్రెసిడెంటు అని అనుకొంటున్నారు. ఆ పరిస్థితికి దారితీయకుండా, అక్కడున్నటువంటి సంఘాలు అవినీతికి ఆలవాలం కాకుండా, ముఠాతగాదాలకు ఆలవాలం కాకుండా ఉండాలని అంటే డిస్ట్రిక్టు కలెక్టరే కాంపిటెంటు. కనుక డిస్ట్రిక్టు కలెక్టరు క్రిందనే దీనిని ఉంచాలని మా అభిప్రాయం. లేదు, అక్కడ డిఫాల్టరు కానటువంటి పాలకవర్గాలు ఉంటే వారినే చేయాలి తప్ప మరొకరిని చేయడానికి వీలులేదు. అది మా అభిప్రాయం.

శ్రీ ఎమ్. ఓంకార్ :- అధ్యక్షా, నా కొత్త పాయింటు ఏమిటంటే - కలెక్టరు కాని కలెక్టరు చేత నామినేట్ చేయడం అనేది కాని వారు అనుకున్నట్లుగా వారి శాసనసభ్యులు కలిసి చేయడం కాని ఇదంతా అప్రజాస్వామికం. మీరు ఎన్నికలు జరిపేదాకా ఇప్పుడున్నటువంటి కమిటీలను కొనసాగిస్తారా? కొనసాగించాలని మేము కోరుతున్నాము. దీనిమీద మంత్రి గారు ఏమి చెబుతారు?

శ్రీ ఎమ్. రవీంద్రనాథ్ చౌదరి :- అధ్యక్షా, ఈ బిల్లు రాక ముందే ఆఫీసర్సు నియామకం జరిగింది. మొన్న బిల్లు మీద అడగవలసినవి ఇప్పుడు యక్షప్రశ్నలు వేసేస్తున్నారు. ఏదైనా న్యాయంగా చేద్దామని అనుకొంటున్నాము. దీనికి వెంటనే నేను సమాధానం ఎట్లాగ చెప్పగలను.

4-20 సా॥ శ్రీ యన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, తమరు అప్పుడు ఉన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికలు జరపకుండా తాకట్టు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నదని, ఎన్నికలు జరపాలని అప్పుడు యిటు ఉన్న సమరసింహారెడ్డి గారు అన్నారు. తమరు కూడా యిటు ఉన్నారు అప్పుడు కాంగ్రెసు సభ్యులు చాలా భాగం ఈ సభలో ఉన్నవారందరూ అప్పుడు మాతో పాటు ఓటు చేసిన పెద్దలే. అదే యిప్పుడు వారి చేతుల్లోకి వచ్చేటప్పటికి పాత పాట మేము పాడము అని చెప్పి ఈ విధముగా మాట్లాడుతున్నారు. కోఆపరేటివ్ సభ్యులకే తప్ప - అని వాదించిన వారు ఈవాళ అటు వెళ్లి అప్పుడు తెలుగుదేశం ప్రభుత్వము పాడిన పాట పాడుతున్నారు. డెమోక్రటిక్ బాడీస్ విషయంలో.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- వారు సుద్దులు చెబుతారు వారికి సుద్దులు అంటే యిష్టము. వారు సుద్దులు ఊహించుకుని చెబుతున్నారు....

శ్రీ యన్. రాఘవరెడ్డి :- ఆనాడు సమరసింహారెడ్డి గారు ఏమి చెప్పారో - తమరు కూడా ఉన్నారు అధ్యక్షా. తమరికి తెలుసు. రికార్డు పోలేదు. తమరు ఉన్నారు. బాగారెడ్డి గారు ఉన్నారు.

శ్రీ యం. ఓంకార్ :- అప్పుడు సుద్దులు చెప్పారు. యిప్పుడు వారికి బుద్దులు చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్ :- బైబిలులో న్యూ టెస్టమెంట్, ఓల్డ్ టెస్టమెంట్ అని ఉంది. అధికారములోనికి వచ్చినప్పుడు న్యూ టెస్టమెంటు, అధికారములో లేనప్పుడు ఓల్ట్ టెస్టమెంట్ అని అంటారు. అది అందరి పైన వర్తిస్తుంది....

శ్రీ యన్. రాఘవరెడ్డి :- యిట్లాంటి చోట వర్తించకూడదు. అప్పుడే ప్రజాస్వామ్య మనుగడకు ముప్పు ఉండదు. సభలో హామీ యివ్వాలి. నామినేట్ చేయమని. సభ్యులను అడిగారని అంటున్నారు....

శ్రీ ఎ. మాధవరెడ్డి :- నామినేట్ చేయమని వారు హామీ యివ్వాలి. పాత బాడీస్‌నే కంటిన్యూ చేస్తామని హామీ యివ్వండి మంత్రిగారు. ఎందుకంటే అప్పుడే లిస్టులు తయారయి కాంగ్రెసు కార్యకర్తలు అప్పుడే తగాదాలు పడుతున్నారు. మీరు సభలో హామీ యిచ్చినట్లయితే అటువంటి తగాదా లేకుండా పోతుంది. అటువంటి హామీ యివ్వండి.

మిస్టర్ స్పీకర్ :- మంత్రిగారూ! అటువంటి హామీ యిస్తారా?

శ్రీ ఎమ్. రవీంద్రనాథ్ చౌదరి :- వారు అడిగేది ... మేము ఏదో అన్యాయం చేస్తున్నామనే లైనులో కంగారుపడుతున్నారు. అన్యాయం చేయడం లేదు. న్యాయంగానే

ఎలక్షన్సు జరుపుతాము. దీనికి చాలా డబ్బు అవుతుందని కొంచెము క్రింద మీద అవుతున్నాము. అన్యాయం చేయమని, న్యాయం చేస్తామని సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఆర్. దామోదర రెడ్డి (తుంగతుర్తి) :- గతంలో తమరు కూడా శాసనసభ్యునిగా ఉన్నారు. అప్పటి తెలుగుదేశం ప్రభుత్వము డీలరును ప్రభుత్వములో ఉన్న మంత్రి నామినేట్ చేశారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి :- డీలర్సుకు ఎలక్షను ఉండదు.

శ్రీ ఆర్. దామోదర రెడ్డి :- ఎలక్షన్సు పెట్టారు. ఎలక్షన్సు ఆ విధంగా జరిగాయి. దొంగ కార్డుహోల్డర్సు ఓట్లు వేసినారు. మా జిల్లాయే ఉదాహరణగా చెబుతున్నాను. కాంగ్రెసు వ్యక్తికే లోను కూడా యివ్వలేదు. పాత కమిటీలను కంటిన్యూ చేయమంటున్నారు....

మిస్టర్ స్పీకర్ :- నామినేటెడ్ బాడీస్ ఉంటాయి. పార్టీలతో ప్రమేయం ఏమి ఉంది....! మధ్యలో మీరు ఎందుకు చెబుతారు. మంత్రిగారు సమాధానం చెబుతారు కదా!

శ్రీ ఆర్. దామోదర రెడ్డి :- మంచి సూచనలు యిచ్చినారు. మంత్రిగారు జవాబు చెబుతారు. వారు సమర్థులు. గతములో ఫెయిర్ ప్రయిస్ డీలర్సును చేసినారు. అప్పుడు బుద్ధి ఎక్కడకు పోయింది....

శ్రీ యం. రఘుమారెడ్డి :- ఈ రోజు నుంచి నెల లోపల జరుపుతారా? రెండు నెల లోపల ఎలక్షన్సు జరుపుతారా? ఎప్పుడు జరిపేది సభకు మంత్రిగారు హామీ యివ్వాలి. టైము బౌండు లేకుండా చెబితే ఎట్లాగు?

Mr. Speaker :- He has already answered it in the morning. You are repeating. ప్రొద్దున్న చెప్పారు పిరియడు చెప్పలేనని.

శ్రీ యం. రఘుమారెడ్డి :- ఉదయం క్వశ్చను వచ్చినప్పుడు చెప్పారు. పీరియడు చెప్పలేనని. కాని యిప్పుడు బిల్లు వచ్చింది. ఎప్పుడు ఎలక్షన్సు పెడతారు? అప్పటి వరకు ఆఫీసర్సుతో కొనసాగిస్తారా?

మిస్టర్ స్పీకర్ :- నాన్ కమిటల్‌గా ఆన్సరు ఉంది. ఎప్పుడు అనే విషయం యింకా నిర్ణయం చేయలేదు....

శ్రీ యం. రఘుమారెడ్డి :- నాన్ అఫిషియల్స్ లేకుండా చేస్తారా? ఎలక్షన్సు ఎప్పుడు పెడతారు....

మిస్టర్ స్పీకర్ :- స్పెషల్ ఆఫీసర్సును కంటిన్యూ చేస్తారా?

శ్రీ ఎమ్. రవీంద్రనాథ్ చౌదరి :- గౌరవనీయులైన సభ్యులకు ఆలోచించి చేద్దాము. న్యాయం చేద్దాము అని అనుకుంటున్నాము. ఎందుకు అంత కంగారుపడుతున్నారు. ఆలోచించి చేస్తాము.

శ్రీ కె. సాయిరెడ్డి (హుజూరాబాద్) :- ఎన్నికలు తొందరలో జరపడం సాధ్యం అయ్యే పని కాదని తెలుసు. సింగిల్ విండో సిస్టములో ఎలక్షన్సు జరిపినప్పుడు బోగస్ ఓట్లు వేశారు. భూమి లేని వారు కూడా ఓట్లు వేసినారు. ముందు యివన్నీ వీడింగు అవుట్ అవ్వాలి. అధికారులతో కమిటీలు నడపడం మంచిది కాదు. మా కరీంనగరు జిల్లాలో ముకునూరులో మంచి బ్యాంకు ఉంది. దానికి మంచి పేరు వచ్చింది. చిన్నస్థాయి అధికారులతో నడపడం మంచిది కాదు. రాజకీయాలకు సంబంధించి ఏ పార్టీకి చెందిన వాడినైనా యిందులో నామినేట్ చేయడం మంచిది కాదు. కోఆపరేటివ్ మూవ్‌మెంట్‌తో సంబంధమున్న వారిని, అందులో అనుభవమున్నవారిని నామినేట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు :- సింగిల్ విండో సిస్టములో కోఆపరేటివ్స్ ఎలక్షన్సు జరిగినవి. కాని అప్పుడు లాండు మార్టుగేజ్ బ్యాంకు, ఎగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ బ్యాంక్సు యిందులో విలీనం కాలేదు. అవి విలీనం కాకుండా ఎలక్షన్సు జరిపారు. అప్పటి మంత్రి అయిన శ్రీ యన్. యతిరాజారావు గారితో ఈ ఇస్యూ రైజ్ చేశాను. వారిని కన్సిడరు చేయమని కోరినాను. కాని యిప్పటివరకు దానికి సవరణ రాలేదు. ఎగ్రికల్చరల్ కోఆపరేటివ్ బ్యాంక్సు కోఆపరేటివ్ బ్యాంక్సులో విలీనం చేసిన ఓటర్సు లిస్టు తయారు చేయవలసి ఉంటుంది. ముందు దీనికి సవరణ తీసుకుని రావలసి ఉంటుంది. సవరణ అయిన తరువాత నామినేషను విషయం గాని - ఎలక్షను విషయం గాని అప్పుడు ఆలోచిస్తే సముచితంగా, ఉంటుందని నా భావన.

సా॥ 4.30 **Mr. Speaker** :- The question is :

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Amending Bill, 1990 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

Clause 2 and Clause 1, Enacting Formula and Long Title

Mr. Speaker:- There are no amendments to Clause 2 and Clause 1, Enacting Formula and Long Title. The question is :

"That Clause 2 and Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

° The motion was adopted and Clause 2 and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri M. Ravindranath Chowdary :- Sir, I beg to move :

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Amending Bill, 1990 be passed."

Mr. Speaker:- Motion moved.

The question is,

"That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Amending Bill, 1990 be passed."

, (Pause)

The motion was adopted and the Bill was passed.

(3) 1990, ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంత) భూమిశిస్తు (సవరణ) బిల్లు

Dr. P. Jaganmohan Rao :- Sir, I beg to move :

"That the Andhra Pradesh (Telangana Area) Land Revenue (Amendment) Bill, 1990 be taken into consideration."

Mr. Speaker:- Motion moved. Now, discussion.

Sri P. Ashok Gajapathi Raju :- Sir, let the Hon'ble Minister explain about the salient features of the Bill.

Dr. P. Jaganmohan Rao :- There is no provision in the Andhra Pradesh (Telangana Area) Land Revenue Act, 1317 Fasli empowering the Government to review their own orders, passed in appeal under sub-section (2) of section 158 or in revision under section 166-B, if they were passed by them under any mistake, whether of fact or of law or in ignorance of any material fact...

Sri P. Ashok Gajapathi Raju :- Sir, he is reading it. What are those sections? We have to understand.

Dr. P. Jaganmohan Rao :- In order to overcome the aforesaid difficulty, Government have decided to amend the said act suitably empowering the Government to review such orders with retrospective effect from the 1st December, 1989.

Sri P. Ashok Gajapathi Raju : Sir, let the Hon'ble Minister explain about the sections which he has referred to.

Mr. Speaker: (Pointing to Dr. P. Jaganmohan Rao) See under the 'review' in the Civil Procedure Code there is certain language. You ask your Officers to incorporate that language here. Review lies whenever any

mistake of law takes place and not on mistake of facts. Why do not you put that language here? That is not there. You ask your Officers to take out the 'review' language in the Civil Procedure Code and use those words here.

Sri D.K. Samarasimha Reddy :- It is there, Sir.

Mr. Speaker:- The Civil Procedure Code is a parent act. In that there is a clause of reviewing. Under that there is certain language. Review lies error and on the face of it and mistake of law. These words must be there. లేకపోతే మరల దాని కొరకు యింకో ఎమెండ్‌మెంట్ తేగలరు. You please discuss with your Officers and be prepared when the Bill will come up for discussion.

Dr. P. Jaganmohan Rao :- It is very simple, Sir. It is only to review the powers. We are asking the Hon'ble Members to empower the Government to review this. Only that much.

Mr. Speaker:- Yes. Power to Officers.

శ్రీ కె. విద్యాధరరావు :- వారు మాస్టర్ ఆఫ్ లా. అందువల్ల....

Sri D.K. Samarasimha Reddy :- Sir, I do not think that I am a master. Kindly refer to Clause 2. Under 166-C (1) it has been incorporated, Sir. 'The Government may, at any time, either suo moto, or an application from any person interested, made within ninety days of the passing of an order under section 159 or section 166-B, review any such order, if it was passed by them under any mistake, whether of fact or of law, or in ignorance of any material fact.'

Mr. Speaker:- This language is not in the Civil Procedure Code. 'On the face of it and legal.'

Sri D.K. Samarasimha Reddy :- It is a little widely quoted, Sir.

Mr. Speaker:- Do you want to exceed more than Civil Procedure Code?

Sri D.K. Samarasimha Reddy :- No, Sir. My submission is why this has to be brought into effect is due to the fact that the earlier Revenue Minister Mr. D. Veeraiah Chowdary had passed an order and that was taken to the Court. There, the Court held that the Government had got no powers to review. To get over that difficulty, this amendment has been brought up.

Mr. Speaker:- Regarding the latter two sentences, as an eminent lawyer, do you consider whether they are in order?

Sri D.K. Samarasimha Reddy :- We discussed all these aspects, Sir. They are in order.

Mr. Speaker:- I do not think so.

Sri D.K. Samarasimha Reddy :- If any suggestion is coming from the Chair we are....

Mr. Speaker:- Any criminal law should not exceed Cr.P.C. Similarly, any civil law should not exceed C.P.C.

Sri D.K. Samarasimha Reddy :- In criminal law, you are aware, Sir, that there is no question of review at all. it is only the C.P.C. that gives us the power to review.

Mr. Speaker:- It is left to you. But, my suggestion is to incorporate the language used in the C.P.C. whatever review clause is there, you incorporate it. However, it is left to you.

Sri D.K. Samarasimha Reddy :- Proviso also. You may kindly look into the Proviso also, Sir.

Sri P. Ashok Gajapathi Raju :- Point of order, Sir. The Hon'ble Minister is debating on the Bill.

Mr. Speaker:- It is for discussion. I am equally calling you to debate on the Bill. పేజి 2లో సెక్షన్ 159 అని వుంది. ఆబ్జెక్ట్స్ ఎండ్ రీజిన్స్‌లో మాత్రము 158 అని అన్నారు. ఏది కరెక్ట్?

డా॥ పి. జగన్మోహనరావు :- 158 కరెక్ట్. అది మిస్టేక్‌వల్ల జరిగింది.

మిస్టర్ స్పీకర్ :- తప్పెందుకండి. ప్రూఫ్ అయిన తరువాత చదవరాండీ మీరు?

Sri D.K. Samarasimha Reddy :- There is also once amendment to this effect, Sir.

Mr. Speaker:- Will it not reflect on your Department?

Dr. P. Jaganmohan Rao :- This is a mistake. Again, we have circulated another paper.

Mr. Speaker:- (Pointing to Sri D.K. Samarasimha Reddy) Do you want to debate on that?

Sri D.K. Samarasimha Reddy :- (Laughing) No, Sir.

Mr. Speaker :- Mr. Ashok Gajapathi Raju, what is your point of order?

SRI P. Ashok Gajapathi Raju :- When one Minister is in charge of the Bill, is it proper for another Minister to answer?

Mr. Speaker:- I am also of the view. He (Dr. P. Jaganmohan Rao) is new Minister. To facilitate the debate on the Bill we are seeking the help of another Minister. All right. (Pointing to Dr. P. Jaganmohan Rao) See. There are certain mistakes.

Sri P. Ashok Gajapathi Raju :- There are full of mistakes.

Mr. Speaker:- This amendment is at page (2). The figure of 159 may have to be read as 158.

Sri P. Ashok Gajapathi Raju :- This is based on the paper, Sir. I have picked it up from the table of the House this afternoon, itself, Sir.

మిస్టర్ స్పీకర్ :- మంత్రిగారికే ఫ్యూఫ్‌ను బాగా చదవమని చెప్పండి. మీ డిపార్ట్‌మెంటు వారికి.

Dr. P. Jaganmohan Rao :- Yes.

Sri P. Ashok Gajapathi Raju :- Sir, why cannot you postpone it for taking it up at an appropriate time?

Mr. Speaker :- No.

(Pointing to Sri P. Ashok Gajapathi Raju)

Sri D.K. Samarasimha Reddy :- It is a small amendment to only facilitate an order passed by your own colleague at that time.

Sri P. Ashok Gajapathi Raju :- At least treat him as a Minister. Why do you treat him as a sub-standard Minister.

శ్రీ ఎ. ఓంకార్ :- నాకొక సందేహముంది. ఏమిటంటే, సెక్షన్ 158 క్రిందనేమో ఎపీల్ అధికారముంది. ఎపీల్ తరువాతనే, 166 (బి) క్రింద రివిజన్ వుంది కదా. ఈ రెండు తరువాత

మరల రివిజన్-ఏమిటి? నాకు అర్థం కావడం లేదు. మొదట క్రింది ఆఫీసరు చేసిన దానిమీద 158 సెక్షన్ క్రింద ఎపీలు వస్తే, తరువాత 166(బి) క్రింద రివిజన్ వుంది; రివిజన్ తరువాత మరల రివ్యూనా? ఎందుకా తప్పు వచ్చింది?

Mr. Speaker :- Whether it is of original judgement or appellate judgement? Error of law and on the face of it. అని వుంటే, రివ్యూ చేయవచ్చు. ఆ ఒక్క గ్రవుండ్ మీదనే. The entire world have taken into consideration. Ignorance has no execuse in law. I asked assistance from my learned friend to advise the Government. He is not ready to help.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- అలాంటిది ఏమీ లేదు.

Mr. Speaker :- Ignorance of law has no execuse. It is a dictum in law.

Sri D.K. Samarasimha Reddy :- If it is ignorance of material fact but not of law.

Mr. Speaker :- This is ill-worked. It is left to you to correct yourself. The best thing is to incorporate what is there in the C.P.C. It is left to you. The provisions are very ambitious which will give scope for unnecessary controversies.

Sri D.K. Samarasimha Reddy :- We have held a long discussion on this, Sir. Even the opinion of the Advocate-General was taken. Such provisions do exist already in the enactments.

4-40 సా॥ శ్రీ ఎం. ఓంకార్ :- సర్, నా అభిప్రాయం, ఇది కేవలం కొన్ని ప్రత్యేకమైన ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తీసుకురాబడుతున్న బిల్లు. ఇప్పుడు మీరు అన్నట్టుగా ఒకవేళ ఏదైనా లా ప్లా ఉన్నట్లయితే దాని ఒక దాని కోసం రెవ్యూ చేయవచ్చును అని సివిల్ ప్రొసిజర్ కోడులో ఉంది అంటున్నారు. అలాంటిది ఏదైనా ఉంటే ప్రత్యేకంగా అసాధారణ విషయం ఆ జనరల్ క్లాజు దీనికి కూడా వర్తిస్తుంది. అసలు, కాని ఇప్పుడు ఇందులో పెట్టినటువంటిది ఏమిటంటే "Whether in fact or of law or ignorance of any material".... మొత్తాన్ని మొత్తంగా తిరగ తోడడం. ఏవో కొన్ని ప్రత్యేకమైన ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని వస్తున్నది. దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. ఈ బిల్లు అనవసరం.

Sri D. Sripada Rao :- Sir, when it is passed "whether in fact or of law.... దాని క్రిందనే మనకు ప్రొవిజన్ ఉంది సర్. ప్రొవైడెడ్ దట్ అన్న దానిలో "adversely affect unless such persons having been given chance for ninety days." దీంట్లో ఇగ్నోరెన్సు ఒకటి మనం తీసివేసి దీనిని మనం చేసుకోవచ్చు. ఎందుకంటే ఈ సెక్షను మనం

Dr. P. Jaganmohan Rao :- Let it be passed now itself. We have discussed it.

Mr. Speaker :- It is very clear that the Government is convinced that it is valid in law.

Dr. P. Jaganmohan Rao :- Sir, I beg to move :

"Add the following after sub-section (2) of clause 2 " (3) The provisions of this section shall apply to any order passed under section 158 or section 166 B Whether before or after the commencement of the Andhra Pradesh (Telangana Area) Land Revenue (Ammendment) Act, 1990 and in the case of an application for review from any person interested in respect of such an order passed prior to such commencement, the period of ninety days specified in sub-section (1) shall be computed from the date of such commencement."

Mr. Speaker :- Amendment moved.

The question is :

"Add the following after sub-section (2) of clause 2 " (3) The provisions of this section shall apply to any order passed under section 158 or section 166 B Whether before or after the commencement of the Andhra Pradesh (Telangana Area) Land Revenue (Ammendment) Act, 1990 and in the case of an application for review from any person interested in respect of such an order passed prior to such commencement, the period of ninety days specified in sub-section (1) shall be computed from the date of such commencement."

(Sri M. Omkar pressed for division and the House then divided)

Yes : 93 Noes : 47 Neutrals : Nil

The amendment was adopted.

Mr. Speaker :- The question is :

"That Clause 2, as amended, do stand part of the Bill."

The motion was adopted and the Clause 2, as amended, was added to the Bill.

CLAUSE (1)

Dr. P. Jaganmohan Rao :- Sir, I beg to move :

"For clause 1, substitute the following :

"Short title. 1. This Act may be called the Andhra Pradesh (Telangana Area) Land Revenue (Amendment) Act, 1990."

Mr. Speaker :- The amendment was moved.

The question is :

"For clause 1, substitute the following :

"Short title. 1. This Act may be called the Andhra Pradesh (Telangana Area) Land Revenue (Amendment) Act, 1990."

The amendment was adopted.

Mr. Speaker :- The question is :

"That Clause 1, as amended, do stand part of the Bill."

The motion was adopted and Clause 1, as amended, was added to the Bill.

ENACTING FORMULA AND LONG TITLE

Mr. Speaker :- The question is :

"That the Enacting Formula and the Long Title do stand part of the Bill."

I shall now request the Minster for Revenue to move the motion for passing the Bill.

Dr. P. Jaganmohan Rao :- Sir, I beg to move :

"That Andhra Pradesh (Telengana Area) Land Revenue (Amendment) Bill, 1990 be passed."

Mr. Speaker :- Motion moved.

The question is :

"The Andhra Pradesh (Telengana Area) Land Revenue (Amendment) Bill, 1990 be passed."

The Motion was adopted and the Bill was passed.

స్వల్ప వ్యవధి చర్చ

తుఫాను మరియు ప్రపంచ బ్యాంకు సహాయము పైన

Mr. Speaker :- Short Discussion on Cyclone.

డా॥ కె. శివరామ ప్రసాద్ :- అధ్యక్షా గత నెల 9. 10. 11 తేదీలలో ఈ రాష్ట్రాన్ని ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం భారతదేశానికి ధాన్యాగారము అని పిలువబడే రాష్ట్రంలో కోస్తా జిల్లాలలో భయంకరమైన తుఫాను వచ్చి ఆ తాకిడికి వందలాది. లక్షలాది కుటుంబాలు నిలువ నీడ లేకుండా చేసినది. ఈ తుఫాను మద్రాసుకు 500 కి.మీటర్ల దూరంలో ప్రారంభమై 5వ తేదీన శాస్త్రజ్ఞుల అంచనాల ప్రకారం ఈ రాష్ట్రంలో 10, 11 జిల్లాలలో దాని ప్రభావం పడినది. ఉదయం సుమారుగా 80 లక్షల మంది పేదవారికి యిందులో అష్టకష్టాలను అనుభవించారు. అంతేకాకుండా, యింత విస్తృతంగా వచ్చిన తుఫాను గత 250 సంవత్సరాలలో కూడా యింతగా వచ్చిన తుపాను లేదని అంటున్నారు. ఈ తుఫాను వల్ల పెక్కు యిళ్లు కూలిపోయినవి. ఈ తుఫాను వల్ల వచ్చిన నష్టాన్ని పరిశీలన చేస్తే సుమారుగా 934 మంది దాకా యీ తుఫానులో మరణించడం జరిగింది. అదే విధంగా పశువులు 30,000 దాకా మరణించినవి. 47 లక్షల పశువులు కూడా చనిపోయినట్లు అంచనా వేసారు. 14 లక్షల ఇళ్లు పాక్షికంగా, పూర్తిగా కూలిపోయినవి. ఇకపోతే పంటల నష్టము పరిస్థితి చూస్తే స్టాండింగు క్రాప్స్ ఎక్కువగా కూలిపోయినది. పళ్ల తోటలు, సాగు పైర్లు కూడా నష్టపోవడం జరిగింది. మార్చి నెలలో వర్షాలు రాలేదు. ఇక ప్రభుత్వ ఆస్తుల విషయంలో రోడ్డు, బిల్డింగులు, పడిపోయి కమ్యూనికేషన్స్ దెబ్బతిన్నవి.

5.00 సా॥ అధ్యక్షా, ఒకసారి ముందు జాగ్రత్తకు కనుక పరిశీలించినట్లయితే ఈ తుఫానులో ప్రభుత్వ యంత్రాంగము ప్రశంసనీయంగా పనిచేసిందని చెప్పుకోవాలి. దీనికంటే. ఇంత తీవ్రమైన తుఫాను, భయంకరమైన ఈ తుఫాను కోస్తా జిల్లాలను తాకినప్పుడు ఎంతో ప్రాణనష్టం జరిగి ఉంటుందని ఆశించినప్పుడు, భయపడినప్పుడు అది కనీసపు లెక్కలలో మాత్రమే ఉండడం వల్ల చాలా మంది ప్రభుత్వం చేసిన హెచ్చరికల వల్ల. అధికార యంత్రాంగము ముందు తీసుకున్న జాగ్రత్తల వల్ల చాలా మందిని సురక్షిత ప్రాంతాలకు ప్రజలను తరలించడం జరిగింది. ఈ విధంగా, సుమారుగా 6.50 లక్షల మందిని లోతట్టు ప్రాంతాల నుంచి మరి సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది. అయితే మరి నష్టపోయిన. ఈ తుఫాను వల్ల దెబ్బతిన్న జిల్లాలు 10 జిల్లాలని మెన్షన్ చేసినప్పటికి నల్లగొండ జిల్లాను ఈ తుఫాను ప్రాంతముగా, తుఫాను దెబ్బతిన్న జిల్లాగ పరిగణించక పోవడం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. దేనికంటె, నల్లగొండ జిల్లాలో తుఫాను వల్ల ఎంతో నష్టం జరిగింది. వేలాది ఇళ్లు కూలిపోవడం తుఫాను బాధితులుగా వారందరికి నష్టపరిహారం ఇవ్వడం జరిగింది.

అయినప్పటికీ కూడా తుఫాను ప్రాంతముగా పరిగణించక పోవడం వల్లరైతులకు అందించవలసిన సహాయ సహకారాలు అందించలేని పరిస్థితి ఉన్నది కాబట్టి నల్లగొండ జిల్లాను తుఫాను బాధిత ప్రాంతముగా పరిగణించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తరువాత వెంటనే సహాయక చర్యల విషయములో మనము ఒకసారి ఆలోచిస్తే ఈ సహాయక చర్యలు వెంటనే తీసుకోవలసిన సందర్భములో కొన్ని అవకతవకలు, కొన్ని లోపాలు జరిగి ఉన్నాయని చెప్పి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మరి ఏదైతే ముందు జాగ్రత్త తీసుకొని లక్షలాది మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించిన వారందరికి ఈ తుఫాను షెల్టర్స్ కానివ్వండి, స్కూల్ బిల్డింగ్స్ కానివ్వండి, ఇతర పునరావాస కేంద్రాలు కానివ్వండి, అక్కడ కావలసిన సదుపాయాలు చేయడములో పూర్తిగా ప్రభుత్వం విఫలమైందని నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను. అక్కడ కావలసిన ఆహారపదార్థాలు కాని, పాలు కాని, లేకపోతే కనీస వెలుతురుకు కావలసిన సౌకర్యాలు లేక వారు బాధలు పడిన సంగతి మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అంతే కాకుండా మరి జిల్లాల్లో ఉన్నటు వంటి అన్ని పార్టీలకు సంబంధించిన గౌరవ సభ్యులందరూ కూడా తీవ్రంగా స్పందించడం, వారి వారి నియోజకవర్గాలలోకి వెళ్లి బాధితులను పరామర్శించి, వారి కష్టాలను, వారి నష్టాలను తెలుసుకొని అధికార యంత్రాంగం దృష్టికి విషయాలను తీసుకురావడములో కృషి చేసిన సంగతి ఈ సందర్భముగా నేను గుర్తు చేస్తున్నాను. అయితే మరి ఏదో కడుపు కూటికి ఏడిస్తే కుక్క కులికి ఏడ్చినట్లుగా బాధితులకు సహాయం చేయడములో మాత్రము అధికార యంత్రాంగము ఈ ప్రమాదాన్ని ప్రమోదంగా తీసుకొని ఎంతో మంది లక్షల రూపాయలు ఆర్జించుకోవడానికి దీనిని అవకాశంగా తీసుకోవడం జరిగింది అని నేను ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. వీరు బాధితులందరికి ఆ మూడు నాలుగు రోజులు ఆహార పొట్లాలు అందించడములో జరిగిన అవకతవకలు చూస్తే లక్షలాది రూపాయలు దుర్వినియోగం జరిగిన విషయాన్ని మనవి చేస్తున్నాను. మరి కేవలం ఒక్క ఫిరంగిపురం మండలములో (గుంటూరు జిల్లా) 70 వేల పొట్లాలను ఒక రెవెన్యూ అధికారి పంచి పెట్టానని, పంచి పెట్టకుండా డబ్బులు డ్రా చేసుకోవడం జరిగింది. అది ఏమని అడిగితే దానికి లెక్కా, డొక్కా - తీసుకుపోయి తిన్నారు, కనపడడం లేదా అన్న సంగతి ఒకసారి గుర్తు చేస్తున్నాను. అదే విధంగా గుడివాడలో కూడా అక్కడ రెవెన్యూ అధికారులు 30 వేల ఆహార పొట్లాలను ఒక్కొక్క పొట్లం రు. 5 చొప్పున 30 వేల పొట్లాలకు డ్రా చేసి పంచి పెట్టకుండా స్వాహా చేసిన సంగతి మనము గమనించవలసి ఉంది. అదే విధంగా ఈ పునరావాస కేంద్రాలలో ఎక్కడికక్కడ ఆహార పొట్లాలను తయారుచేసి పంచిపెట్టినట్లయితే బాగుండేది. కాని ఎక్కడో మారుమూల దూరంగా ఉండే పట్టణాలలో తయారుచేసి వేరే ప్రాంతాలకు తరలించడం వల్ల జరిగిన అవకతవకలు కూడా గమనించవలసిన అవసరం ఉంది. ఉదాహరణకు ఒకటి మనవి చేస్తున్నాను. నరసరావుపేట నుంచి 10 వేల ఆహార పొట్లాలను తీసుకొని రేపల్లెకు పంపించమని చెప్పిన అధికారి ఆదేశం ప్రకారం నరసరావుపేటలో 10 వేల ఆహార పొట్లాలను తయారుచేయడం జరిగింది. మరి నరసరావుపేటలో అక్కడే కొంత మంది బాధపడుతూ ఉన్నారు. వారిని కూడా - ఆ బాధితులందరినీ కూడా సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది. కనీసం అక్కడ బాధితులకు 200 పొట్లాలు అయినా ఇవ్వమని చెప్పినా అందుకు కూడా వారికి దయలేక

మొత్తం తరలించవలసి లోకల్‌గా ఉండే బాధితులను అందరిని నిర్లక్ష్యం చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. అయితే అలా తరలించిన 10 వేల పాట్లాలలో రేపల్లె చేరేసరికి కేవలం 3 వేల పాట్లాలు మాత్రమే ఉన్నాయని మనవి చేస్తున్నాను. మరి ఎన్ని పాట్లాలు ఈ రకంగా మాయమయ్యాయో ఎన్ని రకాలుగా అసలు దీనిని ఎవరు స్వార్థానికి ఉపయోగించుకున్నారో ఒకసారి గమనించమని మీకు మనవి చేస్తున్నాను. అంతే కాకుండా ఈ పాట్లాలకు హోటల్స్

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

వారినందరిని పిలిపించి రెండు రూపాయలు మీకు ఇస్తాము, అయిదు రూపాయలకు మాకు వోచర్స్ ఇవ్వండని చెప్పేసి వొత్తిడి చేసి ఇవన్నీ పంచుకున్న సంగతి మీకు ఒకసారి గుర్తు చేస్తూ ఈ అధికార యంత్రాంగము ఈ తుఫానును వారి స్వార్థానికి ఎలా ఉపయోగించుకున్నది మీకు మనవి చేస్తున్నాను. అదే విధంగా ప్రభుత్వం హైదరాబాదు నుంచి ఈ తుఫాను బాధిత ప్రాంతాలకు ప్రత్యేకమైన టీములను, ప్రత్యేకంగా అనుభవం కలిగిన అధికారులను ఈ సహాయక చర్యలు పరిశీలించడానికి, సమీక్షించడానికి పంపించడం ముదావహం. వారందరూ కూడా అక్కడికి వెళ్ళిన తరువాత ఈ సహాయక చర్యలను అమలుజరపడంలో ప్రత్యేక శ్రద్ధ కనపరచారని మనవి చేస్తున్నాను. అయితే మరి వెంటనే ఈ బాధితులకు ఇవ్వవలసిన వాటి గురించి నిర్ణయం తీసుకొని ఇచ్చిన 10 కేజీల బియ్యంలో మరి ఎన్నో అవకతవకలు జరిగాయి. అది ఏమిటంటే స్థానికంగా ఉండేటటువంటి పాలకపక్ష కార్యకర్తలు కొంత మంది వచ్చి మా బాధితులు 100 మంది ఉన్నారని చెప్పేసి వేగ్‌గా ఒక అంకె చెప్పి 100 మందికి ఒక్కొక్కరికి 10 కిలోల చొప్పున బియ్యం తీసుకెళ్లిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ప్రత్యేకంగా మున్సిపాలిటీలలో కౌన్సిలర్స్ ఈ అక్రమానికి పాల్పడిన సంగతి ఒకసారి మీకు మనవి చేస్తున్నాను. ఇదే సందర్భముగా కొంతమంది అధికారులు ఈ 10 కిలోల బియ్యాన్ని 7 కిలోలు ఇచ్చి 10 కిలోలకు సంతకం పెట్టించుకోవడమో లేక ఇచ్చామని చెప్పి వ్రాసుకోవడమో జరిగిందని మనవి చేస్తున్నాను. మరి గుంటూరులో ఎంతో మంది కౌన్సిలర్స్ బియ్యం తీసుకొనిపోవడం దానికి పాలకపక్ష నాయకులు కూడా మద్దతు ఇచ్చి వారికి సహాయం చేయడం ఈ సహాయసహకారాలలో ఒక భాగమని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. అదే విధంగా మరి ఎసన్షియల్ కమొడిటీస్ - అత్యవసర వస్తువుల సరఫరా గురించి మీ దృష్టికి తెస్తున్నాను. ఈ తుఫాను సందర్భములో పాలు లీటరు రు. 15 లకు అమ్మిన సంగతి గుర్తుకు తెస్తున్నాను. కూరగాయలు కిలో రు. 12, కిరోసిన్ లీటరు రు. 8 అమ్మి వ్యాపారస్థులందరు కూడా డబ్బు చేసుకున్నారని మనవి చేస్తూ వారు బాధ్యతారహితంగా ప్రవర్తించారని, వారు బాధ్యతాయుతంగా పనిచేయడానికి తగినటువంటి కార్యక్రమాన్ని అధికారులు అమలు చేయలేదని మనవి చేస్తున్నాను. తరువాత జలదిగ్బంధములో ఉండి రాకపోకలు లేక, మార్గాలు లేక, కమ్యూనికేషన్స్ లేక వారు పిలిచినా పలికే నాధుడు లేక బాధపడుతూ ఉంటే, జలదిగ్బంధములో ఉన్న గ్రామాలలోని వందలాది మందిని ఆదుకోడానికి, వారందరికి ఆహారం సరఫరా చేయడానికి ఈ రాష్ట్రములో 9 హెలికాప్టర్స్‌ను నియమించడం జరిగింది. మరి 9 హెలికాప్టర్స్ ద్వారా ఆహార పాట్లాలను, వారికి మంచి నీరు కాని పాలు కాని సప్లయి చేసినట్లయితే సంతోషించేవారమే. కాని హెలికాప్టర్స్‌ను ఎక్కువ భాగం ఖాళీగా

ఉంచడం, లేకపోతే పార్టీ నాయకులు కొంత మంది విలాస యాత్రలకు తీసుకోవడం లేకపోతే ఎక్కడో ఉన్నటు వంటి సినిమా ఏక్టర్లను తీసుకొని హైదరాబాదుకు తీసుకొని రావడానికి ఉపయోగించడం జరిగిందని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. మరి ఈ రకంగా ప్రభుత్వ ధనాన్ని, ప్రభుత్వ యంత్రాంగాన్ని కూడా పార్టీ కార్యక్రమాల కోసం, వారి వినోద యాత్రలకు ఉపయోగించిన సంగతి ఒకసారి మీ దృష్టికి తెస్తున్నాను. మరి తుఫాను 10వ తారీఖున జరిగితే గౌరవ ప్రధానమంత్రి గారు 12వ తారీఖున మన రాష్ట్రానికి పర్యటనకు రావడం జరిగింది. మరి గతములో ఎప్పుడూ జరగలేదు. మరి ఇంత తీవ్రంగా స్పందించడం, మరి ఇంత తీవ్రంగా ఈ సమస్యను తీసుకోవడం, రాష్ట్రానికి సహాయం చేయాలనేటటువంటి ఉత్సుకతతోటి మరి వారికి ఉన్నటువంటి ఆవేదన తోటి వారు ఈ రాష్ట్రానికి 12వ తారీఖున రావడమే కాకుండా మరి ఏరియల్ సర్వే జరిపి బాధిత ప్రాంతాలను చూసి జలదిగ్బంధములో ఉండి జలమయముగా కనిపిస్తున్నాయి. సరయినటువంటి అంచనా వేయడం కష్టముగా ఉంది కాబట్టి మరో వారం రోజులలో వస్తానని చెప్పి మళ్లీ వారం రోజులకు మన రాష్ట్రానికి రావడం జరిగింది. ఈ మధ్యలోనే కావలసిన ఏర్పాట్లు, కావలసిన సహాయం ఈ రాష్ట్రానికి అన్ని రకాలుగా అందిస్తామని చెప్పి వెంటనే రు. 86 కోట్ల సహాయాన్ని ప్రకటించడం జరిగింది. మరి గతములో కూడా కొన్ని జిల్లాలలో ఎన్నో తుఫానులు వచ్చాయి. అప్పుడు ఎప్పుడూ కూడా జరిగినటువంటి నష్టాన్ని అంచనా చేయడానికి ఏదో రెండు మూడు నెలల తరువాత కేంద్ర టీములు రావడం, బృందాలు రావడం, వారు నివేదికలు సమర్పించడం, రాష్ట్రం నివేదికలు సమర్పించడం, బాధపడడం. తిరగడం తప్పితే మరి ఈసారి జరిగినటువంటి సహాయంతో పోల్చినప్పుడు ఈసారి జరిగినటువంటి సహాయం ఎంతో ఎత్తున ఎక్కువగా జరిగిందని చెప్పి మనవి చేస్తున్నాను.

5-10 సా॥ అంతే కాకుండా న్యూఢిల్లీలో వున్న క్రైసిస్ మేనేజ్‌మెంట్ గ్రూప్ అనే ఒక సంస్థ దేశంలో పెద్ద ఇబ్బందులు వచ్చినప్పుడు, యుద్ధాలు వచ్చినప్పుడు, కరువుకాటకాలు వచ్చినప్పుడు ఏర్పాటు చేసిన ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన విపత్తును జాతీయ విపత్తుగా పరిగణించాలని చెప్పడం జరిగిందని మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం 86 కోట్ల రూపాయలు ఇవ్వడంతో పాటు 50 టన్నుల బియ్యం, 1500 టన్నుల పామొలిన్ ఆయిల్, అలాగే మనకు కావలసిన కలరా వాక్సిన్ మొదలైనవి వెంటనే రాష్ట్రానికి అందించి సహాయం చేయడం జరిగింది. తుఫాను పీడిత జిల్లాలకు ఇన్‌ఛార్జ్ మంత్రులు వెళ్లి సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించవలసిందిగా ప్రభుత్వం ఆదేశించింది. ఆ సమయంలో గుంటూరు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా వున్న శ్రీనివాసులురెడ్డి గారు అక్కడికి వెళ్లి తుఫాను బాధితులను పరామర్శించడానికి ఒకటవ కృష్ణుడిగా రంగప్రవేశం చేసినప్పుడు ఎక్కడికి వెళ్లినా మమ్ములని ఎవరూ పట్టించుకోవడం లేదు, మాకు సహాయం అందడం లేదని ప్రజలు వారి బాధను వ్యక్తం చేయడం జరిగింది. అక్కడి ప్రజల బాధలను గమనించిన శ్రీనివాసులురెడ్డి గారు అధికార యంత్రాంగాన్నంతటినీ గట్టిగా మందలించి మీరు రాత్రనక, పగలనక ఆకాశమే హద్దుగా ప్రజలకు సహాయం చేయడానికి ట్రెజరీలను, బ్యాంకులను అవసరమైతే రాత్రిళ్లు కూడా తెరచివుంచి సహాయం చేయాలని ఆదేశించడం జరిగింది. అయితే అందుకు కినుక వహించిన అధికారులు కొందరు ఇక్కడికి వచ్చి వారిపై ఏమి చాడీలు చెప్పారో కాని మీరు వెంటనే హైదరాబాదుకు రావలసింది.

అక్కడ సహాయ కార్యక్రమాలు పర్యవేక్షించవలసిన అవసరం లేదని చెప్పడంతో వారు తిరిగి వచ్చారు. శ్రీనివాసుల్ రెడ్డి గారు తిరిగి గుంటూరు జిల్లా పర్యటనకు వెళ్లలేదని మనవి చేస్తున్నాను. అలాంటి బలహీనత, ఇబ్బంది వారికి కలిగినందుకు బాధపడుతున్నాను. మొదట తుఫాను వల్ల మృతి చెందిన వారి కుటుంబాలకు 5 వేల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే తరువాత ఉప ప్రధాని దేవీలాల్ గారు మన రాష్ట్రానికి వచ్చి 5 వేల రూపాయలే కాదు, అవసరమైతే 25 వేల రూపాయలు ఇస్తామని చెప్పడం జరిగింది. 25 వేల రూపాయలు ఇస్తామనగానే మృతుల సంఖ్య పెరగడం ప్రారంభమైంది. తరువాత 930 మంది చనిపోయారన్నారు. రాజకీయ వత్తిడుల వల్లో, లేక స్వార్థం వల్లో ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవడంతో మృతుల సంఖ్య పెరగడం ప్రారంభమైంది. గుంటూరు జిల్లాలో 350 మందికి పైగా చనిపోయారు. చనిపోలేదని నేను అనడం లేదు. కాని ఏవిధంగా దుర్వినియోగం జరిగిందో చెబుతున్నాను. ఉదాహరణకు ఫిరంగిపురం మండలంలో ఐదుగురు చనిపోయారని డిక్లేర్ చేశారు. కాని వాస్తవానికి ఇద్దరు మాత్రం చనిపోతే ఎప్పుడో చనిపోయిన ముగ్గిరిని కూడా ఇందులో చేర్చి మొత్తం ఐదుగురి కుటుంబాలకు డబ్బు ఇవ్వడం జరిగింది. ఇక ఎక్స్‌గ్రేషియా ఇచ్చేటప్పుడు ముఖ్యమంత్రిగారు ఏమన్నారంటే ఏ సహాయాన్ని అందజేసినా ఇంట్లోని ఆడపడచులకు అందజేయండి, మగవాళ్లకు ఇస్తే వారు త్రాగి దుబారా చేస్తారని చెప్పడం జరిగింది. కాని పరిస్థితి చూసినట్లయి తుఫాను వచ్చిన ప్రాంతాలలో అంతకు ముందు నష్టాలతో నడిచిన సారా షాపులు ఒక్క నెల రోజులలో లాభాలను పుంజుకోవడమో, లేక అంతకుముందు వచ్చిన నష్టాలను పూడ్చుకోవడమో జరిగిందంటే ఏ విధంగా డబ్బు దుర్వినియోగం జరిగిందో, సక్రమంగా ఇచ్చిన డబ్బులలో కూడా ఎక్కువ భాగం సారాయి కేంద్రాలకే చేరాయని విచారంతో మనవి చేస్తున్నాను. గుంటూరు జిల్లాలో రెండవ కృష్ణుడిగా రంగ ప్రవేశం చేసిన మంత్రి మహమ్మద్ జానీ గారు గడ్డం పెంచుకొని, జుట్టు చెఱపుకొని ప్రజల వద్దకు వచ్చి మీకు సహాయం సరిగా అందేంతవరకు నేను ఇక్కడి నుంచి పోను, మీకు సహాయం అందేంతవరకు మీ వెంటనే ఉంటాను, అవసరాన్ని బట్టి, పరిస్థితి తీవ్రతను బట్టి రాజీనామా చేయడానికైనా సిద్ధంగా వుంటాను కాని మీకు సహాయం అందనిదే ఇక్కడి నుంచి పోను అన్నారు. చాలా సంతోషం, వారి స్పందనని అభినందిస్తున్నాను. కాని వారికి వెంటనే హైదరాబాదు నుంచి కబురు వచ్చింది పరుగుపరుగుమంటూ రమ్మని. రాగానే విమానాశ్రయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు అడిగారు - ఏమండీ జానీ గారూ, రాజీనామా చేస్తామన్నారు, తెచ్చారా అని అడిగితే లేదు, అట్లాంటిదేమీ లేదని చెప్పిన జానీ గారు ఇక ఆ రోజు నుంచీ సహాయ పునరావాస కార్యక్రమాలలో వేలు పెట్టలేదని మీ ద్వారా మనవిచేస్తున్నాను. ఇలాంటి బాధలు వారికి ఉన్నాయి. ఇక తాత్కాలిక సహాయం అయిపోయిన తరువాత దీర్ఘకాలిక సహాయం కోసం ఎన్యుమరేషన్ అంటూ బాధితుల లిస్టు తయారుచేసే కొత్త కార్యక్రమం మొదలుపెట్టారు. కాని ఈ ఎన్యుమరేషన్ సందర్భంలో అవినీతి, అశ్రితపక్షపాతం, స్వార్థం - అన్నీ చోటుచేసుకొన్నాయని మనవి చేస్తున్నాను. 11వ తారీకున జరిగిన ఎన్యుమరేషన్‌లో నష్టపడని వారి పేర్లు వ్రాయడం, నష్టపడ్డవారి పేర్లు తీసివేయడం, మొత్తానికి వారికి కావలసిన వారికి, ఆశ్రితులకు సహాయం చేసే విధంగా అధికార యంత్రాంగం కొల్యూడై పేర్లు వ్రాసుకోవడం జరిగిందని మనవి

చేస్తున్నాను. ఒక ఉదాహరణ మీకు మనవి చేస్తున్నాను. ఒక్క విజయవాడ పట్టణం విషయం తీసుకుంటే విజయవాడ పట్టణంలో మొత్తం 1 లక్షా 40 వేలు వుంటే ఆర్థిక సహాయం ఇందిన ఇళ్లు కూడా 1 లక్షా 40 వేలు. అంటే 1 : 1. విజయవాడ పట్టణంలో ఎన్ని ఇళ్లు ఉన్నాయో అన్ని ఇళ్లవారికి డబ్బు పంచిపెట్టారని ఈ లెక్కలు చెపుతున్నాయి. అసలు అక్కడ 1 లక్షా 40 వేల ఇళ్లు వుంటే అందులో 70 వేలు మాత్రమే గ్రీన్‌కార్డ్ హోల్డర్స్. గ్రీన్‌కార్డ్ హోల్డర్స్‌కే సహాయ పునరావాస కార్యక్రమాలు చేపట్టాలని నియమ నిబంధనలు వుంటే ఆ నిబంధనలను ప్రక్కకు పెట్టి మొత్తం ఇచ్చామని పేపర్లో వ్రాసుకొంటున్నారని మనవి చేస్తున్నాను. అదే విధంగా గుంటూరు జిల్లా, క్రోసూరు మండలంలోని నాగారం అనే గ్రామంలో గ్రీన్‌కార్డ్ హోల్డర్స్ 350 మంది వుంటే 560 మందికి సహాయం చేశామన్నారు. అదేవిధంగా నర్సారావుపేట మండలంలోని పాలపాడు అనే గ్రామంలోనూ, రొంపిచెర్ల మండలంలోని అల్వాల, ప్రగడచెర్ల, అన్నవరపుపాడు - ఇలా అనేక గ్రామాలలో అక్రమాలు జరిగాయి. అక్కడ నష్టపోయినవారి కంటే, అక్కడ వున్న ఓటర్ల లిస్టులో వున్నవారి కంటే ఎక్కువ మందికి డబ్బు ఇచ్చినట్టు లెక్క చూపించి డబ్బు చేసుకోవడం జరిగింది. ఇలా అనేక గ్రామాలలో జరిగింది. కాని సమయాభావం వల్ల కొన్ని మాత్రమే చెపుతున్నాను. అదే విధంగా ప్రత్తిపాడు మండలంలో కొత్తమల్లాయపాలెం అనేది ఒక చిన్న గ్రామం. అక్కడ ఒక ఇల్లు కూడా నష్టపడలేదు. అయినప్పటికీ గ్రామంలో మొత్తం నష్టపోయారని చెప్పి డబ్బు తీసుకోవడం జరిగింది. అలాగే కృష్ణా జిల్లాలోని మోపిదేవి మండలంలోని బొక్కలిగడ్డ, కొత్తపాలెంలో 68 మంది బాధితులను ఐడెంటిపై చేస్తే ఆ లిస్టును మొత్తం తారుమారు చేసి పాలకపక్షానికి చెందిన 68 మంది పేర్లు పెట్టి నిజమైన బాధితులను లిస్టులోంచి తీసివేయడం జరిగింది. ఇలా ఎన్యుమరేషన్‌లో అవకతవకలు చేయడమే కాకుండా గుంటూరు జిల్లాలోని ఒక గౌరవ శాసన సభ్యుడి స్వంత గ్రామమైన ఆళవారిపాలెంలో 350 ఇళ్లు వుంటే 904 మందికి సహాయం చేయడం జరిగింది. అట్లాగే సమ్మెటవారిపాలెం, స్టూవర్టపురం, జిల్లెళ్లమూడి, పోతరాజుపాలెం - ఇలా అనేక గ్రామాలలో అవకతవకలు జరిగాయని చెప్పాక అధికార యంత్రాంగం మేలుకొనడం జరిగింది. వున్నటువంటి బాధితుల కంటే లిస్టు ఎక్కువైపోయిందని ఉన్నతాధికారులు గురించి తిరిగి రీఎన్యుమరేషన్ చేయండి, గ్రామాలకు వెళ్లి క్రాస్‌చెక్ చేసి వాస్తవాలను బయటకు తెచ్చి అన్యాయాన్ని అరికట్టాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అయితే రీఎన్యుమరేషన్, క్రాస్‌చెక్‌కు వెళ్లవలసిన అధికారులు ఆ గ్రామాలలోకి వెళ్లలేక ఊరి బయట చెట్ల క్రిందో లేక ఏ ఆఫీసులోనో పాలక పక్షానికి చెందిన కొందరు నాయకులతో కూర్చుని బాధితుల పేర్లను తీసివేసి రాజకీయ వత్తిడులు తెచ్చిన వారి పేర్లను మాత్రమే లిస్టులో ఉంచడం జరిగింది. ఎందుకంటే వున్నటువంటి లిస్టులో 1/3 వంతు తీసివేస్తేనే గాని సహాయం అందించే అవకాశం లేదని చెప్పడంతో నిజమైన బాధితుల పేర్లను తీసివేసి ఇతరుల పేర్లను ఉంచడం జరిగింది. దానితో సమస్య ప్రారంభమైంది. నిజమైన బాధితులకు సహాయం అందిన తరువాత ఏమైనా అక్రమాలు జరిగితే ఎవరూ అడిగేవారు కారేమో కాని నిజమైన బాధితుల నోట్ ముందు కూడు తీసి ప్రక్కవాళ్లకు ఎప్పుడైతే పెట్టాలనుకొన్నారో అప్పుడే నిజమైన స్పందన ప్రారంభమైంది, నిరసన వరదలా పెరిగింది. గౌరవ మంత్రివర్యులు. శాసనసభ్యులు, అధికారులు ఎక్కడ కనపడితే అక్కడ ఘోరావ్ చేయడం, ధర్నాలు చేయడం,

నిరాహారదీక్షలు చేయడం ప్రారంభమైంది. గుంటూరు జిల్లాలోని ఎన్నో గ్రామాలలో. అన్ని ప్రాంతాలలోనూ తీవ్రంగా నిరసనలు మొదలయ్యాయి. పెదకాకానిలో రోశయ్య గారి ముందు ధర్నా చేయడం, మంగళగిరిలో రాస్తారోకో ఉద్యమాలు చేయడం, అట్లాగే అప్పాపురం. అప్పకల్లు, ఇంటూరు - ఇలా వందలాది గ్రామాలలో ప్రజలందరూ రోడ్ల మీదికి వచ్చి రాస్తా రోకో ఉద్యమాలు చేసి, తీవ్ర నిరసన తెలియజేసి, మాకు తినడానికి తిండి లేదు, వుండడానికి ఇల్లు లేదు, మాకు అందవలసిన సహాయాన్నంతా వున్నవాళ్లకే పంచిపెడుతున్నారు, మా సంగతేమిటి అని అడిగే పరిస్థితి ఏర్పడింది. అంతేకాదు, గౌరవ శాసనసభ్యులందరూ గుంటూరు జిల్లాలో సహాయ కార్యక్రమాలు చేపట్టడంలో అధికారులంతా ప్రలోభాలకు లొంగిపోయారన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం జరిగింది. దాని అరికట్టే పరిస్థితులు లేవు. వెంటనే హైదరాబాదు నుంచి ఆదేశాలు పోలీసు యంత్రాంగానికి జారీచేశారు. ఈ రకంగా గుంటూరు జిల్లాలో ధర్నాలు చేసి, రాస్తారోకోలు చేస్తే పోలీసును ఎలర్టు చేయడం జరిగింది. ఈ రకంగా ఆదేశాలు అందిన వెంటనే పోలీసులు ప్రజల మీద పడ్డారు. దానితో పెనం మీద నుంచి పొయ్యిలోకి పడ్డట్లు అయింది. వెంటనే పోలీసులు కాల్పులు, లాఠీ ఛార్జీలు. తప్పుడు కేసులు బనాయించి గ్రామాలలో అమాయక బాధితులను వేధించడం జరిగింది. అన్ని పోగా ఉన్న ఆస్తులకు నష్టం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. ఉదాహరణకు అప్పాపురం గ్రామంలో ఆర్థిక సహాయం చేయనటువంటి బాధితులను కాల్చి, ఇతర అమాయకులను చంపిన సంగతి మీ దృష్టికి తెస్తున్నాను. కనగాల గ్రామం రేపల్లె దగ్గర ఉన్నది. బాధితులందరికి కూడా అధికారులు సహాయం చేయలేదు. వారికి ఉన్నటువంటి డబ్బులను పంచిపెట్టి సహాయం చేయాలని అడిగితే అక్కడ వారిని కూడా మీరు గుడి దగ్గరికి రండి సహాయం చేస్తామని చెప్పి అధికార యంత్రాంగం అందరిని గుడికి తీసుకెళ్లి ఉన్న ఒకే ఒక గేటును వేసి ఇద్దరికో, ముగ్గురికి 300-500 రూపాయలు సహాయం చేసి మిగతా వారికి రు. 200 ఇస్తున్నాము. రు. 500లకు సంతకం పెట్టమంటూ ఒత్తిడి చేస్తే అందరూ తిరగబడ్డారు. ఇది ఏమిటి రు. 500 ఇస్తామన్నారు రు. 200, రు. 300 తీసుకొని సంతకం పెట్టమంటున్నారంటే, ఆ కాస్సేపటికి ఊరుకున్నారు. మరునటి రోజు ప్రొద్దున సుమారు 300 మంది పోలీసులు ఆ గ్రామం మీద దాడి చేసి కనపడినవారిని కనపడినట్లు వారిని చితకబాది, లాఠీలతో కొట్టడం జరిగింది. తుపాకులతో కాల్చి ప్యారిజాన్ అనే 14 సంవత్సరాల బాలికను చంపడం జరిగింది. అదే విధంగా ఇంటూరులో, హరిజనుల గుడిసెల్లో ఉండేవారు, మాకు నష్టానికి సహాయం చేయడం లేదు, సహాయం చేయాలని రోడ్డు మీదికి వచ్చి అధికార యంత్రాంగాన్ని నిలదీసి అడిగితే, రండని, స్కూలు బిల్డింగు గేటును మూసివేసి మీరు డబ్బులు అడుగుతారటరా? మమ్మల్ని నిలదీసే అవకాశం మీకు ఇస్తున్నామా? ఆ జలియన్‌వాలాబాగ్ ప్రతిబింబించే విధంగా అందరిని కూడా ఇష్టం వచ్చినట్లు లాఠీఛార్జి చేశారు. ప్రతివారు విరిగిన ఎముకలతో ప్రజాప్రతినిధుల దగ్గరికి వచ్చి బాధలు వెళ్లపోసుకుంటున్నారని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ఎర్లపల్లి గ్రామంలో బాధితులందరికి కూడా సహాయం చేస్తామని చెప్పి 10-20 మందికి సహాయం చేసి, మిగతావారికి ఇవ్వకుండా రేపు పొద్దున రమ్మని చెప్పడం జరిగింది. ఆ గ్రామానికి వెళ్లి సమాయం చేయాలని సంగతి అధికారులను నిలదీస్తే మీకు మళ్లీ సహాయం

5.20 సా॥

చేస్తామని చెప్పి వెళ్లారండి అధ్యక్షా. సహాయం చేయకపోగా పోలీసులు గ్రామం వచ్చి లారీ ఛార్జి చేసి కనిపించిన వారిని కనిపించినట్లు బట్టలు ఊడదీసి వ్యాన్‌లో ఎక్కించి తెనాలికి తీసుకెళ్లారు. లాకప్ రూంలో పెట్టారు. 10 మంది పెట్టుకునే లాకప్ రూంలో 100 మందిని కుక్కి, కూర్చునే అవకాశం లేని పరిస్థితుల్లో యీ పెద్దలందరూ పగ తీర్చుకునే విధంగా ప్రవర్తించారు. ఇది ఏమిటంటే - సబ్ కలక్టరు గారు పోలీసువారు అక్రమంగా చేసిన మాట నిజమేనని ఆ రోజున చెప్పడం జరిగింది. ఇలాంటి పరిస్థితులు ఆ రోజు జరుగుతుంటె, ఆ పెద్దలందరిని కూడా తెనాలిలో ప్రజలు నిలదీసి అధికార యంత్రాంగాన్ని అడుగుతుంటే, ప్రజలందరూ ఒక ఉద్యమాన్ని లేవదీస్తే అప్పుడు ఆ రోజున శ్రీ డి.కె. సమరసింహారెడ్డి గారు - మూడవ కృష్ణుడు రంగంలోకి దిగారు. పునరావాసం మంత్రిగా జిల్లాకు రావడం జరిగింది. మంత్రిగారు రావడం సంతోషించాం. పలుకుబడి కలిగిన మంత్రిగారు సహాయం చేస్తారని ఆశించడం జరిగింది. మే 24న అఖిలపక్ష సమావేశం జరిగింది. విచిత్రం ఏమిటంటే, బహుశః ఎప్పుడూ వినలేదు. విప్ను జారీ చేయడం జరిగింది. అసెంబ్లీలో, కీలక సమావేశాలలో విప్ను జారీ చేయడం జరుగుతుంది. కాని, గుంటూరు జిల్లాలో అఖిలపక్ష సమావేశంలో, గుంటూరు ప్రజాప్రతినిధులు.- ఎంఎల్ఎలు అవకతవకలు ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లకుండా కాంగ్రెసు శాసనసభ్యులకు విప్ జారీ చేయడం జరిగింది. వారు నోరు ఎత్తడానికి వీలులేదు, మాట్లాడడానికి వీలు లేదు అన్నారు. ఇది చాలా శోచనీయము. వారికి ఉన్న బాధను, వారి అనుభవాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి అవకతవకలు జరుగకుండా చూడాలి. సక్రమంగా సహాయ కార్యక్రమాలు అమలు జరగాలనే ఉద్దేశ్యాన్ని చెప్పకుండా నోరు నొక్కివేయడం జరిగింది ఆ రోజున. తెనాలిలో జరిగినటువంటి నిరసన ప్రసంగాలకు, తెనాలిలో జరిగినటు వంటి యీ ప్రజా ఉద్యమానికి స్పందించినటువంటి శ్రీ డి.కె. సమరసింహారెడ్డి మళ్లీ జూన్ 4వ తేదీన ఒక అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రజల యొక్క డిమాండ్సు ఏమిటంటే, ఏవి అయితే, అక్రమాలు జరిగాయో, తుఫాను, వర్షాల్లో పోగా ఉన్నటు వంటి ఆస్థులను మీకు మనవి చేస్తున్నాను. శోచనీయమైన విషయం, అబ్బురంగా ఉండే విషయం ఏమిటంటే, పోలీసు యంత్రాంగం వెళ్లి మిగతా ఆస్థులను, టివిలను, బీరువాల అద్దాలను మొత్తం పగలకొట్టి. ఆడవారిని అనకూడని మాటలు అని - పరాభవించే మాటలు అని మీ అంతు చూస్తాం - మళ్లీ వస్తామని బెదిరించారు. వీరందరు కూడా బయటికి వచ్చి ప్రజాప్రతినిధులను బ్రతిమాలుకున్నారు. బ్రతకాలా లేదా అని అన్నారు. మాకు తుఫానులో కలిగిన బాధలో అటువంటి పరిస్థితుల్లో పోలీసు యంత్రాంగం అక్రమంగా ప్రవర్తిస్తుంది అంటే, అధ్యక్షా. యీ బాధల్లో వారు ఏ రకంగా ట్రీట్ చేశారో ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఆ రోజు శ్రీ డి.కె. సమరసింహారెడ్డిని అడగడం జరిగింది. జరిగినటువంటి పోలీసు ఎక్సెస్ సంఘటనల్లో జరిగిన దాని మీద న్యాయవిచారణ జరపాలి. అలాగే, అక్రమంగా కేసులు పెట్టారో, వాటిని ఎత్తివేయాలి. అలాగే, బాధితులకు, వ్యక్తులకు, కుటుంబాలకు సహాయం చేయాలి. అదే విధంగా దహనకాండ చేసిన పోలీసు అధికారులను శిక్షించాలని డిమాండు చేయడం జరిగింది. మిగతావి ఎట్లా ఉన్నా. వి త్యాంక్యూ టు డి.కె. సమరసింహారెడ్డి - న్యాయ విచారణ చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కనగాల గ్రామం నుంచి. మిగిలిన గ్రామాల నుంచి వచ్చిన వారిని, గుంటూరు వారిని పరామర్శించి. తప్పకుండా ఆర్థిక సహాయం

చేస్తామని యీ రోజు ప్రభుత్వపరంగా కాకుండా జానీ గారు సహాయం చేస్తారని హామీ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఆర్థిక సహాయం. పునరావాసానికి సహాయం చేస్తుందని హామీ ఇవ్వడం జరిగింది. దురదృష్టకరం - హామీ ఇచ్చారు కాని అమలు మాత్రం జరగలేదు. ఎందుకంటే. 20 రోజుల తరువాత మేము అక్కడికి వెళ్లితే, ఏరి అండి, డి.కె. గారు? అని అడిగారు? మేము ఎవరు అంటే, డి.కె. గారు అంటే, ఆ దొంగకోళ్ళ సమరసింహారెడ్డి గారు సహాయం చేస్తారని హామీ ఇవ్వలేదా ఆయన. ఒక్క పైసా కూడా సహాయం చేయలేదు. మాకు సహాయం జరిగే పరిస్థితి కనిపించడం లేదు. అంతేగాక, ఆ రోజు మంత్రిగారు న్యాయ విచారణ చేస్తామని హామీ ఇచ్చారు. కాని, ఆ హామీ తరువాత పోలీసులు మా దగ్గరకి వచ్చి న్యాయ విచారణకు సంబంధించి జడ్జిగారికి ఎప్పుడు వచ్చినా, వారి ముందు సాక్ష్యం చెప్పితే అంతు తేలుస్తామని బెదిరిస్తున్నారు. తప్పుడు కేసులు పెడుతున్నారు. రోజుకు ఒకరిని పోలీసు స్టేషన్‌కు రమ్మని అంటున్నారు. ఒక అధికార యంత్రాంగానికి, అవినీతికి, వారి యొక్క పక్షపాతానికి గురైన. బలైన వారి సంగతి మనవి చేస్తున్నాను. ఇంతవరకు వారికి సహాయం జరగలేదు. ఎర్లపల్లి, కనగాల గ్రామాల్లో బాధితుల మీద తప్పుడు కేసులు పెట్టి జుడిషయల్ ఎంక్వయిరీ ఏది అయితే ఉందో వారు చెప్పకుండా, ఎఫిడవిట్ సాక్ష్యాలు చెప్పకుండా బెదిరిస్తున్నారు. వారందరు మా దగ్గర చెప్పడం జరిగింది. మా సంగతి ఏమిటంటే, జుడిషయల్ ఎంక్వయిరీ లేకపోయినా పర్వాలేదు. ఈ బాధల నుంచి తప్పించాలని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం హామీ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. న్యాయవిచారణ జరిగేంతవరకు యీ బాధితులపై ఇకనైనా తప్పుడు కేసులు ఆపుతారా? హామీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇకపోతే, ఆ రోజున వెళ్లిన డి.కె. సమరసింహారెడ్డి గుంటూరు జిల్లాకు మళ్లి రాలేదు. సహాయ సహకారాలు, పునరావాస కార్యక్రమాలు ఏమయ్యాయో, హామీలు ఏమి అయ్యాయో ఆలోచించాలని కోరుతున్నాను. ఎంతవరకు అమలు జరుపుతారో తెలుపాలి? రిహాబిలిటేషన్ కార్యక్రమాలు చాలా ముఖ్యమైనవి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- పార్టు డిస్కషన్ కాబట్టి, 5 నిముషాల్లో ముగించండి?

డా॥ కె. శివప్రసాద్ : అవినీతి అక్రమాలకు గురైనటు వంటి గుంటూరుకు సంబంధించిన వాస్తవాలను తమ దృష్టికి తెస్తున్నాను. హౌసింగు కాంపెన్‌సేషన్ విషయంలో పూర్తిగా నష్టపోయినవారికి రు. 5000, సగం నష్టపోయిన వారికి రు. 200, బట్టలు కొనుక్కోవడానికి రు. 5.30 100, గిన్నెలు కొనుక్కోవడానికి రు. 100 ఇస్తారని చెప్పారు. గిన్నెలు కొనుక్కోడానికి సా॥ గాను ఒక్కొక్క సెట్టు రు. 93 అయ్యేది, 4 లక్షల సెట్లు గుంటూరు జిల్లాకు ఇచ్చారు. ఒకొక్క సెట్టు 950 గ్రాములు ఉండే గృహోపకరణాలు ఇస్తామని చెప్పి, చివరకు 650 నుండి 700 గ్రాములు మాత్రమే ఉన్నవి ఇచ్చారు. ఒక్కొక్క సెట్టు మీద రు. 10 కమీషన్. కేవలం రు. 100 విలువ ఇచ్చే గృహోపకరణాలు సమాయం చేసి, వాటి ద్వారా సుమారుగా 40 లక్షల అవినీతి జరిగింది. ఇది విమర్శ కాదు. పేదలకు జరిగిన అన్యాయాన్ని గమనించాలి. వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో నేను వాస్తవాన్ని చెబుతున్నాను.

హౌసింగ్ కాంపెన్‌సేషన్ : కొందరు బడా రాజకీయ నాయకులు వారి పక్కా ఇళ్లు ఏ మాత్రం నష్టం కాకున్నా, డబ్బు తీసుకున్నారు. పశువుల కొట్టాలకు తీసుకున్నారు. వాస్తవంగా

నష్టపడిన వారికి, బాధపడిన వారికి ఏ మాత్రం ఇవ్వలేదని తెలియచేస్తున్నాను. ఈ రకంగా చాలా జరిగాయి. కొన్ని గ్రామాలలో అయితే మండలంలోని పెద్ద నాయకుడు వచ్చి, మా వద్ద 20 మంది సర్పంచులు ఉన్నారు. ఒక్కొక్కరు పేర్లు వ్రాసుకుంటారు. 20 పేర్లు వ్రాసుకోండి అని చెబితే, ఎం.ఆర్.ఓ. వత్తిడికి లొంగి, శాంక్షన్ చెయ్యడం జరిగింది. ఈ రకమైన అక్రమాలు ఎన్నో జరిగాయి. మంత్రులు చెప్పారు. మే నెల 26వ తేదీకి ఈ సహాయ, పునరావాసం ఖర్చు కేవలం రు. 21 కోట్లు. అయితే మే నెల 28 నాటికి కేవలం రెండు రోజులలోనే రు. 76 కోట్లు అయిందన్నారు. రెండు రోజుల్లోనే రు. 55 కోట్లు ఖర్చు చేశారా? ఎక్కడ చేశారు? ఆ వివరాలను ప్రకటిస్తారా? అట్లాగే రైతులకు సహాయం చెయ్యవలసిన అవసరం ఉంది. ఎంతో నష్టపడిన వాడు, బాధపడిన వాడు రైతు. ఈనాడు రైతులకు సహాయం చేసే విషయంలో కొన్ని నిబంధనలు ఏర్పాటు చేశాము. 5 ఎకరాల లోపు మాగాణి, 10 ఎకరాల లోపు మెట్ట ఉన్న వారికే సహాయం చేయాలని ఉంది. అంత కంటే మించి ఉంటే సహాయం అందివ్వరాదని నిర్ణయం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా కూడా ఈ రాష్ట్రంలో చాలా తుఫానులు చూశాము. ఆ రోజున నిబంధనలను ప్రక్కకు పెట్టి, అంతకంటే ఎక్కువ ఆస్తి, పాలం ఉన్నా కూడా, స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు సహాయం చేసిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను. ఒక లక్ష హెక్టార్ల విస్తీర్ణంలో పళ్ల తోటలు. ఆకు తోటలు నష్టపడితే, ఈనాటికీ, వారికి ఇవ్వవలసిన సహాయాన్ని ఇవ్వడం లేదు. చేతి వృత్తుల వారు, చేనేత కార్మికులు రాష్ట్రంలో లక్షలాది మంది ఉంటే, మొన్న తుఫానులో సుమారు 40 వేల మగ్గాలు దెబ్బతిన్నాయి. ఒక్కొక్క మగ్గానికి రు. 400 సహాయం చేస్తామన్నారు. కానీ వాస్తవంగా అందడం లేదు. అంతే కాదు. ప్రకాశం జిల్లాలో రోశయ్య గారు పర్యటనకు వచ్చినప్పుడు ఈపురువారి పాలెంలో ప్రజలు వారిని కలసి, "మాకు సహాయం అందడం లేదు, రు. 100 కూడా మాకు రాలేదు, నడిరోడ్డు మీద బాధపడుతున్నాము. సహాయం అందించాలి. కిలో బియ్యం కూడా అందలేదు. అంటే. "మీ నాయకుడు ఎన్.టి. రామారావు వస్తున్నాడు, ఆయననే అడగండి, ఆయన ఇస్తాడు". అన్న సందర్భం ఉందంటే సిగ్గుచేటు కాదా? దానిలో కూడా రాజకీయాలా? ఇదేమిటి? "మాకు సహాయం చెయ్యవలసింది ప్రభుత్వం కానీ పార్టీలు కాదు ఇదేమిటి ఇట్లా అంటారు?" అని ఒకరు ముందుకు వచ్చి అడిగితే, చొక్కా పట్టి, అతడిని అరెస్టు చేసి, పోలీసులు వ్యాన్‌లో ఎక్కిస్తే, అక్కడున్న వంద మంది, "తీసుకువెడితే మమ్మల్ని కూడా తీసుకువెళ్లండి, లేదా అతడిని వదలిపెట్టండి" అంటే వదిలేశారు.

అట్లాగే ఇసుక మేటలు వేసిన భూములలో జిప్సం వేస్తామని అన్నారే కానీ ట్రాన్స్‌పోర్ట్ ఇబ్బందులో లేక ట్రాన్స్‌పోర్టులో జరిగిన అవకతవకల వలనో కానీ ఈనాటికీ ఆ పని చెయ్యలేదు. రైతుల నుండి రంగు వెలసిన ధాన్యం, తేమతో కూడిన ధాన్యం రైస్‌ఫెడ్ ద్వారా కొనిపిస్తామన్నారు. సివిల్ సప్లయిస్ ద్వారా ఏర్పాటు చేసిన కేంద్రాలు ఆ ధాన్యాన్ని సరిగ్గా కొనలేదు. ఉదాహరణకు వెస్ట్ గోదావరి జిల్లాలోనే 1,60,000 టన్నులు తడిసిన ధాన్యం ఉంటే - 18 శాతం 20 శాతం మాయిశ్చర్ ఉన్నా ఎలవ్ చేస్తామని చెప్పి, రంగు మారిన ధాన్యం అయితే 5 శాతం నుండి, 5 శాతం. 10 శాతం. 15 శాతం వరకూ ఉన్నా తీసుకుంటామని అన్నారు కానీ కొన్నది కేవలం 20 వేల టన్నులు మాత్రమే. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు కొనుగోలు కేంద్రాలు తెరిస్తే, వారికి కావలసిన ఖాళీ గోతాలు కూడా ఇవ్వడానికి సహకరించకపోవడంతో కొనవలసిన ధాన్యం కొనలేకపోయారు.

పబ్లిక్ హెల్త్ : ఎన్నో లక్షల పశువులు మృతి చెందాయి. చనిపోయిన పశువులను దహనం చేయడానికి, ఖననం చెయ్యడానికి ప్రభుత్వ యంత్రాంగం ముందుకు రాలేదు. గ్రామ సర్పంచులు కానీ గ్రామాలలో గల అధికారులు కానీ వాటిని తగలబెట్టడానికి కావలసిన నిధులు ఉపయోగించవచ్చునని, లెక్కలు చూపితే అంగీకరించడం జరుగుతుందని చెప్పారు. అయితే సర్వీస్ ఆర్గనైజేషన్స్ - సంత్ నిరంకారీ సత్‌సంఘ్, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, రామకృష్ణ మిషన్ వారు సహాయం చేశారు. దురదృష్టవశాత్తు, ఆ రకంగా ఖననం చేసినవి, ఆ రకంగా దహనం చేసినవి లెక్కకు తీసుకుని, బిల్లులు అధికారులు, గ్రామ సర్పంచులు వేసుకున్నారు అని మీ దృష్టికి తెస్తున్నాను. తుఫాను బాధితులకి సహాయం కోసం క్రికెట్ మ్యాచ్ ఏర్పాటు చేశారు. దానిలో రు. 1 కోటి వసూలయిందన్నారు. అయితే దానిలో ఎన్నో లక్షలు దుర్వినియోగం అయిందని అనుకుంటున్నారు. ఇచ్చిన టికెట్స్‌కు కౌంటర్ ఫాయిల్స్ లేవని, సీరియల్ నెంబరు లేదని వాస్తవంగా రుజువయింది. దీని వల్ల ప్రతి ఒక్కరికీ అనుమానంగా ఉంది. ఏ అవకతవకలూ జరగలేదని ప్రభుత్వం నిరూపించుకోవాలి. ప్రతి జిల్లా కేంద్రంలో టి.టి.డి.లో, పాత తాలూకా కేంద్రాలలో కూడా హుండీలను ఏర్పాటు చేశారు. అది ప్రభుత్వ స్థాయిని దిగజార్చేట్లుగా ఉంది. వారు ఏర్పాటు చేసిన హుండీలలో, కొన్నిటిలో ఒక్క రూపాయి కూడా లేని పరిస్థితి ఉంది. ఈ రకంగా ప్రజల చేత తిరస్కరించబడింది. ప్రజల నమ్మకాన్ని పోగొట్టుకుంది. హుండీలో వేస్తే బాధితులకు అందదు అనే అనుమానంతో ఎవరూ వెయ్యలేదని మనవి చేస్తున్నాను. ఎక్కడ వీరు దిగమింగుతారో అని వెయ్యలేదు. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కాంగ్రెస్ కార్యకర్తలను టీమ్స్‌గా ఒక్కొక్క జిల్లాకు పంపింది. ఆ టీములు ఒక్కసారికి మించి ఏ జిల్లాను కూడా సందర్శించలేదు. తుఫాను బాధితుల వద్దకు వెళ్ళి, మేము ఫలానా వారము, మీ ఇబ్బందులేమిటి, అని అడిగే ధైర్యం పాలకపక్షానికి ఈనాడు లేదు. ఒక్క విషయం మీ దృష్టికి తెస్తాను. దాచేపల్లి మండలం - గుంటూరు జిల్లాలో రామాపురం అనే గ్రామంలో నక్సలైట్స్ ఒక ప్రజాసదస్సును నిర్వహించి, అక్కడుండే బాధితులను కనుక్కుని, వారికి సహాయం చేయాలని నిర్ణయించారు. పెద్ద సంఖ్యలో వందలాది మంది ప్రజలు ఆ సదస్సు వచ్చారు. బాధితులను కనుక్కుని సంబంధిత అధికారులు పిలిచి, తప్పులు వారితో ఒప్పించి, వారికి సహాయం చేయించడం జరిగింది. జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి, ఈ రకంగా వదిలితే, ఈ నక్సలైట్స్ ప్రజాభిమానాన్ని పొందుతారు. వివిధ గ్రామాలలో కూడా ప్రజాసదస్సులు ఏర్పాటు చేస్తారు అనే ఉద్దేశంతో వెంటనే జిల్లా యంత్రాంగం కూడా అదే రామాపురం గ్రామంలో ఒక ప్రజా సదస్సును, నాలుగు రోజుల తరువాత ఏర్పాటు చేసింది. కేవలం ఆ సదస్సుకు 100, 150 మంది కూడా రాలేదు. వచ్చిన వారు 'మా ఇంటికి కరెంటు లేదు, రోడ్డు లేదు' అని అడిగితే, దీనికి చాలా నిబంధనలున్నాయి, ప్రభుత్వానికి ఇబ్బందులున్నాయి అని చెప్పారే కానీ ఒక్క కోరిక కూడా తీర్చలేకపోయారు. సహజమే. ప్రజలకు ఇబ్బందులు ఉంటాయి. దురదృష్టం ఏమంటే ఆ సందర్భంగా ప్రజాసదస్సుకు నాయకత్వం వహించిన, అధికార యంత్రాంగానికి నాయకత్వం వహించిన ఆర్.డి.వో. వద్దకు ఒకరు వచ్చి, 'తుఫానులో ఇల్లు పూర్తిగా పోయింది, ఆరు నెలల నుంచీ తిరుగుతున్నా చేయలేదు" 'అంటే ఇప్పుడు కాదు, ఈసారి తుఫాను వస్తే, అప్పుడు చూద్దాము' అంటే ఏమనుకోవాలి? లక్షలు కొల్లగొట్టిన ఆ ఆర్.డి.వో. ప్రజల బాధలను

చులకనగా చూడబట్టే ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చిందని గమనించాలి. ఈ రాష్ట్రంలో తీవ్రవాదులు, నక్సలైట్స్ ప్రజాభిమానం పొందుతున్నారంటే, భౌగోళిక స్వరూపంతో పాటు, అధికారులు, యంత్రాంగం ఎక్కడ ప్రజలను బాధిస్తే అక్కడ తప్ప, నక్సలైట్స్ ప్రజల అభిమానాన్ని పొందలేక పోతున్నారు. మీకు మనవి చేస్తున్నాను. ఇలాంటి అధికారి, ఇలాంటి
5.40 ఆర్.డి.ఓ. ప్రజలలో ఉన్నంత కాలం నక్సలైట్లు ఇంకా ప్రజాభిమానం పొందులారు.
సా॥ దానికి ఉదాహరణ ఈ రామాపురం. ఆ తరువాత పిడుగురాళ్ల మండలంలో జూలకల్లులో ప్రజా సదస్సులు ఏర్పాటు చేసారు. ఈ రకంగా ప్రజా సదస్సులు ఏర్పాటు చేస్తున్నారంటే, ఇలాంటి అధికారుల మీద చర్యలు తీసుకోకపోతే, ప్రజల యొక్క బాధలు తీరవు.

(బెల్)

ఒక్క ఇంపార్టెంటు ఐటం. దీనిలో సైక్లోన్ అండ్ వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ అన్నారు. సైక్లోన్‌తో నేను ముగిస్తాను. మన రాష్ట్రం ఈ రకంగా తుఫానుకు బాధపడడం మొదటిసారి కాదు. బహుశా చివరిసారి కూడా కాబోదు. ఎందుకంటే మనకున్న పరిస్థితులు అలాంటివి. మనకున్న కోస్తా తీరం అట్లాంటిది. బంగాళాఖాతంలో కూడా ఎప్పుడూ తుఫాను వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి నేను మీకు మనవి చేసేదమంటే - శాశ్వత ప్రాతిపదిక మీద పునరావాస కార్యక్రమాలను అక్కడున్న పరిస్థితులను పరిశీలించి చేపట్టినట్లయితే ఈ తుఫాను తగ్గించడానికి కానీ, తుఫాను వల్ల వచ్చే నష్టాన్ని తగ్గించడానికి దీనికి వరల్డ్ బ్యాంకు వారు ఆర్థిక సహాయం చేయడానికి రావడం అన్నది చాలా ముదావహం. 'తాడి చెట్టు ఎందుకు ఎక్కావురా చిన్నా అంటే దూడ గడ్డి కోసుకు రావడం కోసం" అన్నట్లుగా చెన్నారెడ్డి గారు అమెరికా వైద్యం కోసం వెళితే అక్కడ ప్రపంచ బ్యాంకు వారు సహాయం చేయడానికి ముందుకు వస్తున్నట్లు తెలిసింది. మీకు మనవి చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం తుఫాను వల్ల జరిగిన నష్టానికి ఈ రాష్ట్రంలో తుఫాను నిరోధక కార్యక్రమాలను ఇప్పటివరకూ కూడా ఒక ప్రాతిపదిక కానీ, నివేదిక కానీ ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం ఈ వరల్డ్ బ్యాంకును రిక్వెస్టు చేయడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన నష్టాన్ని జరగకుండా ఆపగలిగే కార్యక్రమాలను చేపట్టవలసిందిగా కేంద్ర ప్రభుత్వం వరల్డ్ బ్యాంకు వారిని అడిగితే, వాళ్లు ముందుకు వచ్చి మేము సహాయం చేస్తాము అని ముందుకు వస్తే - అమెరికా వెళ్లిన చెన్నారెడ్డి గారికి నిజంగా దూడ గడ్డే దొరికింది. అక్కడి వాళ్లు నివేదికను అడిగిన తరువాత, చర్చల తరువాత సుమారు రు. 750 కోట్లు సహాయం చేయడానికి అంగీకరించారు. చాలా అదృష్టం. మనకు చాలా శుభసూచకం, కూడా అని మనవి చేస్తున్నాను. అయితే ఈ రు. 750 కోట్లు దేని మీద ఖర్చు చేస్తున్నారు. మాకు ఇచ్చిన నోట్సులో ఈ డబ్బును తుఫాను షెల్టర్లకూ, ఇరిగేషన్ స్కీమ్సుకూ, అలాగే డ్రైనేజ్ కెనాల్స్ బాగు కోసం, మైనర్ ఇరిగేషన్, రోడ్ల కోసం బిల్డింగ్స్ కోసం, బ్రిడ్జీల కోసం ఖర్చు పెడుతున్నామన్నారు. నిజమయిన అవసరాలే ఇవన్నీకూడా. అయితే నేను మనవి చేసేది ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం ఈ ఇబ్బంది రు. 750 కోట్లనూ వివిధ శాఖల క్రింద ఖర్చు చేయాలని నిర్ణయం జరిగింది. అయితే ఖర్చు పెట్టే డబ్బుని వివిధ శాఖలకు ఎలోకేట్ చేయాలి.

అప్పగించాలి. కానీ దీనికి ఒక ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఏమిటి? కేంద్ర ప్రభుత్వం ఈ తుఫాను సందర్భంగా లక్ష ఇళ్లను రాష్ట్రానికి ప్రత్యేకంగా మంజూరు చేసింది. దీనిని హడ్‌కోకు ఇచ్చింది. రు. 750 కోట్లను వివిధ శాఖలకు ఇవ్వకుండా సెల్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఏమిటి? కేంద్ర ప్రభుత్వం లక్ష ఇళ్లను కట్టిస్తాను అని దానికి సంబంధించిన శాఖకు ఇచ్చింది. అదే విధంగా వరల్డ్ బ్యాంక్ ఎయిడ్‌ని కూడా వివిధ శాఖల పద్దుల క్రింద కేటాయించి, వివిధ శాఖల ద్వారా అమలుపరచాలి కానీ దానికి ప్రత్యేకంగా ఒక మంత్రిగారూ, ఒక ప్రత్యేక సెక్రటరీ గారూ ఎందుకు? అధ్యక్షా, తమరు ఒక విషయం గమనించాలి. ఎన్ని కోట్ల రూపాయలు దుర్వినియోగం జరగబోతోందో? ఈ రు. 750 కోట్లు బ్లాక్ లిస్టెడ్, కరప్టెడ్, రీకన్‌స్ట్రక్ట్ చేసిన కంట్రాక్టర్‌కు గ్లోబల్ టెండర్సుతో, నేషనల్ టెండర్సు పిలవకుండా నామినేషన్స్ మీద కోట్లాది రూపాయల కంట్రాక్టును ఇస్తున్నారంటే కమీషన్ కోసమేనని మనవి చేస్తున్నాను. దీనిని దేశం క్షమించదు. ప్రజలు క్షమించరు. ఈ రాష్ట్రం బాగు పడాలనే ఉద్దేశంతో తుఫాను ప్రాంతాలు అభివృద్ధి చెందేలా, మళ్లీ తుఫాను వస్తే నష్టం జరగకుండా కాపాడదామనే ఉద్దేశంతో ఒక బాధ తోటి మనకు సంబంధించని వరల్డ్ బ్యాంకు ముందుకు వస్తే, వారు ఇచ్చిన సహాయాన్ని కూడా చేతిలో ఉంచుకుంటే శవాల మీద పేలాలు ఏరుకుని తినాలీ అన్నట్లుగా, బాధ్యత కలిగిన ప్రభుత్వం, పాలనా యంత్రాంగం చేయవలసిన కార్యక్రమం కాదు. ఈ రు. 750 కోట్లూ వారి స్వార్థానికి ఇచ్చి, వారి కమీషన్ కోసం వాళ్లు ఎన్నుకున్న కంట్రాక్టర్‌కు, అవినీతిపరుడైన కంట్రాక్టర్‌కు అప్పచెబితే ప్రజలు క్షమించరు. ఉద్యమం చేస్తారని మనవి చేసుకుంటున్నాను. ఇప్పటికీ గౌరవ ముఖ్యమంత్రి చెన్నారెడ్డి గారు చాలా భోజన ప్రియులే. అందరికీ తెలుసు. తినడం ఈనాటికయినా తగ్గించుకుని రాష్ట్రాభివృద్ధి కోసం మేలు కోసం వచ్చిన ఫండ్స్‌ను కానీ, ఇచ్చిన కార్యక్రమాలను కానీ, కేంద్ర ప్రభుత్వం నుంచీ కానీ, వరల్డ్ బ్యాంకు నుంచీ కానీ వచ్చిన నిధులను సక్రమంగా ప్రజలకు ఖర్చు పెట్టి, ప్రజావసరాలకు ఖర్చు పెట్టి మా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రజల కోసం పాటుపడే వారు అన్న మంచి పేరు సంపాదించుకోమని కోరుకుంటున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందులకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు :- అధ్యక్షా, ఆంధ్ర దేశానికి బాధాకరమయినటువంటి పరిస్థితులలో తుఫాను మే నెలలో సంభవించి ఆంధ్రదేశం యొక్క ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసిన సంగతి మన అందరికి తెలుసు. ఈ హౌసులో పార్టీ విభేదాలు లేకుండా జరిగిన నష్టాన్ని గురించి అందరికీ సానుభూతిని తెలియజేయడంలో కానీ లేక పునరావాసం కల్పించడంలో కానీ మనం అంతా ఏకాభిప్రాయంతో ముందుకు పోవలసిన అవసరం ఉంది. నా కంటే ముందు మాట్లాన శివ ప్రసాద రావు గారు చాలా వివరాలు చెప్పారు. నేనూ అదే వివరాలలోకి వెళ్లవలసిన అవసరం లేదు. సుమారుగా 1000 మైళ్ల తీర ప్రాంతం ఉంది. 9 కోస్టల్ జిల్లాల్లో ప్రక్కనే ఉన్న ఖమ్మం జిల్లా ఈ 10 జిల్లాలూ తుఫాను తాకిడికి దెబ్బ తిన్నాయి. దాదాపు 1000 మంది చనిపోయారు. 80 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. రు. 2200 కోట్లకు పైగా ప్రభుత్వం నష్టాన్ని అంచనా వేసింది. 14 లక్షల ఇళ్లు కూలిపోయాయి. అలాగే పశువులూ, కోళ్లూ ఇతర పరిశ్రమలు అన్నీ కూడా నష్టపోయిన సంగతి మన అందరికి తెలుసు. మీరూ ఆ ప్రాంతానికి సంబంధించిన వారే

అధ్యక్షా. ఏ ప్రాంతం వారయినా అన్ని పార్టీల నాయకులూ కూడా తుపాను చచ్చిపోయిన తరువాత అయా ప్రాంతాలకు వెళ్లి ఆ ప్రజలను పరామర్శించడానికి మనం ప్రయత్నం చేసాము. ఎక్కువ టైం తీసుకోకుండా దానిని 4 భాగాలుగా చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. ఒకటి. రెస్క్యూ - రెస్క్యూకు సంబంధించినంతవరకూ ప్రభుత్వం కొంత అలర్టినెస్ కనిపించింది. డెఫినెట్‌గా ఇంతకంటే ఎక్కువ నష్టాలు జరగకుండా, ప్రాణనష్టాలు జరగకుండా ప్రజలను వార్న్ చేయడంలో, సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో కృషి చేసింది. సైన్స్ కూడా అభివృద్ధి అయింది 1977 కి 1990 కీ. నో డౌట్. 1977 నాటికీ 1990 నాటికీ ఆ తేడా ఉంది. అయినా సరే ప్రభుత్వం తరపున రెస్క్యూ ఆపరేషన్ టీమ్స్ ఏర్పాటు చేసింది. ఆ టీమ్స్‌ను ఏర్పాటు చేసినందుకు మనం ప్రభుత్వాన్ని అభినందించవలసిందే. మా పార్టీ తరపున అటువంటి అభిప్రాయాన్నే కలిగి ఉంది. పోతే రిలీఫ్‌కు సంబంధించి మనకు ఉన్న వనరులు పరిమితమయినవి. అయినా రిలీఫ్ విషయంలో వెనుకటిలో సైక్లోన్ వస్తే ఏ ప్రాతిపదిక మీద, రిలీఫ్ ఇచ్చారో ఆ ప్రాతిపదిక మీదనే ఇస్తున్నారు. రిలీఫ్ ఇవ్వడం కోసం అన్ని పార్టీల వారూ ప్రభుత్వ పక్షాన్ని, ముఖ్యమంత్రి గారినీ అర్దించవలసి వస్తోంది. నిజంగా జరిగిన నష్టానికి మనం ఇచ్చిన తాత్కాలిక రిలీఫ్ ఏమీ సరిపోదు. ఉదాహరణకు - పూర్తిగా ఇళ్లు పడిపోయిన వాళ్లకు రు. 500 లు ఇచ్చాము. నాకు తెలిసిన మేరకు రు. 500 లు అందులో మట్టి ఇళ్లు పడిపోతే పడిపోయిన ఇంటిని లేపడానికి ఆ రు. 500 లు చాలవు. పార్షియల్లీ డ్యామేజ్ ఇళ్లకు రు. 200 లు ఒక మూలకు రావు. నేను ఆ సమయంలో గుంటూరు జిల్లా వచ్చినప్పుడు మంగళగిరి ఇంకా ఆ ప్రాంతాలు చూసాను. అక్కడ తాటాకు రు. 2.50 లు అమ్మింది. రిపేర్లకు రు. 200 లు చాలవు. ఏ రకంగా చూసినా సరే పడిపోయిన ఇళ్లు కానీ, లేక ఆ సమయంలో 15, 20 రోజులు పని కూడా లేకుండా పోయింది. బహుశా నెల కూడా పని లేకుండా ఉండి ఉండవచ్చు. మనం ఇచ్చిన 20 కిలోల బియ్యం, రెండు లీటర్ల కిరోసిన్ ఇటువంటివి సరిపోతాయని మనం ఎవరమూ భావించవలసిన అవసరం లేదు. అటువంటి అభిప్రాయానికి రావలసిన అవసరం కూడా లేదు. సరిపోలేదు. చాలా చోట్ల ప్రజల హాహాకారాలు విన్నాము. రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. వ్యవసాయ కార్మికులకు పని లేకుండా పోయింది. పట్టణాలలో నివసించే పేద వర్గాలూ, మురికి వాడలలో నివసించే వాళ్లూ చాలా ఇబ్బంది పడ్డారు. అయితే రిలీఫ్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం మేము 9వ ఫైనాన్స్ కమీషన్ దాని ప్రకారం ఉన్న మొత్తం ఒకసారి ఇస్తామని చెప్పారు. ఇట్స్ గుడ్. రాష్ట్ర ప్రభుత్వం కూడా దానికి తోడు ఇంతకు ముందు ఏదో అదనంగా పెట్టామని అన్నారు. దే ఆర్ కమింగ్ అవుట్ విత్ హండ్రెడ్ కోర్స్ ఆఫ్ రూపీస్. అక్కడ 14 కోట్లూ జత చేసి మేము రిలీఫ్ ఆపరేషన్స్‌కు ఖర్చు పెట్టామని వారు చెప్పారు. దట్స్ గుడ్. దానిలో మనకు ఏమీ లేదు. రిలీఫ్ ఆపరేషన్సు ప్రజల యొక్క ఆశయాలకు అనుగుణంగా లేదు అన్న విషయం పరిగణనలోకి తీసుకోవాలి. అందుకని అనేక ప్రాంతాలలో ఈ రిలీఫ్ అందుకోవడంలో గొడవలు జరగడం లేకపోతే కొంతమంది కావాలని లబ్ధి పొందాలని కూడా ప్రయత్నం చేసి ఉండవచ్చు. కొన్ని చోట్ల గొడవలు జరిగాయి. మినిమమ్ తీసుకోవలసిన అవసరం ఉంది. గుంటూరు జిల్లాలో కొన్ని చోట్ల గొడవలు జరిగాయి. ఇందాక శివప్రసాదరావు గారు చెప్పినట్లు కనగాల, అప్పికట్ల, అంబాపురంలో ఫైరింగ్స్ జరిగాయి.

లాఠీఛార్జీలు జరిగాయి. ఇవన్నీ గత కాలపు సేతు బంధనంలా మనం పోస్టుమార్టం చేస్తున్నాము.
5-50 వాటి మీద జుడీషియల్ ఎంక్వయిరీ పెట్టమన్నారు. అయినా ఎవరు పట్టించుకునే
సా॥ పరిస్థితి లేదు. సరే వదిలి పెట్టండి. కానీ మనకు సంబంధించినంత వరకు ఈ రిలీఫ్ సరిగా యివ్వడం లేదు. ప్రజల కనీస అవసరాలకు అందుబాటులో లేవనే విషయాన్ని మనం పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం వున్నది. ఇకపోతే ఆ సందర్భంగా డ్యామేజ్ అయిన ప్యాడీ, ఇతర పండ్ల తోటలకు ఎంత రిలీఫ్ ఇచ్చారనేది మనందరికీ ఆర్భం అయింది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ఈ ప్యాడీని కొనుగోలు చేయిస్తామని సెంట్రల్ గవర్నమెంట్ చెప్పింది. చాలా చోట్ల కంటి తుడుపుగానే జరిగింది. నష్టం చాలా పెద్ద ఎత్తున జరిగితే వారు 10 శాతం అయినా ఇచ్చిన పాపాన పోలేదు. అందుచేత రైతులు తడిసిపోయిన ధాన్యాన్ని రు. 60 లకు రు. 50 లకు అలా నికృష్టంగా అమ్ముకోవలసి వచ్చింది. ముఖ్యంగా బాపట్ల తాలూకాలో, దివిసీమ ప్రాంతంలో ఖరీఫ్, రబీ పంటలు రెండూ కూడా ఒకేసారి నూర్చుకొనే అలవాటు ఉన్నది. కుప్పల మీద వున్నవి, స్టాండింగ్ క్రాప్ రెండు పంటలు కొట్టుకొని పోయాయి. దానికి ఏమయినా పర్మనెంట్ మెజర్స్ చూడవలసిన అవసరం ఉన్నది. ఈ రిలీఫ్ అనేది 100 కోట్ల రూపాయలకు పైగా ఇచ్చారనే అభిప్రాయం వున్నది. కానీ ఇందులో కూడా వివక్షతే. ఏబుల్ బాడీ పర్సన్స్ చనిపోతే రు. 5 వేలు, 15 సంవత్సరాలకు లోపు లేకపోతే 60 సంవత్సరాలకు పైబడి పనిచేయలేని వాళ్లు అయితే రు. 2 వేలు అని వివక్షత చూపెట్టారు. మేమందరం అల్‌పార్టీ మీటింగ్‌లో అడిగాము. ప్రాణమంటే ప్రాణమే. మనిషి చనిపోయిన తరువాత రు. 5 వేలు, రు. 2 వేలు, అని విలువ కట్టడమనే దానిలో ఈ వ్యత్యాసం వుండకూడదు అని ఆనాడు చెప్పాము. సరే దేవిలాల్‌గారు ఏదో ఇస్తామంటున్నారు. మొదటి చెక్, రెండవ చెక్ వచ్చిందని చెప్పారు. ఇప్పుడు అది ఏదీ గాకుండా బ్యాంక్ అని పెట్టారు. ఇప్పుడు అదనంగా డబ్బు ఇస్తారని నేను అనుకోను. కనీసం వచ్చిన దానిని ఏ మేరకు అయితే అదనంగా పంచిపెట్టడానికి అవకాశం వున్నదో ఆ మేరకు సహాయం చేయడమే న్యాయ సమ్మతంగా కనిపిస్తున్నది. దేవీలాల్‌గారు పంపించిన డబ్బును మరల వెనక్కు పంపించేది, ఇంకో కాతా క్రింద జమ కట్టేది లేదు గదా? 10 వేల రూపాయల చొప్పున నష్ట పరిహారాన్ని చనిపోయిన కుటుంబాలకు ఇస్తే మంచిదని నా అభిప్రాయం. 20 కేజీల బియ్యం, కిరోసిన్, లేకపోతే పార్షియల్‌గా డ్యామేజ్ అయిన దానికి రు. 500, రు. 250 లు అని ఎప్పుడో తయారుచేసిన దానిని మార్చవలసిన అవసరం ఉన్నది. ఇంకా అదనంగా ఈ రిలీఫ్‌ను పెంచవలసిన అవసరం వున్నది. భవిష్యత్తులో కూడా అనేక సైక్లోన్స్‌ను ఎదుర్కోవాలి కాబట్టి సైక్లోన్ కోడ్‌లో కూడా మార్పులు, చేర్పులు చేసి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. ఇక రీహేబిలిటేషన్ విషయంలో నష్ట పరిహారం ఇస్తున్నాము. కానీ బ్యాంక్స్ ద్వారా అదనంగా రుణాలు యివ్వడం, ఏదయినా షెడ్స్ కానీ, కోళ్ల పరిశ్రమలు కానీ, లేకపోతే ఎక్కడయినా క్రాప్ ఇన్సూర్ చేసి వుంటే వాటికి క్రాప్ లోన్స్ యివ్వడంలో కానీ కొంచెము లిబరల్‌గా చూడమని కూడా అడిగాము. క్రొత్త పంటలకు అప్పులు యివ్వవలసిన అవసరం వున్నది. ఈ రీహేబిలిటేషన్‌కు సంబంధించి నాకు తెలిసిన మేరకు కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపించామని అన్నారు. కేంద్ర బృందాలు వచ్చాయని అన్నారు. కేంద్రం తోటి కోఆపరేషన్ వుందని, ఆశాజనకంగా వుందని అన్నారు. మరి అదనంగా

ఏమి సంపాదించారో నాకు తెలియదు కానీ, రీహేబిలిటేషన్ విషయంలో మాత్రం నాకు తెలిసిన మేరకు రైతాంగం చాలా ఇబ్బందులు పడ్డారు. అలాగే వ్యవసాయ కూలీ ...డి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అందుచేత రీహేబిలిటేషన్‌కు సంబంధించినంత వరకు మన ... త్వం సరైన అదునులో సరైన చర్యలు తీసుకున్నారని నేను ఊహించడం లేదు. ఇకపోతే పర్మనెంట్ మెజర్స్ తీసుకోవాలి. ఇప్పుడు ఎవరు ఏమనుకున్నా దీనికి సంబంధించే ఆలోచించాలి. మన ముఖ్యమంత్రిగారు ఏ పని మీద అమెరికా వెళ్లినా సరే నాకు సంబంధించినంత వరకు, మా పార్టీకి సంబంధించినంత వరకు (ఆయన వైద్య సహాయానికి వెళ్లినా సరే) ప్రపంచ బ్యాంక్ తోటి మాట్లాడి రు. 700 కోట్లకు పైగా ఆంధ్రదేశానికి ఈ పునరావాస సౌకర్యాల కోసం డబ్బులు శాంక్షన్ చేయించుకొని తీసుకువచ్చారు అని చెబుతున్నారు - ఇంకా డబ్బులు రాకపోయినా వస్తుందని చెబుతున్నారు - నేను అభినందిస్తున్నాను. రీజన్ ఏమయినా, ఆయన పర్‌పస్ ఆఫ్ విజిట్ ఏదని ఇవాళ నేను చెప్పడానికి సిద్ధంగా లేను. వైద్యం చేయించుకోవడం తప్పు కాదు. ఏ కారణం వల్ల అయితే నేమి అక్కడ వుండి ప్రపంచ బ్యాంక్ తోటి మాట్లాడి ఇలాంటి సౌకర్యం కలుగజేయడానికి ప్రయత్నించినందుకు మనం అభినందించాల్సిందే. కానీ దానికి సంబంధించి మనకు ఇప్పుడు మీమాంస ఎదురవుతున్నది. ఆర్థిక మంత్రి గారు ఇక్కడ లేరు. మన రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితి ఏమిటి అనేది కొద్దిగా ఆలోచన చేయాలి. ఇప్పుడు వారు ఏమి ఇవ్వదలచుకున్నా మూడు సంవత్సరాలలో ఇస్తామని చెప్పారు. బహుశా సంవత్సరానికి రు. 200 కోట్లకు పైగా ఇస్తారు. ఇందులో 30 శాతం మనం మ్యాచింగ్ గ్రాంట్ యివ్వాలి. అంటే 60 కోట్ల రూపాయలో, 65 కోట్ల రూపాయలో రాష్ట్ర ప్రభుత్వం దానికి జమ చేస్తే తప్ప వరల్డ్ బ్యాంక్ లోన్ రాదు. దాని గురించి ఏమి ఆలోచిస్తున్నారు? అక్కడ వస్తుంది, వస్తుందని అంటున్నారు. ఇంతకు ముందు శ్రీరాంసాగర్‌కు, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్‌కు వరల్డ్ బ్యాంక్ ఫండ్స్ ఖర్చు చేయలేదని వరల్డ్ బ్యాంక్ చెప్పినట్లు పత్రికల ద్వారా మనకు అర్థం అవుతున్నది. రేపు తుపాను పర్మనెంట్ రిలీఫ్ కోసం ఈ 715 కోట్లో, 720 కోట్లు రూపాయలో వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ ఇస్తామంటున్నారు. ఆ వరల్డ్ బ్యాంక్‌లో మన వాటాగా పెట్టవలసినది 120 కోట్లు అయినా లేకపోతే మనం యివ్వవలసిన మ్యాచింగ్ గ్రాంట్ సంవత్సరానికి 60 కోట్లు ఎలా పెడతారనేది ఈ ప్రభుత్వం తరపున మాకు ఇచ్చిన నోట్‌లో కనిపించడం లేదు. ఎక్కడి నుంచి తీసుకువస్తారని ప్రతిపాదన పెట్టారు? మన నోట్‌లో లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- నోటులో లేకపోతే నోటి ద్వారా వస్తుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు :- మంచిదండీ. సంతోషం. ఆర్థికశాఖ మంత్రి గారు నా దగ్గర ఏమి లేదని బైట అన్నారు. సమరసింహారెడ్డిగారు ఏమన్నా కలెక్ట్ చేసి ఇస్తే నేను సంతోషిస్తాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- అధ్యక్షా, బైట చెప్పే దానికి సభలో చెప్పే దానికి బేధమే వుంటుంది. సభలో చెబితే కరెక్ట్‌గానే చెబుతాము.

శ్రీ పి. నాగేశ్వరరావు :- బైటనే నిజం చెబుతారు. సభలోనే అప్పుడప్పుడు త్రోసి వేసి చూస్తాం, చేస్తాం అని మాటలు దొర్లిస్తున్నారనేది నా అభిప్రాయం. అయినా సరే చైర్‌కు గౌరవం యివ్వాలి. పర్మనెంట్ రిలీఫ్‌కు సంబంధించి వరల్డ్ బ్యాంక్‌లోను సద్వినియోగం చేసుకోవాలి.

పక్కా ఇండ్లు కట్టించాలి. ఎందుకంటే ప్రతిసారి తుఫానులో దెబ్బతిన్న ప్రాంతాలలో ఇండ్ల నిమిత్తం నష్టపరిహారం ఇస్తున్నది కొన్ని కోట్ల రూపాయలు అవుతాయి. ఇప్పుడు కూడా రు. 40 కోట్లకు పైగా ఇండ్లకు నష్ట పరిహారం ఇచ్చామని చెబుతున్నారు. 3, 4 సంవత్సరాల నుంచి వరుసగా ప్రతి సంవత్సరం తుఫానులు వస్తూ ఉన్నాయి. సంవత్సరానికి ప్రతిసారి 40 కోట్ల రూపాయలు ఇచ్చేదాని కంటే పర్మనెంట్ రిలీఫ్ తోటి ఏటా 50 వేల ఇండ్లు కడతారా, 60 వేల ఇండ్లు కడతారా? పర్మనెంట్ ఇండ్లు కట్టడం కోసం ఏదయినా ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నది. ఆల్‌రడీ ముఖ్యమంత్రి గారు ప్రామిస్ చేశారు. ఆ ప్రామిస్‌ను నిలబెట్టుకోవడం కోసం దానికి డబ్బు ఎక్కడి నుంచి తేవాలనేది బాధ్యతతో ఆలోచన చేయాలి. ఈ కృష్ణా, గోదావరీ, పెన్నార్ తీర ప్రాంతాలలో దాదాపు 10 లక్షల 6 వేల హెక్టార్ల ఆయకట్టు వున్నది. ఈ డ్రైనేజ్ అంతా కూడా మనం బాగు చేయవలసిన అవసరం ఉన్నది. ఈ నెట్‌వర్క్ ఆఫ్ డ్రైనేజ్ సిస్టమ్‌కు సంబంధించి దాదాపు 16 వందల 75 కిలోమీటర్ల మేజర్ డ్రైన్స్, అలాగే 17 వందల 25 కిలోమీటర్ల మీడియం డ్రైన్స్, 6 వేల 8 వందల 23 కిలోమీటర్ల మైనర్ డ్రైన్స్ బాగుచేయాలని చెప్పారు. ఇన్ని కిలోమీటర్లు దాదాపు 5, 6 వేల కిలోమీటర్ల మేజర్, మీడియం డ్రైయిన్స్ బాగుచేయాలి. అంటే ఎంత బృహత్తరమైన కార్యక్రమం తీసుకోవలయునో అందరికి తెలుసు. ఎర్రకాలువచ బుడమేరు, పువ్వాడ కాలువ ముంపు, లేకపోతే ఇతర ప్రాంతాలలో జరిగిన నష్టం, తుని పట్టణం వారం, పది రోజులు ఏమి అయినదీ తెలియదు. అలాగే అనకాపల్లి, శ్రీకాకుళం పట్టణాలు ఏమి అయిపోయాయో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. కంట్రోల్‌బూత్ వాళ్లు కూడా తుని పట్టణం మునిగి వుందా, ఏమి అయిపోయింది, ఎంత మంది పోయారనేది కూడా చెప్పలేకపోయారు. అందుకని వాటితో పాటు ఈ డ్రైనేజ్ సిస్టమ్‌ను బాగుచేయడం కోసం తీవ్రమయిన ఆలోచన చేయాలి. ఈ వరల్డ్ బ్యాంక్ ఫండ్స్ నుంచి దానికి ప్రాధాన్యత యివ్వవలసిన అవసరం వున్నది. ఈ సందర్భంగా ఒకటి మనవి చేసి ముగిస్తాను. ఇందులో

6.00 సా॥ పదియవ జిల్లాగా ఖమ్మం జిల్లా యాడ్ అయింది. దాదాపు 30 కోట్ల నష్టం జరిగింది. 40 మంది చనిపోయారు. పది వేల ఇండ్లు పడిపోయాయి. ఎందుకంటే, కోస్టల్ ప్రాంతానికి భద్రాచలం, అశ్వరావుపేట, మధిర ఎడ్జాయినింగ్ ఏరియాస్‌గా వున్నవి. రోడ్లు, బ్రిడ్జీలు పడిపోయినవి. చాలా పెద్ద ఎత్తున నష్టం జరిగింది. ప్యాడి, స్టాండింగ్ క్రాపే గాకుండా కుప్పలు కూడ పోయినవి. మొదట రిలీఫ్ కొరకు ఖమ్మం జిల్లాను కూడ చేర్చి అయిదారు కోట్లు ప్రపంచ బ్యాంకు నుండి వచ్చే రుణములో నుండి అక్కడ కూడ వినియోగిస్తామని చెప్పారు. టు అవర్ సర్‌ప్రైజ్ - మాకు తెలియదు - ఒకవేళ ప్రతిపక్షముల వారి జిల్లా అనుకున్నారేమో, తెలంగాణ ప్రాంతం అనుకున్నారేమో, సీతకన్ను ఎందుకు వేశారో నాకు తెలియదు - విత్ ఆల్ డ్యూ రెస్పెక్ట్స్ - ఎందుకంటే స్టేటు ఓవర్‌హాల్ యింటరెస్టు గురించి మాట్లాడే వారిని నేను - ఖమ్మం నియోజకవర్గము నుండి ఎన్నుకోబడిన వాడిని. ఇంకొక అపోజిషను లీడరు కూడ అదే జిల్లా నుండి వున్నాడు. మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేది - ప్రపంచ బ్యాంకు లోన్ ఎంత వచ్చినా ఆ వాటా ప్రకారము - ఖమ్మం జిల్లాలో జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని - అక్కడ ఖర్చు పెట్టవలసిన అవసరం ఉంది. ప్రపంచ బ్యాంకు తరపున వచ్చేటటువంటి దానిలో, మొదట వేసిన ఎస్టిమేట్సులో ఖమ్మం జిల్లాను కూడ కలిపారు. కొంత రిలీఫ్

యివ్వడానికి ఆలోచన చేశారు. ఇప్పుడు రీ-థింకింగ్ ప్రాసెస్‌లో పడి ఖమ్మం జిల్లాను అందులో నుండి మినహాయిస్తున్నట్లు తెలిసింది. అట్లా విచక్షణ చూపెట్టవద్దు. ఇది, ఆంధ్ర తెలంగాణ ఫీలింగ్సు రావడానికి వీలు లేదు. ఎక్కడైతే నష్టం జరిగిందో, తుఫాను ఎఫెక్ట్ అయిందో దాని గురించి ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. తుఫానులో చనిపోయిన వారికి మనం సంతాపము తెలియజేయవలసిందే. బాధపడుతున్న వారికి సానుభూతి తెలియజేశాము. ఇప్పుడు మనకు కావలసింది రీహాబిలిటేషన్ కార్యక్రమము. కొంత అటూ ఇటూ చేశారు. కాని పర్మనెంట్ మెజర్స్ కొరకు ఆలోచన చేయాలి. సైన్స్ డెవలప్ అవుతున్నది. నేను కొన్ని పత్రికలలో చదివాను. అటువంటి ఐస్ ఏర్పడినప్పుడు తక్కువ ఖర్చుతో ఆ ఐస్‌ను రాకెట్స్ వుపయోగించి పాడవడానికి వీలుందని అంటూన్నారు. సైంటిఫిక్ టెక్నోలాజికల్ రెవల్యూషన్ డెవలప్ అవుతున్నది గాబట్టి అటువంటి తుఫానులు ఏర్పడినప్పుడు ఒకవేళ వాటిని చెదగొట్టడానికి అవకాశం వుంటే యీ 2,200 కోట్ల ఖర్చు అవసరం వుండదు. ఒక వంద కోట్లతో తుఫాను రాకుండా ఏమైనా ఏర్పాటు చేయవచ్చు. దాని గురించి ఆలోచన చేయాలి. అందుకని సైంటిస్టును రిక్వెస్ట్ చేయవలసిన అవసరం వుంది. ఏమైనా పర్మనెంట్ రిలీఫ్ కొరకు ఆలోచన చేయకుండా తాత్కాలికంగా ఏదో కన్నీటి తుడుపుగా తలా ఒక మాట చెప్పి పోవడం వల్ల ఫలితం లేదు. నాకు తెలిసినంతవరకు యీ ప్రపంచ బ్యాంకు రుణాలను ఉపయోగించడముతో పాటు యీ రాష్ట్ర ప్రభుత్వము చాలా చిత్తశుద్ధితో కొత్త రీసోర్స్‌స్‌ను మొబిలైజ్ చేయడానికి ఆలోచన చేయాలి - ఫర్ విచ్ ఆల్ ఆఫ్ అజ్ విల్ కోఆపరేట్ డెఫినెట్లీ - ఏది చేసినా - ఉన్నవారి మీద పన్నులు వేయవలసి వచ్చినా, యింకా ఏదైనా తగ్గించి అదనపు బెనిఫిట్ చేయాలన్నా - 86లో తుఫాను, 87లో తుఫాను, 88లో తుఫాను, యిట్లా తుఫానులు వచ్చి ఏటా 500 కోట్ల నష్టం జరుగుతున్నదని గతములో యిచ్చిన నోటులో చెప్పారు. అందుకని అటువంటి కష్టనష్టాలు వచ్చే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పునరావాస కార్యక్రమాలు కల్పించే దానికి, పర్మనెంట్ మెజర్సు తీసుకునే దానికి ప్రయత్నం చేయాలని కోరుతూ, నాకు యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు :- అధ్యక్షా, మొన్న వచ్చిన తుఫాను సందర్భములో, నిజంగా సూపర్ కంప్యూటర్స్ వచ్చిన తరువాత మీటీరియాలాజికల్ డిపార్టుమెంటు వారు ఎక్యూరేట్ ప్రిడిక్షన్ యివ్వడానికి అవకాశం కలిగింది గాబట్టి గతములో 1977లో దివిసీమలో వచ్చినటువంటి తుఫానులాంటి తుఫాను యివాళ వచ్చినా, ఎక్కువ జన నష్టము లేకుండా సేవ్ చేసుకోవడానికి మంచి అవకాశం కలిగింది. నిజానికి మన ప్రభుత్వ యంత్రాంగమును కూడ ఎంతో చక్కగా గేయిర్‌అప్ చేయడం జరిగింది. ప్రధాన మంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అడ్మినిస్ట్రేటివ్ సెటప్‌ను అంతా కూడ యీ కంటిన్‌జెన్సీని మీట్ అవడానికి ఆయత్తం చేసినందుకు వారిని అభినందిస్తున్నాను. ఈ సందర్భంగా మనకు కావలసింది - ఇటువంటి తుఫానులు వచ్చిన టైములో ఎక్కువగా వుపయోగపడే టెలికమ్యూనికేషన్సు, టిలిఫోన్సు పాడ్టర్ అయిపోయే పరిస్థితి వుంది, గాబట్టి ఆ టైములో మనకు హ్యామ్ రేడియోన్ అలాగే పోలీసు స్టేషన్సులో వుండే వైర్‌లెస్ సెట్స్ ఎంతో వుపయోగపడుతాయి. అయితే చాలా పురాతనమైన సెట్స్ వున్నవి. కాబట్టి కొత్త సెట్స్ పెట్టి పునరుద్ధరించవలసిన అవసరం వుంది. పోతే మొన్న యీ తుఫాను వచ్చిన

సందర్భములో జిల్లాల్లో వుండే యంత్రాంగమంతా, కలక్టర్లతో సహా సిబ్బంది యావత్తు అహోరాత్రులు కృషి చేసి ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను కలుపుకొని బాగా టైమ్లీ యాక్షను తీసుకున్నారు. రీహాబిలిటేషను చేయడములో గాని రీమాబిలిటేట్ చేసిన వారికి కావలసిన సౌకర్యాలు కలగజేయడములో గాని బాగా శ్రద్ధ వహించారు. అటువంటి మాస్ సేల్ ఆపరేషన్సులో కొన్ని చోట్ల కొన్ని పొరపాట్లు తప్పకుండా జరుగుతూ ఉంటాయి. కొన్ని అన్స్కృపలస్ ఎలిమెంట్స్ - ఆఫీషియల్స్‌లో గాని నాన్‌ఆఫీషియల్స్‌లో గాని - వుండడం వల్ల కొన్ని పొరపాట్లు జరుగుతాయి. కాని ఓవర్‌హాల్ పర్‌ఫార్మెన్స్ చూచినప్పుడు మొన్న జరిగిన తుఫాను సందర్భములో ప్రభుత్వ యంత్రాంగం ప్రజల సహకారముతో, రీహాబిలిటేషను విషయం గాని మరొకటి గాని అవి అన్ని మొత్తం మీద బాగా చేశారు అనే ప్రశంసలు అన్ని చోట్ల నుండి వినవచ్చాయి. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడ మనం ఊహించిన దానికన్నా ఎక్కువగా, మ్యాగ్నానిమస్‌గా ప్రవర్తించడం, ముఖ్యంగా ప్రధానమంత్రి వి.పి. సింగ్ గారు స్పందించి టైమ్లీ హెల్ప్ చేసినందుకు మన ఆంధ్రప్రదేశ్ ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తారని మనవి చేస్తున్నాను. అలాగే మొన్న వచ్చినటువంటి తుఫాను టైములో గ్రుడ్డిలో మెల్లలాగా గోదావరి ప్రాంతములో వరదలు లేకపోవడము. ఇక్కడ పడినటు వంటి హెవీ రేన్స్ వల్ల నీరు డ్రేనఫ్ కావడానికి - డ్రేన్స్ అన్ని చోకప్ అయి వున్నప్పటికీ - గోదావరికి వరదలు లేకపోవడము వల్ల - కొంత వీలు ఏర్పడి, కొంత ప్రమాదం తగ్గిందని మనవి చేస్తున్నాను. ఈ తుఫాను వచ్చిన సందర్భములో అనేక రకాలుగా ప్రజలు యిబ్బంది పడడం జరిగింది. ముఖ్యంగా రీహాబిలిటేషను వర్క్సుకు సంబంధించి, ప్రజలకు వీలైనంత వరకు పరిమితులను బట్టి రైస్ సప్లయి చేయడము గాని వండి పెట్టడము గాని లేకపోతే మిల్క్ పాకెట్స్ సప్లయి చేయడం గాని, యిలాంటి కార్యక్రమాలు చేయడం జరిగింది. కొన్నికొన్ని పొరపాట్లు దొర్లినప్పటికీ ఇప్పుడు మనం

6.10 అనుభవం మీద గమనించవలసిన విషయం ఏమిటంటే మనం 20 కిలోల రైసు సా॥ వరకు క్యాంపులోకి తీసుకొని వచ్చినటువంటి ఆ ఎఫెక్టెడ్ వీపులుకు ఇస్తున్నాము. కాని ఆ 20 కిలోల బియ్యం 2, 3 రోజులకు సరిపోతుంది కాని వారు తిరిగి ఇంటికి వెళ్లేప్పటికి ఏ రైతు వారికి పొలంలో పని చెప్పేటటువంటి పరిస్థితి కనిపించడం లేదు. అంతా అయోమయ పరిస్థితులలో ఉన్నప్పుడు పోస్టు సైక్లోన్ ఆపరేషను క్రింద వారికి కొంత బియ్యం సహకారం చేయవలసిన అవసరం ఉంటుంది. ముందుముందు మనం అవిధంగా జాగ్రత్తపడ వలసి ఉంటుందని మనవి చేస్తున్నాను. టోటల్‌గా కొలాప్స్ అయిన హౌసెస్‌కు మనం 500 రూపాయలు ఇస్తున్నాము. అవిధంగా ఇస్తూ ఉండడం వల్ల కొన్ని అన్స్కృప్యులస్ ప్రాక్టీసెస్ ఎక్కువ అయిపోతున్నాయి. రోజురోజుకు ఆఫీషియల్సు మీద, నాన్‌ఆఫీషియల్సు మీద ఒత్తిడులు ఎక్కువ వచ్చివేస్తున్నాయి. మా ఇళ్లు వ్రాయించండి. మా ఇళ్లు వ్రాయించడని. ఒకవేళ ఆఫీసరు వ్రాయకపోయినా, అక్కడున్నటువంటి వీపుల్సు రిప్రజంటేటీవ్ ఇది పోలేదని అన్నా వారిపై తిరుగుబాటు చేసి తప్పుడు వ్రాతలు వ్రాయించేటటువంటి అవకాశాలు ఉంటున్నాయి. ఈ ప్రెషర్స్ తట్టుకోలేక ఆ విధమైన అనుభవం కలుగుతున్నది కనుక దానిని ఓవర్‌కం కావడానికి 500 రూపాయలు రిలీఫ్ క్రింద ఇచ్చేదానికన్నా లైట్ రూఫింగు మెటీరియల్ కోసం మనం రీసెర్చి చేసి ఇచ్చేట్లు ఉంటే బాగుంటుంది. ఎర్‌క్వేక్ ప్రోన్ ఏరియాస్‌లో -

జపాన్‌లాంటి దేశాలలో ఏ విధంగా ఉందో ఆ విధంగా ఈ సైక్లోన్ ఏరియాస్‌లో ఉన్నటువంటి ఇళ్లు ఎక్కడైతే కొలాప్స్ అయినయో వాటి కన్నింటికీ ఒక లైట్ రూఫింగ్ మెటీరియల్ ప్రొవైడ్ చేసేటటువంటి ఒక రిసెర్చి యాస్పెక్టు టేకప్ చేసి దానిపైన మనం కాన్‌సెంట్రేట్ చేయవలసిన అవసరం ఉంది. లేకపోతే భవిష్యత్తులో ఈ రకంగా అన్యాక్రాంతంగా ఈ డబ్బు వృధా అయ్యే ప్రమాదం ఎక్కువగా కనిపిస్తున్నది. సైక్లోన్ షెల్టర్లు ఉన్నాయి కోస్టల్ బెంబడి. 1977లో దివిసీమ యాక్సిడెంటు అయిన తరువాత మనం కట్టినటువంటి సైకోన్ షెల్టర్లు చాలావరకు డామేజ్ అయి ఉన్నాయి. వాటినన్నింటిని రీకన్‌స్ట్రక్ట్ చేయడమే కాకుండా ఇంకా కొన్ని ఎమినిటీస్ డ్రింకింగు వాటరు ఫెసిలిటీస్, స్టోరేజి ఫెసిలిటీస్ ఇవన్నీ అక్కడ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఇప్పుడు వరల్డ్ బ్యాంకు లోన్సులో టేకప్ చేసేటటువంటి షెల్టర్లు గతంలో ఉన్నటువంటి అనుభవాన్ని పురస్కరించుకొని ఇంకా స్పేసియస్‌గాను, ఇంకా ఎక్కువ ఎమినిటీస్ ఉండేట్లుగాను - సైక్లోన్ లేనప్పుడు అక్కడ న్యూల్సుకు కాని దేనికైనా కాని ఉపయోగించుకునేట్లుగా - డబుల్ పర్పస్ నెర్వు అయ్యే పద్ధతులలో మనం ప్లాన్ వేసి కనస్ట్రక్షను చేసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అలాగే సైక్లోన్ యొక్క విండ్ ప్యూరియస్‌నెస్ చెక్ చేయడానికి, విలాసిటీ చెక్ చేయడానికి గతంలో మనం సోషల్ ఫారెస్ట్రీ తరపున షెల్టర్ బెడ్సు డెవలప్ చేయాలని అనుకున్నాము. కాని అనుకున్నంత ప్రగతి మనం సాధించలేదు. దానిపైన మనం ఎక్కువ కాన్‌సెంట్రేట్ చేయవలసిన అవసరం ఉంది. ఇది చేస్తే తప్పకుండా కొంతవరకు విండ్ యొక్క ఫ్యూరీని చెక్ చేసే అవకాశం ఉంటుందని నేను మనవి చేస్తున్నాను. అలాగే షోర్ బెంబడి ఉండేటటువంటి విలేజెస్‌కు డైరక్టుగా మనం ఏదైనా హెల్పు తీసుకొని వెళ్లాలంటే సరైన రోడ్డు సౌకర్యం లేదు. 1977లో సైక్లోన్ వచ్చినప్పుడు అనుకున్నాము. కాని ఇంతవరకు అనుకున్నటువంటి విధంగా మనం ఎక్కువగా చేయలేకపోయాము. ఇప్పుడైనా వరల్డ్ బ్యాంకు ఎయిడ్ వస్తుంది కనుక, అందులో కొంత కాంపొనెంట్ రోడ్సు డెవలప్‌మెంటుకు పెడుతున్నాము కనుక ఎక్కువగా షోర్ లైనులో ఉన్నటువంటి విలేజెస్‌ను కనెక్టు చేసే రోడ్సు - అలాగే ఇచ్ఛాపురం నుంచి తడవరకు ఉన్నటు వంటి కోస్తల్ రోడ్సు డెవలప్ చేస్తే ఇటువంటి ప్రమాదాలు వచ్చినప్పుడు మనకు మొబలైజేషనుకు బాగుంటుదని మనవిచేస్తున్నాను.

క్రాప్ లాసెస్ విషయంలో నిజం చెప్పాలంటే అనేకమైన తప్పుడు పనులు జరుగుతున్నాయి. తప్పుడు అంకెలు వేస్తున్నారు. తప్పుడు లెక్కలు చేస్తున్నారు దీనిని చెక్ చేయాలంటే, దీనిని మార్చి ఇంకొక పద్ధతి ఏర్పాటు చేయాలంటే ఎప్పుడో సైక్లోను వచ్చినప్పుడు: ఎక్కువ వర్షాలు వచ్చినప్పుడు కాకుండా ఇటువంటి టైములో అఫీషియల్సు, నాన్‌అఫీషియల్సును కూర్చోబెట్టి ఒక మంచి ఆలోచన చేసి ఒక కరక్టు ప్రాసెస్ ఎవాల్వు చేసి భవిష్యత్తులో ఇటువంటి కెలామిటీస్ వచ్చి నప్పుడు ఏ విధంగా ఎసెస్ చేస్తే బాగుంటుందనే దానికి ఒక యార్డ్‌స్టిక్ ఫిక్సు చేసుకొనడానికి ఎ సార్టు ఆఫ్ ఎక్సరసైజు చేయడం అవసరమని నేను భావిస్తున్నాను. అలాగే కమర్షియల్ క్రాప్సుకు ఇచ్చేటటువంటి రిలీఫ్ ఏదైతే ఉందో అది ఎంత మాత్రం సరిపోయేది కాదు. అది ఆయనకు ఎంతమాత్రం రిలీఫ్ ఇవ్వడం లేదు. అది ఇనాడిక్వేట్ కనుక దానిని పెంచాలని కోరుతున్నాను. ఈ సైక్లోన్సు ఇవన్నీ ఇట్ హ్యాజ్ బికం అన్‌యూజువల్ ఫినామినా. ఇదివరకు జూలై నుంచి నవంబరు నెలలలో వచ్చేటటువంట సైక్లోన్సు ఇప్పుడు మే నెలలో

కూడా వస్తున్నాయి అంటే అసలు ప్రకృతిలోనే కొన్నివైపరీత్యాలు జరుగుతున్నట్లు కనిపిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా మార్జయిన్సులో ఎక్కడ చూసినప్పటికీ అన్‌నేచురల్ తింగ్సు జరుగుతున్నాయి. నేచరులోనే కొన్ని మార్పులు వస్తున్నాయి. ఓజోన్ లేయర్‌లో హోల్సు పడడం వల్ల మాండేట్ కెలామిటీ అని చెప్పి అంటున్నప్పుడు మనం అది రియలైజు చేసి మన దేశంలో కూడా ప్రత్యేకంగా మనం స్టుడెంట్సు స్టేజ్ నుంచి పిల్లలకు ఈ ఎట్మాస్ఫియర్, పొల్యూజను గురించి చెప్పి ఒక విధమైనటువంటి ఎవాక్షింగు, ఎవేర్‌నెస్ వారిలో కలిగించవచ్చు. వారిలో జ్ఞానబోధ చేయవలసినటువంటి అవసరం ఉంటుంది. దీనిమీద తగిన శ్రద్ధ ప్రభుత్వం తీసుకోవాలని కోరుతున్నాను. వరల్డ్ బ్యాంకు లోను విషయానికి వచ్చినప్పుడు మొట్టమొదటగా నేను ముఖ్యమంత్రి గారిని కోస్తల్ రైతాంగం తరపున అభినందిస్తున్నాను. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని సాహసం చేసి వారి యొక్క విజ్ఞతతో మెట్యూర్డ్ స్టేట్స్‌మాన్‌గా ప్రవర్తించి వరల్డ్ బ్యాంకు వైస్ ప్రెసిడెంటు అయినటు వంటి ఖురేషి గారిని కన్‌విన్సు చేసి మన ప్రాంతానికి వచ్చిన విపత్తులో వరల్డ్ బ్యాంకు మనకు సహకారం చేసేట్లు కృషి చేసినందుకు వారిని అభినందిస్తున్నాను. మనం 2000 కోట్ల రూపాయలు అప్పు అడిగినప్పటికీ వారు 713 కోట్లు ఇవ్వడానికి ఒప్పుకునే కృషి చేసిన ముఖ్యమంత్రి గారికి నేను అభినందనలు తెలియజేస్తూ కొన్ని ముఖ్యమైన విషయాలు ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను. ఈ వరల్డ్ బ్యాంకు ఇచ్చినటువంటి లోను అసిస్టెన్సు ఇరిగేషను, డ్రెయిన్సు, ఫ్లడ్ బ్యాంక్సు, రోడ్సు, ఎలక్ట్రిసిటీ, డ్రింకింగు వాటరు, సోషల్ ఫారెస్ట్రీకి అని అన్నారు. మనం ముఖ్యంగా డ్రెయిన్స్ విషయం చూడాలి. వరల్డ్ బ్యాంకు ముందర మన యొక్క నీడ్సు ప్రాజెక్టు చేయడంలో ఏమైనా లోపం జరిగిందేమో తెలియదు కాని వరల్డ్ బ్యాంకు వారు కేవలం మేజర్ డ్రెయిన్సుకు మాత్రమే లోను ఇస్తాము, మిగిలినటువంటి మీడియం, మైనర్ డ్రెయిన్సు, రెవిన్యూ డ్రెయిన్సు, ప్రయివేటు డ్రెయిన్సుకు స్టేట్ రిసోర్సెస్ నుంచి మాత్రమే మీరు ఫైనాన్సు చేసుకోవాలని అన్నారు. నిజానికి ఈ డ్రెయిన్సు అన్నీ చేయాలంటే, సుమారు 120 కోట్లు మైనర్ డ్రెయిన్స్‌కు, ప్రయివేటు డ్రెయిన్స్‌కు అవుతాయి. అటువంటప్పుడు 120 కోట్లు మూడు సంవత్సరాలలో మనం స్టేట్ ఫైనాన్సు నుంచి చేయాలంటే కష్టం అవుతుంది. కనుక రాష్ట్ర ప్రభుత్వం ఏదో విధంగా ఈ కావలసినటువంటి డబ్బును రెయిజ్ చేసి మీట్ అయి డ్రెయిన్ వర్క్సు చేయవలసి ఉంది. ఒకసారి బేసిన్ క్లోజు చేసిన తరువాత బోత్ ఇరిగేషను వర్క్సు, డ్రెయినేజి వర్క్సు సైమల్టేనియస్‌గా ఎన్‌టైర్ బేసిన్ అంతా ఒకేసారి చేయాలి తప్ప రెండు సార్లు, మూడు సార్లు చేయడానికి అవకాశం లేదు. ఈ వర్క్సు చేయడానికి సెకండు క్రాప్ క్లోజ్ చేయవలసినటువంటి అవసరం ఉంది. ఒక క్రాప్ లాస్ చేసుకోమని మనం రైతులను అడగగలుగుతాము తప్ప రెండు క్రాప్స్‌ను లాస్ చేసుకోమని అడగలేము. కనుక ఒకే సీజనులో చేసేట్లు ఏర్పాటు చేయాలని చెప్పాము. నిన్న ఈ వేళ ముఖ్యమంత్రి గారు ఈ జిల్లాలో ఉన్నటువంటి లెజిస్లేటర్సుతో మీటింగు పెట్టారు. ఈ కార్యక్రమం ఫస్టు ఫేజ్ మనం బాగా చేసుకోవాలి. ముఖ్యమంత్రి గారు ఒక విషయం చెప్పారు. వరల్డ్ బ్యాంకు లోను ఇచ్చేప్పుడు ఆ వైస్ ప్రెసిడెంటు ఖురేషిగారు చెప్పిన మాట ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఇచ్చే లోను విషయంలో ఫుల్‌స్టాప్ పెట్టవద్దు, కామా పెట్టండి అని అంటే మా పెర్‌ఫార్మన్సు చూపిన తరువాత if you can give us further అని ముఖ్యమంత్రి గారు

అన్నప్పుడు ఆయన దానికి ఒప్పుకున్నారని అన్నారు. అటువంటప్పుడు మనం ఒక బెస్ట్ పెర్‌ఫార్మెన్స్ చూపించవలసిన అవసరం ఉంది. We have to make best use of the loan available and we have to put up a very good show. దానికి కావలసినటువంటి ఎరేంజిమెంట్సు రాష్ట్ర ప్రభుత్వం చేయాలని కోరుతున్నాను. ఇప్పుడు ఉన్నటువంటి డ్రెయిన్సు విషయంలో నేను మనవి చేసాను. అసలు ఈ వరల్డ్ బ్యాంకు ముందు మన నీడ్సు ప్రాజెక్టు చేసినప్పుడు - బహుశా కంగారు. కంగారుగా సైక్లోన్ ఏరియాల నుంచి వచ్చినటువంటి వాటికి లోన్సు ఇస్తామని అనడంతో వారి దగ్గర ఉన్నటువంటి మెటీరియల్సుతోనే డిపార్టుమెంట్సు ప్రాజెక్టు చేసినట్లు ఉన్నాయి. వారి సరిగా ప్రాజెక్టు చేయలేదని నేను అనుకొంటున్నాను. Ofcourse, I do not find fault with them. కనీసం భవిష్యత్తులో ఏమైనా ఎప్రయిజు చేయవలసి ఉంటే ఇప్పటినుంచి నోటు ప్రిపేర్ చేసుకొని, ప్లాన్ ప్రిపేర్ చేసుకొని ఉంటే బాగుంటుందని నేను అనుకొంటున్నాను. ఈ వేళ మనం మైనర్ డ్రెయిన్సుకు లోను ఎట్రాక్ట్ చేయలేకపోయామంటే it is a lapse on our part. భవిష్యత్తులోనైనా ప్రాజెక్టు రిపోర్టు 6.20 తయారు చేసుకుని ఉంచుకోవలసిన అవసరం ఉంటుంది. కేవలం అఫిషియల్స్ సా॥ మాత్రమే మైండ్ అప్లయి చేస్తారు. అట్లా కాకుండా బోత్ అఫిషియల్స్ అండ్ నాన్ అఫిషియల్స్ కలిసి ప్రాజెక్టు రిపోర్టు తయారు చేసుకుని పెట్టుకుని ఉంటే మంచిగా ఉంటుంది. తరువాత రోడ్సు విషయం తీసుకుంటే - ముందు మెటల్ అవసరం ఉంటుంది. ఈ అవసరాన్ని ఆసరాగా చేసుకుని క్వారీన్ వారు రేట్సు పెంచి వారి యిష్టము వచ్చిన రేటుకు యిస్తారు. చచ్చినట్లుగా ఆ రేటుకు తీసుకోవలసిన పరిస్థితులు ఏర్పడుతాయి. అందుకని ముందుగా క్వారీన్ వారిని కంట్రోలు చేయవలసిన అవసరం ఉంది. కావలసినటువంటి నెసిసిటీకి సంబంధించి క్వారీన్ ఎక్వీజిషను తీసుకుని కంట్రోలు ప్రయిస్‌కు సప్లయి అయ్యేటట్లు చూడాలి. లేకపోతే ఎమౌంటు అంతా ఎక్స్‌ట్రా ప్రయిస్‌కే పోతుంది. యిది చాలా ఇంపార్టెంట్. ఎక్వీజిషను ఆఫ్ క్వారీన్ చాలా ముఖ్యమని నేను తమ ద్వారా మనవి చేస్తున్నాను. కంట్రాక్టర్సు విషయానికి వస్తే గతములో ఎర్త్ వర్కు విషయంలో చాలా అవకతవకలు జరిగాయి. ఎర్త్ వర్కు అంటే కంట్రాక్టర్సు ముందుకు వస్తారు. అక్కడ వర్కు జరుగకుండానే పేపరు మీద వ్రాసి చూపించి బిల్లులు తీసుకున్న ఉదంతాలు ఉన్నాయి. అప్పుడే కంట్రాక్టరు హడావుడి మొదలు అయింది. ప్రి క్వాలిఫైడ్ కంట్రాక్టర్సు తీసుకుంటారు. ఈ మధ్యన మన అసెంబ్లీలో ప్రశ్న వచ్చింది. ఆర్ అండ్ బి డిపార్టుమెంటు ఒక కంట్రాక్టరును బ్లాకులిస్టులో పెడితే అతనికి వరల్డ్ బ్యాంకు పనులు చేయడానికి అతనికి కంట్రాక్టు యిచ్చినట్లు తెలిసినది. అందులో ఆయన పేరు ఉన్నట్లు తెలిసినది. ఒక డిపార్టుమెంటు ఆ కంట్రాక్టరును బ్లాకు లిస్టులో పెట్టినప్పుడు మరొక డిపార్టుమెంటు వారు అతనికి కంట్రాక్టు ఎట్లాగు యిచ్చారు? పెద్ద పెద్ద కంట్రాక్టర్సు వద్ద హెవీ మెషినరీ ఉండడము వలన వారు తక్కువ టెండర్సుకు వేయడము modus operandi is to get the rates enhanced.

Mr. Deputy Speaker :- Mr. Prabhakara Rao, in all major works, such attempts are made.

శ్రీ కె. ప్రభాకర రావు :- ఆ విధముగా ఒక కోటి రెండు కోట్ల రూపాయల వరకు ...

(Interruptions)

Mr. Deputy Speaker :- You continue Mr. Prabhakara Rao.

Sri K. Prabhakara Rao :- Sir, డ్రెడ్జింగు కార్పోరేషను ఆఫ్ ఇండియా ఉంది. దానిని ఉపయోగించుకోవాలి. హెవీ మెషినరీ 28 కోట్ల రూపాయలు కొంటామని అంటున్నారు. What happened to the existing machinery?

నాగార్జునసాగరు ప్రాజెక్టు గురించి. యితర ప్రాజెక్టులు గురించి తీసుకున్నటువంటి మెషినరీ ఏమైనది? బాగు చేసుకుంటే బాగు కాదా? వాటిని యిప్పుడు ఉపయోగించుకోవాలి. మెషినరీ పర్చేజెస్ చాలా మెథడ్స్ ఉన్నాయి. ఎగ్జిస్టింగు మెషినరీ ముందు రిపేరు చేయించి యుటిలైజు చేయాలని కోరుతున్నాను. ఫైనల్‌గా మంత్రిగారిని కోరేది ఏమిటంటే అవసరమైతే ఆఫీసర్సు నుంచి ఇన్ఫర్మేషను తెప్పించుకుని నా పాయంట్సు అన్నింటికి సరియైన సమాధానం యివ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. రాజగోపాల్ :- అధ్యక్షా, ఈ రోజున తుఫానుకు సంబంధించినటువంటి సమస్య మీద ప్రభుత్వము చర్చకు అనుమతించినందులకు అభినందనలు తెలియజేస్తున్నాను. ఎందుచేతనంటే తుఫాను 10 జిల్లాలలో వచ్చి నానా బీభత్సాన్ని సృష్టించి పంటలకు గాని. యిళ్లకు గాని, ప్రభుత్వ ఆస్తులకు గాని విపరీతమైన నష్టాన్ని కలిగించింది. 56 వేల హెక్టార్ల భూమిలో పంటలు పోయి తిరిగి పంట వేసుకోలేని దీనస్థితిలో ఈ రోజున రైతులు ఉన్నారు. వ్యవసాయ పంటలు 600 కోట్ల రూపాయల దాకా నష్టము జరిగింది. రైతులు తిరిగి పంటలు వేసుకోలేని పరిస్థితులలో ఉన్నారు. వెస్ట్ గోదావరిలో 114 కోట్ల రూపాయలు, విశాఖపట్టణంలో 33 కోట్ల రూపాయలు, తూర్పు గోదావరిలో 146 కోట్ల రూపాయలు ఈ విధంగా మిగిలిన జిల్లాలలో నానా బీభత్సాన్ని సృష్టించి కోట్ల కొలది రూపాయలు నష్టపెట్టింది. తుఫాను వచ్చే ముందు వచ్చిన తరువాత చేపట్టే కార్యక్రమాలు కనుక మనం పరిశీలించినట్లయితే వాస్తవం చెప్పాలంటే తుఫాను ముందు ప్రభుత్వ యంత్రాంగం గాని. మంత్రి గాని తుఫానుకు సంబంధించిన కార్యక్రమాలు అనుకున్న మేరకు చేయలేదనే పరిస్థితులు మనకు అర్థము అవుతాయి. తుఫాను వచ్చిన తరువాత జిల్లా కలెక్టర్సు, జిల్లా అధికారులు చేయవచ్చు. తుఫాను వచ్చిన తరువాత చేపట్టిన కార్యక్రమాలు చాలా లోపభూయిష్టంగా జరిగినవి. తుఫాను వచ్చే ముందు ఇంజనీరింగు శాఖ గాని. ఇరిగేషను శాఖ గాని. డ్రైనేజ్‌కు సంబంధించిన వారు ఏమీ చర్యలు తీసుకోలేదని ఫీల్ అవుతున్నాము. కృష్ణా జిల్లాలోను, ఉభయ గోదావరి జిల్లాలలోను వేలాది ఎకరాలు నీట మునిగి పంటలు సర్వనాశనమై పోయాయి. కృష్ణా జిల్లాలో అయితే కొన్ని వేల కోళ్ల ఫారమ్సు కొట్టుకుని పోయాయి. కొన్ని కోళ్ల ఫారమ్సుకు ఇన్సూరెన్సు చేసినా మొత్తం 500 కోట్ల రూపాయల వరకు నష్టము వచ్చింది. తుఫాను వచ్చే ముందు తీసుకోవలసిన వాటి గురించి శ్రీ కె.యల్. రావు గారు, శ్రీ శివరామకృష్ణయ్య, మిత్రా కమిటీల సూచన ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎక్కడా సీరియస్‌గా ఫీల్ అయినట్లు ఎక్కడా కనిపించదు. యిండ్ల విషయంలో చాలా నష్టము జరిగిందని చాలా మంది మిత్రులు చెప్పారు. యిండ్లు లక్షల కొలది

నేలమట్టము అయినవి. కూలిపోయిన యిండ్లకు 250 రూపాయలు యివ్వడం జరిగింది. విలేజ్ అసిస్టెంట్స్, రెవిన్యూ అధికారులు ఎన్నో అవకతవకలు చేసినారు. కృష్ణా జిల్లాలో ఆముదాలవల్లి, పురిటికుప్ప, చల్లపల్లి గ్రామాలలో నాలుగు వేల యిండ్ల వరకు టాంపరింగు చేసి రెవిన్యూ అధికారులు యివ్వడం జరిగింది. ఈ విషయాలన్నీ కలెక్టరుకు రిపోర్టు చేయడం జరిగింది. కాని ఏమి యాక్షను తీసుకోలేదు. అనేక జిల్లాలలో జరిగినటువంటి అవకతవకలు గురించి రిపోర్టు చేసినా అధికారులు ఏమీ యాక్షను తీసుకోలేదు. వారు రెవిన్యూ అధికారులు, యం.ఆర్.ఒ. గాని, యం.డి.ఒ.లు గాని, జిల్లా కలెక్టర్లు కాని. చేసినా మాకనవసరం. యిండ్లు కూలకుండానే డబ్బులు తీసుకున్న ఉదంతాలు ఉన్నాయి. డ్రైనేజ్ సిస్టము ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా జిల్లాలలో ఒక కేన్సరు వ్యాధిలాగ తయారు అయింది. కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలలో డ్రైనేజ్ విషయంలో ఒక కేన్సరులాగ తయారు అయింది. తమ్మిలేరు, రామలేరు, యనమదురు డ్రైన్స్ సక్రమంగా పని చేయడం లేదు. ఏ మాత్రము సైక్లోను వచ్చినా డ్రైన్సు ఎగతన్ని పంటలు నాశనము అవుతూ ఉంటాయి. యు. ఫ్ చీఫ్ ఇంజనీరు శ్రీ ఎ.సి. మిత్రా కమిటీ సూచనలు చేసినది. అప్పటి కేంద్ర ప్రభుత్వమునకు రాజీవ్ గాంధీ గారికి ఆ రిపోర్టు పంపించడం జరిగింది. అది యిప్పటికి కేంద్ర సచివాలయంలో దుమ్ము పట్టి ఉంది. అనాటి రాజీవ్ గాంధి ప్రభుత్వము దీని మీద ఏమీ చర్యలు తీసుకోలేదు. యిప్పుడు శ్రీ వి.పి. సింగ్ గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పటికి - అన్ని రాజకీయ పార్టీలను పిలిచి యిట్లాంటి ఏక్టివిటీస్ మేము చేస్తాము... గ్రాంటు ఎంతయినా తెచ్చుకొని, ముందుకు
6.30 పోవడానికి ప్రయత్నం చేద్దాం. మిత్రా కమిటీ రిపోర్టు కేంద్ర సచివాలయంలో దుమ్ము
సా॥ పట్టి పోయింది. ఆ కమిటీ అనేక సూచనలు చేసింది. సముద్రములోకి డ్రెయినేజి వాటరు ఎలా వెళ్లాలి, అలాగే ఇంకా తమ్మిలేరు, ఎనమదుర్రు, నక్కల గండి ఔట్‌ఫాల్ డ్రెయిన్స్ గురించి కూడా సూచనలు చేసింది. శివరామకృష్ణ కమిటీ రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టు ఆధారంగా మన స్టేట్ గవర్నమెంటు ఎంత ఫండ్సు ఇస్తారో చెప్పండి. అది సరిపోకపోతే అప్పుడు అందరం కలిసి, కేంద్రాన్ని అడుగుదాము. అఖిలపక్ష పార్టీలను పిలవండి. మేమూ వస్తాము. రాష్ట్ర ప్రభుత్వము కొన్ని చర్యలు తీసుకోవలసి వుంది. సి.ఎం.గారు ఈ మధ్య నర్సాపూర్ వచ్చినప్పుడు ఈస్, వెస్ట్ గోదావరి రైతులు చాలా మంది ఆదుర్దాతో అక్కడకు వెళ్లారు. కనీసం తడిసిన ధాన్యాన్ని ఎక్కడ కొంటారు? ఎవరు కొంటారు? ఎంతకు కొంటారు అనేది ఒక మాట కూడా ముఖ్యమంత్రి గారు చెప్పలేదు. హెలీకాప్టరులో వెళ్లిపోయారు. రైస్ ఫెడ్ సక్రమంగా కొనడం లేదు. ఇప్పటికి ఒక బస్తా కూడా కొనలేదు. తడిసిన ధాన్యాన్ని వుంచుకుని రైతులు అప్పుల పాలయ్యారు. తడిసిన ధాన్యాన్ని కొనడంలో ప్రభుత్వము ఫెయిల్ అయింది. 50 శాతము ధాన్యము బాగా వుంటేనే కొంటామని ఎఫ్.సి.ఐ. అంటున్నారు. ప్రభుత్వ ప్రకటనలు బ్రహ్మాండంగా వుంటున్నాయి. రైస్ ఫెడ్ ద్వారా కొనిపిస్తామని ప్రకటనలు బ్రహ్మాండంగా చేస్తున్నారు. చిన్నకారు రైతుల దగ్గర ఎక్కడ కూడా 50 శాతం పంట బాగా లేదు. పెద్ద పెద్ద భూస్వాముల వద్దనే 50 శాతం పంట బాగుంది.

తుఫానులను అరికట్టడానికి సముద్ర తీర ప్రాంతాల ప్రక్కన పెద్ద పెద్ద తోటలను పెంచాలని కె.ఎల్. రావు గారు సూచించారు. అయితే తోటలు పెంచడం ఎక్కడా ప్రయత్నం

జరగలేదు. తుఫాను షెల్టర్సు 788కి గాను 548 ఇంకా కట్టవలసి వుంది. ఇంకా నిధులు మంజూరు చేయవలసి వుంది. తుఫాను నష్టాన్ని తగ్గించడానికి, చర్యలు చేపట్టడానికి రాడార్ సంస్థను మద్రాసులో గాని, ఆంధ్రప్రదేశ్‌లో గాని, స్థాపించడం అవసరం. ఎందుకంటే, అక్కడ తుఫాను తరచుగా స్టార్ట్ అవుతూ వుంటుంది. దాన్ని స్థాపించాలంటే గ్రాంటు కావాలి. అందుకు మనమందరం, కేంద్రాన్ని అడుగుదాము. ప్రస్తుతం మానవుడు వాతావరణాన్ని, నదులను సైతం మలచుకొనే శక్తి సామర్థ్యాలను టెక్నాలజీని సంపాదించాడు; ఈ దేశములో. అట్లాంటప్పుడు ప్రభుత్వము సీరియస్‌గా ఫీల్ అయి, సక్రమంగా పనిచేస్తే తప్ప, తుఫానును కొంత వరకయినా కంట్రోల్ చేయడానికి వీలుండదు.

తుఫాను తాకిడికి బీభత్సము ఏర్పడిన ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి గాని, ఫుడ్ గాని, కిరోసిన్ గాని, పాల సరఫరా గాని, మంచి నీరు గాని, సామాన్య ప్రజలకు అందలేదు. అక్కడకు పంపే సౌకర్యాలు లేవు. ప్రభుత్వ యంత్రాంగము ఈ విషయంలో ఫెయిల్ అయింది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో చాలా చోట్ల ఈ సౌకర్యాలను కలిగించలేదు. ఉదాహరణకు చెప్పాలంటే చాలా వున్నాయి. ఇపుడు టైం లేదు చెప్పడానికి. ఎక్కువగా పేద ప్రజలు తుఫాను బీభత్సానికి గురయ్యారు. ఒకటి మాత్రం వాస్తవం. అధికారులు మాత్రం తుఫానుకు ముందు 4 రోజులు చాలా సీరియస్‌గా పనిచేశారు. అందుకు నేను ఎప్రిసియేట్ చేస్తున్నాను. తుఫాను వచ్చిన తరువాత కూడా పూర్తిగా పనులు చేయడానికి ప్రభుత్వ యంత్రాంగము ఫెయిల్ అయిందని చెబుతున్నాను. తుఫాను నుండి రక్షించుకోవడానికి అక్కడ బ్రెయిలీ బ్రిడ్జీలను, నావలను ఏ.పి.లో గాని, తమిళనాడులో గాని, కట్టాలని కె.ఎల్. రావు గారు సూచన చేశారు. ఎక్కడయితే అవసరమో అక్కడ కట్టాలని వారి రిపోర్టులో సూచించడం జరిగింది. కనీసం ఆ సూచనలను భవిష్యత్తులోనైనా మేము చేపట్టుతామని ఎక్కడా మెన్‌షన్ చేయలేదు. 2,700 కోట్ల రూపాయలు తుఫాను వల్ల నష్టం జరిగిందని చెప్పారే తప్ప, ఆ నష్టాన్ని అరికట్టడానికి శాశ్వతంగా, ఏమి చర్యలు తీసుకోవాలో చెప్పలేదు. ఎటువంటి చర్యలు తీసుకోవాలో చెప్పవలసిన అవసరం వుంది. తూర్పు, పశ్చిమ గోదావరి, క్రిష్ణా జిల్లాల రైతులు అప్పులపాలై, 1983 నుండి ఇప్పటి వరకు కూడా డ్రెయినేజి సిస్టం. తుఫాను వల్ల గాని, వరదల వల్ల గాని, బాగుపడలేదు. దానివల్ల రైతులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొన్నారు. డ్రెయినేజ సరిగ్గా లేదు. అరటి తోటలు, కోళ్ల ఫారాలు, పండించిన వరి పంట నాశనమయి పోయాయి. వాటిని గురించి ఏమీ చెప్పలేదు. ఎకరాకు ఇంత ఇస్తామని రైతుకు ఏమీ చెప్పలేదు. ఈ తుఫానులో ఇండ్లు పడిపోయిన వారికి కొంత డబ్బు ముట్టింది. రైతుకు ఒక పైసా కూడా అందలేదు. రైతును కాపాడండి. రైతు కన్నెర్రజేస్తే, మన ప్రభుత్వము ఆగలేదు. ధాన్యాగారానికి ప్రథమ పేరు పశ్చిమ గోదావరి జిల్లాకే వస్తుంది. పశ్చిమ గోదావరి జిల్లాలో రైతులు బ్రహ్మాండంగా వరి పండించి ఆప్షల పాలయ్యారు. అట్లాంటి పరిస్థితులలో రైతులకు రాయితీలు, సబ్సిడీ ఇవ్వాలని ఈ నోటులో మెన్‌షన్ చేయాలి. ఇప్పడయినా సీరియస్‌గా ఫీల్ అయి, ఏదయినా గ్రాంటు తెచ్చుకోవలసి వుంటే, మనమందరం కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతాము. అవ్ని పార్టీలను పిలవండి. వెళ్లుతాము. మన రాష్ట్ర ప్రభుత్వ నిధులను ఎంత మందికి ఖర్చు చేస్తున్నారు? అవకతవకలు జరిగినచోట యాక్షన్ తీసుకోవలపిందని మరొకసారి డిమాండు

చేస్తున్నాను. డ్రెయినేజి విషయంలో సీరియస్‌గా పీల్ అవండి. రిజర్వాయర్స్ ఎక్కడ కట్టాలో అక్కడ కట్టండి. ఎక్కడ వాటర్ ఫెసిలిటీ లేదో అక్కడ వాటర్ ఫెసిలిటీ కలుగజేసి, నీటిని వినియోగించుకొని, పంటలు పండించుకొని, ముందుకు పోవడానికి ప్రయత్నము చేయండి. మంత్రివర్యులు చెప్పిన సమాధానము ప్రజలకు ఉపయోగకరంగా లేదు. కప్పదాటు వేసే ఆన్సర్ చెబితే, ప్రజల కష్టసుఖాల గురించి సమాధానము లేకపోతే, మా పార్టీ ఖచ్చితంగా గొడవ చేస్తుంది.

6-40 సా॥ అదే విధంగా మరొకసారి మంత్రివర్యులు సమాధానం కప్పదాట్లు వేసి బ్రహ్మాండముగా చెప్పి ఏదో ఇక్కడ వినిపించారు తప్ప ప్రజలకు ఏమి ఉపయోగము లేదు. ప్రజలకు ఉపయోగపడి ఇక్కడ ఉపయోగపడే సమాధానం చెప్పండి. ప్రజలకు రైతులకు ఉపయోగపడేటటువంటి చర్యలు తీసుకోండి మేము హర్షిస్తాము. తీసుకుంటే హర్షిస్తున్నాము. అదే విధంగా మీరు తీసుకోకపోతే మా పార్టీ ఖచ్చితముగా మాకు అవకాశం ఉన్నంత వరకు ఉద్యమాలు చేపడతాము అని మరొకసారి తెలియచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

డా॥ టి. వెంకయ్య (తాడికొండ) :- అధ్యక్షా, ఈనాడు సైక్లోను వల్ల జరిగినటువంటి ప్రమాదాన్ని సమీక్షించి రాష్ట్రంలో ముఖ్యంగా ఈస్టు, వెస్టు గోదావరిలు, కృష్ణ, గుంటూరు జిల్లాలలో జరిగినటువంటి నష్టాన్ని ఏ విధంగా సరిపెట్టాలి, పూడ్చాలి అనేటటు వంటి ఆలోచన తోటి ఈ డిస్కషన్ చేయడం చాల మంచిది అని చెప్పి నేను మనవి చేస్తున్నాను. పోతే 1977 సైక్లోను ముందు జరిగినటువంటి నష్టాలను పోల్చి చూస్తే ముందుగా సైక్లోను యొక్క ఉనికి మనకు తెలిసిన తరువాత ప్రభుత్వము వారు గాని ఉన్నటువంటి గవర్నమెంటు, యావన్మందిని అప్రమత్తులను చేసి, తీరప్రాంతంలో ఉన్నటువంటి పల్లపు ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలను అక్కడి నుంచి సురక్షితమైన ప్రాంతాలకు తీసుకుని వెళ్లి ప్రాణ నష్టాలను తగ్గించడం ప్రభుత్వం చేసినటువంటి కృషి ఫలితంగా నేను వారిని అభినందించవలసిందే. అదే విధంగా జిల్లా కలెక్టర్లు గాని మరి సబార్డినేట్ స్టాఫ్ గాని ఎంతో కృషి చేసి వారు ఈ నష్టాన్ని ఎక్కువ కలగకుండా చేసినందుకు వారికి ధన్యవాదాలు అర్పిస్తున్నాము. తరువాత ఈ సైక్లోను వల్ల ముఖ్యంగా తీర ప్రాంతాలలో గృహ నష్టాలు ఎక్కువగా జరిగాయి. ముఖ్యంగా పూరిళ్లు సెమి పర్మనెంటు హవుసెస్ ఇవి అన్ని కూడ డామేజ్ జరగడం వల్ల నిలువ నీడ లేక అందరు తిరిగి పునరావాసము ఏర్పాటు చేసుకునే టైము లేక కూడ ఎంతో కష్టపడి పేదవాళ్లు నానా అవస్థలకు గురి అయిన మాట మీ అందరికి తెలిసినదే. అయినప్పటికి ప్రభుత్వము వారు శ్రద్ధ తీసుకుని వారిని సురక్షితముగా ఉంచి వారికి కావలసినటు వంటి ఆహార పదార్థాలు సరఫరా చేసే దానికి ఉన్న యంత్రాంగాన్ని మొత్తం అన్ని కూడ ఉపయోగించి హెలికాప్టర్లు ద్వారా కానీ యండి లేకపోతే ఉన్న కమ్యూనికేషన్లు అన్ని వసతులు ఏర్పాటు చేసుకుని ప్రజలకు సహాయాన్ని పదార్థాలను తినుబండారమును అందజేసినందుకు ప్రభుత్వాన్ని అభినందించవలసి ఉన్నది. మరి ఆ రోజున తుఫాను బాధితుల ప్రాంతాలు తిరిగినప్పుడు డిప్యూటీ స్పీకరు ధర్మారావు గారు, మేము అందరం కలిసి తిరిగినప్పుడు చాల హృదయ విదారకరమైనటువంటి సీన్లు కూడ చూడడం జరిగింది. అక్కడ పాలాలలో ఉన్నటువంటి పశు సంపద పూర్తిగా నాశనము అయిపోయిన సందర్భాలలో అక్కడ తిరిగి పశువులకు ఇన్‌సూరెన్సు లేకపోవడం చూశాము. వారికి నష్టపరిహారము ఇప్పించమని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చాల చోట్ల ముఖ్యంగా

గుంటూరు జిల్లాలో దాదాపు వెయ్యి రెండు వేలు ఎకరముల చేలో ఉండే ధాన్యం పూర్తిగా ధ్వంసం కావడం తడిసి పోవడం జరిగింది. కాబట్టి ఆ ఆలోచన కూడ చేయవలసి ఉంటుందని చెప్పి మంత్రిగారికి నేను మనవి చేసుకుంటూ ఉన్నాము. తరువాత ముఖ్యంగా ఈనాడు జరిగినటు వంటి నష్టాన్ని ఏ విధంగా భర్తీ చేయాలి అనే ఆలోచన చేసి మారి యంత్రాంగాన్ని మొత్తాన్ని అప్రమత్తం చేసి కావలసినటువంటి, ఇళ్ల స్థలాలకు పడిపోయిన వాటికి పక్కా ఇళ్లకి ఎక్కువగా పడిపోయినట్లయితే 500, 200 రూపాయలు ప్రభుత్వము వారు ఇవ్వడం చాల సంతోషించవలసిన విషయం. ఎందుకంటే మరి రాష్ట్రం యొక్క బడ్జెట్‌ని ఆలోచనలో పెట్టుకుని నష్టాన్ని కూడా అంచనా వేసుకుని హెచ్చు మొత్తాలలో ప్రభుత్వము వారు తరలించడం అదే విధంగా ధాన్యాన్ని, బియ్యాన్ని వీటిని కూడ లెక్క చేయకుండా ఎంతైనా సరే, నష్టపరిహారం చెల్లించాలి అనేటటువంటి ఆలోచన చేసి ప్రభుత్వం వారు శ్రద్ధ తీసుకున్నారు. కాబట్టి అది ఒక ఎత్తు. అయితే ప్రభుత్వము వారు చేసినటువంటి మంచి పనులలో ఏమిటింటే మిత్ర పంక్షం వారిని కానివ్వండి, ప్రతిపక్షం వారిని కూడ కమిటీలోనికి తీసుకుని వారిని కూడ కాన్ఫిడెన్సులోనికి తీసుకుని మరి ప్రజలకు కావలసినటువంటి సదుపాయాలు అన్ని పార్టీల వారు చేయాలి అనే ఆలోచనతో సహాయం కూడ తీసుకుని అప్పోజిషన్ పార్టీతో కమిటీలు ఫారమ్ చేసి గ్రామాలలో ఏర్పాటు చేయడం జరిగింది. అయితే దురదృష్టవశాత్తు అక్కడక్కడ కొందరు రాజకీయ లబ్ధి కోసం ప్రచారము కోసం వారు దానిని దుర్వినియోగం చేసుకున్న మాట మీకు తెలుసు. అందువల్ల ఈ అవకాశాన్ని ప్రతిపక్షం వారు పాలక పక్షం వారు కలిసి బాధితులు అయిన వారికి ఆదుకోవాలి అనే ఉద్దేశముతో ఈ పార్టీలు అన్ని కలిపి సంఘాన్ని వేసి అభివృద్ధి చేయడం జరిగింది. కాబట్టి ఇది ఒక మంచి సూచన. వారు కూడ దాదాపుగా అక్కడక్కడ పొరబాట్లు జరిగినప్పటికి అప్పోజిషన్ వారు కూడ బాగానే సహాయం చేశారు, ప్రజలను ఆదుకున్నారు అనే మనవి చేస్తున్నాను. కాకుంటే తుఫాను జరిగిన వెంటనే ముఖ్యమంత్రి గారు ఆయనకు ఇబ్బందులు ఉన్నా, వారు ఆ ప్రోగ్రాములు మార్చుకుని రాష్ట్రంలో 4 జిల్లాలో కూడ ఆరోగ్యము సరిగా లేనప్పటికి కావలసినటువంటి సహాయాలు అందించమని ఆఫీసర్లకు, ప్రజా ప్రతినిధులకు, మంత్రులకు కూడ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా ప్రధానమంత్రి శ్రీ వి.పి. సింగు గారు, ఉప ప్రధానమంత్రి వారు కూడ పైటుకి వచ్చి అక్కడ బాధితులను ఆదుకుని పార్టీ ప్రమేయం లేకుండా, రాజకీయము లేకుండా సహాయాన్ని పుష్కలంగా అందించినందుకు వారికి మనం ధన్యవాదాలు చెప్పవలసిన అవసరం ఉంది. అదే విధంగా రాజీవ్ గాంధీ గారు కూడ మరి రాష్ట్రానికి వచ్చి ఈ తుఫాను ప్రాంతాలు అన్ని దర్శించి ప్రజలకు ఉన్న ఇబ్బందులు అన్ని కనిపెట్టి వారు కూడ వారి వంతు సహాయాన్ని అందించడం జరిగింది. కాబట్టి వారందరికి మన రాష్ట్రం తరపున కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ ఉన్నాను. ముఖ్యంగా పశుసంపద పోయిన దానికి ఇన్‌సూరెన్సు లేకున్నా, ఉన్నా, ఆ రోజు ఎసెస్ చేసినటు వంటి లెక్కల ప్రకారం వారికి కూడ నష్టపరిహారం చెల్లించాలని మనవి చేస్తున్నాను. తరువాత కోస్తా ఆంధ్రలో పౌల్ట్రీ ఫారమ్స్ చాల దెబ్బ తిన్నాయి. తమకు తెలుసు. మొత్తం కోళ్లు పోయినాయి. వీటన్నిటికి ఇన్‌షూరెన్సు లేకపోవడం మీకు తెలుసు. కోళ్లు అటు తుఫాను వచ్చినప్పుడు ఇటు రోగాలు వచ్చిన వాళ్లు పెట్టిన పెట్టుబడులు మొత్తం వ్యర్థం అయిపోవడం వారు నష్టపోవడం

జరిగింది. దాదాపుగా మా కాన్‌స్టిట్యుయన్సీలో చాల వరకు ఆ విధంగా పడిపోయినాయి. కాబట్టి పౌల్ట్రీ ఫారమ్స్‌కి తగినటువంటి సహాయ సహకారాలు అందించాలని ఇన్‌సూరెన్సు లేకున్న కూడ గాని పరిహారం వారికి ఇచ్చినట్లయితే తిరిగి ఆ పరిశ్రమలు వారు ఏర్పాటు చేసుకోడానికి వీలు అవుతుందని మనవి చేస్తున్నాను. పోతే ఎన్యుమరేట్ చేసేప్పుడు పక్కా గృహాలు ప్రభుత్వం వారు కట్టించారు. పదేళ్లు, పదిహేవేళ్లు ముందు కట్టించిన ఇళ్లలో హరిజన వాడలు ముఖ్యంగా నేను చూసినప్పుడు పూర్తిగా ధ్వంసం అయిపోయి క్రేకులు ఇచ్చి పోయి మనుషుల మీద పడేటటు వంటి స్థితి ఉన్నది. ఉదాహరణకి తాడికొండ నియోజకవర్గంలో తాడికొండ, బడేపురంలో ఇటువంటి కాలనీలు నేను దాదాపు వంద ఇళ్లు చూసాను ఇంటింటికి పోయి. పూర్తిగా ధ్వంసం అయిపోయినాయి. అయినప్పటికి వారికి నష్టపరిహారము చెల్లించలేదు. రు. 500 గాని లేకపోతే 200 గాని వారికి ఇవ్వలేదు. ఎందుకంటే మీరు పెర్మనెంటు హవుసింగు స్కీములో ఉన్నారు కాబట్టి మీకు ఇవ్వడానికి వీలు లేదు అని చెప్పి ఆఫీసర్లు చెప్పడం జరిగింది కాబట్టి మినిష్టరు గారు అది ఆలోచన చేసి మేము ఏదైనా ఎప్పుడైనా చెప్పినట్లయితే వాటిని పరిగణనలోనికి తీసుకుని వారికి పరిహారాన్ని చెల్లించాలని చెప్పి మీ ద్వారా నేను వారిని కోరుతున్నాను. పోతే పక్కా గృహాలు విషయం వచ్చినప్పుడు వాటిని హెచ్చుగా తీరప్రాంతాలలో ముఖ్యంగా గుంటూరు జిల్లాలో ఎక్కువగా కల్పించాలని చెప్పి మనవి చేస్తున్నాను. అదే విధంగా మనుషులు చచ్చిపోయిన దానికి అక్కడక్కడ కొన్ని లాప్సెస్ ఉన్నప్పటికి ప్రభుత్వము వారు ఐదు వేలు, రెండు వేల రూపాయలు చెల్లించడం జరిగింది. ఇప్పుడు మన మిత్రులు చెప్పినట్టుగా 25 వేలు రూపాయలు మేము చెల్లిస్తామని చాల బహుళ ప్రచారం చేశారు, సెంట్రల్ గవర్నమెంటు వారు. అయినప్పటికి ఏదో కాస్తో కూస్తో తగ్గించి ఒక 25 వేల రూపాయలు సైక్లోనులో చచ్చిపోయిన వారికి ఇస్తున్నాము అనేటువంటి వాదన ఉంది.

(ఇంటగప్షన్సు)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- మేము ఏది చేసినా ఈ విషయాన్ని గురించే సర్. వీరు ఈ 25 వేల రూపాయలకు ప్రభుత్వం వారిని సెంట్రల్ గవర్నమెంటు వారిని మిగిలిన ధాన్యాన్ని రాబట్టి వాటిని డిస్ట్రిబ్యూట్ చేస్తే బాగుంటుంది, లేక మిత్రులు చెప్పినట్టుగా దాన్ని ఏదో విధంగా ఉన్న ధాన్యాన్ని వాళ్లకే పంచి వేస్తే సరిపోతుంది అని చెప్పి వేస్టుగా అక్కడ పెట్టుకోవడం మంచిది కాదని చెప్పి మనవి చేస్తున్నాను. తరువాత రైతుల వ్యవహారం చూసినట్లయితే వారికి పంటలు అన్ని నాశనము అయిపోయినాయి ఇతర పంటలు వేసుకునే అవకాశం లేనప్పుడు ఆర్థికంగా దెబ్బ తిని పోతూ ఉన్నాడు, కాబట్టి వారికి లాంగ్ టరమ్ లోన్సు తక్కువ వడ్డీ మీద ఇవ్వవలసిన అవసరం ఉందని చెప్పి మంత్రిగారికి మనవి చేస్తున్నాను. పోతే అక్కడక్కడ - మీకందరికి తెలుసు ఈ రాజకీయ లబ్ధి కోసం ప్రజలలో ఉండే ఆసంతృప్తి ఎక్కడైనా ఉంటే ఈ సైక్లోను వల్ల, దానిని గొప్పగా గోరంతలు, కొండంతలు చేసి కొంత మంది దానిని రాజకీయ లబ్ధి పొందే దానికి చేశారు. ఎక్కడైతే సహాయం జరిగిందో వాళ్లు ఎవరూ కూడ రాలేదు. సహాయం బాగా తీసుకుని ఎక్కువగా డబ్బులు ఉన్న వారు పక్కా గృహాలు ఉన్నవారు డాబాలు ఉన్నవారు కూడ పెద్దవారు 500 రూపాయలు తీసుకున్నారు. ముఖ్యంగా నఫరర్స్ ఎవరంటే హరిజనులు, గిరిజనులు

అన్నమాట నేను మనవి చేస్తున్నాను. ఎందుకంటే అక్కడ గ్రామాలలోనికి వెళ్ళినప్పుడు ఎన్యుమరేషన్ చేస్తే ఆఫీసర్సు సరిగా ఎన్యుమరేట్ చేసినా చేయకపోయినా వారిని దబాయించి తన్ని తిట్టి వారిని ఎన్యుమరేట్ చేయించుకున్నారు. మరి పేదవారు హరిజనులు, గిరిజనులు ఎన్యుమరేట్ చేయించుకోలేకపోయారు. బీద వర్గాల వారు హరిజనులు, గిరిజనుల సైక్లోన్‌లో
6.50 ఎన్యూమరేట్ చేయించుకోలేకపోవడం వల్ల పూర్తిగా నఫర్ అయిపోయారు. కాబట్టి
సా॥ వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని వారికి కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. అదీ గాకుండా కనగాల, ఎడ్లపల్లిలో అనుకోకుండా కొన్ని దుస్సంఘటనలు జరిగాయి. కనగాలలో ఒక ఆమె ఏదో జబ్బుతోటి చచ్చిపోతే పోలీసు ఫైరింగ్ వల్ల చనిపోయిందని అపోజిషన్ పార్టీ అభాండం వేసి అక్కడ ఒక గందరగోళం సృష్టించింది. అది సరైనది కాదు. అదే విధంగా ఎడ్లపల్లిలో ఆఫీసర్స్ ఎన్యూమరేట్ చేసి డబ్బులు పంపడానికి వెడితే అక్కడ ఎస్.ఐ.ని, డి.ఎస్.పి.ని బంధించి, వారు త్రాగడానికి మంచి నీరు అడిగితే మూత్రం ఇచ్చిన సందర్భం ఉన్నది. కాబట్టి ఇలాంటి ప్రచారానికి తావు యివ్వకుండా వుండాలని మనవి చేస్తున్నాను. తరువాత ముఖ్యంగా స్వచ్ఛంద సంస్థలు కానీ, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ వారు కానీ సైక్లోన్ వచ్చినప్పుడు కమ్యూనికబుల్ డిసీజెస్ రాకుండా జాగ్రత్తలు తీసుకున్న దానికి వారిని కూడ అభినందించవలసిన అవసరం వున్నది. ఇలాంటి ఏరియాల్లో ముఖ్యంగా బీదవారికి హౌసింగ్ ప్రోగ్రామ్స్ ద్వారా లక్ష ఇండ్ల దాకా కట్టించాలని మనవి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జయపాల్ :- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లోని 9 కోస్తా జిల్లాలు తరువాత తెలంగాణా జిల్లాల్లోని నల్గొండ, ఖమ్మం, రాయలసీమలోని చిత్తూరు జిల్లాలో మే నెలలో సంభవించిన తుఫాను వలన దాదాపు 825 మంది ప్రాణాలు కోల్పోవడం, మరి లక్షలాది ఇండ్లు నేలమట్టం కావడం జరిగింది. అంతేగాక మాకు అందిన సమాచారం ప్రకారం దాదాపు 59 వేల 100 హెక్టార్లలోని పంట వరద నీటిలో కొట్టుకొని పోయింది. అంతేగాక గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో దాదాపు 12,452 హెక్టార్ల పంట, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 16 వేల హెక్టార్ల పంట కొట్టుకొని పోయింది. ఒక్క మాటలో చెప్పాలంటే తుఫానుకు గురి అయిన ప్రాంతాలలోని రైతులు మరియు చేనేత పనివారల జీవనం అస్తవ్యస్తంగా మారిపోయింది. ఈ సమయంలో ప్రభుత్వం సరైన చర్య తీసుకొని సకాలంలో సహాయం అందించడంలో విఫలం అయింది. ఇండ్లు దెబ్బతిన్న వారికి, తోటలు దెబ్బతిన్న వారికి గానీ, వారికి ప్రకటించిన సహాయం చాలా నామినల్. సహాయం అందక వివక్షత ఎక్కడెక్కడ చూపినారో అక్కడి ప్రజలు దానిని ఎదిరించినప్పుడు అక్కడ లాఠీఛార్జీ చేయడమే గాక ఫైరింగ్ కూడ జరిగింది. మరి బియ్యం పంపకంలో కూడా చాలా అవకతవకలు జరిగినాయి. తుఫాను పీడితుల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించే బదులు అక్కడి మంత్రులు రాజకీయ కుమ్ములాటలో నిమగ్నమై వున్నారు. ముఖ్యమంత్రి గారు ఆ సమయంలో అమెరికాలో వున్నారు. అప్పుడు మంత్రులు సరైన నిర్ణయం తీసుకుని బాధితులను ఆదుకోవలసిన అవసరం ఎంతయినా వున్నది. తరచుగా తుఫానుకు గురి అయ్యే ప్రాంతాలలో బస్ షెల్టర్స్‌ను నిర్మించాలి. చెట్లను నాటాలి. బస్ షెల్టర్స్ వున్న చోట ఓవర్ హెడ్ ట్యాంక్స్ కట్టాలి. డ్రైనేజ్ సిస్టమ్‌ను మెరుగుపరచాలి. అక్కడ అనేక వేల

మంది కోళ్ల ఫారాల వాళ్లు నష్టపోయినారు. వాటికి ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయడంలో ప్రభుత్వం సహకరించాలి. అక్కడ వ్యవసాయ వనరులు దెబ్బతిని పంటలు పండించుకోడానికి అనుకూలంగా లేవు. అనేక వేల హెక్టార్లలో ఇసుకమేట వేసింది. దానిని తీసివేసి మరల ఆ భూములను వ్యవసాయానికి అనుకూలంగా మార్చడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం వున్నది. అంతేగాకుండా చేనేత కార్మికుల మగ్గాలు తుఫానులో కొట్టుకుపోయి వారి పరిస్థితి అధ్వాన్నంగా వున్నది. వారు మరమగ్గాలు పెట్టుకొని జీవించడానికి తగిన ఆర్థిక సహాయం చేయవలసిన అవసరం వున్నది. మత్స్య కార్మికులు పడవలను, ఇండ్లను కూడా కోల్పోయారు. ఈ మత్స్య కార్మికులకు, చేనేత పనివారలకు పక్కా గృహాల అవసరం ఎంతయినా వున్నదని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. బాలకోటిరెడ్డి (సత్తెనపల్లి) :- అధ్యక్షా, తుఫాను సహాయ కార్యక్రమాల గురించి చాలా మంది సభ్యులు చెప్పారు. నేను ఇక దాని గురించి జిల్లా మొత్తం పోదలచుకోలేదు. నా నియోజకవర్గంలోని ఫిరంగిపురం మండలంలో ఏవో అవకతవకలు జరిగాయని గౌరవ సభ్యులు శివప్రసాద్ గారు చెప్పినారు. నా నియోజకవర్గంలోని సత్తెనపల్లి ఏరియాలో 15వ తారీఖు కల్లా సహాయ కార్యక్రమాలు అన్నీ పూర్తి చేయడం జరిగింది. నా మీద పోటీ చేసిన సభ్యుడు సక్కుర్తి రామయ్య గారు పబ్లిక్ మీటింగులో మెచ్చుకోవడం కూడా జరిగింది. కానీ దీనికి ఒకటి చెబుతున్నాను. "మొగున్ని కొట్టి మొగసాల కెక్కినట్లుగా" మరి నరసరావుపేటలో జరిగిన అన్యాయం చెప్పడానికి వీలులేదు. నరసరావుపేట టౌన్‌లో ఇండ్లు పడిపోయినాయి. ఎన్యూమరేషన్ చేసే రోజులలో మరి ఆఫీసర్ల ఇంటికి తెలుగుదేశం వారు పోయి బెదిరించి మీ భార్యకు, పిల్లలకు దూరం అవుతారని బెదిరించినారు. ఇప్పటికయినా మించిపోలేదు. దీని మీద మంత్రిగారిని ఎంక్వయిరీ చేయమనండి. నరసరావు పేటలో జరిగిన అన్యాయం ఎంత? ఫిరంగిపురంలో జరిగిన అన్యాయం ఎంత? ఎన్ని లక్షలు స్వాహా అయినాయో ఇప్పుడే తేల్చమనండి. ఎంక్వయిరీ వేయమనండి. ఫిరంగిపురు మండలంలో చచ్చిపోయిన వారి పేర్లు నమోదు చేసినారని ఎలా మాట్లాడారు?

(అంతరాయం)

ప్రజలు మమ్ములను ఎనుకున్నది అబద్ధాలు మాట్లాడమని కాదు. దేశానికి ఒక మంచి చేయాలని పంపించారు. తప్పు పని చేసిన వారిని శిక్షించే దానికి వెనుకాడే ప్రశ్న లేదు. నేను 7.00 మొట్టమొదటే చెప్పాను. మొగున్ని కొట్టి మొగసాలకు ఎక్కినట్లు తప్పులు చేసిన వారే రా॥ . అందరివి తప్పులని విమర్శిస్తూ ఉంటారు. అధ్యక్షా, మీ ద్వారా మనవి చేసేది ఫిరంగిపురంలో అయిదుగురు చచ్చిపోయారు, న్యాయంగా అయిదుగురినే నమోదు చేయడం జరిగింది. అన్ని పనులు సక్రమంగా జరిగాయని చెప్పి అక్కడ ఉన్న అన్ని పార్టీల వారు పేపర్ పూర్వకంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. అక్కడ ఏమీ అవకతవకలు జరగలేదని చెప్పి మనవి చేస్తూ ఎప్పడయినా సరే తప్పు ఉంటే నేను విచారణకు రెడీగా ఉన్నానని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రామచంద్రరాజు (ఉండి) :- అధ్యక్షా, మే నెలలో అకాల తుఫాను సంభవించి మన రాష్ట్రం యావత్తును కూడా అన్ని రకాలుగా కూడా ధాన్యం సప్లయి చేసేటటువంటి జిల్లాలు అన్నీ కూడా నష్టపోవడం జరిగింది. ముఖ్యంగా, ఇటువంటి విపత్తులు వచ్చినప్పుడు మరి ప్రభుత్వం అన్ని రకాలుగా కూడా అక్కడ ఉన్నటువంటి ప్రజలను ఆదుకోవాలనేటటువంటి పరిస్థితి ఉంది. ఎందుచేతనంటే మన దేశంలో మే నెలలో ఇటువంటి విపత్తు సుమారుగా 40, 50 సంవత్సరాల క్రితం జరిగింది. అయితే ప్రమాదం ముందుగానే తెలియడం వల్ల ప్రభుత్వ సిబ్బంది బాగా పనిచేసినటువంటి పరిస్థితి ఏర్పడింది. మరి తుఫాను సహాయ కార్యక్రమాల కోసం ప్రజలకు ఎక్కువ ఖర్చు పెట్టడం జరిగింది కాని వారికి సహాయం చాలా తక్కువ జరిగింది. ఎందుచేతనంటే ఇటువంటి ఉపద్రవాలు జరిగినప్పుడు మనము పార్టీలకు అతీతంగా, ఏ ప్రభుత్వం ఉన్నా సరే ప్రజలకు సహాయం చేయాలి కాని మరి ఇటువంటి విపత్తు జరిగినప్పుడు దానిని విస్మరించడం, ప్రజలు ప్రత్యేకంగా రోడ్డు మీద పడి ధర్నాలు, సత్యాగ్రహాలు చేసేటటువంటి పరిస్థితి అంత మంచిది కాదు. మన బడ్జెట్ సెషన్ జరిగినప్పుడు అకాలంగా వర్షాలు కురిసాయి. మరి కోస్తా జిల్లాలలో ఉన్నటువంటి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలో ఈ అకాల వర్షాలు కురిసినందువల్ల ధాన్యం పూర్తిగా పాడైపోయింది. రంగు మారింది, మరి ఈ రైతులను ఆదుకోవాలని మేము ప్రత్యేకంగా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి విన్నవించడం జరిగింది. మరి అందరి సభ్యులతోటి మీటింగ్ కన్వీన్ చేశారు కాని ఒక్క రూపాయి ఖర్చు పెట్టి ధాన్యాన్ని సేకరించలేని పరిస్థితి లేనప్పుడు నిజముగా రైతులను ఈ ప్రభుత్వం మనల్ని ఆదుకుంటుంది అనే ఉద్దేశ్యముతో పండిన ధాన్యాన్ని పొలాలలోనే అట్టిపెట్టడం జరిగింది. అయితే మరి మే నెలలో తుఫాను వల్ల తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలోని రైతాంగం యావత్తు కూడా నష్టపోవడం జరిగింది. మరి రాష్ట్రానికి అవసరం వచ్చినప్పుడు, లేకపోతే దేశానికి అవసరం వచ్చినప్పుడు ఉపయోగపడేటటువంటి ఈ మూడు జిల్లాలు కూడా - మరి ఈవేళ కె.జి. రెండు రూపాయల బియ్యానికి గాని, ఎఫ్.సి.ఐ.కి గాని ప్రొక్యూర్‌మెంట్ చేసినప్పుడు 80 శాతం ఈ మూడు జిల్లాల నుంచే ప్రభుత్వానికి ఇవ్వడం జరుగుతూ ఉంది. అయితే ప్రభుత్వం చేసినది - ఈ మూడు జిల్లాలోని రైతులకు ఒక నయాపైస సహాయం చేయని పరిస్థితి ఏర్పడింది. మరి రైస్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను మేము ఏర్పాటు చేస్తామని చెప్పారు. కాని ఈవేళ్టికి కూడా ఎన్నో వేల బస్తాలు రైతుల దగ్గర కుళ్లిపోయిన పరిస్థితి ఏర్పడింది. అందరూ కూడా, ప్రతినిధులు ఆ పార్టీ ఈ పార్టీ కాకుండా అందరూ విజ్ఞప్తి చేశారు. అయినా సరే రైతులను ఏ విధంగాను ఆదుకోని పరిస్థితి. చివరకు ఇంత దురదృష్టకరమైనటువంటి పరిస్థితి ఉంటే ప్రథమ పంట వేసుకోడానికి కూడ ఏ విధమైనటువంటి లోన్స్ వాయిదా వేసి లోన్స్ ఇవ్వలేని పరిస్థితి. మరి ఎందుకు - మనము ప్రభుత్వములో ఉన్నప్పుడు రైతులను ఆదుకోలేని, మరి అటు ఉన్నటువంటి ప్రజలను ఆదుకోలేని పరిస్థితి. ఉన్నప్పుడు మరి కనీసం కేంద్ర ప్రభుత్వం రు. 86 కోట్లు ఇస్తే ఒక్క పైసా కూడా రైతులకు సహాయం చేయని పరిస్థితి ఉంది. మరి రైతులకు సహాయం చేస్తేనే, రైతు పండిస్తేనే బడుగు, బలహీనవర్గాల వారందరికీ కూడా మనం సహాయం చేసే పరిస్థితి కాని కేవలం ఈ రాష్ట్రములో ధాన్యాన్ని ఉత్పత్తి చేసే రైతుమ దురదృష్టకరంగా తుఫాను వస్తే ఆదుకోలేదంటే మరి వారందరూ కూడా చాలా

ఆవేదనతో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఒక్క రైతుకు కూడా రుణం వాయిదా వేసి మళ్లీ ఇవ్వడం జరగలేదు. ఈవేలిటికి కూడా ఈ తుఫాను వచ్చినందు వల్ల బాధపడుతూ ఉంటే ఒక మహమ్మారిలా టుంగ్రో వైరస్ వ్యాధి వచ్చింది. దీనివల్ల సుమారు రెండు మూడు లక్షల ఎకరాలలోని పంట సర్వనాశనమై పోయింది. రెండవ పంట పోయింది, ప్రథమ పంట 1989లో గోదావరి వరదలు వచ్చినప్పుడు పోయింది. మరి రెండవ పంట పోయింది. మళ్లీ ఈవేళ ప్రథమ పంట కూడా సర్వనాశనమై పోయింది. అయితే ప్రభుత్వం దీనికి ఏమి చేసింది? టుంగ్రోవైరస్ ఈ తుఫాను వల్ల వచ్చిందని శాస్త్రజ్ఞులు చెప్పారు. తుఫాను వల్ల సంక్రమించింది, దీని నుంచి కాపాడాలంటే కనీసం ఏ విధమైన సహాయం చేయలేని పరిస్థితి. ఈవేళ రైతాంగము మరి ఇటువంటి పరిస్థితులలో ప్రత్యేకంగా ఇటువంటి విపత్తు వచ్చినప్పుడు ఏ వర్గానికి, ఎవరికి నష్టం జరిగింది, వారిని ఆదుకోవాలన్నప్పుడు కనీసం రుణం ఇవ్వలేని పరిస్థితిలో, ఏమి చేయలేని పరిస్థితులలో ఈ ప్రభుత్వం ఉంటే ఈ వేళ కొన్ని లక్షల మంది రైతులు నష్టపోవడం జరిగింది, మరి ముఖ్యంగా కోళ్ల పరిశ్రమ - డెల్టా ఏరియాలో వ్యవసాయం మీద గిట్టుబాటు అవదని ఏవో చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకొని బ్రతుకుదామనే పరిస్థితిలో ఉన్న రైతాంగము సర్వనాశనమై పోయింది. అయితే మరి దానికి ఏ విధమైన సహాయం కాని, మరి రైతులకు ఇన్సూరెన్స్ కాని, మళ్లీ వారు తిరిగి పరిశ్రమ పెట్టుకోడానికి పరిస్థితి కల్పించే దానికి కూడా ఏ విధంగాను సహాయం చేయలేదు. ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లాలోని నరసాపురం ప్రాంతములో ఈ ఉప్పు తయారుచేసే చిన్న చిన్న రైతులు వారికి అర ఎకరం, ఎకరం ఉంటే ఆ ఉప్పు కాటారులు అన్నీ సముద్రములో కలిసిపోతే కనీసం వారిని ఆదుకొని మీకు ఎంతో నష్టం వచ్చింది ఈ రకంగా చేస్తాము అని చెప్పిన పరిస్థితి కూడా జరగలేదు. గతములో 1986లో వరదలు వచ్చి మా పశ్చిమ గోదావరి జిల్లా అంతా సర్వనాశనమైన పరిస్థితిలో రెండవ పంటకు నీళ్లు లేని పరిస్థితిలో అప్పుడు ఉన్నటువంటి తెలుగుదేశం ప్రభుత్వం మరి 20 రోజులలో డెల్టా సిస్టమ్‌ను సరిచేసి రైతు రెండో పంటకు చిన్న, సన్నకారు, పెద్ద రైతు అనే తేడా లేకుండా ప్రతి రైతుకు సహాయం చేయాలనే ఉద్దేశముతో ఎకరానికి రు. 250 సబ్సిడీ ఇవ్వడం జరిగింది. మరి దాని వల్ల ఎకరానికి 35, 40 బస్తాలు పండి, ప్రథమ పంట పోయినా సరే రెండవ పంటలో రైతులు లబ్ధి పొంది వారు నిలబడే పరిస్థితి ఏర్పడింది. అయితే మరి అప్పుడు 1986 వరదలలో గోదావరి ఆనకట్ట దిగువన ఉన్న ఆప్రాన్ పూర్తిగా కొట్టుకుపోతే సుమారు రు. 30, 40 కోట్లు ఖర్చుపెట్టి గోదావరి గట్టు వేయడం, అప్రాన్ కట్టించడం, ఇవన్నీ చేయడం వల్ల తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలోని రైతులకు ఎంతో సంతోషం కలిగింది. ఎందుచేతనంటే ప్రభుత్వం నష్టాన్ని భర్తీ చేసిందని, వారిని ఆదుకొందని. ఈ వేళ తుఫాను వచ్చింది. సముద్ర తీర ప్రాంతములో ఉన్నటువంటి ప్రజలందరూ కూడా తుఫాను వచ్చింది, మనము ఏ రకంగా బ్రతకాలన్న పరిస్థితులలో అక్కడ పెర్మనెంట్ ఇళ్లు కావాలి అంటే 1986లో మా పశ్చిమ గోదావరి జిల్లాలో 18 వేల ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం కట్టించడం జరిగింది. అయితే ఈవేళ ఉన్న పరిస్థితి ఏమిటి? ఉన్న ఇళ్లు కేన్సిల్ చేశారు. ఏ విధంగాను కూడా వారిని ఆదుకొనే పరిస్థితి లేదు. పోనీ కనీసం తుఫాను షెల్టర్స్, లేక ఇంకోటో, ఏమీ చేయలేని పరిస్థితి - ఒక ప్రజాప్రతినిధులను కాని, ఎవరినైనా కాని ఏ విపత్తు జరిగింది మీ ప్రాంతములో ఏమి నష్టం జరిగిందని సంప్రదించకుండా ఈవేళ అన్ని పరిస్థితులలో

కూడా ప్రజలకు అయోమయంగా ఉన్న పరిస్థితి. ఏ ప్రభుత్వం అయినా సరే వచ్చింది అంటే మన బాగోగులు కోరుతుంది మనల్ని ఆదుకుంటుందని సంతోషంగా ఉంటారు కాని మనల్ని ఏ విధంగాను ఆదుకోదు, ఈ ప్రభుత్వం వల్ల నష్టపోతాము అనే పరిస్థితులు చేశారు మరి. 7-10 రా॥ ఈవేళ తుఫాను పీడిత ప్రాంతాలలో ఎన్ని ఇళ్లు కట్టిస్తారు? ఇటు నెల్లూరు జిల్లా నుంచి అటు విశాఖపట్టణం వరకు సర్వనాశనం అయిన పరిస్థితులలో బలహీన వర్గాల ప్రజల కోసం ప్రభుత్వం ఏమి ఆలోచేన చేస్తోంది? బడ్జెట్ సందర్భంలో సమరసింహారెడ్డి గారిని అడిగితే మేము ఏమైనా చేస్తామని చెప్పారు. అలాగే ఆనాడు వ్యవసాయ శాఖామంత్రి గారు రైతులకు ఏ విధమైన సహాయం చేస్తారని అడిగితే మీకంటే కూడా బాగానే చేస్తామన్నారు. కాని రైతులకు ఒక్క పైసా అయినా సహాయం చేశారా? నల్లగొండ జిల్లాలో వడగండ్ల వాన పడి రైతులు నష్టపోయారని మేము చెబితే మమ్మల్ని అడగవద్దు, మీకంటే బాగా సహాయం చేస్తామన్నారు. ఇక ప్రపంచ బ్యాంకు నుంచి సహాయం తీసుకొంటున్నారంటే మేము ఎంతో సంతోషించాం. ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకొని చేస్తున్నారనుకొన్నాం. కాని ఈనాడు అటు నెల్లూరు నుంచి ఇటు విశాఖపట్టణం వరకు గల సముద్రతీర గ్రామాలలో తుఫాను షెల్టర్లు నిర్మించడానికి గాని, రోడ్లు వేయడానికి గాని ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదు. అప్‌ల్యాండ్స్‌లో వున్న మెయిన్ రోడ్లకు ఖర్చుపెడతారట. ముఖ్యమంత్రిగారు కష్టపడి తీసుకువచ్చిన 715 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడానికి మొదట ఏ ప్రపోజల్స్ పెట్టాలో వాటికి మాత్రమే ఖర్చుపెట్టాలిట, వాటిని మార్చడానికి వీలులేదు అన్నారు. దీనివల్ల తీర ప్రాంతం వారికి న్యాయం జరగడం లేదు. కాబట్టి మేము కోరేది అక్కడ డ్రెయిన్స్ త్రవ్వడానికి ప్రపంచ బ్యాంకు నుంచి వచ్చిన డబ్బును ఖర్చుపెట్టేందుకు ప్రావిజన్ ఏర్పాటుచేయాలి. అలాగే అక్కడి రోడ్స్ కూడా సర్వనాశనం అయ్యాయి. అందువల్ల అక్కడి రోడ్స్ గాని, డ్రెయిన్స్ కాని, వాటర్ వర్క్స్‌కు గాని ప్రపంచ బ్యాంకు నుంచి వచ్చే సహాయం నుంచి ఖర్చుపెట్టి పనులు చేయాలని కోరుతున్నాను. అలాగే తీర ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం చేయాలి. ఇక రైతుల విషయం మాకు తెలుసు, వారికి ఏ విధమైన సహాయం చేయలేదు. కనీసం ఇప్పటికైనా రైతులకు కోఆపరేటివ్ లోన్స్ ఇప్పించండి అని మనవి చేస్తున్నాను. ఈ విషయాలన్నీ పరిశీలించి రైతులకు గాని, బలహీన వర్గాల వారికి గాని సహాయం చేసి న్యాయం చేకూర్చాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ కె. ఎర్రంనాయుడు :- అధ్యక్షా, మే నెలలో వచ్చిన తుఫాను, భారీ వర్షాల వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్షాలాది కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారన్న సంగతి మీకు తెలుసు. ఆంధ్రప్రదేశ్‌లో గత వంద సంవత్సరాలుగా ఇలాంటి తుఫాను కని, వినీ ఎరుగనిది అలాంటి తుఫాను బీభత్సం సంభవిస్తే రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం సకాలంలో చర్యలు తీసుకొని ఎక్కువగా ప్రాణ నష్టం లేకుండా చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కోరిన తక్షణమే ప్రధానమంత్రి గారు, ఉప ప్రధానమంత్రి గారు కావలసిన వనరులన్నింటినీ సమకూర్చి రాష్ట్ర ప్రభుత్వానికి చేయూతనిచ్చి సకాలంలో ఆదుకొన్నందుకు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ సందర్భంలో గౌరవ మిత్రులు చాలా సలహాలు ఇచ్చారు. అయితే మా

శ్రీకాకుళం జిల్లా కూడా నష్టపోయిన జిల్లాలలో ఒకటి కాబట్టి మా జిల్లాకు సంబంధించిన కొన్ని విషయాలు మీద్వారా ప్రభుత్వ దృష్టికి తేదలచుకున్నాను. శ్రీకాకుళం జిల్లాలో వున్న 37 మండలాలలో 11 మండలాలు తుఫాను వల్ల వచ్చిన భారీ వర్షాల వల్ల పూర్తిగా నష్టపోయాయి. తుఫాను తాకిడికి 90 గ్రామాలు గురి అయ్యాయి. ఏడుగురు చనిపోయారు. శ్రీకాకుళం పట్టణం మొత్తం నాగవళీ నది ముంపుకు గురై సుమారు 13 వేల ఇళ్లు పాక్షికంగానూ, 4 వేల ఇళ్లు పూర్తిగానూ దెబ్బతిన్నాయి. సహాయ, పునరావాస కార్యక్రమాలు చాలావరకు జరిగినప్పటికీ పూర్తి స్థాయిలో కార్యక్రమాలు జరగలేదు. 4 వేల ఇళ్లు పూర్తిగానూ దెబ్బతిన్నాయి. సహాయ, పునరావాస కార్యక్రమాలు చాలా వరకు జరిగినప్పటికి పూర్తి స్థాయిలో కార్యక్రమాలు జరగలేదు. 4 వేల ఇళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని మీరు ఇచ్చిన నివేదికలో తెలియజేశారు. వారికి ఇళ్ల నిర్మాణం కోసం ఎలాంటి చర్యలు తీసుకొంటున్నారని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. వంశధార ఎడమ కాలువ అయితేనేమి, నాగావళి సిస్టం అయితేనేమి ఈ సంవత్సరం రైతాంగానికి నీరు అందించేలా యుద్ధ ప్రాతిపదిక మీద పనిచేయాలని మంచి ఉద్దేశంతో తలపెట్టినా ఇంతవరకూ ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. జిల్లా కలక్టరు, జిల్లా యంత్రాంగం, ఇరిగేషన్ సిబ్బంది రైతులకు నీరు ఇవ్వాలన్న సదుద్దేశంతో 80 శాతం కార్యక్రమాలు పూర్తిచేసినా ఇంతవరకూ నిధులు మంజూరు చేయలేదు. వారు అప్పులు చేసి కార్యక్రమాలు చేశారు కాబట్టి అది కూడా ప్రభుత్వం వారి దృష్టికి తెస్తున్నాను. వారికి చాలా టెలిగ్రామ్స్ కూడా వచ్చాయి. కాబట్టి జిల్లా కలెక్టరుతో సంప్రదించి వెంటనే నిధులు మంజూరు చేయాలని మనవి చేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో ఇచ్ఛాపురం నుంచి రణస్థలం వరకు తీరప్రాంతం ఉంది. మీరు సైక్లోన్ షెల్టర్స్ నిర్మించాలనుకొన్నారు. అయితే మూడు సంవత్సరాల క్రితం తయారుచేసిన లిస్టులో ఉన్న ప్రాంతాలలో మీరు సైక్లోన్ షెల్టర్స్ నిర్మించాలనుకొంటున్నారు. ఈ మధ్య ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష సాభ్యులతో చర్చలు జరిపిన సందర్భంలో మేము ఒక లిస్టు ఇచ్చాం. ఏ ఏ ప్రాంతాలలో సైక్లోన్ షెల్టర్స్ కడితే ఉపయోగపడతాయో ఆ లిస్టు ఇవ్వడం జరిగింది. ఇదివరకు కొన్ని చోట్ల కట్టినవి వున్నాయి, కాని అవి ఉపయోగపడనటువంటి పరిస్థితి ఉంది. మేము ఇప్పుడు ఎగ్రికల్చర్ మినిష్టరుగారికి, రెవెన్యూ మినిష్టరు గారికి ఇచ్చిన రిప్రజెంటేషన్‌లో ఏ ఏ స్థలాలలో షెల్టర్స్ కడితే తుఫాను వల్ల నిరాశ్రయులైన వారికి ఉపయోగపడతాయో పేర్కొన్నాం. కాబట్టి ఆ ప్రాంతాలలో తుఫాను షెల్టర్స్ కట్టాలని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా పాలకొండ రెవెన్యూ డివిజన్‌లో నాగావళి ప్రవహిస్తుంది. మా జిల్లాలో వున్న రెండు నదులు కూడా ఫ్లాష్ రివర్స్, అంటే ఎండా కాలంలో నీరు ఉండదు, కాని వర్షాకాలంలో వర్షం పడ్డప్పుడు విపరీతమైన వేగంతో నదులు ప్రవహిస్తాయి. అక్కడ తగిన కమ్యూనికేషన్స్ లేవు కాబట్టి ఒక్కసారిగా వరదలు వస్తే అనేక గ్రామాలు ముంపుకు గురైతే సకాలంలో సమాచారం అందకపోవడంతో ఇబ్బంది కలుగుతోంది కాబట్టి ఆ రెండు నదులకు కూడా హోమ్ రేడియో సిస్టంను శాంక్షన్ చేయాలని చెప్పాము. కాబట్టి ఈ విషయంలో మంత్రిగారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇక ఈ మధ్య వ్యవసాయ శాఖా మంత్రిగారు శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వెళ్లినప్పుడు చాలామంది రైతు సోదరులు వారి దృష్టికి తెచ్చే ఉంటారు, అసెంబ్లీ సమావేశాలు వున్నందు వల్ల నేను వెళ్లలేకపోయాను. అక్కడ ఇసుక మేట వేయడం వల్ల నష్టపోయిన రైతాంగం చాలా మందికి

ఇంతవరకూ నష్టపరిహారం ఇవ్వలేదు. అందువల్ల సెంట్రల్ బ్యాంక్ ద్వారా గాని, నేషనలైజ్డ్ బ్యాంక్స్ ద్వారా గానీ రైతులకు ఋణాలు ఇప్పించి యుద్ధ ప్రాతిపదికపై వారికి సహాయం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇక శ్రీకాకుళం జిల్లా అంతా గ్రామీణ ప్రాంతాలతో కూడుకొన్నది, తీర ప్రాంతంతో కూడుకొన్నది, అక్కడ పూర్తిగా కమ్యూనికేషన్ సదుపాయాలు లేవు. మనకు స్వాతంత్ర్యం వచ్చి 43 సంవత్సరాలు పూర్తయి 44వ సంవత్సరంలో అడుగుపెట్టినా ఇంతవరకూ సుమారు 50 శాతం గ్రామాలకు కనీసం రెవెన్యూ అధికారులు వెళ్లి ప్రజలను తరలించడానికి, వాహనాలు వెళ్లడానికి కమ్యూనికేషన్ సౌకర్యాలు లేవు. శ్రీకాకుళం జిల్లా రాష్ట్రం చివర ఒరిస్సా సరిహద్దులో వున్న జిల్లా, వెనుకబడిన జిల్లా కాబట్టి ఈ జిల్లాకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఇచ్చి కమ్యూనికేషన్ సదుపాయాలు కల్పించే విషయంలో జిల్లా కలెక్టరు నుంచి ఒక రిపోర్ట్ తెప్పించుకొని కమ్యూనికేషన్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. జిల్లాలో సుమారు 100 కిలోమీటర్ల పొడవు తీరప్రాంతం వుంది, ఇచ్ఛాపురం నుంచి రణ స్థలం వరకు అనేక ఫిషర్‌మెన్ విలేజెస్ ఉన్నాయి. కాబట్టి ఇతర ప్రాంతాలలో ప్రాజెక్కులు మొదలైనవి నిర్మించేందుకు ఎలాంటి ప్రాధాన్యత ఇస్తున్నారో ఇక్కడ కమ్యూనికేషన్ సదుపాయాలు కల్పించేందుకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వాలని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఫిషర్‌మెన్ కాలనీలను నిర్మించడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. మాకు కూడా 100 కిలోమీటర్ల ప్రాంతం ఉంది, సుమారు ఐదు నియోజకవర్గాలను కలిపే తీరప్రాంతం ఉంది కాబట్టి ఇతర జిల్లాలో వరల్డ్ బ్యాంక్ నిధుల ద్వారా, రాష్ట్ర ప్రభుత్వ నిధుల ద్వారా ఎంత సంఖ్యలో ఇళ్లు నిర్మిస్తున్నారో శ్రీకాకుళం జిల్లాకు కూడా అంతే సంఖ్యలో ఇళ్లను కేటాయించాలని కోరుతూ ఈ చిన్న సమస్యకు మంత్రిగారు తమ రిప్లయ్‌లో సమాధానం ఇచ్చి మమ్ములను సంతృప్తి పరచాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. రాంబాబు (రేపల్లె) :- అధ్యక్షా, మొన్న వచ్చిన తుఫానుకు తీవ్రంగా ఎఫెక్ట్ అయిన నియోజకవర్గం నాది. నా నియోజకవర్గం మీదుగానే తుఫాను క్రాస్ కావడం జరిగింది. అయితే ప్రభుత్వం ముందుగానే జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో చూపించిన శ్రద్ధ వల్ల అనేక నిండు ప్రాణాలు తుఫాను బీభత్సం నుంచి కాపాడబడడం జరిగింది. అయితే, ఆస్థి నష్టం
7.20 మాత్రం నివారించడంలో ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకున్నప్పటికి కూడా సాధ్యం
రా॥ కాలేదు. ముఖ్యంగా పంటల సీజన్ కావడం వల్ల, వరి కుప్పలు కొట్టుకొని, ధాన్యాన్ని ఇంటికి చేరవేసుకోవడం వల్ల రైతులకు అనుకున్నంత నష్టం జరుగకుండా తక్కువ స్థాయిలో నష్టం జరిగింది. పల్ల తోటలు, మామిడి, చెరుకు, అరటి తోటలకు తీవ్రమైన నష్టం జరిగింది. లంక ప్రాంతంలో ఉన్న ప్రజలు ఉపాధిని కూడా కోల్పోవడం జరిగింది. అయితే, ప్రభుత్వం గతంలో కన్నా కూడా యీసారి, తక్షణ సహాయం అందించడంలో చాలా శ్రద్ధ వహించడం జరిగింది. గతంలో ఇళ్లు పడిపోతే - తుఫానులో రు. 150 ఇచ్చింది. ఈసారి ప్రభుత్వం ఇళ్లు పడిపోతే రు. 500 మళ్లీ రు. 200 యుటిన్సిల్సును, క్లాత్సును కొనుక్కోవడానికి సహాయంగా కన్‌సిడరెబుల్ ఎమౌంటును పెంచడం వల్ల చేదోడువాదోడుగా డబ్బు తీసుకుని పునర్నిర్మించుకోవడంలో ప్రభుత్వం శ్రద్ధ వహించి తక్షణ సహాయం అందించింది. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం వల్లనైతేనేమి, తక్షణ సహాయం అందించడం గాని ప్రభుత్వం

చాలా శ్రద్ధ తీసుకున్నప్పటికీ కూడా ముఖ్యంగా మా గుంటూరు జిల్లాలో కొంత లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ ఏర్పడింది. ఇంకొక గౌరవ సభ్యులు ప్రస్తావించారు. కనగాలలో (మండలంలో) తుఫాను సందర్భంగా సహాయం అందలేదని ఆందోళన చేస్తుంటే, కొట్టి చంపారని అన్నారు - ఇది నా నియోజకవర్గానికి సంబంధించిన ఊరు. వాస్తవాన్ని ఆ నియోజకవర్గ శాసనసభ్యునిగా సభ ముందు ఉంచవలసిన బాధ్యత నా మీద ఉన్నది. అసలు వాస్తవంగా జరిగిన విషయం ఏమిటంటే - ప్యారెజాన్ అనే స్త్రీ - యువతి గత సంవత్సరంన్నర నుంచి తీవ్రంగా అస్వస్థతతో బెడ్ మీద ఉన్నది. ఆమె వారం రోజులకో, మూడు రోజులకో, ఒక రోజుకో చనిపోతుందని బంధువులు వేచి చూస్తున్న సమయంలో యీ తుఫాను రావడం. హఠాత్తుగా సహజ మరణం చెందడం జరిగింది. అయితే, రాజకీయ లబ్ధి పొందాలని కొన్ని రాజకీయ పార్టీలు ఆమె దగ్గరకు వెళ్లి, వారి బంధువులకు డబ్బులు ఇచ్చి పోలీసులు దాడిచేసి కొట్టడం వల్ల ఆమె చనిపోయిందని చెప్పమని వారి బంధువుల చేత చెప్పించడం-- ప్రెస్‌లో ఇవ్వడం జరిగింది. ఇది జరిగిన వెంటనే నేను ఆ గ్రామానికి వెళ్లడం, మా జిల్లా మంత్రిగారు శ్రీ జానీ గారు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి జరిగిన వాస్తవాన్ని కనుక్కోవడం జరిగింది. ఎందుకు చెప్పుతున్నానంటే. తుఫానులో జరిగినటువంటి చర్యలను, అసలు ప్రభుత్వం తప్పు చేసినా దాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం - ప్రభుత్వం వినకపోతే ఆందోళన రూపంలో - ఉద్యమ రూపంలో ప్రతిపక్షాలు తీసుకురావడం ప్రతిపక్షాల బాధ్యత అయినప్పటికీ లేని విషయంలో - ఒక సహజ మరణాన్ని పోలీసుల హత్యగా మార్చి ఒక నీచమైన ఎత్తుగడగా చేయడం జరిగింది. 10 ఏళ్ల బాలిక సహజ మరణాన్ని ఉపయోగించుకొని రాజకీయ లబ్ధి పొందాలనే రాజకీయ పార్టీలు ప్రయత్నం చేయడం కన్నా నీచమైనది మరొకటి లేదని సభాముఖంగా మీ ద్వారా మనవి చేస్తున్నాను. అలాంటి నీచమైన ఎత్తుగడలు మానుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. నేను ప్రత్యేకంగా మనవి చేసేది ఏమిటంటే, కోస్తా ఆంధ్రాలో తరచూ తుఫానుకు గురి అవుతున్నది. ఇళ్లు కూలిపోవడం, పంటలు సర్వనాశనం కావడం ఇవన్ని కాకుండా ఎలక్ట్రిసిటీ పూర్తిగా విచ్ఛిన్నం అయిపోవడం, టెలికమ్యూనికేషన్ విచ్ఛిన్నం కావడం వల్ల అనుకున్న సహాయం అందించడం వీలు కావడం లేదు. తడ నుంచి శ్రీకాకుళం వరకు. కోస్తల్ ఏరియాలో తరచూ ఎలక్ట్రిసిటీ, టెలిఫోన్ సౌకర్యాలు గురికావడం జరుగుతున్నది. కాబట్టి, వీటిని భూగర్భంలో వేసేటటువంటి ప్రతిపాదనను అవసరమైతే కేంద్రప్రభుత్వంతో చర్చించి ఆ నిర్మాణాన్ని. ఆ కార్యక్రమాన్ని చేపడితే తుఫాను ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి ఉపయోగపడుతుంది. ఎలక్ట్రిసిటీ. కమ్యూనికేషన్ సదుపాయం యీ రెండూ కరక్టుగా ఉంటాయి. ఈ రెండూ కరక్టుగా ఉన్నప్పుడు తక్షణ సహాయం అందించడంలో ప్రభుత్వానికి నూటికి నూరుపాళ్లు ఉపయోగపడుతుంది. దీని మీద ప్రత్యేక శ్రద్ధ వహించి తడ నుంచి శ్రీకాకుళం వరకు మరియు కోస్తా ఆంధ్రాలో టెలిఫోన్ కమ్యూనికేషన్ భూగర్భంలో చేయవలసిన అవసరం ఉంది. దీన్ని యుద్ధప్రాతిపదికపై చేయాలని కోరుతున్నాను. అంతే కాకుండా, తుఫాను సంభవించినప్పుడు పూరిపాకలు పక్కా ఇళ్లు పడిపోయాయి. తుఫాన్లు తీవ్రస్థాయిలో యీ మధ్యకాలంలో వస్తున్నాయి. కారణాలు ఏమైనా - అయితే వాటికి శాశ్వత పరిష్కార మార్గాన్ని కనుగొనవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. అది ఏమిటంటే - పక్కా ఇళ్లు నిర్మాణాన్ని ముఖ్యంగా కోస్తా ఆంధ్రా ఏరియాలో.

సముద్రానికి 15-20 కి.మీ. ఉన్న దూరప్రాంతాన్ని గుర్తించి మొత్తం అన్నిటికి కూడా ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం చేస్తే తుఫాను వచ్చినప్పటికి కూడా ప్రాణనష్టం జరగకుండా, మానసికంగా ఆందోళన చెందకుండా ఉంటుంది. అందువల్ల పక్కా గృహాల నిర్మాణాన్ని ఎంత ఖర్చు అయినా సరే ప్రభుత్వం చేపట్టాలి. ఒక నూతనమైన పద్ధతి, ప్రణాళికను, స్కీమ్‌ను ప్రవేశపెట్టాల్సిన అవసరం వున్నది. అలా ప్రవేశపెట్టితే భవిష్యత్తులో తుఫాను వల్ల ఎక్కువ నష్టం జరుగకుండా ఉంటుంది. కాబట్టి, మంత్రివర్యులు యీ విషయాలను గమనించి తక్షణం యీ మూడు విషయాలకు శ్రద్ధ వహిస్తే భవిష్యత్తులో తీవ్ర నష్టానికి గురికాకుండా ఉంటారు. కాబట్టి యుద్ధప్రాతిపదిక మీద ప్రారంభించవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రామచంద్రారావు (తాళ్లరేవు) :- అధ్యక్షా, మే నెలలో సంభవించిన తుఫాను భయంకరమైన తుఫాను. రమారమి 10 జిల్లాలలో వచ్చింది. అయితే, యీ తుఫానుకు కోట్లాది రూపాయల ఆస్థి నష్టం, జరిగినప్పటికి కూడా, అనేక ఇళ్లు పడిపోయినప్పటికి కూడా మరి అనేక మంది రోడ్డున పడి ఉన్నటువంటి సందర్భంలో ప్రభుత్వం బాధ్యతగా తాత్కాలిక పునరావాస కార్యక్రమాలు జరిపింది ఏమో కాని, ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని చెప్పి తెలియచేస్తున్నాను. పెనుతుఫానులో సర్వం కోల్పోయిన యీ బాధితులకు సహాయం కావాలని కోరితే కృష్ణా గుంటూరు జిల్లాల్లో లాఠీ ఛార్జీ చేశారు. బస్సులు తగులపెట్టడం జరిగింది. రాస్తారోకో చేయడం జరిగింది. బండ్‌లు చేయడం జరిగింది. గొడవలు చేయడం జరిగింది. ఈ రకంగా జరిగింది అంటే, కార్యక్రమాలు సరిగా జరగలేదని, పునరావాస కార్యక్రమాలు అందలేదని ఇవి నిదర్శనంగా కనిపిస్తున్నాయి. గతంలో అనేక సార్లు తుఫాన్లు వచ్చినప్పుడు బండ్‌లు గాని, గొడవలు గాని కనీవిని ఎరుగము. ఇటువంటి సమయంలో ప్రభుత్వం ఉందా లేదా అని ప్రజలకు తెలియచేయాలి. ప్రభుత్వం ఉంది అనే పద్ధతిలో, వారిని ఆదుకొంటాం, సహాయ సహకారాలు చేస్తామని ఓదార్చే నాథుడు లేడు. పెనుతుఫాను వచ్చిన వారం, 10 రోజులకు కూడా జిల్లా మంత్రి తిరగడం జరగలేదు. వచ్చి, ఆ తుఫాను బాధితులను ఆదుకొని, ఓదార్చే ఆత్మస్థయిర్యం కల్పించవలసిందిపోయి, వారికి ఏమీ లేకుండా చేయడం వల్ల నిరాశనిస్పృహలు ఏర్పడి బండ్‌లు చేయడం జరిగింది. లాఠీ ఛార్జి జరిగింది. దారుణంగా జరిగింది. తునిలో తాండవ నది నీరు వచ్చింది. తుఫానుతోబాటు వరద కూడా వచ్చింది.

7-30 రా॥ తాండవ నది నీరు క్రిందకు - తునికి వదులుతున్నాము అని ఎం.ఆర్.వొ. ప్రజలకు తెలియచేయాలి. అటువంటిదేమీ లేదు. ఏ ఒక్క అధికారి కూడా వచ్చి తాండవ నదిలో నీరు ఎక్కువగా ఉంది, క్రిందకు వదులుతున్నాము, జాగ్రత్త అని చెప్పిన అధికారి ఒక్కరూ కనిపించలేదు. సడెన్‌గా క్రిందకు వదలడం వల్ల కోట్లాది రూపాయల ఆస్థి నష్టం జరిగింది. శంకవరం మండలంలో శంకవరం గ్రామం మొత్తం మునిగిపోయింది. చెట్లు కొట్టుకుపోయాయి. పెద్ద పెద్ద రాళ్లు కొట్టుకు పోయాయి. వారం రోజులయినా కూడా అక్కడకు వెళ్లిన నాథుడే లేడు. ఎవరూ కూడా తునికి రాలేదు. అదే విధంగా తాత్కాలిక పునరావాసం కల్పించాలి. తూర్పు గోదావరి జిల్లాలో కిరోసిన్ సప్లయి చేయలేదు. ఈ రకంగా జరిగింది. 1986లో వరదలు వస్తే, ఒక్క రెండు రోజులలోనూ మా ప్రభుత్వం మొత్తం సహాయ కార్యక్రమాలు చేశాము. కావలసిన బియ్యం కానీ, కిరోసిన్ కానీ స్టాక్ పెట్టి, ప్రజలకు పంపిణీ

చేసింది. కాంగ్రెస్ పార్టీలో చాలా మంది చెబుతారు. తమ పార్టీ 100 సంవత్సరాల చరిత్ర గలదనీ, తమకు 40 సంవత్సరాల అనుభవం ఉందని చెబుతారు. కానీ ఏ అనుభవం లేని రామారావు గారు బాగా చేశారు అని ప్రజలు అనుకుంటున్నారు. 40 సంవత్సరాల అనుభవం గల కాంగ్రెస్ విఫలం అయిందని ప్రజలలో నిరాశానిస్పృహలు వస్తున్నాయి. పరిస్థితి ఈ విధంగా ఉంది. ఇక బియ్యం సంగతి ఎట్లా ఉంది? కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఈ కార్యక్రమం ఇచ్చారు. వారి ద్వారా పంపిణీ చేశారు.

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా, ఒక్క విషయం మంత్రిగారు వినడం లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మంత్రిగారు ఎటెన్షన్ చూపడం లేదంటున్నారు.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు :- తుఫానును వారు పట్టించుకోవడం లేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- అధ్యక్షా, నేను ఇప్పుడే వారిని కోరుతున్నాను. గౌరవ సభ్యులలో ఎవరయినా సరే, నా వద్దకు వచ్చి, కూర్చుని, నా పేపర్స్ వాచ్ చేయమనండి. ఏం వ్రాసుకున్నానో చూడమనండి.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు :- మంత్రిగారికి తుఫాను మీద లేదు. రాజకీయ తుఫాను మీద శ్రద్ధ ఉంది. సరే. ఇక బియ్యం పంపిణీ కాంగ్రెస్ కార్యకర్తలకు ఇచ్చారు. మేము ఎప్పుడూ ఆ రకంగా చెయ్యలేదు. గ్రామ కమిటీలకు ఇచ్చాము. అఖిలపక్ష కమిటీలు వేశాము. వాటి ద్వారా పంపిణీ చేసి, అవకతవకలు జరిగితే చూశాము. కేవలం వీరు కాంగ్రెస్ కార్యకర్తల ద్వారానే చేస్తారా? వారు తయారు చేసిన లిస్టుల ద్వారానే పంపిణీ చేస్తారా? ఒక ఊరిలో 5 కిలోలు, ఒక ఊరిలో 2 కిలోలు, ఒక ఊరిలో 3 కిలోలు, ఒక ఊరిలో 20 కిలోలు. ఏమిటీ వ్యత్యాసం? 17 లక్షల కుటుంబాలకు 20 కిలోల చొప్పున ఇచ్చామన్నారే? ఎక్కడ ఇచ్చారో చెప్పమనండి. సభాముఖంగా అడుగుతున్నాను. ఎక్కడ ఇచ్చారు 20 కిలోలు? మా నియోజక వర్గంలో 5 కిలోల కంటే ఎక్కువ నేను ఇవ్వలేకపోయాను. కలెక్టరును అడిగినా, 5 కంటే ఎక్కువ ఇవ్వడానికి వీలు లేదు అన్నారు. 20 కిలోలు ఇచ్చినట్లుగా తప్పుడు సమాచారం సభకు ఇచ్చారు. అట్లాగే ఇళ్లకు కాంపెన్‌సేషన్ ఉంది. రు. 14 లక్షలు ఇచ్చామని చెప్పారు. ఎవరికి ఇచ్చారు? డాబాలు, పెద్ద పెద్ద పెంకుటిళ్లు ఉన్న వారికి ఇచ్చారు. గ్రామంలో 300, 500 జనాభా ఉంటే 1000 పేర్లు ఇచ్చారు. ఈ రకంగా ఉంది. ఈ ప్రభుత్వం ఎట్లా ఉందో దీని వల్ల తెలుస్తోంది. కేవలం వారి జేబులు నింపడానికే చేశారు. ఇండుకు ప్రభుత్వానికి నిరసన తెలియచేస్తున్నాను. రు. 134 కోట్లలో బియ్యానికి 89 కోట్ల రూపాయలు, వస్త్రాలకీ, పాత్రలకి రు. 1 కోటి, ఇళ్ళకు రు. 44 కోట్లు ఇచ్చారు. మొత్తం రు. 304 కోట్లలో ఈ విధంగా జరిగింది. మిగతాది ఎవరికి పోయింది? ఎవరి జేబులోకి పోయింది? లాఠీఛార్జి జరగడానికి కారణం ఏమిటి? కృష్ణా, గుంటూరు జిల్లాలలో సరిగ్గా అందలేదు. తూర్పు గోదావరి జిల్లాలో అనేక బంద్‌లు జరిగాయి. అరెస్టులు చేశారు. పునరావాసం కల్పించడంలో విఫలం అయినారు.

రైతుల విషయం :- రైతులకు ఈ ప్రభుత్వం ద్వారా ఏరకంగానూ న్యాయం జరగడం లేదు. పంటలు పోయాయి. కుప్పలు పోయాయి. ధాన్యరాసులు మునిగిపోయాయి. పైర్లు

పూర్తిగా మునిగిపోయాయి. ఏ రకంగానూ ఈ ప్రభుత్వం సహాయం చేయలేదు. కేంద్ర ప్రభుత్వం గైడ్ లైన్స్ ప్రకారంగా, ఎకరానికి రు. 200 ఇవ్వవలసింది, రు. 80 చొప్పున మినుముకు, పెసలకు ఇవ్వమని ఈ ప్రభుత్వం ఆదేశించింది. గతంలో 1986లో వరదలు వస్తే, ఎకరానికి రు. 250 మా తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చింది. ఈ ప్రభుత్వం రు. 80 ఇచ్చింది. అందులో సగం రు. 40 మా జిల్లాలో ఇచ్చారు. మిగతాది ఏమయిందో తెలియదు. ఈ రకంగా ఉంది. మే 31న మంత్రి జనార్ధన రెడ్డి గారు ఒక ప్రకటన చేశారు. హెక్టారుకు వరికి రు. 625 ఇస్తామన్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ -: ఎండోమెంట్స్ మినిస్టర్ గారు ఏదో క్లారిఫికేషన్ ఇస్తామన్నారు.

శ్రీ కె. బాపిరాజు :- నిన్ననే ప్రపంచ బ్యాంక్ స్కీము క్రింద శాశ్వత పనుల కోసం రు. 713 కోట్లు తీసుకువచ్చినందుకు ఆయన స్వయంగా ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు చెప్పడం నేను విన్నాను. రైతుల కోసమే రు. 713 కోట్లు వచ్చింది. తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు :- నేను వరల్డ్ బ్యాంక్ స్కీం గురించి అడగలేదు. గత ప్రభుత్వం రు. 250 ఇచ్చింది. ఈ ప్రభుత్వం రు. 80 మాత్రమే ఇచ్చింది.

శ్రీ ఎం. ఓంకార్ :- రు. 713 కోట్లు వచ్చిందా? రాబోతుందా?

శ్రీ సిహెచ్. రామచంద్రరావు :- మే 31న పత్రికా విలేఖరుల సమావేశంలో వారు చెప్పారు. హెక్టారుకు రు. 625 ఇస్తామన్నారు. ఇవ్వలేదు. ఇసుక మేటలు వేస్తే ఎకరానికి రు. 1000 అన్నారు. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. బ్యాంకుల నుంచి అప్పులన్నారు. ఇవ్వలేదు. ఉప్పు ఊరిన ప్రాంతాలలో ఎకరానికి రు. 100 ఇస్తామన్నారు. అదీ ఇవ్వలేదు. జిప్సం ఇస్తామన్నారు. రోడ్డు ప్రక్కన పారేసి, ఒక్క కిలో కాదు అరకిలో కూడా ఇవ్వలేదు. జింక్ ఇస్తామన్నారు. అది కూడా ఇవ్వలేదు. కబుర్లు చెప్పి, కాలక్షేపం చేస్తోంది ఈ ప్రభుత్వం. పేపర్ల మీదనే తప్ప, వాస్తవంగా ప్రజలకు అందడం లేదు. అరచేతిలో స్వర్గం చూపుతున్నారు. అంతే. తడిసిన ధాన్యాన్ని ఎఫ్.సి.ఐ. ద్వారా కొంటామన్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- కన్‌క్లూడ్ చెయ్యండి.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు :- గతంలో 1983లో బస్తాకు రు. 10 నూ తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చింది. ఈ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. బస్తాను రు. 35 లకు రైతులు అమ్ముకున్నారు. రు. 150 విలువ చేసే బస్తా రు. 35 లకు అమ్ముకున్నారు. రైస్‌ఫెడ్ ద్వారా కొంటామన్నారు. కానీ కొన్నారా? వరద వచ్చినా, తుఫాను వచ్చినా, రైతులకు ఈ ప్రభుత్వం ఏమీ చెయ్యలేదు. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. రైతాంగ వ్యతిరేక ప్రభుత్వమని చెప్పుకుంటున్నారు. నేను చెప్పడం కాదు. ప్రజలు చెబుతున్నారు. రైతులకు ఏమీ చేయలేక
7-40 పోయింది ఈ ప్రభుత్వం అని చెప్పి రైతాంగం చెబుతున్నారు. దానిని మనవి
రా. చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు : పశువులకు ఎక్కడా కూడా ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఎన్నో గేదెలు పోయాయి. ఒక్క రూపాయి కూడా ఇవ్వని పరిస్థితి ఉంది. అదే విధంగా మామిడి తోటలు పోయాయి. వేలాది, లక్షలాది చెట్లు పోతే ఈ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఆ రకంగా తీరని నిరాశ రైతాంగానికి కలిగింది. కోస్తా తీర ప్రాంతం అని చెప్పి గతంలో ఎక్కడయితే ఉందో ఆ తీర ప్రాంతంలో ఫారెస్టు పెంచాలని ఉంది. కోస్తా తీర ప్రాంత అభివృద్ధి బోర్డు కూడా 1988లో గతంలో ప్రభుత్వ నిర్ణయం జరిగింది. ఆ బోర్డు ఏమయిందో తెలియని పరిస్థితిలో ఉంది. రు. 1250 కోట్లు 7 వ ప్రణాళికా, 8వ ప్రణాళికా, 9వ ప్రణాళికా అని చెప్పి కోస్తా తీర ప్రాంత అభివృద్ధి బోర్డు ఉండేది. అదేమయిందో తెలియలేదు. ఇటువంటి పరిస్థితిలో కోస్తా తీర ప్రాంతంలో చెట్లు నాటవలసిన అవసరం ఉంది. లేకపోతే ప్రతి సంవత్సరం కోస్తా ప్రజలకు అన్యాయం జరుగుతుంది. అడవులు పెంచాలి, చెట్లు పెంచాలి దాని వల్ల గవర్నమెంటుకు వేలాది కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది. కోస్తా ప్రాంతంలో డెల్టా ప్రాంతం ఉంది. అక్కడి ప్రజలకు అది ఎంతో బాగా ఉపయోగపడుతుంది. ఇప్పుడు కూడా మనకు ఏదయినా తుఫాను కానీ, వరదలు కానీ వచ్చినప్పుడు జిల్లా కలక్టరు మొత్తం రెస్పాన్సిబిలిటీగా ఉంటారు. దీనికి ప్రత్యేకమయిన డిపార్టుమెంటు ఉండాలి. జిల్లా కలెక్టరే మొత్తం చేయాలంటే కుదరదు. ప్రతి మండలానికి ప్రత్యేకంగా తుఫానూ వరదలూ వచ్చినప్పుడు రీహాబిలిటేషన్ కార్యక్రమాలు అవన్నీ సమన్వయం చేయడానికి ఒక ఆఫీసర్ ఉండాలి. జిల్లాలో ప్రతి మండలానికీ ఒక ఉద్యోగి ఉండడం వల్ల అనేక రకాలుగా ఉపయోగపడుతుంది. లేకపోతే కోఆర్డినేషన్ ఇబ్బందులు అనేకం జరుగుతాయి. ప్రత్యేకమైన డిపార్టుమెంటు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : కన్‌క్లూడ్ చేయండి. ప్లీజ్.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు : అధ్యక్షా, హ్యామ్ రేడియోలు కావాలి. అనేక గ్రామాలకు కనెక్టన్స్ ఉండక వార్తలు తెలియడం లేదు. ఏమి జరుగుతున్నదీ ఎవరికీ తెలియడం లేదు.. హ్యామ్ రేడియోలు ఉంటే ప్రపంచంలోని వార్తలన్నీ తెలుసుకోవడానికి ఉంటుంది. టెలిఫోన్స్ లేక అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారు. హ్యామ్ రేడియోలను ప్రతి మండలానికి ఒకటి ఏర్పాటు చేయమని కోరుతున్నాను. వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ గురించి ఇందాక మీరు చెబుతున్నారు. ఏదో ఊరికే వచ్చినట్లు చెబుతున్నారు. అది అప్పు క్రింద తెచ్చారు. అది ఎయిడ్ మాత్రమే. రాయితీ కాదు. రైతులకు ఇచ్చే రాయితీ ఏమీ కాదు. కోస్తా డెల్టా ప్రాంతం అంతా కూడా ఆధునీకరణ చేయడానికి రు. 78 కోట్లు కావాలని చెప్పి ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయించింది. అది అప్పుగా ఇస్తున్న దానికి కనీసం ఏ రకంగా చేయాలని ప్రజా నాయకులతో సంప్రదించలేదు. వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ ఎవరికీ చెప్పకుండా ఎవరికీ తెలియకుండా, నోటీసులు ఇవ్వకుండా మీ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు.

రోడ్లు ఎక్కడ వేయాలి? తుఫాను ఎక్కడ వస్తుంది? ఎక్కడో ఇంటీరియర్ ప్లేసెస్‌లో తుఫాను వచ్చే చోట రోడ్లు వేయాలి. గ్రామాలలో రోడ్లు లేని చోట వేయాలి. కానీ తారు రోడ్డు ఉన్న చోట మళ్లీ తారు రోడ్డు వేయడానికి ఇస్తున్నారు. అది మంచిది కాదు. ప్రజలలో నిరాశ

ఏర్పడింది. గతంలో ఇలాంటివి జరిగినప్పుడు ప్రజానీకానికి నిరాశ లేకుండా చేసాము. కానీ ఈనాడు ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదని పేద ప్రజానీకం, రైతాంగం కానీ అనేక మంది విమర్శిస్తున్నారు.

శ్రీ ఎం. ఓంకార్ :- అధ్యక్షా, నేను స్వయంగా కళ్లతో చూస్తున్నాను. తుఫాను వచ్చి మన రాష్ట్రం కొట్టుకుపోయింది. ఉపన్యాసాల తుఫానులో హౌసు కూడా కొట్టుకుపోయింది. ఉన్న నలుగురికీ ఏదో చెబుతాను. ఎక్కడయితే వరదలూ, తుఫానూ వచ్చాయో రిలీఫ్ కోసం అఖిలపక్ష కమిటీలు ఏర్పాటు చేసారు. మొదటి రోజులలో రెండు సమావేశాలు జరిగాయి. ఆ తరువాత ఇంతవరకూ ఒక్కటి కూడా సమావేశం ఏర్పాటు చేయలేదు. మేము ఆ సమావేశాలకు హాజరయిన నాడు ఏ పొజిషన్ ఉన్నదో ఈ రోజు కూడా అదే పొజిషన్ ఉన్నది. ఈ రెస్క్యూ ఆపరేషన్‌లు చాలా చక్కగానే జరిగాయి. రిలీఫ్ ఆపరేషన్సు కూడా ఫర్వాలేదు. చాలా వరకూ జరిగాయి. కొన్ని అవకతవకలు జరిగినప్పటికీ ఫర్వాలేదు. ఆ తరువాత రీహాబిలిటేషన్, రెస్టోరేషన్‌కు సంబంధించి కార్యక్రమాలు మొత్తం స్తంభించిపోయాయి. పైగా మాకు ఇచ్చిన నోట్‌లో సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చిన వాటికి అన్నిటికి ఖర్చు చేసామన్నారు. మత్స్య శాఖకు, అగ్రికల్చర్, యానిమల్ హజ్బెండరీ డిపార్టుమెంటుకు కానీ ఇటువంటివి ఏవీ కూడా ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదు. ఈ రోజుకు కూడా పరిస్థితి ఏమంటే అది ఖర్చయినట్లు కాగితం మీద దాఖలాలున్నప్పటికీ బెనిఫిషియర్‌కు ముట్టలేదు. ఈ విధంగా రిహాబిలిటేషన్, రెస్టోరేషన్ కార్యక్రమాలు పూర్తిగా ఫెయిల్ అయ్యాయి. మాకున్న సమాచారం ప్రకారం ఒక్క డిపార్టుమెంటు కూడా స్వతంత్ర్యంగా ఆలోచించి చొరవ తీసుకుని చేయలేదు. రైతాంగానికి ఏమీ చేయలేదు. పశు సంవర్ధక శాఖ రంగంలో ఏమీ చేయాలన్నా, మత్స్య పారిశ్రామిక శాఖలో ఏమి చేయాలన్నా కూడా ఇటువంటి విషయాలకు వచ్చేసరికి ఎవరూ చొరవ తీసుకోలేదు. స్కీములు తయారుచేయలేదు. డబ్బు పంపకం చేయలేదు. ఈ విధంగా వాళ్లకు ఎటువంటి ప్రోత్సాహమూ కూడా ఇవ్వడం జరగలేదు. ఒక విధంగా చెప్పాలంటే ఇందులో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది.. ప్రభుత్వ రాజకీయ అవగాహన అయినా తప్పయి ఉండవచ్చు. దానికి తోడు ఒక పెద్ద లోపం కూడా జరిగింది. రిలీఫ్ వ్యవహారాలు చూసుకునే కమీషనర్ ఉంటే - పాపం ఆయన చొరవ తీసుకుని పనిచేస్తుంటే - ఆ కమీషనర్ గారి పైనే ఒక ప్రిన్సిపాల్ సెక్రటరీ, ఆ ప్రిన్సిపాల్ సెక్రటరీ పైన ఇంకో ప్రిన్సిపాల్ సెక్రటరీ, వారందరి మీదా చీఫ్ సెక్రటరీ - ఇంత మందిని పెట్టి చివరకు ఏం చేసారూ పని లేకుండా పోయింది. ఎవరి చొరవా లేదు. ఎవరికీ బాధ్యత లేకుండా అయిపోయింది. ఇందులో అగ్రవర్ణాల దురహంకారం, కులతత్వం, కుల విద్వేషం. ఎక్కడ కూడా, సెక్రటేరియట్ లెవల్లో రిలీఫ్ వ్యవహారాలలో కూడా ఏ అధికారం ఎవరికి ఉండాలన్నది ఎవరూ చూడడం లేదు. ఆ విధంగా జరిగిందని మనవి చేస్తున్నాను. ప్రపంచ బ్యాంకు సహాయం గురించి మీరు చేస్తున్నారు. దానిని ఎవరమూ కూడా వ్యతిరేకించము. బాగానే ఉంటుంది. కానీ ఒక విషయం అసలు ఈ రాష్ట్రం ప్రతి సంవత్సరం మనకు తుఫాను, వరదల మూలంగా, అధిక వర్షాల వల్ల, దుర్భిక్షం వల్ల రు. 1500 కోట్లు నష్టపోతున్నాము. ఈ సంవత్సరం రు. 2400 కోట్లు నష్టపడ్డాము. దీనిని నివారించడానికి సమగ్రంగా, శాస్త్రీయంగా అధ్యయనం చేసి ఒక ప్రణాళికను రూపొందించడానికి దీని గురించి ఒక కమిటీని వేయండీ అని నేను ఈ

హానులో ఎప్పుడూ చెబుతున్నాను. ఈ రోజు కూడా ఈ సందర్భంలో కూడా ఈ సూచన చేస్తున్నాను. ఒక కమిటీ వేయండి. శాశ్వత పరిష్కారానికి కావలసిన ఇరిగేషన్ వర్క్స్ ఏమి తీసుకోవాలి, ఎలక్ట్రిసిటీ వర్క్స్ ఏమి తీసుకోవాలి, డ్రైనేజీ స్కీమ్స్ ఎట్లా తీసుకోవాలి, కరకట్టలు ఎలా ఉంచాలి ఇలాంటి విషయాలలో సమగ్ర ప్లాన్ ఉండాలి. ఈ ప్లాన్ 20, 10 సంవత్సరాలు పూర్తి చేసి ఉండాలి. ప్రాథమిక అంచనా ప్రకారం రు. 25 వేల కోట్లు రాష్ట్ర అవసరాలకు కావాలి. అవన్నీ అమలు జరగాలంటే రు. 25 వేల కోట్లు రాబడి కావాలి. ప్రపంచ బ్యాంకు వారు ఎంత ఇచ్చినా ఇంతకు ముందు చెప్పినట్లు నష్టపడ్డ సంస్థలను పునరుద్ధరించుకోవడానికే తప్ప క్రొత్త ఆస్తులను, మనకు అసెట్స్ సంపాదించుకోవడానికి కానీ మనకు ఏ రకంగానూ ఉపయోగపడదని వాళ్లు ఇవ్వడానికి నిరాకరించారు. కాబట్టి మన వనరులను మనమే సేకరించడానికి ధనికుల మీద ప్రకృతి విపత్తు పన్ను ఇప్పటికయినా విధిగా వేయాలి. చనిపోయిన వారి కుటుంబాలకు మీరు ఎక్స్‌గ్రేషియా రూల్సు ప్రకారం అన్నారు. కానీ ఎన్ని వందలు ఇచ్చారో నిర్దుష్టంగా చెప్పలేదు. కనీసం రు. 10 వేల చొప్పున అయినా ఇవ్వాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

7-50 రా. శ్రీ ఎస్. సత్యనారాయణరావు (అవనిగడ్డ) :- 1977వ సంవత్సరంలో దాదాపు 10 వేల మంది చనిపోవడం, ఎక్కువ నష్టం సంభవించడం జరిగింది. 1977వ సంవత్సరమునకు, 1990వ సంవత్సరమునకు తేడా ఏమిటంటే గత అనుభవాన్ని బట్టి కానీ, ప్రభుత్వం తీసుకున్న చర్యలను బట్టి కానీ ఈ తీర ప్రాంతాలలోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరిపోవడం వల్ల కొందరు రక్షించబడ్డారు. కానీ దాళ్వా పంట, మామిడి తోటలు, కొళ్ల ఫారాలు పోయాయి. మత్స్యకారుల పడవలు, వలలు, గీత కార్మికుల వస్తువులు, తాళ్లు పోయినాయి. చేపల చెరువులు, రొయ్యల చెరువులు పోయినాయి. అన్ని వర్గాల వారు దెబ్బతినడం జరిగింది. కానీ పునరావాస కార్యక్రమాల విషయంలో ఇంతవరకు రైతులకు కో-ఆపరేటివ్ లోనులు కానీ, ఎరువులు కానీ ఇవ్వలేదు. తరువాత ఎఫ్.సి.ఐ. కానీ, రైస్‌ఫెడ్ కానీ ఇటువంటి ధాన్యాన్ని కొనలేదు. ఈ విధంగా రైతులు ఎలాంటి సహాయ కార్యక్రమాలు జరగక అధోగతి పాలు అయినారు. తరువాత మా నియోజకవర్గంలో ఈ రోజు వరకు కూడా దాదాపు 15 వేల ఎకరాలు మరి ట్రాన్స్‌ప్లాంటేషన్ లేదు. ఈ రకంగా మత్స్యకార్మికులకు కానీ, గీత కార్మికులకు కానీ, రైతులకు కానీ ఎలాంటి సహాయం జరగలేదు. తరువాత ఇన్సూరెన్స్ దానిలో కూడా రిలీఫ్ ఏమీ రాలేదు. స్టాండింగ్ క్రాప్ కావాలని, కుప్పలు పోతే లేదని చాలా టూ టెక్నికాలిటీస్ పెట్టడం వలన రిలీఫ్ రాలేదు. మేము హరిజన వాడలలోను అలాగే లేబర్ కాలనీస్‌లోను తిరుగుతూ వుంటే వాళ్లు ఏమి చెప్పారంటే రైతులు నష్టపోవడంలో మాకు కూడా పని లేకుండా పోయింది. రైతుల పరిస్థితి బాగుంటేనే మాకు ఏమన్నా పని వుంటుందని వాళ్లు వాపోవడం జరిగింది. ఈ రకంగా అన్ని వర్గాల వారి ఇండ్లు దెబ్బతినడం జరిగింది. ఈ పునరావాస కార్యక్రమాలు ఏమీ జరగలేదు. ఏదయినా పర్మనెంట్ రిలీఫ్ ప్రభుత్వం చెప్పాలి. ఈ తీర ప్రాంతాలలో పక్కా ఇండ్లు నిర్మించాలి. ఎదురు మొండి, ఏటిమూక, ఎక్‌సెటిపల్లి నుండి మండల్ కేంద్రానికి రావాలంటే 15 మైళ్ల సముద్రంలో కానీ, రేవులో కానీ ప్రయాణం చేయాలి. మిగతా కోస్టల్ ఏరియా నుంచి అయినా 20, 30 మైళ్లు ప్రయాణం చేస్తేనే ఒక హాస్పటల్ కానీ, మండల్ కేంద్రానికి కానీ రావడానికి వీలుంటుంది. ఇలాంటిది విపరీతమైన కోస్టల్ ఏరియా ఇంకా ఎక్కడా కూడా లేదు.

ఒక విషయం చెబితే అతిశయోక్తి కాదని వారు అనుకొంటారు. ఎందుకంటే పునరావాస కార్యక్రమాలలో భాగంగా సాంక్షన్ చేసిన ఇండ్లను రద్దు చేస్తూ ప్రభుత్వం ఒక జి.ఓ. ఇచ్చింది. ఇది చాలా విచారకరం. ఇది పునరావాస కార్యక్రమంలో భాగమా? ఆ జి.ఓ.ను రద్దు చేయాలి. మేము శంఖుస్థాపన కూడా చేశాము. ఇండ్లు కట్టడానికి పర్మిషన్ ఇప్పించాలని కోరుతున్నాను. మండల్ కేంద్రం నుంచి అక్కడకు వెళ్తే రోడ్లు సరిగా వుండవు. సైక్లోన్ షెల్టర్స్ 1977వ సంవత్సరంలో కట్టినవి కొన్ని పోయినవి. పాపులేషన్ పెరిగినందువలన పాపులేషన్ బేసిస్‌లో మండల్ కేంద్రాలలో సైక్లోన్ షెల్టర్స్‌ను నిర్మించాలి. ఈ జనాన్ని అకామడేట్ చేయడానికి కొన్ని బిల్డింగ్‌లు నిర్మించాలి. ఆ విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. సోషల్ ఫ్రాంతమంతా ఫారెస్ట్‌ను పెంచితే కొంతవరకయినా ఫ్లడ్స్‌ను నివారించవచ్చును. ఈ రకంగా పునరావాస కార్యక్రమాలలో తగిన చర్యలు తీసుకోవాలి. ఎందుకని అంటే ఎక్కువగా నష్టపోయింది మా నియోజక వర్గ ప్రజలే. 1977వ సంవత్సరంలో వచ్చిన తుఫానులోను ఎక్కువ జనం మా నియోజక వర్గంలోనే చనిపోయారు. తరువాత ఇప్పుడు 1990వ సంవత్సరంలో కూడా ఎక్కువ ఆస్తులు నష్టపోయింది మా నియోజకవర్గమే. అందుకని ఇండ్లు రద్దు విషయం ఒకటి, రెండవది రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం రద్దు ఈ రెంటి విషయాలలో జాగ్రత్త వహించి లేబర్‌కు ఇండ్లు నిర్మించాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి : అధ్యక్షా, మన రాష్ట్రానికి సంభవించినటువంటి ఈ తీవ్రమైన తుఫాను తాకిడికి, ఈ ప్రకృతి వైపరీత్యానికి సంభవించిన నష్టాలను, కలిగినటువంటి ఘోర విపత్తును దాదాపు 345 మండలాలు దీని గురించి ఎఫెక్ట్ అయిన ప్రాంతాలుగా గుర్తించడం, 13 మంది గౌరవ సభ్యులు ఆ ప్రాంతంలో వున్నటువంటి పరిస్థితులను గురించి ఎన్నో విషయాలు వివరంగా సభ ముందు వుంచడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పిన విషయాలలో ముఖ్యమనుకున్నవన్నీ నోట్ చేయడం జరిగింది. వాటికి జవాబు చెప్పబోయే ముందు మనం ఈ సభలో చర్చించుకున్న విషయాలలో ప్రభుత్వం తరపున వ్యవహరిస్తున్నాం అన్నప్పుడు మిగతా సభ్యులందరికి కూడా తెలపవలసిన అగత్యం వుంది కాబట్టి నేను ఇచ్చిన వివరణను ముందుగా సభ్యులకు చెప్పిన పిదప వారు చెప్పిన అంశాలపై నేను వారి ముందు వివరాలు వుంచుతానని కూడా మనవి చేస్తున్నాను. 1990వ సంవత్సరం మే నెల 9వ తేదీ నాడు రాత్రి 8 గంటల ప్రాంతంలో ఈ సైక్లోన్ ఏర్పడి ఏ ప్రాంతంలో టచ్ చేస్తుందనే విషయాన్ని గురించి మేమంతా క్యాబినెట్ సమావేశంలో చర్చిస్తున్న తరుణంలో ఒక స్టేజ్‌లో ఇది ప్రక్కకు పోతుందనుకున్నాం కానీ అల్టిమేట్‌లీ అది కోస్తా ప్రాంతాన్ని టచ్ చేసింది. గంటకు సుమారు 240 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచాయి. ఫలితంగా 10 జిల్లాల్లో అపారమైన నష్టం వాటిల్లింది. దానికి తోడు ఆ రోజు పౌర్ణమి అయినందున సముద్రంలో పోటు ఎక్కువగా వుండడంతో దాని ప్రభావం వలన 5, 6 మీటర్ల ఎత్తున అలలు వచ్చాయి. కృష్ణా, గుంటూరు జిల్లాలు, మొత్తం కోస్తా ప్రాంతం వెంబడి తీవ్రమైన తుఫాను, పెనుగాలులతో కూడిన భారీ వర్షాలు పడ్డాయి. కొన్ని జిల్లాలు తుఫాను గాలుల ప్రభావం నుంచి తప్పించుకొన్నప్పటికీ భారీ వర్షాల కారణంగా విపరీతమైన వరదలకు గురి అయ్యాయి. తుఫాను కారణంగా 1990, మే

9, 10, 11, 12 తేదీలలో భారీ వర్షాలు కురిసాయి. తూర్పు గోదావరి జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదు కాగా విజయనగరం జిల్లాలో కూడా భారీ వర్షాలు పడ్డాయి. కోస్తా ప్రాంతం వెంబడి, ఇతర జిల్లాల్లో కురిసిన భారీ వర్షాల మూలంగా వరదలు సంభవించి చాలా ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ జిల్లాలు తుఫాను తాకిడికి గురి కావడంతో నది గట్లకు గండ్లు పడడం వల్ల కూడా శ్రీకాకుళం, అనకాపల్లి, తుని వంటి పెద్ద పట్టణాలు కూడా వరదలకు గురి అయిన సంగతి గౌరవ సభ్యులందరికీ తెలుసు. భారత ప్రధాని గారు, ఉపప్రధాని గారు ఈ తుఫానుకు గురి అయిన ప్రాంతాలను రెండు పర్యాయాలు పర్యటించడం, కేంద్ర ఆర్థిక మంత్రి గారు హైదరాబాదు రావడం, ఈ విషయాలను గురించి కూడా అధికారులతో చర్చలు జరపడం, వారి ఆదేశాల ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు అన్నీ సహాయ నిర్వహణ చర్యలలోను, అందుకు సంబంధించిన విషయాలను సమిష్టిగా కృషి చేస్తూ కొన్ని చర్యలను అప్పటికప్పుడు తీసుకోవడం జరిగింది. ఎనిమిది మంది సభ్యులతో కూడిన కేంద్ర బృందాలు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మే 14, 15 తేదీలలో పర్యటించింది. భారత ప్రభుత్వ కార్యదర్శి ఆధ్వర్యంలో మే 15వ తేదీన ఏర్పాటు చేసిన సమావేశంలో కూడా వారు పాల్గొన్నారు. ఈ సమావేశానికి మన రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆర్థిక శాఖ మిగతా కార్యదర్శులు కూడా హాజరు అయ్యారు. ముఖ్యమంత్రి గారు కూడా మే, 16వ తేదీ నాడు ఈ విషయాన్ని గురించి వారితో చర్చలు జరిపారు. ఈ తుఫాను కోస్తా తీరాన్ని దాటక మునుపే ఆంధ్రా ప్రాంతాల నుంచి చరిత్రలో ఎక్కడా, ఎన్నడూ కనీ, వినీ ఎరుగని పద్ధతిలో ఎవాక్యుయేషన్ అంటూ రాష్ట్ర ప్రభుత్వం చేసింది. This is the post cyclone scenario. పోస్ట్ సైక్లోన్ విషయంలో తమరికి బాగా తెలుసు. గడచిన వంద సంవత్సరాలలో ఎన్నడూ లేనటువంటి పెద్ద ఎత్తున వచ్చిన ఈ తుఫానులో జరిగిన నష్టం ఇంతా, అంతా కాదు, అపారమైన నష్టం. మరి 1977వ సంవత్సరంలో వచ్చిన తుఫానుతో ఇప్పుడు వచ్చిన తుఫాను పోల్చినప్పుడు I am glad that all the Members, in one voice, have complemented the Government and I am thankful to them. The magnitude had been four times more and at that time it had been confined to only a particular area; whereas now it has spread to ten districts and at that time it lasted only for few hours; whereas this time it lasted for days. ఈ మాగ్నిట్యూడ్‌ను దృష్టిలో పెట్టుకొని యిన్ని యిబ్బందులు వున్నప్పటికీ కూడ we had to use even Army forces at some places to evacuate some people. We have to use even para-military forces at some places to evacuate the people by force. దాదాపు 1000 గ్రామాలలో 776 అధికార బృందాలను 1100 వాహనాలను వినియోగించి లక్షల సంఖ్యలో - ఆరున్నర లక్షల మంది - జనాన్ని తరలించడం జరిగింది. వారికి 1749 సహాయ శిబిరాలలో ఆశ్రయం కల్పించడం జరిగింది. దాని వల్ల, యిండ్లు దెబ్బ తిన్నందువల్ల దాదాపు 77.87 లక్షల మంది నష్టపోయారు. 345 మండలాలలో 5,923 గ్రామాల్లో యిండ్లు దెబ్బ తిన్నాయి. 9 కోస్తా జిల్లాల్లో ఖమ్మం జిల్లాలో, జనాభాలో దాదాపు 25 పర్సంటు మంది యీ తుఫాను తాకిడికి గురి అయినారు. మొత్తానికి యిన్ని చర్యలు తీసుకున్నా ఆస్తి నష్టాన్ని నివారించలేకపోయాము. Because it is humanly impossible to face the vagaries

8-00 ప.

of the nature – or when the nature is so ferocious, it is very difficult to any human being or any Government to tackle it – whereas by precautionery measures we could save loss of lives అని సవినయముగా మనవి చేస్తున్నాను. ఇన్ని చర్యలు తీసుకోవడం వల్ల we could minimise the loss only to 929 అంటే అది కూడ పెద్ద సంఖ్యగానే భావిస్తున్నాను. అది సంతోషకరమైనటువంటి విషయం కాదు. 929 మంది చనిపోయారంటే సంతోషం కాదు. కాని మ్యాగ్నిట్యూడ్‌తో పోల్చినప్పుడు, గత అనుభవముతో పోల్చి చూచినప్పుడు - మీరందరు ఒప్పుకున్నట్లుగా - యింత అప్‌హిల్ టాస్క్ అయినటువంటి దానిని రాష్ట్ర ప్రభుత్వము మీ అందరి సహకారముతో, ప్రజల సహకారముతో సక్సస్‌ఫుల్‌గా అక్కడి వరకు నివారించ కలిగిందని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఎంత మంది నష్టపోయారు, ఎంతెంత ఆస్థలు నష్టపోయారు, ఏమేమి పద్ధతిలో రిలీఫ్ కార్యక్రమాలు తక్షణమే చేపట్టారు అనే విషయములో. ఎన్నో కమిటీలను వేసి ఎంతో మందికి సహాయం అందించడానికి బృందాలను పంపించడం జరిగింది. Because at that time I was camping at Vijaywada – Guntur. I was making it as a Centre of the activity, going round every where Sir. కొన్ని చోట్ల నాకు బాగా గుర్తు వుంది మంచినీరు కూడ we have to even paradrop some of the doctors to evacuate purposes later. చాలా మంది శాసనసభ్యులు, జిల్లాపరిషత్తు చైర్మన్, ప్రముఖులు నాతో పాటు ఆ ప్రాంతాలు పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను కూడ వారు తమ స్వంత కళ్లతో చూడడం తరువాత అభినందించడం జరిగింది. అయినా గౌరవసభ్యులు ఒక అభిప్రాయము ఏదైతే వ్యక్తపరిచారో - యీ పోస్ట్ సైక్లోన్ సీనరీయోలో తీసుకున్న చర్యలు అంత సంతృప్తికరంగా లేవని మిత్రులు శివప్రసాదరావు గారు యింకా కొంత మంది కొన్ని విషయాల గురించి మనవి చేశారు. మీకు తెలుసు. It is humanly impossible to satisfy everybody in such things. అక్కడికి కూడ ఎప్పుడూ లేనంత పెద్ద ఎత్తున రిలీఫ్ కార్యక్రమాలు చేయడం జరిగింది. ఎప్పుడూ యివ్వనంత డబ్బును యీసారి యివ్వడం జరిగింది. చనిపోయిన వారి విషయంలో మనవి చేస్తాను. 25 వేల చొప్పున ఇండియన్ పీపుల్స్ నేచురల్ కెలామిటీస్ ట్రస్టు వారు విడుదల చేసిన మొత్తం నుండి చెల్లించవచ్చని భారత ప్రభుత్వం తెలియజేసింది. మృతుల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 25 వేల చొప్పున చెల్లించాలంటే విడుదల చేసిన డబ్బు సరిపోలేదు. మిగతా డబ్బును రిలీజ్ చేయాలని నేను స్వయంగా అప్పటి కేంద్ర ఉపప్రధాని అయిన దేవీలాల్ గారికి ఉత్తరం వ్రాశాను. ఆ లేఖ ప్రకారము తరువాత డబ్బు రాలేదు. కాని రాష్ట్ర ప్రభుత్వ నార్మ్ ప్రకారము యివ్వవలసిన డబ్బును ఖచ్చితంగా అందరికి యివ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను. మొత్తం 14.06 లక్షల యిండ్లు దెబ్బతిన్నాయి. 8.28 లక్షల యిండ్లు పాక్షికంగా దెబ్బ తినగా 5.77 లక్షల యిండ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. వాటికి పరిహారం చెల్లించడం అయింది. అక్కడక్కడ మిస్టేక్స్ జరిగి వుండవచ్చు. ఆ మిస్టేక్స్‌ను రెక్టిఫై చేయడానికి ఎన్ని యిబ్బందులకు గురి కావలసి వచ్చిందో ప్రసాదరావు గారికి తెలుసు. నేను గుంటూరు ఉదయం నుండి రాత్రి 12 గంటల వరకు వీరితో, అఖిల పక్షానికి సంబంధించిన అందరి ప్రతినిధులతో కూర్చుని ఆ సమస్యలు పరిష్కరించడములో ఏ రోజుకారోజు వారు

ఎంతో సృహుద్భావ వాతావరణాన్ని కల్పించారు. మధ్యలో కొన్ని పొరపొచ్చాలు ఏర్పడినా అందరము వాటిని సర్దుకున్నాము. ఒక చక్కటి వాతావరణం ఏర్పాటు చేశాము. వారు కోరినట్లు, పొరపాటు జరిగిన చోట - ఎక్కడైతే కొంత నష్టపడిన వారి మీద కొంత బలప్రయోగం జరిగింది, వారు దెబ్బలు తిన్నారు, వారి గురించి విచారణ చేయించాలని వారు కోరితే - వారు ఎంతో ఆవేదనతో కోరారు, వారికి ఎంతో బాధ కలిగింది. ప్రజలకు కలిగిన బాధకు తప్పకుండా ప్రభుత్వం స్పందించి తీరవలసిందేనని చెబుతూ, వారు కోరిన విధంగా నేను జ్యుడిషియల్ ఎంక్వయిరీకి ఒప్పుకున్నాను. తక్షణమే ఎనౌన్స్ చేయడం జరిగింది. రిటైర్డ్ డిస్ట్రిక్ట్ జడ్జి మార్కండేయ గారి చేత - వారు ఏ ఏ అంశాలు యీ సభలో ప్రస్తావించారో ఆ గ్రామాల విషయములో - ఉదాహరణకు చెప్పాలంటే అప్పాపురం, ఇంటూరు, ఎడ్లపల్లి, కనగాల, యీ గ్రామాలకు సంబంధించిన విషయాల గురించి రిటైర్డ్ డిస్ట్రిక్ట్ జడ్జి గారితో మార్కండేయ కమీషను ఆఫ్ ఎంక్వయిరీ అని ఆర్డరు చేయడం జరిగింది. The enquiry is in progress, ఆ ఎంక్వయిరీ ప్రోగ్రెస్‌లో వున్నప్పుడు ఆ విషయాల గురించి మళ్లీ ప్రస్తావించడం భావ్యంగా వుండదు అని మనవి చేస్తున్నాను. ఒక విషయం మాత్రము మనవి చేస్తాను.

శ్రీ కె. విద్యాధర రావు :- అప్పాపురం కేసు గురించి చెప్పండి.

Sri D.K. Samarasimha Reddy :- We will see. అప్పాపురం యిన్సిడెంటు విషయములో there are two functions. ఒకటేమో ఒక పద్ధతిలో చెబుతున్నారు. I am not going into the marits of the incidence, or trying to hold brief on behalf of anybody. Now we have left it to the Commission to decide. Let the Commission decide. If the Commission finds guilty on any side, we are not going to spare anybody అని యీ సందర్భంగా సవినయముగా మనవి చేస్తున్నాను. I am not mincing the matters. If it is going to find guilty of any of the police officials to have used the force in excess manner, definitely the necessary action will be initiated against the concerned Police people; and according to the norms whatever ex-gratia to be give, will be paid. Suppose if the finding comes in different way, the action will also be taken depending on that. Therefore I hope the Hon'ble Members will appreciate the intricacies involved in it. యీ ఎంక్వయిరీ జరుగుతున్నప్పుడు మధ్యలో ఏదైనా చేస్తే it will have its own reflection on the enquiry. కాబట్టి దానిలోకి పోవడం అంత సమంజసముగా వుండదని గౌరవ సభ్యులకు సవినయముగా మనవి చేస్తున్నాను. ఇక దెబ్బ తిన్న ఒక్కొక్క యింటికి 20 కిలోల వంతున బియ్యం పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాని ప్రకారం పంపిణీ చేయడం జరిగింది. ఇండ్లు పడిపోయిన వారికి - మొత్తంగా - 4,617-05 లక్షల మొత్తాన్ని చెల్లించడం జరిగింది. పేమెంటు చేసిన బియ్యం విలువ 1338.78

8-10 లక్షలు. అన్ని జిల్లాలలో వస్త్రాలు, వంటపాత్రల పంపిణీ కూడా పూర్తి అయింది.

ర. దెబ్బతిన్న ఇళ్ల సహాయం క్రింద మొత్తం మీద 8,799.42 లక్షలు చెల్లించడం

అయింది. నగదు సహాయం, బియ్యం, వస్త్రాలు, వంట పాత్రల పంపిణీ వ్యయం కూడా ఇందులో చేరి ఉందని నేను గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ప్రకృతి వైపరీత్యాల సహాయ నిధి క్రింద, ఫైనాన్స్ కమిషను క్రింద ఇచ్చినటువంటిది నిన్న నేను మనవి చేయడం జరిగింది. 86 కోట్లు మొత్తం అందుబాటులో ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసింది 100 కోట్లు దాటిపోయింది. అంటే ప్రకృతి వైపరీత్యాల సహాయ నిధి క్రింద లభ్యంగా ఉన్న 86 కోట్ల మొత్తానికి మించి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగింది. వివరాలన్నీ సభ్యుల ముందు అనుబంధంలో ఇవ్వడం జరిగిందని కూడా నేను సవినయంగా మనవిచేస్తున్నాను. పశువులకు అంటురోగాలు సంభవించకుండా నివారించడానికి యానిమల్ హజ్‌బెండరీ డిపార్టుమెంటు తీవ్రంగా కృషి చేసింది. తుఫాను సంభవించిన ప్రాంతాలలో పశువులకు అంటురోగం సోకినట్లు ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. ఆ వివరాలు కూడా నేను సభ్యుల ముందు ఉంచాను. అంటురోగాలు నివారించడానికి గాను వైద్య ఆరోగ్య శాఖ తరపున పెద్ద ఎత్తున చర్యలు నిర్వహించింది. తుఫాను నష్టాల వివరాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సవివరమైన వివరాలు అందించింది. మొత్తం మే నెలలో తుఫాను వల్ల సంభవించిన నష్టం విలువ 2,247.76 కోట్లుగా అంచనా వేయడం జరిగింది. వివరాలు కూడా నేను అనుబంధంలో గౌరవసభ్యుల ముందు ఉంచాను. వివరణ సమర్పించిన మీదట తక్షణం ఎంత పైకం అవసరమో సూచిస్తూ ఒక ప్రణాళికను కూడా తయారుచేసి పరిశీలనార్థం కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని కేంద్ర ప్రభుత్వం కోరింది. అది కూడా తెలపడం జరిగింది. మనం పంపిన వివరణ ఆగంతిక ప్రణాళికను పురస్కరించుకొని తుఫాను నష్టాన్ని అంచనా వేయడానికి 11 మంది సభ్యులతో కేంద్ర బృందాన్ని భారత ప్రభుత్వం పంపించింది. జూలై 17, 18 తేదీలలో ఆ బృందం రాష్ట్రాన్ని సందర్శించింది. వారు తమ నివేదికను కేంద్రానికి సమర్పించడం జరిగింది. సహాయ మరమ్మత్తులు చేపట్టడానికి, పునరావాసం, పునరుద్ధరణ అవసరాలు తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలకు దాదాపు 52 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది. విడుదల చేసిన మొత్తాన్ని కూడా ఖర్చు చేయడం జరిగిందని నేను ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అగ్రికల్చర్ డిపార్టుమెంటు విషయంలో రైతులకు సంబంధించి చాలా మంది సభ్యులు ఎంతో ఆవేదనను వ్యక్తపరిచారు. ఆకు తోటలు, ప్యాడీ పర్చేజ్ విషయంలో మీకు తెలుసు. అధ్యక్షా, ఆ ప్రాంతాలలో మనం కలిసి తిరిగాము కొన్ని గ్రామాలలో కొంత మంది ప్రతిపక్షాలకు సంబంధించిన ప్రతినిధులు కూడా నాతోపాటు వచ్చారు. నిజమే. నష్టమైతే అపారంగా జరిగింది. నష్టానికి సహాయంగా అందించడం తప్ప రాష్ట్ర ప్రభుత్వానికి కాని ఏ ప్రభుత్వానికి గాని మొత్తం నష్టపరిహారం అందించడానికి వీలు అయ్యే పని కాదని గౌరవ సభ్యులకు సవినయంగా మనవి చేస్తున్నాను. ఖమ్మం జిల్లా విషయంలో కాని మిగిలిన చోట్ల కాని జరిగిన నష్టాన్ని పొందుపరుస్తూ అనుబంధంలో ఇవ్వడం జరిగింది. ఒక గౌరవసభ్యుడు ఒక విషయం చెప్పారు. ఇంత జరుగుతున్నప్పుడు పర్మనెంటు రిలీఫ్ మెజర్సుతో బాటు ఐ.ఎఫ్.డి. సైక్లోన్ ఏదైతే ఉందో - ఇన్ని వేల కోట్ల నష్టాలతో బాధ పడేదానికన్నా సైంటిఫిక్ మెతడ్ ఏమైనా ఎవాల్వ్ చేసి అది రాక ముందే దానిని దెబ్బ తీస్తే బాగుంటుందనే భావన ఒక గౌరవ సభ్యుడు వ్యక్తం చేయడం జరిగింది నిజమే. His idea is very good. It is really

appreciable if we are able to do it and if we are able to succeed also. But still this is in the process of research. Even we have read in some of the magazines Sir. అమెరికాలో దీనిని గురించి తీవ్రమైన చర్చలు, రీసెర్చి జరుగుతున్నాయి నిజంగా If we are able to reach a successful position on that, that will be a big break-through in the entire Science and Technology అని కూడా నేను ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అగ్రికల్చరిస్టు నుంచి ప్యాడీ పర్చేజి విషయంలో నేను మనివి చేసాను. డిప్‌కలర్డు ప్యాడీ పర్చేజి విషయంలో - దానిలో ఉన్నటువంటి టాక్సిక్ వాల్యూస్. హ్యూమన్ కంజంప్షనుకు ఏ స్టేజి వరకు పనికి వస్తుందనే విషయం గురించి చాలా వివరంగా చర్చలు జరపడం జరిగింది. ఏ పర్సంటేజ వరకు డిస్‌కలర్డ్ అయితే తీసుకోవచ్చు. ఏ పర్సంటేజ్ దాకా టాక్సిక్ వాల్యూస్ ఉంటే హ్యూమన్ కంజంప్షనుకు పనికి వస్తుంది, అది దాటిన తరువాత ఈవెన్ క్యాటిల్‌కు కూడా పెట్టడానికి వీలు కాని పరిస్థితి ఉంటుందని అంచనా వేయడం జరిగింది. దీని విషయంలో గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారితో చర్చలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రిగారు, వారితో బాటు కేంద్రం నుంచి వచ్చినటు వంటి బృందాలు చాలా బాగా సహకరించాయి. I have to definitely thank for the co-operation that has been extended to us from their side also. Because it was a calamity on the entire people at large. అటువంటప్పుడు అందరూ స్పందించి వచ్చారు. వారు డిస్‌కలర్డు ప్యాడీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ప్రతిపాదనలు ఏవైతే ఉన్నాయో వాటిని నేను చెప్పినటువంటి స్టాండర్డును దృష్టిలో ఉంచుకుంటూ కొన్ని నారమ్సు ప్రకారం పర్చేజ్ చేయడానికి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఉత్తర్వులు ఇస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఆ పరిధిలో కొనడం జరిగిందని మనవి చేస్తున్నాను. కొంత మంది గౌరవ సభ్యులు రైస్ ఫెడరేషన్ ద్వారా ఎందుకు కొనడం జరగడం లేదని అన్నారు. దానిలో ఉన్నటువంటి ప్రోబ్లమ్సు ఎలాగ వచ్చాయంటే after going into the modalities of it as well as the intricacies involved in it, we thought it is impossible to do it. దాని వల్ల ఉన్నటు వంటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఫుడ్ కార్పొరేషను ఆఫ్ ఇండియా వారు కొననటు వంటి దానిని రైస్ ఫెడరేషను కొనడం అంటే - దాని బదులు డబ్బులు ఇచ్చేయడం మేలు కాని పనికి వచ్చేటటువంటి పరిస్థితి లేదని మాకు ఒక విధమైన రిపోర్టు ఇవ్వడంతో ఈ పరిస్థితి కలిగింది. Because I dealt with the subject at that time, though it is not in the note, I am able to submit it to the Hon'ble Members. Still I can say that the Government is, to help these people who have been affected మనకున్నటువంటి కన్‌స్ట్రయింట్స్ అండ్ రిస్ట్రెయింట్స్ ఫైనాన్షియల్‌గా చూసుకున్నప్పుడు - నాకు ఇప్పటికీ గుర్తు. ప్రతిసారీ శ్రీ ఓంకార్ గారు చెబుతూ ఉంటారు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొనడానికి ఉన్నవారిపై పన్ను వేయండి, తెండి అనేవారు. నేను అసెంబ్లీకి వచ్చినప్పటి నుంచి ప్రతిసారి వారు చెబుతూ ఉంటారు. నిజమే. మనకున్నటువంటి పరిధులలో అది చేయాలన్నప్పుడు, ఉన్నటువంటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్నప్పుడు అక్కడికి గుట్టుచప్పుడు కాకుండా అక్కడక్కడ ఉన్నవారి మీదే పన్నులు వేసి

ఇన్‌డైరక్టు మార్గాలతో పన్నులు తీసుకొంటున్నాము. కాని అంత పెద్దఎత్తున తీసుకోవాలని అన్నప్పుడు, ఇప్పుడున్నటువంటి పరిస్థితులను దృష్టిలోఉంచుకుంటే - మన ముఖ్యమంత్రి గారు వరల్డు బ్యాంకు నుంచి ఎప్పుడు లేనంత విధంగా, ఏ రాష్ట్రం పొందనంత విధంగా ఈ తుఫానుకు సహాయం తీసుకొని రావడానికి చేసినటువంటి ప్రయత్నాలకు రాష్ట్ర ప్రజలందరి చేత వారు అభినందనీయులని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. వారు చేసినటు వంటి చర్యల ఫలితంగా 8 మాసాలు అయినా రానటు వంటి వరల్డు బ్యాంకు టీము 8 రోజులలో ఈ రాష్ట్రాన్ని సందర్శించింది. అక్కడ పాకిస్థాన్ తరపున ఉన్నటువంటి ప్రతినిధి మొయిన్ ఖురేషి ఎవరైతే ఉన్నారో వారు అవిభక్త భారతదేశానికి సంబంధించినటువంటి వారే. He has also helped to a good extent in sending the World Bank Team for this State. మన రాష్ట్రానికి సహాయపడడానికి ప్రపంచ బ్యాంకు టీము వచ్చింది. మెయిన్ టీము వచ్చేదానికన్నా ముందు ఒక రికగ్నయిజింగు టీము అని మే 24వ తేదీన వచ్చారు. చీఫ్ మినిస్టరు గారితో they held discussions also. Thereafter also the Chief Minister held discussion with the senior M.P., ఖురేషి గారితో వాషింగ్‌టన్‌లో 6-6-1990న వారు హోల్డు చేసారు. As a follow up to this on 10th July a large team of Experts of the World Bank visited this State అవే విషయం కూడా గౌరవ సభ్యులందరికీ తెలిసినదే. అయినా I am refreshing to their memory as to what has happened at that time and we have posed Rs. 2040 crores aid అని కూడా మనవి చేస్తున్నాను. వరల్డు బ్యాంకు టీముకు మేము 2040 కోట్ల ఎయిడ్ ఇమ్మని పోజ్ చేయడం జరిగింది. సెక్టారువైజు బ్రేకప్, అవుట్ లే ప్రకారం వివరాలు వారికి ఇవ్వడం జరిగింది. దీనికి సంబంధించిన అన్ని వివరాలు ఇచ్చిన తరువాత ఆగష్టు 27, 31వ తేదీలలో మన అధికారులు, వరల్డు బ్యాంకు అధికారులు ఇండియన్ డెలిగేషను గురించి అక్కడ చర్చలు జరిపి అల్టిమేట్‌గా ఫిగర్ ఎరైవ్ అయినారు. ఎందుకు ఈ 713 కోట్లకే కన్‌ఫైన్ కావలసి వచ్చిందనే విషయం అడిగినప్పుడు నేను కొన్ని విషయాలు చెబితే గౌరవ సభ్యులను నేను బాధపెట్టి చక్కటి వాతావరణాన్ని చెడగొట్టిన వాడిని అవుతాను అనే భావనతో నేను అందులోకి పోవడం లేదు. అన్నింటినీ దృష్టిలో పెట్టుకొంటూ 713.60 కోట్లకు వరల్డు బ్యాంకు ఒక ప్రాజక్టు సైజును ఒప్పుకొంటూ చేసింది. దాని ప్రకారం 70% of the project cost by the world bank and 30% be borne by the State Government. గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ 30% అని అప్పప్పుడు 215 కోట్లు మనం భరించవలసి ఉంటుంది. 713.60 కోట్లలో 215 కోట్లు మనం భరించడం అంటే వరల్డు బ్యాంకు నుంచి మనకు దాదాపు 500 కోట్ల రూపాయలు వచ్చినట్లుగా మనం ఫిగర్ ఎరైవ్ కావచ్చు. ఇది ఓవర్ ఎ పీరియడ్ ఆఫ్ 4 ఫైనాన్షియల్ ఇయర్సు. - మన రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇవ్వాలని అన్నప్పుడు ఒక్కొక్క సంవత్సరానికి 55 కోట్లు చొప్పున మనం మన రాష్ట్ర ప్రభుత్వ కాంట్రిబ్యూషనుగా ఈ వర్కు లోపల పెట్టవలసి ఉంటుంది. దానిని గురించి రాష్ట్ర ప్రభుత్వం ఇట్ ఈజ్ డెఫినెట్లీ కమిటెడ్ అని నేను చెప్పాను. ఇచ్చినటువంటి కమిట్‌మెంటు ఏది ఉందో ఆ కమిట్‌మెంటు ప్రకారం ఖచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం తన మాట నిలబెట్టుకొని తీరుతుంది. It is definitely committed, అని కూడా నేను ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు సవినయంగా మనవి

చేస్తున్నాను. దీనికి తోడు ఈ సందర్భంగా చెప్పవలసిన మాట యింకొకటి ఉంది. సెంట్రల్
8-20 గవర్నమెంటు విషయం ప్రస్తావించినప్పుడు వారు చాలా ఉదార వైఖరితో మన పట్ల
రా. వ్యవహరించారని నేను గౌరవ సభ్యుల దృష్టికి తీసుకుని రావలసిన అవసరం ఉంది. మొత్తం ఎమౌంట్... It is committed to the poor people. It is committed for the welfare of the people. It is committed to the needy people who have been worst – hit due to this unprecedented cyclone. Government of India have agreed to pass on full to the State Government the assistance it receives from the World Bank. Previously, దీంట్లో కొంత కోత విధించే పద్ధతి ఉండేది. Whereas, this time it is going to give the entire assistance whatever we get straight away to the State Government అని మనవి చేస్తున్నాను. యిందుకోసం సంబంధించి ఫండ్సు ఎడ్వాన్సుగా రిలీజ్ చేయడానికి ఎగ్రీ అయినదని మనవి చేస్తున్నాను. సైక్లోను విషయంలో వరల్డ్ బ్యాంకు ఎయిడ్‌కు సంబంధించి కార్యక్రమాలు గురించి చెప్పవలసి వచ్చినప్పుడు దేనికి ప్రయారిటీస్ యివాలనే విషయాలు తీసుకోవడంలో కోస్టల్ ఏరియాలోని కమ్యూనికేషన్సు గురించి డ్రైనేజీస్ గురించి ఫెసిలిటీస్ విషయంలో వాటికి పెద్ద పీఠము వేయడం జరిగింది. For implementing this Project Government of India have agreed. Enough prominence and importance is being given. డ్రైనేజ్ విసయంలో కృష్ణా, వెస్ట్ గోదావరి, రామలేరు, తమ్మలేరు, గుంటూరు జిల్లాలో పులివాగు వలన అవి ఏ పద్ధతిలో ఎఫెక్ట్ అయినవో, వాటిని ఏ విధంగా చేయాలనే ఆలోచనలో మాస్టరు ప్లాను తయారు చేయించి ఎఫెక్ట్ అయిన జిల్లాలకు సంబంధించిన యం.యల్.ఏ.లతో ముఖ్యమంత్రి గారు చర్చలు చేస్తున్నారు. గౌరవ సభ్యులు ముందు అక్కడ ఈ ప్లాను గురించి పెట్టడం జరిగింది. అందరిని తృప్తిపరచడం అని కాదు.... అది అయ్యే పని కాదు. ఉన్నటువంటి రీసోర్సెస్ కన్‌స్ట్రేంట్‌ను బట్టి తృప్తి పరచడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము. మీ అందరి సహాయ సహకారాలతో చేపట్టిన కార్యక్రమాలు అమలుపరచడానికి యింకా ఎక్కువ నిధులు తెప్పించుకుని అభివృద్ధి గురించి ఆ ప్రాంతాల గురించి సముచితమైన కృషి చేస్తామని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ కె. శివప్రసాదరావు :- అధ్యక్షా, తుఫాను కార్యక్రమాల విషయంలో జరిగినటువంటి అవకతవకలు గురించి ఒప్పుకున్నారు. మొదటిది - పోలీసు ఎక్సెసెస్ గురించి జుడిషియల్ ఎంక్వైరీ చేశారు. అది జరుగుతూ ఉండగా అమాయకులైన వారిని, ఎఫిడివిట్స్‌ను అరెస్టు చేయడం, బెదరించడం జరుగుతున్నది. అటువంటి తప్పుడు కేసులు పెట్టిన అధికారులను వెంటనే అక్కడ నుంచి ట్రాన్సుఫరు చేయడమో, లేక వారిని శిక్షించడమో చేయాలి. 86 కోట్ల రూపాయలు సెంట్రలు గవర్నమెంటు, 52 కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యిచ్చింది. 86 కోట్ల రూపాయలు కాక - ప్రభుత్వం యిచ్చినటువంటి 52 కోట్ల రూపాయలు విషయంలో మొదట ఖర్చు పెట్టడానికి జిల్లా అధికారులకు పవర్సు యిచ్చి - తరువాత ఆ హెడ్స్ క్రింద యిచ్చినటువంటి ఎమౌంట్సు ఖర్చు పెట్టవద్దని యిక్కడ నుంచి ఉత్తర్వులు ఉన్నాయని అక్కడ వారు చెప్పారు. కాబట్టి అన్‌స్పెంట్ ఎమౌంట్ ఖర్చు పెడతారా? లేదా? తుఫాను వలన

అంటువ్యాధులు - మలేరియా, కలరా, జాండీస్ వ్యాపించాయి. ఈ వ్యాధులతో మనుష్యులు చాలా తీవ్రంగా బాధపడుతున్నారు. యింకా జంతువులకు రాలేదు. ఆ వ్యాధుల నిర్మూలనకు ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకుంటుంది? జిల్లాలో జరిగినటువంటి అవకతవకలు గురించి చెబుతూ ఉంటే నేను యిందాక - కొంత మంది గౌరవ సభ్యులు - గుమ్మడి కాయ దొంగలు అంటే భుజాలు తడుముకున్నట్లు - అని అన్నారు. నరసరావుపేటలో గాని, మరి యింకో చోట గాని జరిగినటువంటి వాటి విషయంలో అక్కడున్నటువంటి ఆఫీసర్సును అక్కడ నుంచి ట్రాన్సుఫరు చేయించి జుడిషియల్ ఎంక్వైరీ చేయించడానికి మంత్రిగారు తయారుగా ఉన్నారా? అందుకు ప్రయత్నం చేస్తారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- అధ్యక్షా, అన్‌స్పెంట్ బ్యాలెన్సు గురించి గౌరవ సభ్యులు చెప్పిన విషయంలో నేను నివేదిక తెప్పించుకుంటాను. సంబంధిత అధికారులతో అటువంటి పరిస్థితులు ఉంటే - దాని విషయం లోపల ముఖ్యమంత్రి గారితో చర్చించుతాను. నాకు తెలిసినంత వరకూ అటువంటి ఆదేశాలు యివ్వడం జరుగలేదు. గౌరవ సభ్యులు ప్రస్తావించారు కాబట్టి - గౌరవనీయులైన సభ్యులకు తెలియజేస్తున్నాను. కేసెస్ విషయంలో రిప్రహెన్సివ్ మెజర్సు జరుగుతున్నాయి. కమీషన్ ఎంక్వైరీ చేస్తూ ఉంటే అక్కడ వీరిని భయపెడుతున్నారని చెప్పారు. I am one with the Hon'ble Member that if any such things take place, all of us have to condemn them and none of us can encourage. I definitely ask the Director-General of Police to take necessary steps to see that such things do not recur. ఈ సందర్భంగా గౌరవసభ్యులతో మనవి చేస్తున్నాను. తరువాత సభ్యులు అంటువ్యాధులు గురించి చెప్పారు. సైక్లోను వచ్చిన ప్రాంతాలలోనే కాక యింకా యితర ప్రదేశాలలో కూడా అంటువ్యాధులు ఉన్నాయి. కర్నూలు జిల్లాలో జాండీస్ చాలా ఎక్కువగా ఉన్నట్లు రిపోర్టు ఉన్నాయి. రాష్ట్రములో చాలా చోట్ల జాండీస్ ఉంది. హెల్త్ డిపార్టుమెంటుతో మాట్లాడి సపరేట్ టీమ్ పెట్టి చర్యలు తీసుకోవలసిందిగా కోరతానని నేను మనవి చేస్తున్నాను.

(Interruptions)

(Sri B. Venkateswara Rao rose to speak)

Sri D.K. Samarasimha Reddy :- If there has been something by way of exchange between two Members, I think the Hon'ble Member, in his own wisdom, will not repeat it once again.

Sri K. Vidyadhara Rao :- All Members have demanded it, Sir.

Mr. Dy. Speaker :- It will not be taken serious cognizance of.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- జరిగినటువంటి చర్చకు వ్యవసాయ శాఖామాత్యులు చాలా వివరంగా సమాధానం చెప్పడానికి ప్రయత్నం చేశారు. ముఖ్యంగా సైక్లోనుకు సంబంధించిన

రిలీఫ్ కార్యక్రమాలు అనేకం ప్రకటించి చాలా వాటిలో ఫెయిల్ అయినారు. నేను పోస్టుమార్టం రిపోర్టుగా చేయదలచుకోలేదు. ప్రధాన ప్రతిపక్షం నుంచి సభ్యులు చెప్పారు. రైతాంగానికి సంబంధించినంత వరకు - పంట్ల తోటల విషయంలో మామిడి తోటలకు సంబంధించి సహాయం చేస్తామన్నారు. కాయ రాలిపోతేనే, ఆకు రాలిపోతేనే, కొమ్మ విరిగిపోతేనే చేస్తామన్నారు సహాయం. కాని చెట్టు మొదలు అంతా పోయినా సహాయం చేయలేదు. డిస్‌కలరు ధాన్యం రైస్‌ఫెడ్ కొంటుందన్నారు. వారి మానాన్ని వారిని వదలివేశారు. ప్రభుత్వం చెప్పినట్లుగా రైస్‌ఫెడ్ రైతులు నుంచి తీసుకోలేదు. సహకార సంఘాల లోన్ను లభ్యములో వాటిని రీషెడ్యూలు చేసి యిస్తామన్నారు. కాని వారికి యివ్వలేదు. అక్టోబరు ఆఖరు లోపల వారికి యిప్పిస్తామని మంత్రిగారు చెప్పాలి. మా పార్టీ వైపు నుంచి లెటర్సు వ్రాసినాము. వరల్డ్ బ్యాంకు ఎసిస్టెన్సు తీసుకుని వచ్చినందులకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు. యిది చాలా కీలకమైన సమస్య. ప్రధానంగా డ్రైనేజ్‌లకు, రహదారులకు ప్రాధాన్యత యిచ్చారు. రాజకీయ పార్టీలతో ఈ విషయాలు చర్చించడానికి కమిటీ వేశారు. చర్చలు జరిగినాయి. మరల యింకోసారి రాజకీయ పార్టీలతో సమావేశము ఏర్పాటు చేసి చర్చించినట్లయితే బాగుంటుంది. వరల్డ్ బ్యాంకు ఎసిస్టెన్సు విషయంలో మరల యింకొకసారి సమావేశం ఏర్పాటు చేసి చర్చించితే బాగుంటుంది. యిదివరకే ఎలోకేషను విషయంలో సమగ్రమైన చర్చ ఒక అవగాహనకు వచ్చారు. మరొక సమావేశము ఏర్పాటు చేసి చర్చించితే సముచితంగా ఉంటుంది. వరల్డ్ బ్యాంకు సహాయం అందించే విషయంలో 10 జిల్లాల పేర్లు చెప్పారు. రహదార్లు, ఇరిగేషను. డ్రైనేజ్, విషయంలో సమానమైన ప్రాతిపదిక మీద నిష్పత్తిని బట్టి ఫండ్సు ఎలాట్ చేసే
8-30 కార్యక్రమానికి పూనుకుంటారా? వాటిని తప్పనిసరిగా అమలు చేయడానికి, అవినీతికి
రా. ఆలవాలము లేకుండా స్పీడ్‌గా అమలు చేయడానికి చూస్తారా?

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి :- పెద్దలు బోడెపూడి వారంటే నాకెంతో గౌరవము. వారు అవినీతికి తావు లేకుండా అనే అంశం గురించి వారు ప్రధానంగా, వారడిగిన దానిలో ఆ విషయం ధ్వనించే పద్ధతిలో పిన్‌పాయింటెడ్‌గా చెప్పారు. ఖచ్చితంగా అవినీతికి స్థానము లేకుండా చేయడానికే ఈ ప్రభుత్వము కొనసాగుతున్నది, దానికి కట్టుబడి వుంది ఈ ప్రభుత్వము. ఎక్కడయినా, అవినీతి వుంటే, నా దృష్టికి తీసుకొని రండి, దాని మీద చర్యలు తీసుకొంటామని మనవి చేస్తున్నాను. .. (ఇంటరప్షన్స్) .. రెండవది, ప్రపంచ బ్యాంకు విషయంలో రెండు రోజులుగా ముఖ్యమంత్రి గారు సంబంధించిన జిల్లా శాసనసభ్యులతో ఆ విషయం గురించి చర్చిస్తున్నారు. వారు ఇక్కడ ఫిక్స్ చేసిన ప్రోగ్రాము ఏదయితే వుందో, దాన్ని మార్పు చేయడానికి ప్రపంచ బ్యాంకు రెగ్యులేషన్స్, గైడ్‌లైన్స్ ఏవయితే వున్నయో, వాటిని కాదని మార్చడానికి వున్న కొన్ని ఇబ్బందులను, సాధక బాధకాలను గురించి ఆ సమావేశములో జరిగినవి ఏవయితే వున్నాయో వాటిని వివరించినట్లు నాకు గౌరవ సభ్యులు కొందరు తెలపడం జరిగింది. నేను ఆ మీటింగుకు వెళ్లలేదు. అప్పుడు ఇక్కడ అసెంబ్లీలో ఉన్నాను. అక్కడ నారమ్స్ ఏవయితే వున్నాయో వాటి ప్రకారంగానే జరుగుతాయి. ఇక్కడా, అక్కడా అంటూ లేదు. రాష్ట్రము మొత్తంలో వున్న వ్యవహారంగా దీన్ని భావిస్తున్నాము. అక్కడా ఇక్కడా అనే వేరే భావన జరగదు. సమగ్రంగా వినియోగించడానికి ప్రయత్నించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

రైస్ విషయంలో, వారు రైస్ ఫెడరేషన్ గురించి చెప్పారు. ఆ విషయం నేను మొదటనే మనవి చేశాను. ఈ ప్యాడీ పర్చేజెస్, రైస్ ఫెడరేషన్‌కు సంబంధించినంత వరకు హెల్త్ హజార్డ్స్ గురించి గుర్తుంచుకొని, దాన్ని దృష్టిలో పెట్టుకొని, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఎఫ్.సి.ఐ.కి ఆ నారమ్స్‌ను కొంతవరకు రిలాక్స్ చేసి ఇచ్చారు. We cannot travel beyond the scope of these norms. అవన్ని అల్టిమేట్‌గా రైస్ ఫెడరేషన్ అయినా, తీసుకోవాలనే దాని క్రింద, దాని వల్ల ఎంత వస్తుందో అంచనాలు బేరీజు వేసుకొన్నప్పుడు, యాక్చ్యువల్‌గా వారికే ఇచ్చినట్లు భావించుకోవడం తప్ప, - ఏ నారమ్స్ అయితే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిందో, ఏ నారమ్స్ ప్రకారం ఎఫ్.సి. పర్చేజెస్ చేసిందో ఆ నారమ్స్ కన్‌ఫరమ్ అయ్యాము. ఆ టాక్సిక్ వాల్యూతో తీసుకొన్న వేస్ట్ మెటీరియల్ మార్చడానికి వీలు లేదు. లోకల్‌గా వుండే ఫైనాన్షియల్ ఏజెన్సీతో డైసప్ చేసి, వారికి సహాయం అందించాలనే విషయం గురించి జిల్లా యంత్రాంగంకు, అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు ఆదేశాలివ్వడం జరిగింది. పండ్ల తోటల విషయం గురించి చెప్పారు. చెట్లు మొత్తం కూలిపోయాయి. నిజమే నేను స్వయంగా నూజీవీడు ప్రాంతము వెళ్ళి చూచాను. తుఫానుకు దెబ్బతిన్న ఆ ప్రాంతము అంతా పర్యటించి వచ్చాను. అక్కడ కొన్ని తోటలను స్వయంగా చూచాను. నష్టము జరిగింది వాస్తవమే. జరగలేదని ఎవరూ అనరు. నష్టానికి నష్టపరిహారం అంటూ మొత్తం ఇవ్వడానికి సాధ్యమయ్యే పని కాదు. సహాయం రాష్ట్ర ప్రభుత్వము నుండి కాస్తో కూస్తో ఏ నారమ్స్ అయితే వున్నాయో ఆ నారమ్స్ ప్రకారం ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వము తీసుకున్న చర్య. దాని ప్రకారం ఆదేశించడం జరిగింది. ఎక్కడయినా ఆదేశాలకు భిన్నంగా జరిగి వుంటే, మా దృష్టికి వస్తే we will definitely look into the issue.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :- మీరు ఏర్పాటు చేసిన ప్రపంచ బ్యాంకు నారమ్స్‌ను తప్పని అనటం లేదు. సహాయం కోసము ప్రభుత్వము కమిటీని ఏర్పాటు చేయడంలో మీకున్న ఇబ్బంది ఏమిటని అడుగుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి :- నేను పరిశీలన చేస్తాను.

శ్రీ డి. చిన్న మల్లయ్య :- వరదలు అరికట్టడానికి, అదే విధంగా కరువు నివారించడానికి ఉపయోగపడే కార్యక్రమాలను ఈ సందర్భంలో చెప్పడం వల్ల, ఇటువంటి వరదలు ఇక ముందు రాకుండా వుంటాయి. అందువల్ల ప్రపంచ బ్యాంకు ఇచ్చిన నిధుల నుండి అయినా - ఓంకార్ గారు చెప్పిన పద్ధతిలో అయినప్పటికిన్నీ వరదలు - ఇపుడు వరదలను అరికట్టడానికి మెట్ట ప్రాంతమయిన ఇచ్ఛాపల్లి లాంటి లేదా శ్రీరాంసాగర్ లాంటి వరదలను నివారించడానికి ....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- మీరు సబ్జెక్టును డీవియేట్ అవుతున్నారు.

శ్రీ డి. చిన్న మల్లయ్య :- అటువంటి వరదలను రానివ్వకుండా వరదల నుండి మెట్ట ప్రాంతాలు గాని ఏ ప్రాంతమయినా గురి కాకుండా వుండే కార్యక్రమాలను చేపట్టవలసిన అవసరం ఎంతయినా వుంది. దానివల్ల రెండు పనులు సమకూరుతాయి. అటువంటి కార్యక్రమాలను ఈ ప్రభుత్వం ఆలోచించాలి. ఇపుడు ఇచ్చిన దానిలో రోడ్లపైన, వ్యవసాయ

నష్టాలపైన, తోటలపైన, మత్స్య పరిశ్రమ, కోళ్ల ఫారంలు, చేనేత పారిశ్రామికులపైన నష్టము జరిగింది. కేటాయింపులు జరగలేదు. పునరాలోచన చేసి, అటువంటి నష్టాలను భర్తీ చేయడానికి ప్రభుత్వము పునరాలోచన చేస్తుందా?

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి :- ఏ ఏ నిర్ణయాలు తీసుకోవడం జరిగిందో, అవి బాగా ఆలోచించే తీసుకోవడం జరిగింది. మరల పునరాలోచన చేసే అంశాలేమీ కనిపించడం లేదు. ఒకవేళ గౌరవ సభ్యులు ఏ ఐటమ్స్ పైన గానీ, ప్రభుత్వము పునరాలోచన చేసే అగత్యము కనబరచినట్లయితే, అప్పుడు ప్రభుత్వము తప్పకుండా పరిశీలన చేస్తుంది.

శ్రీ కె. ప్రభాకరరావు :- రోడ్ల వర్క్సుకు సంబంధించినంత వరకు మెటల్ ధర విపరీతంగా పెరిగే అవకాశముంది. స్టోన్ క్వారీస్‌కు రిక్విజిషన్ చేసి, కంట్రోల్ ప్రయిస్‌కు సప్లయి చేసేటట్లు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. దానికి ప్రయత్నం చేస్తారా? గతములో గోదావరి బ్యారేజి కన్‌స్ట్రక్షన్‌కు, రాజమండ్రిలో కొన్ని స్టోన్ క్వారీస్‌కు అక్వయిర్ చేశారు. అన్ ది సేమ్ ఎనాలజీ, ప్రపంచ బ్యాంక్ లోన్సు - రోడ్డు వర్క్సుకు కావలసిన స్టోన్ క్వారీస్‌కు అక్వయిర్ చేయడం ఒకటి. రెండవది, డ్రెయిన్స్‌కు ఉపయోగించే హెవీ మిషనరీకి. Whether it is porcelain or darklain or bull-dozer. Whether these people have made any exercise at all? Whether they have made any inventory about the existing machinery? How could they arrive at a figure of Rs. 58 crores for that new machinery? ఇవన్నీ కొత్తగా రు. 28 కోట్లకు మెషినరీని కొనడానికి ప్రపోజల్స్ పెట్టినట్లు తెలిసింది. నేను చెప్పేది ఏమిటంటే, మన దగ్గరున్న మెషినరీని, ఇంతవరకు నాగార్జునసాగరులో, శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్ట్సులో వున్న ఓల్డ్ మెషినరీని ఎంతవరకు మనము ప్రాపర్‌గా రిపేర్ చేసి యూజ్ చేయగలము? మన దగ్గర ఓల్డ్ మెషినరీ ఎంత వుందో ఇన్వెంటరీ చేయకుండా, స్ట్రెయిట్‌అవే, కొత్త మెషినరీని కొనడానికి ఎందుకు పోతున్నారు? ఇపుడున్న మెషినరీ ...

Sri D.K. Samarasimha Reddy :- The Hon'ble Member has definitely made out a valid point which definitely requires some consideration. I will ask the Department to look into it,Sir. ఇకపోతే వారు ఈ స్టోన్ క్వారీస్ విషయం - ఇంకా 8-40 శ్యాండు క్వారీస్ విషయం కూడ చెబుతారేమో అనుకున్నాను కాని వారు చెప్పలేదు, రా. కాని అక్కడ ఉన్నటువంటి స్టోన్ క్వారీస్ విషయంలో చెప్పారు అధ్యక్షా. ఈ స్టోన్ క్వారీస్ విషయం లోపల మైనింగు ఏక్టు లోపల ఉండే ప్రొవిజనల్స్ ఏవైతే ఉన్నాయో, ఆ ప్రొవిజన్సుకి అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం గాని కేంద్ర ప్రభుత్వం గాని దీంట్లో ఇచ్చినటువంటి గైడులైన్సు ఇమిడీకృతము అయి ఉన్నాయి అధ్యక్షా; ఒకవేళ దీనిని మార్చుకోవాలి అని చెప్పి అనేటటు వంటి పరిస్థితి ఏమైనా ఉంటే పరిశీలన చేస్తాము అని చెప్పి నేను మనవి చేస్తున్నాను.

శ్రీ డి. రాజగోపాల్ :- ఇప్పుడు మే నెలలో అప్ప మళ్ల రైతులకు ఏ రకమైన సహాయం ఇంతవరకు అందలేదు. 1986 లో అటువంటి విపత్తు వచ్చినప్పుడు మరి అప్పటి ప్రభుత్వము ఎకరానికి 450 రూపాయలు కాడికి సబ్సిడీ నాటి ఉప్ప మళ్ల రైతులకు ప్రకటించింది అధ్యక్షా. ఇచ్చింది కూడాను. మరి మేము ఆ సైక్లోను తరువాత ప్లానింగు బోర్డు ఆనాటి మా ఇన్‌చార్జి

మంత్రి గారైన పద్మనాభం గారిని అడిగినప్పుడు ఆయన మాకు హామీ కూడ ఇవ్వడం జరిగింది. తప్పనిసరిగా గతములో లాగ ఆ రైతులకు సబ్సిడీ అందిస్తాము అని. మరి ఈ రోజుకి కూడ సుమారుగా 6, 7 నెలలు అయిపోయినా ఇంతవరకు రైతులకు ఒక పైసా కూడ ముట్టలేదు అధ్యక్షా. అది ఇస్తారా లేదా అన్నది ఖచ్చితముగా మంత్రిగారు తెలియపరచాలని అదే విధంగా వరల్డ్ బ్యాంకులో విషయానికి వచ్చినప్పుడు డ్రయిన్స్ అని చూపించారు. మరి ఈ రోజున గోదావరి బండులో గట్టులు పూర్తిగా కృంగిపోయే దిశలో ఉన్నాయి. మరి దానికి ప్రభుత్వ పరముగా ఏవైనా గ్రాంటులు ఇచ్చి తక్షణం గండ్లను బలపరచి వరద తాకిడి లేకుండా చేసే ప్రతిపాదనలు ఏ విధంగా ఉన్నాయో నిర్దుష్టంగా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- అధ్యక్షా, ఆ ఉప్పుకి సంబంధించిన విషయం అయితే నా దృష్టికి రాలేదు. గౌరవ సభ్యులు చెప్పిన దానిని నేను నోటు చేసుకున్నాను. దాని విషయం లోపల మంత్రిగారు కూడ ఏదో ఎస్యూరెన్సు ఇచ్చారు అని చెప్పి చెబుతూ ఉన్నారు. ఆ మంత్రిగారు ఎవరో వారు చెప్పారు గాని నేను సరిగా వినలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- పద్మనాభం గారు -

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- పద్మనాభం గారు. వారు ఇప్పుడిక్కడ లేరు. నేను మంత్రిగారితో మాట్లాడతాను. అది ఏవైనా ఉంటే చూసి గౌరవ సభ్యులకు తెలియజేస్తానని కూడ మనవి చేస్తున్నాను. ఇకపోతే వారు వరల్డ్ బ్యాంకుకి లింకు చేస్తూ గోదావరి బ్యారేజికి అని చెప్పారు. ఇప్పుడు వరల్డ్ బ్యాంకు లోను విషయంలో there are certain set guidelines. అలాంటివి డివియేట్ కావడానికి ఎట్టి పరిస్థితిలో కూడ వారు ఒప్పుకునే పరిస్థితి లేదు అధ్యక్షా. దీని ప్రకారం గైడులైన్సు ప్రకారమే ఇది నిర్ణయించడం జరిగింది తప్ప వేరే విషయం లేదు అని నేను గౌరవ సభ్యులతో మనవి చేస్తున్నాను. ఇప్పుడు ఎంతసేపు జరిగినా వరల్డ్ బ్యాంకు దాని లోపల ఆ గైడులైన్సు ఏంబిట్‌లోనే ఆ నాలుగు కార్నర్సులో we have to frame out our schemes. Accordingly, it has been done. మరి ఇప్పుడు గౌరవ సభ్యులు గట్టు విషయంలో చెబుతున్నప్పుడు, వారు కొత్తగా కొన్ని గట్ల విషయం ఇప్పటికే స్టేటు గవర్నమెంటు ఇర్రిగేషన్ డిపార్టుమెంటు ఫండ్సుతోను, రిలీఫ్ ఫండ్సుతోను కొన్ని చోట్ల చేయడం కూడ జరిగింది. ఈ మధ్యనే వారు కూడ వచ్చినప్పుడు రాజమండ్రి దగ్గరకు పోయినప్పుడు మేము చూశాము. కొన్ని కొన్ని చోట్ల అదే పద్ధతి లోపల ఖమ్మం డిస్ట్రిక్టు లోపల కొన్ని ప్రాంతాలలో చేపట్టవలసినటు వంటి అగత్యాన్ని గురించి కూడ అప్పుడు కొందరితో చర్చించి దానిని గురించి అధికారులతో కూడ మాట్లాడడం కూడ జరిగింది. దాని ప్రకారంగా ఏ పద్ధతి అయితే ఉందో అదే దామాషా మీద కూడ దానిని కూడ కన్సిడర్ చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులతో మనవి చేస్తున్నాను.

Sri P. Ashoka Gajapathi Raju :- A large amount of this financial burden of reconstruction and rehabilitation, we understand, is coming from the World Bank. There are large number of affected districts. The Chief Minister has invited a few districts M.L.As. for discussion. Districts like

Visakhapatnam, Vizianagaram and Srikakulam have some what been ignored. Why? Will the government invite the M.L.As. of these districts including Khammam district which have been ignored? Tell us the reason why those representatives were not invited to participate in the discussions.

The seond this is that the Government had announced one lakh houses as a reconstruction measure for the cyclone affected districts. No district is yet to receive that and there is no order of construction anywhere. If orders have been issued, kindly let us know about them.

Lastly, we have roughly 1034 kms. of coastline. All the Mandals on the coast were declared, to the best of my knowledge, as cyclone affected. There was an exception of only one Mandal in Vizianagaram district, Viz., Pusapatiregi. Why is it that Government decided to avoid one mandal alone and why the Government has not included this Mandal ?

Sri D.K. Samarasimha Reddy :- I can assure the Hon'ble Member there is nothing like persons non grata before this Government. I do not think there is any such thing so that we have deleted that mandal alone. But anyway, as he has pointed it out as to what reason it is not there, I can assure the Hon'ble Member that I am not in the habit of rushing to that place for every item but only when I am required, I will go. Sir, I am making it very clear to the Hon'ble Member, he has mentioned specifically about one Mandal. I cannot air my views about it and I also impress upon him in saying that we will definitely look into it. What is the problem in it? The other issue is about the World Bank. Why these areas alone have been taken and why not the others is one of the questions. My submission, through you Sir, this area pertaining to the drainage has been the worst affected area. Keepin view the drainage problem that has been there in this area, this area has been concentrated more. That is the main criteria which we have before the Government. Vizianagaram district is a district to which I am incharge and what I have understood with that district is that the irrigation system of that district totally depends upon the general stream of tanks. Let my friend take the things as they are. Let him accept at least the realities. Let him atleast take things in a proper spirit.

Sri P. Ashoka Gajapathi Raju :- In our district particularly we have the good fortune of having Mr. Samara Simha Reddy as the Chairman of the

Planning Board. He is a competent Minister and he is very capable than a large number of us. I would concede straightaway. The Problem is that when we had the Planning Board Meeting on the 24th he said 'I will find out about this Mandal'. After all these days, he says he is unaware of it. What is the plausible reason that can be officially given by the Government? Even to-day, after so many days, the same answer we are getting. That is, probably what you call, the administrative capability or efficiency or the will to tackle the problem. About one lakh houses the Government has been publicising everywhere that it has been taken up on a big scale and it is said by every body but nothing has been done. Government has conceived these 1 lakh houses but brought forth nothing. That is what is happening for quite a couple of months. This World Bank thing also I have asked in the 3rd meeting. Of course, the agenda is lesser than the left out, for reconstruction and rehabilitation.

Mr. Deputy Speaker :- The meetings are with regard to drainage.

Sri P. Ashoka Gajapathi Raju :- We do not have that much

8-50 p.m. **శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి :** వరల్డ్ బ్యాంకు నుంచి విజయనగరం రివర్ విషయంలో లోన్ను తెచ్చి బాగు చేయిస్తున్నారు. విజయనగరం జిల్లాలో ఆ రివర్‌కు సంబంధించిన ప్రాజెక్టు కొట్టుకు పోయింది. దానిని కూడా వరల్డ్ బ్యాంకు వారి సహాయంతో బాగు చేయించడం జరుగుతోంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- ఒక లక్ష ఇళ్లు కట్టడం విషయంలో మంత్రిగారు ఎనౌన్స్ చేసారు కదా దాని విషయంలో ఏమి చేశారని సభ్యులు అడుగుతున్నారు.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి :- నేను చూస్తాను సార్. That is the grievance. I request the Hon'ble Chief Minister to convene a meeting with you. I think, that satisfies you.

Mr. Deputy Speaker :- About one lakh houses?

Sri D.K. Samarasimha Reddy :- I will look into it.

Mr. Deputy Speaker :- The House is adjourned to meet again at 8-30 A.M. tomorrow.

(The House then adjourned at 8-50 P.M. to meet again at 8-30 A.M. on Wednesday, the 10th October, 1990)